AALo2B168

కాలచక్రము

చంద్రశేఖరం



నిర్లక్ష్యం

అహంకారం

మూఢత్వం

అజ్ఞానం

వాగాడంబరం

అసూయ

నటన దీక్షాపరుడు

డాక్టర్ ॥ చంద్రశేఖరం

ప్రచురణ :

రంగజ్యోతి బుక్స్,
అభిరామపురం, మద్రాస్ - 600 018

ముద్రణ :

శ్రీ సేవా మందిర్ ప్రెస్
సాలిగ్రాం, మద్రాస్ - 600 093
and
పేజీలు 67 నుండి 168 వరకు
శ్రీ కృష్ణ చిత్ర ప్రింటర్స్, టి. నగర్, మద్రాసు - 17

ముఖచిత్ర కళ :

టి. రామారావు
మద్రాస్ - 600 017

1988

వెల : రు. 40-00

AAL01B168

నటన దీక్షాపరుడు

H=7.1
W=4.8

డా॥ చంద్రశేఖరం

రచన :

కృష్ణానంద్

ప్రచురణ :

రంగజ్యోతి బుక్స్, మద్రాస్ - 600 018.

అచ్చు కావలసిన పుస్తకాలు

1. యీ శతాబ్దపు రంగస్థల ప్రముఖుడు.
   (70 సంవత్సరాల వివిధ కార్యక్రమాలు.)

2. నాకు తెలిసిన చంద్రశేఖరం.
   (అనేకమంది ప్రముఖుల ప్రశంస వ్యాసాల సంపుటి)

3. మేకప్ ఏలా చేసుకోవాలి?

4. ఆంధ్రలో సులభ సంచార నాటకరంగం.

✻

యీ పుస్తకాలు ప్రచురించదలచిన కంపెనీలవారు హక్కులకు చంద్రశేఖరం గారితో సంప్రదించవచ్చును.

WISE SAYINGS

Most actors are not primarily concerned with securing money and property, and many of them have a strong sense of dedication to their profession; it is emotion, not reason, that is the driving force behind their struggles to remain in the theatre at all costs.

A fanatical attachment to his art is necessary to enable even a competent actor to stay his course. Those who do not have a strong sense of dedication gradually weaken and leave the stage.

—YOTI LANE



"After twenty-five years of the stimulating, exhausting, rewarding and frustrating profession that is acting, I would still choose it if I had to start my life all over again.

—DULCIE GRAY



When you love the theatre, you know very well that you are paying court to a mistress who will deceive you again and again, and will try your devotion and your patience to the utmost.

You can plead with her to mend her ways or you can turn her over your knee and wallop her. What does't seem to be a sensible way of making her behave is to try to kill her.

—MICHAEL DENISON

0
IV

"SUCCESS" AND "ESTEEM"

Louis Calvert, celebrated British actor, to whom "my profession and its problems have been the principal interest in my life," as is the case with Dr. Chandrasekharam, says in his book PROBLEMS OF THE ACTOR: There can be little doubt that a man's ultimate position in the dramatic profession depends very largely upon the motives he has when he enters it. Unless he is prepared to make great sacrifices for the sake of his art, he can never attain genuine success on the stage. Speaking from the most practical point of view it does not pay to spend one's life in art if we are not prepared to acknowledge the supremacy of the art.

There are, it is true, thoroughly selfish men who have reached what, for want of a better name, we call 'success'. But those "'successful" actors are not the ones who are remembered long after their work is done. The reward of their life work is this "success" but of what use is it to them or to the community or country ?"

Chandrasekharam is not considered to be a 'successful' actor by many, but he has earned the esteem of lakhs of people, educated and uneducated, high and low, and will be remembered for many many years.

౮

పుస్తక పరిచయం

భారత నాటకరంగంలో ఎంతో కృషిచేసి రకరకాల అనుభవాలు సంపాదించినవారు ఉన్నారు. తెలుగు నాటకరంగంలోకూడా తమ జీవితాలను నిరాపేక్షతో కళామతల్లికి అంకితం చేసుకొన్నవారు, ఏవేవో గొప్పగా సాధించినవారు, లేకపోలేదు.

వీరిలో ఎంతోమంది ఎన్నోకష్టాలను ఎదుర్కొని వుంటారు. కాని వారు ఎదుర్కొనవలసి వచ్చిన సమస్యలను గూర్చి, వాటిని ఎలాగా ఎదుర్కొన్నారో మనకు తెలియదు. బహుశా ఆనాటి కళాపోషకులు నటులకు సమస్యలు కలుగడానికి తావిచ్చేవారు కారేమో. కళాపోషణ, కళాకారులపోషణే వారి ముఖ్యవిధిగా భావించేవారై వుండవచ్చును.

రోజులు మారినవి. పరిస్థితులు మారినవి, 'కళాపోషకులు'గా చెలామణికావడానికి ఒక కొత్తజాతి వెలిసింది. వీరిలో ప్రభుత్వాలు, అకేడమీలు, సులభంగా లక్షలు సంపాదించుకొన్నవారు వున్నారు.

నాటకరంగ పరిస్థితులు మారిపోయినవి. రంగస్థలనటుల జీవిత పరిస్థితులలో మార్పులు వచ్చినవి. రాజకీయాలు, యితర పరిస్థితులు, కళాకారులకు కొత్త కొత్త పరిస్థితులు కలిగించినవి. కొత్త సమస్యలు ప్రారంభమైనవి. ముఖ్యంగా నిజమైన యువ కళాకారులకు.

నేను సాధించినవి కొద్దే. అవి కూడా నాశక్తివల్ల కాదు. నా దేహాన్ని ఆవరించి యీ 'నేను' అనే వ్యక్తి చేత చేయించిన ఆ నటరాజే, అంటాడు యీ విచిత్రవ్యక్తి చంద్రశేఖరం.

యితను 'చంద్రశేఖరం' మాత్రమే అనుకొని కొంతమంది విసిరిన బాణాలు ఆ 'చంద్రశేఖరం' రూపంలో ఆ దేహాన్ని కళాత్మకంగా ఆవరించిన ఆ నటరాజును తాకలేకపోయినవి. శక్తి హీనమైపోయినవి.

1924 నుంచి నేటివరకు, ముఖ్యంగా 1940 నుంచి - నాటకరంగానికే అంకితమై ఎన్నో నూతన కార్యక్రమాలను నెల్లూరులో ప్రారంభించి, తన శక్తికి వీలైనంతవరకు యితర రాష్ట్రాలలో కూడా సాధించిన ఒక సామాన్యమైన ప్రజానటుని విచిత్ర కథ యీ పుస్తక రూపంలో వెలువడింది.

యిందులోని కొన్ని విషయాలు కొంతమందికి ఆందోళన కలిగించవచ్చు. కొంతమందికి కోపం తెప్పించవచ్చు. యిందుకు బాధ్యులెవరో, నిర్ణయం పాఠకులదే.

యీతరంవారికి ముందుతరంవారికి కొంతమాత్రమైనా యీ పుస్తకం ఉపయోగబడితే ప్రచురణకర్తలు సంతోషిస్తారు.

మనవి :- కొన్ని కారణాల వల్ల యీ పుస్తకం త్వరగా అచ్చు పూర్తి చేయాల్సివచ్చింది. అక్కడక్కడ అచ్చుతప్పులున్నవి. పాఠకులు మన్నించ ప్రార్థన.

వ్యక్తులకు, సంఘానికి, భారతీయులందరికి సాంస్కృతిక అభ్యున్నతకు డాక్టర్ చంద్రశేఖరం చేసిన విశిష్ట కృషి

సృజనశక్తి గల మేధావుని భావాలను, ఉద్దేశాలను సామాన్య మానవుడు అర్థం చేసుకొనడం కష్టం. ముఖ్యంగా, ఆమేధావి తన వింతతత్వంతో, జయాపజయాలను, తనకు ఎదురయ్యే అడ్డంకులను, ఆశాభంగాలను లెక్కచేయకుండా ఎవరూ కాలుపెట్టని రంగాలలో జొరబడి, ప్రమాదకరమైన, సాహసోపేతమైన తన ప్రయాణాన్ని, కొనసాగిస్తున్నప్పుడు అతన్ని అర్థం చేసుకొనడం మరీ కష్టం.

డాక్టర్ చంద్రశేఖరంయొక్క ప్రజ్ఞలు ప్రతిభలు కార్యకలాపాలు వీటిని గురించిన ఆకర్షణీయమైన కథనాన్ని వారి జీవిత సహచరుడైన శ్రీ కృష్ణానంద్ తెలియజేస్తూ, ఈ కళాకారుడు నూతన పోకడల ద్వారా జయప్రదమైన, కార్య నిర్వహణలద్వారా తోటిప్రజల శాంతి, సంతోషాలకు, కళాసంస్కృతులకు గావించిన కృషి వైపు మనదృష్టి మరలేటట్టు ఈ దిగువ వ్యానంలో తెలుపుతున్నారు.

"ప్రాచీనకాలంలో మతపరమైన కార్యక్రమాలలో, నాటకరంగం ఒక భాగంగా ఉండేది. అద్భుత శక్తులు గలదిగా దానిని భావించేవారు. ఆ తర్వాతికాలంలో దుర్మార్గులకు అదొక ఆశ్రయంగాను, నరైన చావిడులులోకాక గుట్టువుశాలల్లో నటులు మకాం చేసేవిగాను వరిగణింపబడడం కూడా జరిగింది.

నేటి పరిస్థితి ఈ రెండు దృక్పథాలకు మధ్యస్థంగా ఉంది. రంగస్థలం ఒక అద్భుత శక్తికలదిగా కొంతమంది, కోరితెచ్చుకొన్న వ్యర్థ అనుభవంగా మరికొంతమంది, భావిస్తున్నారు. రంగస్థలం వల్ల రాబడిస్థితిగతులు, చాలా నిరాశాజనకంగా కనబడుతున్నాయి. అయినా

నాటకరంగానికి సేవచేసినవారికి యిందులోని మార్మికమూలంలోని మతాత్మక ఉత్సుకత వుండివుండవచ్చును."

1716-1975 అమెరికా విప్లవద్విశతోత్సవ సందర్భంలో యునైటెడ్‌స్టేట్స్ సమాచారశాఖవారు ప్రచురించిన ముచ్చటైన వివరణాత్మక మైన "థియేటర్ ఇన్ అమెరికా" అనే పుస్తకంలో ఈ సత్యాలు ఉదహరించబడ్డాయి.

నిరాశాజనకమైన ఆదాయ స్థితిగురించి తెలిసి వున్నప్పటికీ, రంగస్థల అద్భుత శక్తులలో పూర్తి నమ్మకంకలిగి మార్మిక మూలము లోని మతాత్మక ఉత్సుకత గలిగి రంగస్థలాన్ని ఒక వ్యర్థ అనుభ వంగా భావించినవారిని కూడా తన ఆధ్యాత్మికశక్తితో తమవైపు త్రిప్పుకోగలిగినటువంటి కొద్దిమంది భారతీయులలో డాక్టర్ చంద్రశేఖరం ఒకడు. ఆయన నటుడు, సాంఘిక నాటకజీవి. ప్రస్తుతం మదరాసులో కాపురముంటున్నాడు.

ఈతడు తాను ఎన్నుకొన్న కళకు సంపూర్ణంగా అంకితమై పోవడం, విచ్చి నమ్మకంతో దానిలో తలదూర్చడం చాలామందిని ఆశ్చర్యచకితుల్ని చేశాయి. బతికి ఉండగానే ఇతని జీవితం ఒక కథగా పరిణమించింది.

ఇతని కళానైపుణ్యాలనుగురించి, ఇతడు అద్భుతంగా సాధించిన కార్యక్రమాలను గురించి, అనేక ఇంగ్లీషుపత్రికలు, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, మహారాష్ట్ర, హిందీ, దిన వార మాస పత్రికలేగాక చైనా, రష్యాదేశాలలోని కొన్ని పత్రికలు కూడా వ్యాసాలు వార్తలు ప్రచురించాయి.

ఏకైక సాంస్కృతిక ప్రతినిధివర్గం, భారతదేశ ప్రజానటుడు నూతన గ్రామీణ సాంస్కృతిక ఉద్యమ మార్గదర్శకుడు, నూతన భారతీయ రంగస్థల సృష్టికర్త, ఫన్‌డాక్టర్ ఆఫ్ నెల్లూరు, యిలాంటి వివిధ శీర్షికలతో ఇతడు అభివర్ణించబడ్డాడు.

ఇతని ప్రదర్శనలకు ప్రజలు అప్రయత్నంగా తరలి వెళ్లేట్టు ఇతని పేరుప్రఖ్యాతులు ప్రేరేపిస్తూ ఉంటాయి. తమకు తెలియ కుండానే ప్రేక్షకుల దృష్టి ఇతనివైపు కేంద్రీకృతమయ్యేట్టు ఇతని ప్రదర్శనలు వశపరుచుకొంటాయి. ఇతని పాత్రోచిత నటనా నైపుణ్యం, వేషధారణ చాతుర్యం ప్రేక్షకుల కరతాళధ్వనులను ఆకర్షించుకొంటాయి.

నటనలోను, మేకప్‌లోను, అతీతమైన నైపుణ్యంగలవాడు. మాన వతావాది, నాటక ప్రదర్శనలద్వారా, నాటకవిద్యద్వారా భారత దేశ ప్రజలకు ఎనలేని సేవచేశాడు.

60 ఏళ్లకు పైగా అనుభవంగల ఈ వినోదనటుడిని, వేష ధారణ నిపుణుని, నాటక రచయితుని, నిర్వాహకుని వింత ప్రపంచాన్ని కాస్సేపు పరిశీలిద్దాం. యితరులు ఎవ్వరూ తలుచుకోని కొన్ని కార్య క్రమాలను యీయన ఎందుకు చేశాడో వాటికి కారణాలేపాటో తెలుసుకోవడం అంత సులభంకాదు. విద్యావంతులేకాదు చదువురాని వారు కూడా మారుమూల ప్రదేశాలలో నివసించే ప్రజలతోసహా వ్యక్తులుగానే కాక ఒక జాతిగా అంతా మేల్కొని, పురోభివృద్ధిని సాధించ డానికి నటులు ఎంతైనా చేయవచ్చునని తన నూతన కల్పనలద్వారా, విజయవంతమైన ప్రదర్శనలద్వారా నిరూపించారు. రంగస్థలనటన వృత్తిగా గౌరవ ప్రదమైనదని, ఉపయోగకరమైనదని, సంఘసేవకు ఇదికూడా ఒకమార్గమని గుర్తింపు పొందడానికి ఇతడు యెంతో కృషి చేశాడు. ఇతడొక పత్రికా సంపాదకుడు, హాస్యరచయిత, తత్వజ్ఞుడు కూడా.

విదేశయాత్రలు

ఇతడు తన కళను నముద్రాలు దాటించి తీసుకొని వెళ్లాడు. భారతదేశంనుండి ప్రప్రథమంగా నర్తకులు, గాయకులు, పాటకులు, వాయిద్యకులు గల ఇరవైతొమ్మండుగురు కళాకారుల ప్రతినిధి వర్గంలో ఏకనటప్రతినిధిగా 1953లో చైనా వెళ్లాడు. ఇతడు

హాస్యాన్ని ప్రదర్శించి చైనావారిని నవ్వించి కవ్వించి వారి మెప్పును గౌరవాన్ని పొందాడు. మేకప్‌స్పెషలిస్టుగా 1967లో ఇతడు రష్యా సందర్శించాడు. అక్కడ ఇతడు తన మారువేష చిత్రపటాలను అనేక కేంద్రాలలో పంచిపెట్టినాడు. జవహర్లాల్ నెహ్రూగా రష్యా ప్రజల యెదుట ప్రత్యక్షమై తన వేషధారణా నైపుణ్యానికి వారి ఆదరాభిమానాలను, మెప్పును పొందాడు. "ప్రభుత్వ రాయబారులు, రాజకీయ నాయకులకు వీలుకాని మార్గాలద్వారా విదేశీయుల హృదయాలలోనికి కళాకారులు ప్రవేశించగలరు" అని, (జాక్‌కోస్ట్ అన్న వాక్యం) పాక్ పశ్చిమాలకు వంతెనలు నిర్మించగలవారు కళాకారులు కావచ్చుననీ, వివిధ దేశాల ప్రజలమధ్య స్నేహాన్ని, అవగాహనాన్ని పెంపొందించడానికి ప్రదర్శక కళాకారుల సంచారాలు ఉత్తమమార్గాలనీ ఈ రెండు పర్యటనానుభవాలవల్ల ఇతనికి ఒక అభిప్రాయం ఏర్పడింది.

మేకప్ మాంత్రికుడు

రంగస్థలంపైన, చిత్రాలలో, నటించేవారికి మేకప్ ఒక సహాయ సహకార కళగా ఇంతవరకు వుంటూ వచ్చింది. అయితే ఇప్పుడు దానిని ఒక ప్రత్యేక స్వతంత్రకళగా డాక్టర్ చంద్రశేఖరం అభ్యసించి దానికొక న్యాయం ప్రతిపత్తిని చేకూర్చాడు. తన ముఖంపైనే కొన్ని ప్రయోగాలను చేసి, ఎనభైవేషాలు వేశాడు. వీటిలో దేశవిదేశ ప్రముఖుల వేషాలు కూడా ఉన్నాయి. గొప్ప సృజనాత్మకమైన ఈ కళలో గల అవకాశాల గురించి భారతదేశంలోని, విదేశాలలోని ప్రజలు ఆలోచించేటట్టు ఇతడు చేశాడు. ఈ కళను ప్రజాప్రియం కావించి, దీనిని పుస్తకాలద్వారా, పోస్టర్ల ద్వారా, ఎక్సిబిషన్‌లద్వారా ప్రత్యక్ష నిరూపణ ద్వారా ప్రజాస్వామ్య మొనరించిన భారతీయుడు ఇతడొక్కడే అని చెప్పటం అతిశయోక్తిగాదు.

ఏకనట రంగస్థలం (బహుపాత్రాభినయం)

నటనలో ఇతని నైపుణ్యం ఉన్నతస్థాయి గలది. తన ఇరవైవ

ఏట మొదటిసారి రంగస్థలంపై అడుగంటి వివిధ రకాలైన ఇంగ్లీషు నాటకాలలోను (షెక్స్పియర్, షెరిడన్, మోలియర్ నాటకాలతో సహా) కొన్ని తెలుగునాటకాలలోను, స్త్రీ, పురుష పాత్రలను ఇతడు ధరించాడు.

నిరూపమానమైన బహుపాత్ర నటుడుగా, (monoactor) త్వర త్వరగా వేషాలను మార్చే నిపుణుడుగా (Quick change expert) ఇతడు దేశంలో ఒక ప్రత్యేక ప్రఖ్యాతిని సంపాదించుకొన్నాడు. 1929లో మొట్టమొదటసారి తన సొంత ప్రదర్శనను ఇచ్చాడు. ఈ యాత్రయిదు ఏళ్ళలో మనదేశంలో వివిధరాష్ట్రాలలో పర్యటించాడు. అనేక నగరాలను ఇతడు సందర్శించి, విశ్వవిద్యాలయల్లోను, కళా శాలలలోను, సాంఘిక, విజ్ఞాన సంఘాలలోను, పిల్లల ఆనందంకోసం పాఠశాలల్లోను కూడా తన అద్వితీయమైన కళ ప్రదర్శించాడు. ప్రఖ్యాత పురుషులైన డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ కజిన్స్, రైట్ ఆనరబుల్ వి.ఎస్. శ్రీనివాసశాస్త్రి, డాక్టర్ పి.వి రాజమన్నార్, శ్రీమతి సరోజినీనాయుడు, అనేకమంది వైస్ ఛాన్స్లర్లు ప్రిన్సిపాళ్లు, కాలేజీప్రొఫెసర్లు, హైకోర్టు జడ్జీలు అడ్వకేటులు డాక్టర్లు మొదలగువారేకాక ఉదయశంకర్, పృథ్వీరాజ్, బలరాజ్సహాని, బాలమురళీకృష్ణ వంటి అనేకమంది గొప్ప కళాకారులు ఈతని ప్రదర్శనలను శ్లాఘించిన వారిలో ఉన్నారు.

యాలా పలురకాల ప్రేక్షకుల మన్ననలను ఇతడు పొందాడు. అనేక మానపత్రికలు ఇతనిని ప్రశంశించాయి. పాత్రోచిత హాస్య నటుడుగా ఈతడు ఖ్యాతిని సంపాదించుకొనడమేగాక ప్రపంచ విఖ్యాత హాస్యనటుల జాబితాలోనికి ఎక్కాడు.

సంచార ప్రజానాటక రంగం

విద్యావంతులతోబాటు, కార్మికులను, కర్షకులను గూడా అనందపరచి వారి మెప్పును పొందే సామర్థ్యం ఈయనకు ఉండడం

ప్రత్యేకంగా గమనించవలసిన విషయం. ముగ్గురు నలుగురు నటీ నటులగల చిన్నబృందంతో ఇతడు పల్లెలకు, పారిశ్రామిక వాడలకు, గనుల ప్రాంతాలకు, నాటకానందంకోసం వాచిపోయిన యితర నివాస ప్రాంతాలకు వెళ్లి వారి యిండ్లమధ్యే నాటకాలతోపాటు పాటలు గల కార్యక్రమాలను ఇచ్చి సామాన్య ప్రజానీకానికి వినోదాన్ని చేకూర్చి వారిలో సాంస్కృతిక చైతన్యాన్ని కలుగజేశాడు. ఈ దివ్య కార్యక్రమాలవల్ల అన్ని తరగతుల వారినుండి ఇతనికి అభినందనలు లభించాయి. ఇంగ్లండులోని నాటక నిర్మాతలలో ఒక ప్రముఖుడు అయిన నార్మన్ మార్షల్ ముప్పైఅయిదు సంవత్సరాల క్రితం వ్రాసిన లేఖను ఇతడు అత్యంత విలువైన ప్రశంనగా భావిస్తున్నాడు. "అనేక విధాలైన కష్టాలను ఎదుర్కొంటూ ఏకాకిగానే సొంతపద్ధతిలో ప్రదర్శనలను సృష్టించుకోవడంలోను ప్రదర్శించడంలోను మీ ధైర్యాన్ని పట్టుదలను నేనెంతో గొప్పగా అభినందిస్తున్నానని తెలియ చేస్తున్నాను. మీ ఉదాహరణ ఇతరులను ప్రేరేపించగలదని, ముందు ముందు ఒకానొక రోజున ఒక నూతన భారత రంగస్థల నిర్మాతగా ప్రజలు మిమ్మల్ని గుర్తించగలరు అని, నేను మనసారా భావిస్తున్నాను" అని ఆయన ఆ లేఖలో వ్రాశాడు. యిటువంటి మహాను భావుడు ఆంధ్రుడు అయినందుకు అందరూ గర్వించాల్సిన విషయం.

నవ్వుద్వారా సంఘ సేవ

"నవ్వడానికి అభ్యంతరం లేని దేవాలయం రంగస్థలం" అని బెర్నాడ్‌షా ఎప్పుడో అన్నాడు. సుఖసంతోషాలను ప్రసాదించే బల వర్ధక ఔషదంగా ఇది శరీరంమీద మనస్సు మీద పని చేస్తుంది. నవ్వు ప్రజలమీద కలిగించే ప్రభావంమీద డా. చంద్రశేఖరానికి గట్టి నమ్మకముంది. తనలోనే ఉండే స్వర్గానికి నవ్వడం ఒక మార్గ మని, తాత్కాలికంగానైనా ప్రాపంచిక విభేధాలను మానవులు మరచి పోయేటట్లు అది చేస్తుందని ఇతడు అంటాడు. వివిధ దేశస్తులమధ్య, వివిధ మతస్తుల మధ్య, వివిధ రాజకీయ దృక్పథాలు గలవారిమధ్య,

గొప్ప పేదవారి మధ్య, స్నేహాన్ని, అవగాహనను ఇది పెంపొందించ గలదని, భగవంతుని రాజ్యంలో ప్రజలు అందరూ ఒకటేనన్న భావాన్ని వారిలో కలగజేస్తుందని అతని పూర్తినమ్మకం. అందువల్లనే హాస్యరస ప్రధానమై నవ్వు గలిగించే రచనలనే ఇతడు తన ప్రదర్శన లకు ఎన్నుకొన్నాడు. అన్ని తరగతుల ప్రజలను నవ్వించడానికి గత యాభైయేళ్లగా ఇతడు చేయగలిగినదంతా ఒక తపస్సుగా చేస్తున్నాడు.

అనేకమంది ఉన్నత మేధావులు, రచయితలు, తత్వజ్ఞులు నటులు నవ్వుకు అర్పించిన అభినందనల వలన నవ్వు యొక్క సాంఘిక వైద్య విలువలపైన ఇతనికున్న విశ్వాసం మరింత దృఢ పడింది. ఇంగ్లండ్‌లోని ప్రముఖ హాస్య నటీ మణులలో ఒకరైన మిస్ అథెనెసేలర్ "ది క్రాఫ్ట్ అఫ్ కామెడీ" అనే గ్రంధంలో వ్రాసిన విలువైన వాక్యాల వైపు ఇతడు మన దృష్టిని సారింపమంటున్నాడు.

"ఆరోగ్యాన్ని ప్రసాదించే నవ్వులోని గుణాలపట్ల ఎప్పుడూ లేనంత నమ్మకం నాకు ఏర్పడింది. దాని ఉన్నత రూపంలో అది ఓక ఆధ్యాత్మిక మనోబాధ సంహారి. ప్రజల మనస్సులలోని విషాన్ని అది ఎలా విరిస్తుందో, మానసిక బలవర్ధక ఔషధంలాగ అది ఎలా పని చేస్తుందో, మానసిక క్షోభ వచ్చినప్పుడు మనస్సును అదిఎలా స్థిమిత పరుస్తుందో, కృంగిపోతున్న మానసిక వైఖరులను అది ఎలా యథా స్థితికి తెస్తుందో నేను అనేకసార్లు గమనించాను, గుర్తించాను. ఇది యదార్థమని నేను నమ్మి రంగస్థలం నుంచి ప్రజలను నవ్వించే యీ కళను యింకా అభ్యసిస్తున్నాను. దానివల్ల నేను ఎంతో ఆనందాన్ని పొందుతున్నాను."

నాటక విద్య

నాటకము నటనల సాంఘిక, విజ్ఞాన విలువలను ప్రజలు తెలుసుకొనడానికి, ముఖ్యంగా యువత యువతులలో నాటక పరి జ్ఞానాన్ని ప్రచారం చేయడానికి 'నాటక విద్య' అనే ఒక నూతన

ప్రణాళికను ఇతడు చేపట్టేడు. 1937లో "శ్రీ శకుంతలా డ్రామా అకాడమీ" అనే సంస్థను ఇతడు నెల్లూరులో నెలకొల్పి, నాటకకళకు సంబంధించిన అనేక గ్రంథాలను, పత్రాలు మొదలైన పరికరాలను సేకరించాడు. కొన్నిచోట్ల ఉపన్యాసాలను, ప్రదర్శనలను, ఉత్సవాలను ఏర్పాటు చేయించాడు. గత 14 సంవత్సరాలుగా తన ప్రణాళికలో ఒక భాగంగా 'రంగజ్యోతి' అనే ఒక మాన పత్రికను నడుపుతున్నాడు. విజ్ఞాన వినోదాలను చేకూర్చే ఈ పత్రిక నాటకకళకు, జీవితానికి, వినోదానికి అంకితమైనది. నటన నాటక కళల అధ్యాత్మిక విలువలను గురించి ఇతనికి తనసొంత అభిప్రాయాలు కొన్ని ఉన్నాయి. వాటిని తన పత్రికద్వారా ప్రజలకు అందజేస్తున్నాడు. నటన ద్వారా దేవుని కనుగొనడం, స్త్రీ, పురుష మానవరూపాలలో వున్న దేవుని అద్భుతలీలలను కనీసం కొంతవరకైనా తెలిసికొనడం సాధ్యమని ఇతడు అంటాడు. "రంగజ్యోతి బుక్స్" అ పేరుతో కొన్ని పుస్తకాలను ప్రచురిస్తున్నాడు.

నాటక గ్రంథకర్త

తెలుగులో అనేక హాస్యనాటికలను, ఆంగ్ల, తెలుగుభాషలలో కొన్ని హాస్య వ్యంగ్య రూపకాలను ఇతడు రచించాడు. వీటిలో అనేకం పత్రికలలోను, గ్రంథ రూపంలోను వెలువడ్డాయి. బహుపాత్ర ప్రదర్శన, పాత్రోచితనటన ప్రజాసంబార నాటకరంగం వీటిని గూర్చి వివరణాత్మక గ్రంథాలు ప్రచురించబడ్డాయి. నటులకోసం ఇతడు రచించిన మేకప్ ఎలా చేసుకోవాలి" అనే పుస్తకం ముద్రణ కావలసి వుంది. కొన్నిఏళ్లక్రితం ప్రచురించబడిన నాటక భగవద్గీత (ఇంగ్లీషు), యిటీవల వెలువడిన ప్లే యాక్టింగ్ & సెల్ఫ్ రియలైషన్ నాటకోపనిషత్తు, కర్మయోగం (తెలుగు) అనే ఇతని పుస్తకాలు ఇతని సొంత ఆలోచనా దృక్పదాలను తెలియపరిచేవిగా యితరుల విషయం ఆలోచనలను రేకెత్తించేవిగా వున్నాయి. నటనయొక్క ఆధ్యాత్మిక విలువలు చక్కగా నిర్వచింపబడ్డాయి కూడాను.

నటనలో శిష్యరికం

ప్రజల ముందు ప్రదర్శన ఇవ్వాలనే ఉత్సుకత, నిగూఢ సామర్థ్యం ఉండి, తగు అవకాశాలు లేని ఉత్సాహవంతులు, యువకులు అయిన నటీనటుల యెడల ఇతడు తీసికొన్న శ్రద్ధ ప్రత్యేకంగా పేర్కొనదగిన ఇతని కార్యకలాపాలలో ఒకటి. కొన్నిపిళ్లక్రితం నిరాశ, నిరుత్సాహపరులైన యువతీ యువకులను తన నాటక బృందంతో గూడ పలు ప్రదేశాలకు తీసుకొని వెళ్లి, తనతో గూడ నటింపజేసి, రంగస్థల అనుభవాన్ని కలుగజేసి వారి శక్తి సామర్థ్యాలను పెంపొందింప జేసికొనే అవకాశాలను వారికి కలుగజేశాడు. వారిలో కొంతమందికి కొద్దో గొప్పో డబ్బును కూడా ముట్టజెప్పి, నేర్చుకొంటూ డబ్బు సంపాదించేటట్టు, సంపాదిస్తూ నేర్చుకొనేటట్టు వారిని తయారుచేశాడు. దీనివల్ల వారికెంతో తృప్తి ఉత్సాహం లభించాయి. వారిలో కొంతమంది సినిమాస్టారులై పేరు ప్రఖ్యాతులను ధనాన్ని సంపాదించుకొన్నారుకూడా. ఇంకా తను నందర్శించిన బాలాబోట్ల నాటకకళలోను, నటనలోను ప్రజలకు ఉత్సుకతను కలుగజేసి నాటక సమాజాల ఏర్పాటుకు దోహదకారి అయినాడు ఇతడు. ఇది ఇతనికి సంతోషదాయకంగా ఉన్నా, వారిలో ఒక్కరు కూడా ఇతని ప్రత్యేక పద్ధతులను, మార్గాలను కొనసాగించపోవడం ఇతనికి ఎంతో బాధగా ఉంది.

కళకు, ప్రజలకు, అంకితం :

ప్రభుత్వంనుండిగాని, కళాకార్యకలాపాలను పెంపొందించడానికి ఏర్పాటయిన ఏ యితర సంస్థనుండి గాని ఆర్థిక సహాయంగాని, ఎటువంటి ఇతర సహాయంగాని, సహకారంగాని, లభించకపోయినా తనజీవిత విధిగాను, దైవారాధనగాను ఇన్నిసంవత్సరాలూ నిస్వార్థ దృష్టితో నటుడుగా నటిస్తూ, ప్రదర్శనా కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇతడు ప్రభుత్వానికి, సహాయక సంస్థలకు చేసిన విన్న

పాలన్నీ వృధా అయినాయి. ఇతని శక్తి సామర్థ్యాలు నాటకరంగంలో ఉన్నవారికి, లేనివారికికూడా ఆశ్చరం కలుగచేశాయి. ఇతని అద్భుత కార్యవిజయాలు కొంతమందిని ఈర్ష్యాపరులను గావించాయి కూడాను. అదర్శాలకు కట్టుబడి వుండడానికి తన ఈదీర్ఘయాత్రలో అనేక అడ్డంకులను ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది. నటనపట్ల విశ్వనీయమైన ప్రేమ, ప్రజలఎడల అభిమానం ప్రజలకు వినోదం చేకూర్చాలనే గాఢమైన అభిలాష ఉన్నందువలన అడ్డంకులతోబాటు కొన్ని దిశలనుండి వచ్చిన నిర్లక్ష్యం, ప్రతికూలం ఆశాభంగం, పరాభవాలు, వెక్కిరింతలు, వీటిని లెక్కచేయక ఓర్పుదీక్షలతో ఎదుర్కొంటున్న ఈ ప్రవారకుని, సాహసపరుని, యోధుని, ప్రయత్నాలు, సాధనలు, చివరకు చాలావరకు ఫలించాయనే చెప్పవచ్చును. ఇతని జీవితతత్వము నత్యాన్వేషణకై ఇతడెన్నుకొన్న రంగంలో ఇతనికిగల అచంచలమైన విశ్వాసం, యితరుల కార్యక్రమాలకు భిన్నమైనట్టి, ఎవరూ చేయనట్టి విశిష్ట సాంస్కృతిక సంపద దేశానికి అందజేయడానికి ఉపకరించాయి. శ్రేష్టమైన కళాసంపద వుండడం ప్రపంచానికి అనవసరం అయినట్టుంది ఇతని విషయంచూస్తే. అంతేకాదు, కళకు అంకితమయినందుకు మెచ్చుకోడానికి పోషించడానికి బదులుగ ఇతరులు యితనిని చూచి అయ్యోపాపం అని జాలిచూపిస్తున్నట్లు వుంది ఇతని స్థితి. అయితే ఇతనుమాత్రం తనదీక్ష దైవారాధన అని, మానవసేవ అని, భావిస్తాడు. భౌతిక దృక్పథంగల ఈ రోజుల్లో నమ్మశక్యంగాని ఒకవింత విషయం ఇది. అతడున్న నిస్సహకార, నిస్సహాయ పరిసరాలను అతని బంధువులు, ముఖ్య స్నేహితులు, అతనికి ఎరుకవరచి, తగిన ఆర్థిక వనరులలేమి దృష్ట్యా తన కార్యకలాపాలనుండి విరమించమని, కనీసం ప్రయాణాలన్నా మానుకోమని వారు కోరినప్పుడు, మెక్కా, జెరూసెలం, బదరీనాథ్‌వంటి అతిదీర్ఘ ప్రదేశాలకు కష్టసుఖాలను, ఖర్చులను లెక్కచేయకుండా వృద్ధులుకూడా తీర్థయాత్రలకు వెళ్తూ ఉంటారుకదా అలాగే నాకు ఇది ఒక తీర్థయాత్ర. అయితే నాకు గమ్యస్థానం అనేది వున్నట్టులేదు. దేహారోగ్యం నాకు అడ్డురానంత కాలం నాశక్తి

సామర్థ్యాలను, నా అనుభవాలను ప్రజలు పంచుకొనకుండా ఉండేటట్లు చేయలేను. ప్రజల ఆనందంలో నాకు దైవం కనిపిస్తుంది. నన్ను ప్రతిఘటించే శక్తులను, ఎదుర్కొనడానికి వాటిని అణచివేయడానికి అదే నాకు శక్తిని ప్రసాదిస్తుంది. అయినా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, ఈ వయస్సులో నేను పడుతున్న శారీరకశ్రమదృష్ట్యా నా కార్యకలాపాలను పరిమితం చేసుకొనాలన్న విషయాన్ని నేను గ్రహించక తప్పదు. అయితే దీనిని విడనాడమని నాకు చెప్పకండి. ఇది నాకర్మయోగం అని ఇతడు తనను తాను నమర్థించుకొంటాడు. "పరిత్యాగంలోకాదు నాకు మోక్షం. వేయి సంతోష బంధనాలలో స్వేచ్ఛాకౌగిలిని నేను పొందుతున్నాను" అనే టాగూరు గీతాంజలి వాక్యాలను ఇతడు ఉదహరిస్తూ వుంటాడు.

ఇంకా, ఇంకా అధికంగా కీర్తి, గుర్తింపు, ధనంపొందాలన్న వ్యామోహం గల ఈ రోజుల్లో ఇది విచిత్ర వేదాంతమే. కీర్తి దానంతట అదే ఇతనికి చేకూరింది. కాని మిగిలిన రెండు, కనీసం వాటిలో ఒకటి అయినా ఇతనికి లభించలేదు.

కార్యశూరత్వం, అచంచల విశ్వాసాలతో, అవరోధాలను ఆశాభంగాలను లెక్కచేయకుండా తన ఆదర్శాలకు అనుగుణంగా తన కార్యాలను నిర్వహించడానికి శ్రమిస్తున్న ఒకానొక మానవుని విచిత్ర కథ ఇది.

కొంతమంది ఇతనిని అద్భుత వ్యక్తిగా భావిస్తారు. కొంతమంది యితనికి మార్మికుడనే ముద్రవేశారు. నేనుమాత్రం దైవాంశ సంభూతుడైన మానవాతీత వ్యక్తిగా భావిస్తాను. వారివారి జీవితకాలాల్లో ఉపేక్షించబడిన అనేకమంది మేధావుల విషయంలో జరిగినట్టుగా కాలమే దీనిని నిరూపించగలదని అనుకోవలసి వస్తుంది.

చంద్రశేఖరం సృజనాత్మక శక్తిగల కళాకారుడు

చంద్రశేఖరంగారి జీవితాన్ని జాగ్రత్తగా పరిశీలించినట్లయితే మనకు యింతకుముందు తెలియని కొన్ని సత్యాలు గోచరిస్తాయి.

నాటక స్కూళ్లలో నటన నేర్చుకొనడం, రంగస్థల కర్మాగారాల్లో (Theatre work shop) తర్ఫీదు పొంది సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడం మొదలైనవి. ప్రతిభాసంపన్నులు కావడానికి గానీ, నటజీవితంలో ఉన్నత స్థానాల్ని పొంది, విజయాలు సాధించడానికిగానీ తోడ్పడడానికి జాస్తిగా వుపయోగపడవని మనం తెలుసుకొంటాం. అంతేకాదు ఒకొక్కసారి నటనలో క్రమశిక్షణ, క్రమబద్ధమైన వ్యక్తిగత జీవితం గొప్ప నటులకు ప్రతిబంధకాలు కూడా కావచ్చునని మనం అనుకోవలసి వస్తుంది.

నాటక రంగానికి సంబంధించిన సభలలోను, చర్చలలోను పాల్గొనకుండానే అప్పటి (1937) నాటకరంగం విషయాల్లో ఏదో లోపం ఉందనీ అయనకు తోచింది. మారుతున్న దేశకాల పరిస్థితులకు అనుగుణంగా కళారంగాల్లో పాల్గొంటూ ప్రజాసామాన్యానికి ఉన్న కొద్ది విశ్రాంతికాలాన్ని సమాజం సక్రమంగా వినియోగించుకొనేట్లు, తను నూతనమైన పద్ధతులు అనుసరించి కృషి చేయడానికి ప్రయత్నించాలి అని అయనకు తోచింది.

తత్వజ్ఞుడు అత్మవిచారంతో కూడిన ఆలోచనాపరుడు కావడం చేత, అయనకు కొన్ని క్రొత్త క్రొత్త ఆలోచనలు తనలోనించే అప్రయత్నంగా వచ్చాయి.

మనదేశంలోను, యితరదేశాల్లోని, చైతన్యవంతులైన మేధావుల అనుభవాలను గూర్చి, కొన్ని కార్యక్రమాలను గూర్చి ఆయన

కొన్ని పత్రికల్లో వదివి ఉత్తేజితుడై, నాటకరంగంలో అడ్డుగోడల్లా ఉన్న పాతపద్ధతులను సాంప్రదాయమును ఛేదించుకొని, నూతనమైన మారాలు అనుసరించడానికి అవసరముందనీ తెలునుకొన్నాడు.

ఆర్థిక అవసరాలలో నంసారబాధ్యతలు గల్గిన ఒక నిరుపేద, అసాధ్యమైన పనులు నిర్వహించడానికి పూనుకోవడంవల్ల ఎటువంటి సమస్యలు ఉత్పన్నమవుతాయో ఆయనకు మొదట్లో తెలియలేదు. వాటినిగూర్చి ఆయన ఆలోచించనూ లేదు. తర్వాత గమనించనూ లేదు. ఆయన ఉన్నతమైన గమ్యస్థానం వెతుక్కుంటూ నమాజం విధించే శిక్షలకు లెక్కచేయక తను నమ్ముకున్న ఆశయాలకు ప్రత్యేక విలువలుయిస్తూ వచ్చాడు. ఆయన సృజనాత్మకమైన ఆలోచనలు గల మేధావి, కళాకారుడు కావడమే వీటికి ముఖ్యకారణం. "సాహసోపేత మైన ఆలోచనలతో కూడి మామూలు మార్గాల్లోగాక, సాంప్రదాయపు నంకెళ్లను ఛేదించుకొని, నూతనమైన అనుభవాలతో, ఒక ఆలోచనలో నుంచి, మరొక ఆలోచనలోకి వెళ్తూ ప్రవాహంలో స్వేచ్ఛగా పయ నించడం" అన్నాడు సర్ఫ్రెడరికీ బార్టెట్ — యిటువంటి వాటినిగూర్చి.

సృజనాత్మక శక్తిని సింప్సన్ ఇలా నిర్వచించాడు "పాతపద తులను గూర్చి ఆలోచించడం మానేసి పూర్తిగా నూతన పద్ధతుల్లో ఆలోచించే శక్తి"

విధి విరామంలేకుండా నిరంతరం కార్యనిమగ్నులు కాకుండా ఉండే, సృజనాత్మకులైన వ్యక్తుల, ఆశయాలను, ఉద్దేశాలను అర్థం చేసుకొనడం చాలా కష్టం.

పదవులు, అధికారం, ఐశ్వర్యం, యిలాంటి వాటికోసం గాని, ఇతర బహుమానాలు మొదలైన ప్రతిఫలంకోసం గాని, యిటువంటి వారు సాధారణంగా తాపత్రయపడరు. తాము చేస్తున్నపని నిరాటంకంగా కొనసాగించడమే అన్నిటికంటే విలువైన, అతిముఖ్యమైన, బహు మానంగా భావిస్తారు.

వాళ్ల ఆశించేది ముఖ్యంగా, వారి ఆశయాలను ఇతరులు పరిగ్గా అర్థం చేసుకోవడం, సహకరించడం, సానుభూతి చూపడం, ఒక్కొక్కసారి వారి ప్రవర్తన వారికే విడదీయరాని సమస్యగా తయారవుతుంది. వారిస్వభావం వారికే అర్థంకాదు. లౌక్యం తెలియకుండా నిర్మొగమాటంగా మాట్లాడటం, ఇష్టంవచ్చినట్లు రచనలు సాగించడం, ఎవరూ సహాయపడక పోయినా, లోకమంతా తనకు వ్యతిరేకంగా ఉన్నా మొండిగా తాముచేస్తున్నపని చేసుకుంటూ పోవడం - ఇలా విచిత్రంగా ఉంటుంది వారిస్వభావం.

చంద్రశేఖరం అలాంటి వ్యక్తుల్లో ఒకరు. స్వతంత్రమైన విభిన్నదృక్పథాలు గల వాడవటం వల్ల తన ఆలోచనలకు, ఉద్దేశాలను, మార్గాలను నిర్భయంగా తెలుపుతూ వుండడం వల్ల అందరికీ దూరమై ఒంటరియైపోయి ఆ అసంతృప్తికరమైన పరిస్థితులనుండి తప్పించుకొనడానికి, బంధుమిత్రులకు దూరంకాకుండా ఉండడానికి, ఏమేమి చేయాలో తెలుసుకోవడానికి కృషి చేయడం అవసరమైంది.

ప్రభుత్వం కళోద్ధరణ కోసరం ప్రారంభింపబడిన సంఘాలు అతనిని నిర్లక్ష్యంగా చూశాయి. అతనిని గుర్తించలేదు. కళాపోషకులుగా చెలామణి అవుతున్న కొంతమంది ఐశ్వర్యవంతులు, వలుకు బడిగలవారు వేదికలపైన ఆయనను ప్రశంసిస్తూ ఉపన్యాసాలిచ్చేవారే కాని వేదికదిగిన తరువాత మరచిపోయేవారు. అటువంటి అగమ్య గోచరమైన పరిసితులలో ఆయన మనస్సు వికలమయ్యేది.

ఆయన మాటలు చేతలు ఎదటివారికి ఎబ్బెట్టుగా నుండేవి. భయపెట్టేవి కూడా. కోపం తెప్పించేవి. వీటినిబట్టి ఆయన ఒకవిధమైన అంతరంగిక బాధను అనుభవించినట్లు అనిపించేది, కనిపించేది. అందువల్ల అప్పుడప్పుడు, ఆవేశంతో ఉద్రేకపూరితుడై, వెఱ్ఱివానివలె ప్రవర్తించేవాడు. తన ఆలోచనలను కార్యక్రమాలను ప్రకటించుకోడానికి ఆవేశాలను, మనసులో అణచుకోడానికి మధ్య జరిగే సంఘర్షణలో సమన్వయం సాధించడానికి ప్రయత్నించేవాడు. తత్వజ్ఞుడు నటుడు

కావడంచేత మానసిక సంఘర్షణను జయించడానికి ఒక పన్నాగం వేశాడు.

ఎక్కువగా చదువుకోని సామాన్య మానవులకు కూడా అర్థమయ్యే భాషలో నాటికలుగా తన భావాలను ప్రకటించడం ప్రారంభించాడు. యాయన రచించిన 'నాటక భగవద్గీత' - 'నాటకోపనిషత్తు', 'నాటక గీతాంజలి' 'కర్మ యోగం', 'బంగారు బొమ్మ' మొదలైనట్టి వినోద వ్యంగ్య రచనలు మానసిక సంఘర్షణలో జన్మించి, మానవ జాతి శ్రేయస్సుకు, సత్యాన్వేషణకూ, వ్యక్తి, సమాజం, యీ రెంటి అభివృద్ధికీ వినోదాన్ని, విజ్ఞానాన్ని కలిగించడానికీ, మారుతున్న దేశకాల పరిస్థితులకు అనుగుణంగా, ప్రజలకు ఉన్న కొద్దివిశ్రాంతి కాలాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు, తను చెప్పే మాటలు చేయదలచిన, చేస్తున్న కృషి ఎంత ప్రాముఖ్యమైనదో అవసరమైనవో తన రచనలద్వారా, ప్రదర్శనలద్వారా మనం గుర్తించేట్లు అయన చేశాడు.

సృజనాత్మకత ఈ అపూర్వ వ్యక్తియొక్క ప్రత్యేకమైన శక్తి క్రమక్రమంగా తత్వవింతనవైపు ఆకర్షితుడైనాడు. ఆయన ఆశయాలు, ఉద్దేశాలు, రచనలు, మార్గాలు, కార్యక్రమాలు వ్యక్తి పరిపూర్ణతకు సంఘశ్రేయస్సుకు, విశ్వమానవకల్యాణికి ఎలా తోడ్పడుతాయో అర్థంచేసుకోడానికి మనం వెంటనే ప్రయత్నించడం ఎంతో అవసరం.

16

వాటక ప్రపంచంలో నవభావాలతో ఒంటరిగా పయనించిన సాహసవంతుడు

చంద్రశేఖరంగారికి నాటకరంగం ఒక పూజామందిరం లాంటిది. నటించడం అంటే ఆయనకెంతప్రేమో, తమ పనిపాటలు వదలిపెట్టి అనక్తితో తన ప్రదర్శనలు చూడడానికి వచ్చే ప్రేక్షకులంటే, ఆయనకంత అభిమానం.

నాటకరంగాన్ని ప్రజలమధ్యకు తీసుకువెళ్లాలనీ తన ప్రతిభను వారిని ఆనందింపజేయడానికీ వినియోగించాలనీ, ఆయన ఎప్పుడూ కలలు గంటూ, నిర్విరామంగా కృషి చేశాడు.

నిష్కల్మష హృదయులైన సామాన్య ప్రజలముందు నాటకాలు ప్రదర్శించడం ఆయనకు బాలా ఇష్టం. తమ కష్టాలన్నీ మరిచిపోయి ప్రేక్షకులు హాయిగా నవ్వడంచూచి ఎంతో మురిసిపోతాడు.

"ఆనందంతో వాళ్లు హర్షధ్వానాలు చేస్తుంటే, ఆనందభరితుడనై ఉత్సాహంతో ఉరకలు వేస్తూ యువకుడైపోతా నేను" అంటాడు. (10-11-85 నాటికి ఆయన వయస్సు సంవత్సరాలు 81 దాటుతాయి.)

అటువంటి ఆనందాన్ని వారు అనుభవించడానికి ఎన్నిబాధలైభరించవచ్చునంటారు చంద్రశేఖరం.

ఆయన ప్రదర్శించిన నాటకాలు, సాధారణమైన నాటకాలకంటె విభిన్నంగా ఉండేవి. ప్రేక్షకులు అభిరుచులను సంతృప్తి పరచడానికి ఆయన ప్రయత్నించలేదు.

వాళ్లు ఏవి చూస్తే బాగుంటుందని తను భావించారో వాటినే ప్రదర్శించి వారి హృదయాలను జయించాడు. ఆకర్షించుకొన్నాడు.

కళాప్రపంచంలో అయనొక సాహస యాత్రికుడు. కొత్త మారాలలో నడిచి, నూతనమైన ఆనంద జగత్తును దర్శించాడు.

విద్యావంతులముందు ఒంటరిగా బహుపాత్రాభినయం చేశాడు. రెండు పాత్రలుండే చిన్ననాటికలను ఒకనటితో ప్రదర్శించాడు. ఉత్సాహవంతులైన కొద్దిమంది నటీనట బృందంతో కష్టజీవులైన కార్మికులకు, రైతులకు ప్రదర్శనలిచ్చాడు.

పద్యాలు పాటలతో పౌరాణిక నాటకాలు విరివిగా ప్రదర్శింప బడే ఆరోజుల్లో (1940-50) అయన ధైర్యంగా వచన సాంఘిక నాటకాలు గ్రామాల్లోకూడా ప్రదర్శించాడు.

కొత్త ప్రశాదేలకు వెళ్లి, కొత్త ప్రేక్షకులముందు, అంతకుముందు వారు ఎన్నడూ చూడని నాటకాలు ప్రదర్శించి వారి అభిమానాన్ని ఆదరణను సంపాదించుకొన్నాడు.

యిందుకు ప్రతిభావంతమైన నటన, క్రమశిక్షణ అవసరం. ధనార్జనే ముఖ్యంగా భావించక కొంతమంది ఉత్సాహవంతులైన నటీనటులు, వ్యాపారదృష్టి లేకుండా, నటనపైనే అభిమానంతో అయనతో సహకరిస్తుండేవారు.

"కేవలం నటనలో ప్రతిభ ఉన్నంత మాత్రాన చాలదు. ప్రేక్షకుల పైన ప్రేమాభిమానాలుండాలి. నటించడంలో నిష్కల్మషమైన ఆసక్తి ఉండాలి. అప్పుడే బంగారానికి మెరుగు పెట్టినట్లుంటుంది" అంటాడు చంద్రశేఖరం.

సాధారణంగా నాటకాలు వేసేవాళ్లెవరైనా ఆయన నాటకాలు చూస్తే ఆశ్చర్యచకితులౌతారు. ఆయన ప్రదర్శనలు, ఆశయాలూ, అన్నీ వారికి వింతగా, కొత్తగా కనిపిస్తాయి.

నాటకరంగంలో అయన ఎన్నో పరిశోధనలు చేసి సిద్ధహస్థ

నాడు. వాస్తవిక దృష్టితో నూతన భావాలతో తన ఉద్యమాన్ని యాభై ఏళ్లపాటు కొనసాగించాడు.

ఇతర ఆదాయం ఏమీ లేకుండా కేవలం నాటకాలపై ఆధార పడి గడిపిన ఆ అర్ధశతాబ్దంలో ఎన్నో సంవత్సరాలు కష్టనిష్ఠురాలతోనే గడిచాయి.

ఆయన ఆత్మ విశ్వాసం సాటిలేనిది. నటన, నవ్వు, మానవుని అంతరాత్మలోనుండి ప్రజ్వలిస్తాయని ఆయనకు గాఢమైన నమ్మకం.

వ్యాపారదృష్టి లేకుండా, నాటకరంగానికి జీవితాన్ని అంకితం చేసి, సమాజానికి సేవచేస్తూ సంస్కృతిని సంరక్షించే నటులంటే, ఆయనకు ఎంతో అభిమానం; వారు వృత్తినటులైనా.

"యువకులైన నటులు ఈనాడు పోటీలో పాలొని బహుమానాలు పొందవచ్చు. ఎంతోఖర్చు పెట్టే ప్రదర్శనలిచ్చి, మంత్రులచేత సినీమాతారలచేత, దర్శకులచేత ప్రశంసలు పొంది, తమపేర్లు బొమ్మలు పత్రికలలో చూచి ఉత్సాహంతో సంబర పడిపోవచ్చు.

ఇలాంటివన్నీ మొదట సరదాగానే ఉండవచ్చు. కానీ అంత కంటె ఉన్నతమైన విలువలకోసం, యువకులు కృషి చేయాలి. నేను యువకుల్ని నిందించడం లేదు. వాళ్లదేమీ తప్పులేదు. యువకుల్ని ఉన్నతాశయాలవైపు మళ్లించే ప్రజ్ఞావంతులు, విజ్ఞానవంతులు, అలో చనాపరులు యిప్పుడు మనకు వున్నారా అని ప్రశ్నించాల్సి వస్తుంది.

పాశ్చత్య పద్ధతులపైన నడిపే పాఠశాలలు నటీనటుల్లోని ప్రతిభను పెంపొందింపజేస్తాయని ఆయనకు నమ్మకంలేదు. "నాటక రంగ కర్మాగారం" (Theatre workshop) అనే పదం వాడడం ఆయనకు ఇష్టం లేదు. నటులను ఫ్యాక్టరీల్లో, యంత్రాలూ, పనిముట్లూ, చేసినట్లు నటులను తయారు చేయడంలో ఆయనకు విశ్వాసం లేదు.

వ్యక్తులుగానీ, సంస్థలుగానీ, నాటకసంఘాలుగానీ నాటక రంగాన్ని గురించి యువతరం తెలుసుకోవడానికి వనతులు కల్పించాలి.

నటనలో తర్ఫీదు పొందడానికి, ప్రేక్షకుల ముందు ప్రదర్శన లివ్వడా నికీ, అవకాశాలు కలిగించాలి. యివి అన్నీ కలిసి మెలిసి జరగాలి.

సంగీత నాటక అకాడమీవారు, కేవలం, విదేశాల నుండి వచ్చే నటీనటుల ప్రదర్శనలు ఏర్పాటుచేయడం, కళాపరిషత్తులు ఏర్పాటు చేయడం, నాటక సంఘాలకు విరాళాలివ్వడం, వృద్ధాప్యంలో ఇబ్బం దుల్లో ఉన్న నటీ నటులకు ఆర్థికంగా సహాయపడడం, ఇలాంటి పనులే గాక, ఇంకా ఎన్నో చేయవచ్చు.

యువతీ యువకుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని గుర్తించి, వారి ప్రతిభను పెంపొందించుకోడానికీ అధ్యయనం చేయడానికీ, పరిశోధనలు చేయడానికీ అవకాశాలు కల్పించి, ఉత్సాహవంతులైన నటీనటులకు ప్రోత్సాహం కలిగించాలి. ఉన్నతాశయాలతో, కళాత్మకమైన కార్య క్రమాలలో ఎంత గాఢన సంకల్పంతో కృషిచేస్తారో, వారి భవిష్యత్తు అంత ఉన్నతంగా ఉంటుందని యువతీ యువకులకు నచ్చచెప్పాలి.

ఆయన ఎన్నో పుస్తకాలు చదివి, ఎంతో మంది ప్రతిభావంతు లైన కళాకారులను కలుసుకొని మాట్లాడి, ఎన్నో కొత్త విషయాలు గ్రహించి అభివృద్ధి చెందాడు.

ఆలాగేయిప్పటి వారు కూడా పరిణితి చెందిన నటీనటుల అను. భవాలను అభిప్రాయాలను, నమ్మకాలను, పద్ధతులను తెలుసుకొని అర్థం చేసుకోవాలి అంటాడు చంద్రశేఖరం.

ప్రఖ్యాత అమెరికన్ నటీమణి శ్రీమతి- 'షార్లెట్ కుష్మన్ వీడ్కోలు సభలో మాట్లాడిన యీమాటలు, చంద్రశేఖరాన్ని ప్రభావి తుణి చేశాయి.

"ఆలోచనల్లోనూ, కార్యక్రమాల్లోనూ, మనఃపూర్వకమైన, గాఢ మైన, ఐక్యత, ఏకాగ్రత, నాజీవిత లక్ష్యంగా కృషిచేశాను అదే నాజీవి తంలో, విజయంలో ఉన్నరహస్యం. కళారంగంలో ప్రవేశించే యువతీ యువకులకు నేనిచ్చే సలహా ఇదే. నాతో సహకరించిన కళాకారులందరు నా అభిప్రాయాలతో ఏకీభవిస్తారని నాకు బాగా నమ్మకం. - కళ శక్తి

వంతమైన ప్రేయసి వంటిది. ఆమెను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయ కూడదు. అధికారం చలాయించ కూడదు. ఆమెకు సంపూర్ణమైన ఆత్మార్పణ కావాలి. అప్పుడే ఆమె కటాక్షవీక్షణాలు ప్రసరింపజేసి విజయ పరంపరలను బహూకరిస్తుంది."—

చంద్రశేఖరం అసాధారణమైన వ్యక్తి. తన ఆశయాలను తను స్పష్టంగా తెలుసుకొని వాటి సాధనకు ఆయన నిర్విరామంగా కృషి చేశాడు. ముప్ఫయిఏళ్లపాటు ఆర్థికంగా ఎన్నో బాధలు పడుతూ కాలం గడపవలసివచ్చినా ఆయన ఆశయాలను, విడనాడలేదు. అకాడమీలు, ప్రభుత్వము, నాటకసంఘాలు, ఆయనను ఎంతో నిర్లక్ష్యంగా చూచినా, ఆయన ఆత్మస్థైర్యాన్ని తగ్గించలేకపోయినవి. కీర్తి ప్రతిష్ఠలతో ఉన్నత స్థితికి వచ్చిన తర్వాత కూడా విమర్శలకు ఆయన చలించలేదు. అట్టి విమర్శలూ, నిర్లక్ష్యమూ, లేకపోయి వుంటే ఆయన ప్రతిభ ఎప్పుడో వికసించి జాస్తిగా రాణించి వుండేవి.

వృద్ధాప్యంలో, 82 ఏళ్ల వయస్సులో కూడా ఆయన నాటక ప్రదర్శనలు, ప్రబోధనలూ, మానలేదు. నూతనమైన ఆలోచనలు, పద్ధతులూ, 'రంగజ్యోతి' మాసపత్రిక ద్వారా ప్రకటిస్తూనే ఉన్నాడు. ఆయన నిష్కల్మషంగా, స్వేచ్ఛగా మాట్లాడుతాడు. ఉపన్యాసాల్లోనూ, ఉత్తరాల్లోనూ, పత్రికలలోనూ, తన సాహసోపేతమైన అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటిస్తాడు. రంగస్థలంపైగానీ, నిత్య జీవితంలోగానీ, ఆయనలో నిరాడంబరత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తూంటుంది.

కాని నిరంకుశత్వానికి తలవంచకపోవడం అచంచలమైన ఆత్మవిశ్వాసం, కళాకారుడుగా ఆత్మ గౌరవంతో ప్రవర్తించడం, యివి అన్నీ అది. లోలోపల్లోనే దాచుకొన్న నిరాడంబరత.

విల్ యన్ జాన్సన్ ఇలా అంటాడు. "ఉన్నతాశయాలు ఎప్పుడూ మొదట హాస్యాస్పదంగానే ఉంటాయి. కాని వాటిని అర్థంచేసుకున్న తర్వాత, అవి ఎంత నిజమైనవో అప్పుడు తెలుస్తుంది" అని. జాన్సన్ అన్నమాటలు యీయనకు వర్తిస్తాయి.

వటుడు - సమాజం

యోటీ లేన్ 'నటుని మనస్తత్వం' అనే పుస్తకం రాసింది.

నటునికి, కళతో, అతని ఆర్థికపరిస్థితులతో, చుట్టూ ఉన్న ప్రపంచంతో, ఎటువంటి సంబంధ బాంధవ్యాలుంటాయో, ఆమె క్షుణ్ణంగా ఈ పుస్తకంలో చర్చించింది. అందులోని కొన్ని అమూల్యమైన వాక్యాలు యివి.

సంఘం నటులను భ్రష్టులుగా పరిగణించి బహిష్కరించింది. అందువలన నటులు సమాజానికి దూరంగానే ఉంటే బాగుంటుందని భావించారు. సమాజానికి దూరమైపోవడం నిజంగా వారికి ఇష్టంలేదు. కాని వారిని సంఘం దేశద్రిమ్మరులుగానూ, వంచకులుగానూ తీర్మానించింది. ఆనిర్ణయాన్ని సంఘం ఇంకాపూర్తిగా ఉపసంహరించుకోలేదు.

కొంతమంది నటులు సంఘంలో గౌరవ మర్యాదలతో బ్రతుకుతున్నమాట నిజమే. కాని, నటన అగౌరవమైన వృత్తిగా చాలామంది యింకా భావిస్తూనే ఉన్నారు.

సహజంగా నటుడు విప్లవకారుడుకాదు. తనవృత్తికి భంగం కలిగించే ఏమార్పునూ అంగీకరించడు. అతని వృత్తే అతనికి పరిపూర్ణజీవితం. అందువల్ల దానిని దృఢమైన విశ్వాసంతో మొండిపట్టుదలతో కాపాడుకుంటాడు. ఎన్ని అడ్డంకులొచ్చినా తనదారిలో తాను త్రోసుకోపోతుంటాడు. ఎటువంటి అపదలైనా ధైర్యంగా ఎదుర్కొంటాడు.

నటనవల్ల ప్రపంచం సునంపన్నం అవుతుంది. తనవృత్తికి తప్ప, దేనికి తలవంచినా ఫలితం ఏమీ ఉండదని నటుడికి తెలుసు.

అందువల్ల నిరంకుశత్వం ఏరూపంలో ఉన్నా నటుడు ద్వేషిస్తాడు. ప్రతిఫలం తక్కువైనా, కళకోసం నటులు ఎన్నో త్యాగాలు చేస్తారు.

చాలామంది నటులకు తమ వృత్తిపైన గాఢమైన అభిమానం తప్ప, ధనం కొల్లలుగా సంపాదించాలనీ, అస్తిపాస్తులు సమకూర్చుకోవాలనీ, ఆసక్తి ఉండదు.

ఒకనాటకం రిహార్సల్స్‌లో, ఒక నిరుద్యోగియైన యువనటుడు, ఆకలిభరించలేక, శోషవచ్చి, స్పృహతప్పి పడిపోవడం నేను గమనించాను.

కొంతమంది నటులు ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా, ఎలాగో నాలుగు రూకలు సంపాదించి, తిండికూడా తినకుండా, తాము ఎన్నాళ్లుగానో చూడాలనుకుంటున్న నాటకానికి టిక్కెట్టుకొని వెళ్లడం కద్దు.

పేదరికం అనుభవించలేక, ఒక్కొక్కసారి, ఒకనటుడు విధిలేక ఉద్యోగం చేయాల్సిన అవసరం రావచ్చు. కాని అది ఎంతోకాలం కొన సాగదు. పదిరూపాయలు వెనకేసుకున్న తర్వాత, ఏదైనా నాటకంలో అవకాశం వచ్చిందంటే, వెంటనే ఉద్యోగాన్ని కాలతన్నేసి, ఎగిరి గంతేసి, నాటకంలో నటించడానికి వెళ్లిపోతాడు.

ఇది ఏదో ఒక్కసారి జరిగే వ్యవహారంకాదు. ఎన్నోసార్లు అలాగే చేస్తాడుకూడా.

ఎన్ని బాధలు పడినా నటుడు నాటకరంగాన్ని వదిలిపెట్టలేడు. దానికి ముఖ్యమైన కారణం, జీవితంలో అతనిని ముందుకు నడిపించే శక్తి అతని సహజమైన ఉద్వేగమే, కాని వివేకంకాదు.

ఎంత ప్రతిభావంతుడైన నటుడైనా మూర్ఖంగా తనకళను వదిలిపెట్టకుండా అంటిపెట్టుకునే ఉంటాడు. లేకపోతే తనవృత్తిలో విజయవంతంగా జీవితం గడపలేడు.

కళకోసం ఆత్మార్పణ చేయలేనివాళ్లు క్రమంగా నీరసించిపోయి, నాటకరంగాన్ని వదిలేయవలసి వస్తుంది.

నటుల ఆర్థిక పరిస్థితులు పరిశీలించాలనే ఉద్దేశంతో, నేను వాళాామంది నటులను కలుసుకొని మాట్లాడాను. వారు చెప్పే జవాబులు వింటుంటే నటులకు తమ ఆరిక పరిసితులను గురించిగానీ సమాజ ఆర్థికవ్యవస్థకూ, తమకూ, ఉన్న సంబంధాల్ని గురించి గానీ ఏవిధం గాను గోచరమై ఉన్నట్లు కనిపించలేదు.

నటించే అవకాశాలు లేక పేదరికం అనుభవిస్తున్న నటుడు సాంఘిక పరిస్థితుల్ని చూచి అసంతృప్తి చెందవచ్చు. కాని ఆ పరిస్థితులకు ముఖ్యకారణాలేమిటో తెలుసుకోవడానికి ప్రయత్నించడు.

అందరూ తనను ప్రేమించాలనీ, గౌరవించాలనీ, పసిబిడ్డలాగా ఆశిస్తాడు. కాని సమాజాన్ని విమర్శించేవారిని సంఘం ప్రేమించదుగా!

సంఘంపైన తిరుగుబాటు చేసినవారిని సంఘం గౌరవించదు. నటనలో అరితేరిన ఎంత ప్రతిభావంతుడైనా, నటుడైనా ఎంత వృద్ధుడైనాసరే పభిపాపలాగే ఆలోచిస్తాడు. తానొక చక్రవర్తిననుకుంటాడు అలా అనుకోకపోతే, అతడు నటుడిగా జీవించలేడు.

యితర వృత్తులవారికన్నా, రంగస్థలనటులు, తమ వృత్తిని వదలకుండా అంటిపెట్టుకొనే ఉంటారు. అందరిలాగా తమ సంసార పరిస్థితుల్ని గురించి ఆలోచించడానికి నటులకు తీరిక, ఓపిక, ఉండవు. అసలు ఇంటిని గురించి అలోచించే శక్తి ఉండదుకూడా.

జాగ్రత్తగా ఆలోచించిచూస్తే, నటుడు విప్లవకారుడు కాడు పైకి కనిపించినా కనిపించకపోయినా అతని అంతరంగంలో తనను సమాజం గౌరవించాలనీ, సమాజంలో తానొక భాగస్వామి కావాలనీ ఆశతో ఎదురుచూస్తూనే ఉంటాడు.

సినిమారంగం, 'ఐశ్వర్యవంతుడైన పినతండ్రి వంటిది మాత్రమే' అని అనుభవజ్ఞుడైన రంగస్థల నటుడు భావిస్తాడు.

నాటకరంగానికి సినిమారంగం ఆర్థికంగా సహాయపడవచ్చు గాని, సాంస్కృతికంగా దానివల్ల ఏమీ ప్రయోజనం ఉండదని అతని పూర్తినమ్మకం.

తన ప్రతిభ మీదా, వ్యక్తిత్వంమీదా, మేధాసంపన్నతమీదా గాఢమైన విశ్వాసంతో ఉరకలువేయలేని నటుడు, క్రమంగా నాటక రంగంలో అడుగున పడిపోతాడు.

కాబట్టి ఏ రంగస్థలనటుడికైనా, ఆత్మాభిమానం వున్నట్టు మనకుతోస్తే మనం ఓర్పుతో సరేనని అంగీకరించి, భరించక తప్పదు.

* * *

'యోటీలేన్' ప్రాసిన ఆ పుస్తకానికి, 'డబ్బుయు-బ్రిడ్జస్-ఆడమ్స్' ప్రాసిన పీఠికలోని కొన్ని వాక్యాలు కూడా చదవండి.

"లేనిదాన్ని ఉన్నట్టుగా భావించడం సమాజనైతిక స్థాయిని బలహీనపరుస్తుందా? సమాజంలో గౌరవస్తుడుగా పరిగణింపబడడానికి నటుడికి అర్హత తగ్గిస్తుందా? ఎందుకంటే, నటుడు, ఏవైతే నీతి నిజాయితీ అనుకుంటాడో, సామాన్య మానవుని దృష్టిలో, అవి భిన్నంగా తోచవచ్చు.

నటుడు ఎంత నిజాయితీగా అద్భుతంగా తను నటించే పాత్రకు పరిపూర్ణమైన న్యాయం కలిగిస్తూ నటించినా, అతనిలో ఉన్న ఏదో విచిత్రశక్తి అతనిచేత ఆఇంద్రజాలం చేయిస్తుంది. నటుడు తన చుట్టూ ఉన్న ప్రపంచంతో రాజీపడకపోవడం ఒకవిధంగా అతనికి స్థిరమైన శక్తిని సమకూర్చవచ్చును.

సామాన్య మానవుడెవడైనా సంఘంలో కలవకుండా వెర్రి వేషాలు వేస్తుంటే, అతనిని మనం పిచ్చానుపత్రికి పంపిస్తాం. కానీ ఎన్నోవిధాలుగా ప్రవర్తించే నటుడికి మానసిక వైద్యుడు ఏమైనా చేయగలడా?

కళలన్నిటిలో నటన ఎంతో ప్రాచీనమైనది. అంతుపట్టనిది. అంచనాలకు అందనిది.

నటన అంటే ఒకరు మరొకరుగా భావించి, తను నమ్మడమే గాక, నిజమేనని అందరినీ నమ్మించడం. అందువల్ల మతగురువులు నటుణ్ణి భగవంతునికి బద్ధశత్రువుగా పరిగణించి, సమాజానికి దూరంగా ఉంచారు. ఎందుకంటే నటుడు భగవంతుని సృష్టినే తారుమారుచేసి పారేస్తున్నాడనే అభిప్రాయం వారిది.

అందువల్ల సమాజంకూడా నటుల్ని పరిపూర్ణంగా నమ్మటంలేదు.

వాస్తవిక జీవితంలో ఒకమనిషి తన పేరుకు బదులు మరొక పేరు పెట్టుకుని తిరుగుతూంటే, చట్టప్రకారం పోలీసులు పట్టుకుని జైల్లో పెట్టవచ్చు.

కాని మరొకడు, అలంకరించబడిన రంగస్థలంపై నిల్చొని రాజువేషం వేసుకోని, తాను డెన్మార్కు యువరాజునని చెపుతూ, (హామ్లెట్) తను గాఢంగా నమ్మడమే గాకుండా, మనల్ని కూడా నమ్మిస్తుంటే "ఆహా! అద్భుతంగా నటించాడు" అని అతనిని మెచ్చుకొని, బహుమానాలు సమర్పిస్తున్నాం. ఎందుకంటే అతడొక నటుడు కాబట్టి. నటసామ్రాజ్యంలోనికి పాస్‌పోర్టు పొంది ప్రవేశం సంపాదించుకొనివచ్చిన విదేశీయుడు. అతనిని కాదనేవాళ్లు ఎవరూలేరు."

పై వాక్యాలు చదువుతుంటే, నాకు చంద్రశేఖరం జ్ఞాపకానికి వచ్చాడు. అతని వృత్తిపైన అతనికిగల గాఢమైన నమ్మకం తన ఆర్థిక స్థితిగతులపైన నిర్లక్ష్యం, అతని ఉద్వేగం, అందరూ తనని ప్రేమించాలని ఆశించే పసిపాపల మనస్తత్వం, నిరంకుశత్వం అంటే ద్వేషం, అన్నీ జ్ఞాపకానికి వచ్చాయి.

వాటక యుద్ధరంగంలో - వీరయోధుడు

చంద్రశేఖరం సంసారభారంతో సతమవుతూ కాలంగడిపే సామాన్య మధ్యతరగతి కుటుంబీకుడు.

అటువంటివాడు నలభై ఏళ్లపాటు నాటక కళకు తన జీవితాన్ని అంకితంచేసి, ప్రభుత్వ సహాయంగానీ నాటక సంఘాల సహాయంగానీ లేకుండా, సక్రమమైన ఆదాయంలేకుండా, తను ఎన్నడూ చూడని దూర ప్రదేశాలకువెళ్లి, కేవలం ప్రేక్షకులపై ఆధారపడి, ప్రదర్శనలివ్వడం వాళ్లాందరికి ఆశ్చర్యం కలిగించింది.

ధనసంపాదనపై ఆసక్తి లేకుండా, కుటుంబ భవిష్యత్తును గురించి ఆలోచించకుండా ఆయన తన ఉద్యమంలో నిమగ్నుడైపోయాడు.

అప్పులతో సతమతమవుతూ, పిల్లల్ని సరిగా చదివించలేక పోయాడు.

1934 లో మున్సిపల్ కమీషనర్ ఉద్యోగానికి అవకాశం వచ్చింది. అనాడు ఆ ఉద్యోగంలో చేరిఉంటే, అందరిలాగే ఆస్తి పాస్తులు సంపాదించుకొని, ఈనాటికి ఉద్యోగ విరమణచేసి, హాయిగా పెన్షన్ తీసుకుంటూ కాలుమీద కాలువేసుకొని కాలంగడుపుతూ ఉండేవాడు.

1945 లో సినిమాలో నటించడానికి గొప్ప అవకాశం వచ్చింది ఒక పెద్ద నిర్మాత ఆహ్వానించాడు. కాని చంద్రశేఖరం అంగీకరించలేదు. అనాడు సినిమా రంగంలో ప్రవేశించిఉంటే ఈనాడు కొన్నిలక్షలు వెనకేసి ఉండేవాడు. ఆయనతో నటించిన యువకులు యువతులు కొందరు సినిమా రంగంలో ప్రవేశించి ఆర్థికంగా ఉన్నతస్థితిలో ఉన్నారు కూడా.

కాని ఈనాడు చంద్రశేఖరానికి సొంతయిల్లు కాని ఆస్తిపాస్తులు కాని లేవు.

ఆయన నాటక రంగానికే తన జీవితాన్ని అంకితంచేశాడు. ప్రేక్షకుల ముందు నటిస్తూ వారిని ఆనందింపచేస్తూ తను ఆనందాన్ని పొందాలని ఆయన తపించేవాడు.

తను నటించేటపుడు ప్రేక్షకులు ఆనందభరితులై తన్మయత్వం వెందుతుంటే, వారిలో దైవస్వరూపం కనిపిస్తుందని అంటాడు చంద్రశేఖరం.

82 ఏళ్ల వయస్సులో కూడా, ప్రదర్శనలివ్వడమే తన జీవిత పరమావధిగా భావించి, నిర్విరామంగా తన ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాడు.

ఆదాయం చాలా తక్కువైనా, తగిన వసతులు లేకపోయినా తరచుగా రైళ్లలోనూ, బస్సుల్లోనూ, ఎంత దూరమైనా ప్రయాణం చేసి శ్రమను లెక్కచేయకుండా వెళ్లి ప్రదర్శనలిచ్చి వస్తుంటాడు.

నాటకరంగానికి సేవచేయడంకోసం 1972 నుండి, 'రంగజ్యోతి' మాసపత్రిక నడుపుతున్నాడు. నాటకరంగానికి సంబంధించిన ఎన్నో నూతనమైన పద్ధతులు పత్రికద్వారా వివరిస్తూ, అసిధారావ్రతంలాంటి పత్రికా నిర్వహణ కొనసాగిస్తూనే ఉన్నాడు. వెయ్యికాపీలు అచ్చువేసి, కొందరికి పోస్ట్ ద్వారా పంపిస్తాడు. కొందరికి న్వయంగా వెళ్లి ఇస్తాడు. చందాలద్వారా, ప్రకటనలద్వారా వచ్చిన ఆదాయం చాలదు. అప్పుడప్పుడు నాటక ప్రదర్శనలపై వచ్చిన ఆదాయం చాలామటుకు పత్రిక కోసరం ఖర్చుపెట్టాల్సి వుంటుంది. పత్రికా నిర్వహణ ఎంతో కష్టంగా ఉంది. కాని పత్రికను ఆపివేయాలంటే ఇంకా కష్టంగాఉంది, అంటాడు.

సాంస్కృతిక కార్యక్రమాలద్వారా ప్రజలలో చైతన్యం కలిగించాలని తాపత్రయపడే కళాకారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఒక్కొకసారి ఎవ్వరిసహాయం ఉండదు. గుర్తించేవారూ వుండరు. నిజాయితీపరుడైన కళాకారుడు నిరాశతో నిస్పృహతో క్రుంగిపోయే సంఘటనలు ఎన్నో ఎదుర్కోవాల్సి వస్తుంది.

మనదేశంలో ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులున్నారు. వారిని సరిగా అర్థంచేసుకొనేవారు లేక, ఆర్థికంగా సహాయపడేవారులేక, వారి ప్రతిభ బూడిదలో పోసిన పన్నీరులా అవుతుంది. ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషిచేయడం, భవిష్యత్తుపై గాఢమైన నమ్మకం, ఉన్నపుడే కళాకారుల ప్రతిభ మూడుపువ్వులూ ఆరుకాయలుగా అభివృద్ధిచెంది రాణిస్తుంది.

ఎన్నో అవాంతరాలను తుఫానులను ఎదుర్కొని చంద్రశేఖరం ఈ సత్యాన్ని గ్రహించాడు. వ్యతిరేకశక్తుల్ని అర్థంచేసుకున్నాడు. సానుభూతిలేని సమాజాన్ని గమనించాడు. కళారంగాల్నికూడా రాజకీయవేత్తలు ప్రత్యక్షంగా దురాక్రమణచేసి అధికారం చలాయించడం కళ్లారా చూచాడు. నిరంకుశులైన ప్రభుత్వాధికారులు, నూతనమైన పద్ధతుల్ని అర్థంచేసుకోలేక నిర్లక్ష్యంగా తోసివేయడాన్ని చూచి విచారించాడు. దుర్భరమైన ఆర్థిక, సాంఘిక పరిస్థితుల్ని ఎదుర్కున్నాడు.

తనచుట్టూఉన్న వ్యతిరేక శక్తుల్ని చూచి అయన నిరుత్సాహపడక పోవడానికి బదులు ద్విగుణీకృతమైన ఉత్సాహంతో పట్టుదలతో, తన ప్రతిభను పెంపొందించుకొని, నూతనమైన పద్ధతుల ద్వారా ప్రదర్శనలు ప్రారంభించాడు.

కళ, కళ కోసమే అనే నమ్మకాన్ని వదిలి సమాజాభివృద్ధి కోసం కళను సమర్పించి, ధన్యుడైనాడు. తన ఆశయ నిర్వహణకోసం, అయన ఎన్నో త్యాగాలు చెయ్యాల్సి వచ్చింది.

ప్రజలకు ఆనందం కలిగించడానికీ, సాంస్కృతికంగా అభివృద్ధి పరచడానికీ, కళ, మహోన్నతమైన సాధనమని అయన గ్రహించాడు.

కళను తన ఆరాధ్యదైవంగా భావించి, కళకు భృత్యుడు, భక్తుడు అయినాడు. కాని కళను తన బానిసగా చేసుకోలేదు.

పరిస్థితుల ప్రభావానికి తట్టుకోలేక, తన ఆశయాన్ని కాస్త దూరంగా పెట్టి, కళద్వారానే తన ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచు

కోవాలని ప్రయత్నించిన సందర్భాలు కూడా ఆయన జీవితంలో లేకపోలేదు.

ఆ ప్రయత్నాలు అన్నీ విఫలమైనాయి. అందువల్ల అగోచర మైన శక్తి ఏదో తనను బంధించివేసిందనీ దానినుంచి తప్పించుకోడం సాధ్యం కాదేమోనని తెలుసుకొన్నాడు.

యిప్పుడు కూడా, ఆయన నిర్విరామంగా కృషిచేస్తూ యువ తరాన్ని చైతన్యవంతం చేయాలనే ఆశయంతో, తన అనుభవాలను వారికి అందిస్తున్నాడు. తన పత్రికద్వారా ఏన్నో నూతనమైన పథ కాలను, ప్రభుత్వానికి సూచిస్తున్నాడు. కాని ఎవ్వరూ ఆయన సలహా లను పాటించడంలేదు.

"ఎవరు గుర్తించినా గుర్తించకపోయినా, నా అంతరాత్మ ప్రేరేపణతో నేను నా అనుభవాలను, అభిప్రాయాలను, ప్రకటిస్తు న్నాను. కొంతమంది నిర్లక్ష్యం చేసినంతమాత్రాన వాటి ప్రాముఖ్యత తగ్గిపోదు.

నేను మరణించిన తర్వాతనైనా, ముందుతరాలవారు నా అభిప్రాయాలను, ఆశయాలను గుర్తించి, సామాజిక అభివృద్ధికోసం వినియోగిస్తారని నాకు నమ్మకం ఉంది. కళాకారుల జీవితాలు పరిశీలిస్తే, చరిత్రలో ఇలాంటి సంఘటనలు ఎన్నో కనిపిస్తాయి. నా కార్యక్రమాలు నిర్వహించడానికి, ఒకరి దగ్గరకు వెళ్ళి చెయ్యి చాచ కుండా ఉంటే అంతేచాలు. అప్పుడే నాకు నిజమైన ఆనందం కలుగు తుంది" - అంటాడు చంద్రశేఖరం.

ఒక మానవుని ఉన్నతాశయాలకూ, దేశకాల పరిస్థితులకూ సాంఘిక ఆర్థికవాతావరణానికి మధ్య తీవ్రమైన సంఘర్షణ 'ప్రతిభ'గా వికసిస్తుంది.

ఈ ప్రతిభావంతుడైన కళాకారుడు, తన ఉన్నతాశయాలను ఆచరణలో పెట్టడానికి, ఎంతో శ్రమపడవలసి వస్తున్నదంటే, విచారం కలుగుతుంది.

అయన కృషికి తగిన ప్రోత్సాహం, ఈనాటికీ కనిపించడం లేదు. కాని అయన నిరుత్సాహపడకుండా అధైర్యపడకుండా, ఆధ్యాత్మిక సాధకునివలె కృషిచేస్తూనే ఉన్నాడు.

మహిమాన్వితమైన కళాసౌందర్యము, కళాకారుని ఔన్నత్యము ఏనాటికైనా దృగ్గోచరమవుతుందని ఎదురుచూస్తూ తన అన్వేషణ కొనసాగిస్తున్నాడు.

కాని మానవసహజమైన ఆవేశంతో అయన అప్పుడప్పుడు కోపోద్రిక్తుడై పోతుంటాడు. అయన రచనల్లోనూ, ఉపన్యాసాల్లోను ఆవేశపూరితమైన వాక్యాలు ఆటంబాంబుల్లాగా నిరాటంకంగా దొర్లుతుంటాయి. కాని అయన మాటల్లోని అణుశక్తి సమాజశ్రేయస్సుకు ఉపయోగపడేదేకాని విధ్వంసక శక్తి కాదు.

అయన ఉన్న పరిస్థితులలో, ఏ కళాకారుడైనా ఉన్నట్లయితే, నిరాశావాదిగానో, విప్లవకారుడుగానో తయారై ఉండేవాడు.

దేశభక్తిపూరితుడైన కళాకారుడు కావడంచేత, ఆధ్యాత్మిక దృష్టి కలవాడవడంవల్ల, అగోచరమైన అజ్ఞాతశక్తి ఏదో తనను నడిపిస్తోందనే గాఢమైన నమ్మకంతో అయన నిరాడంబరమైన జీవితం గడుపుతున్నాడు.

అదొక అంతంలేని యాత్ర. కఠినమైన ఆ యాత్రలో బాట సారిలా పయనించడమే విజయాన్ని సాధించినట్లు.

కాన యిది అయనకు ఆత్మసంతృప్తి కలిగించలేదు. తనను అర్థంచేసుకొని, ప్రేమించి, తనకు తోడుగా పయనిస్తూ, కళాత్మకంగా ఆనందశిఖరాలను అందుకొనే మిత్రులెవరైనా తనకు తోడుగా చైతన్యవంతులై తనతోపాటు ఈ అంతంలేని యాత్రలో పయనిస్తారేమోనని ఆ కళా సామ్రాజ్యంలో తనతో చేతులు కలిపి రాగల నహచరుల కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నాడు. అటువంటి వారు ఎవరైనా ఉన్నారేమో కాలమే నిర్ణయించాలి.

మహాకవి, తత్వజ్ఞుడైన శ్రీ అరవిందుడు, "ఆహ్వానం" అనే గేయంలో ఇలా అంటాడు.

"రండి! నాతో వచ్చే మిత్రులెవరో రండి!
ఝుం ఝూ మారుతాలు వీస్తూ
గాలివానలు ఎడాపెడా కొడుతూ
కాలిక్రింది భూమి కదిలిపోతుంటే
ఎవ్వరూ నడవని ముళ్లబాటల్లో
రాళ్లూరప్పల మధ్య
నదులూ పొదలూ దాటుకుంటూ
దూరపు కొండలపైకి
ఎముకలు కొరికేచలిలో
మంచులో,
నాతో కూడా నడిచే
వీరులైన మిత్రులెవరైనా వున్నారా, రండి!
చేతులు కలపండి.

ఆపదలే నా సామ్రాజ్యం
ఏకాంతమే నా ఏకైకమిత్రుడు.
నుడిగాలులు వీస్తుంటే లెక్కచేయక
ఆడుకుంటూ పాడుకుంటూ
ఉన్నత శిఖరాల్ని
నాతో కూడా అధిరోహించే
మిత్రులెవరైనా వున్నారా రండి! చేతులు కలిపి రండి

కొండ శిఖరాలకు, తుపానులకు,
రాజాధిరాజును నేను.
సగర్వంగా పయనించే
స్వేచ్ఛా శక్తిని నేను.

ఆపదలకు బంధువై
ఎవ్వరికీ తలవంచని వీరుడు
నా సామ్రాజ్యంలో
భాగం పంచుకొనే ధీరుడు
నా ప్రక్కనే నడుస్తూ
నాకు తోడుగా రావాలి.
నా ఆత్మ,
అమరమైన కోటిసూర్య ప్రభాతేజము.
నా శరీరం
దైవం చేతిలోని
శక్తివంతమైన ఆయుధం."

చంద్రశేఖరం ఆహ్వానం కూడా యిటువంటిదే.

కాని.....

దివ్య సందేశము

చంద్రశేఖరంగారిని అప్పుడప్పుడు, నిరాశ, నిస్పృహలు అవహిస్తుంటాయి.

ప్రభుత్వంనుంచి గానీ, ఇతర సంస్థలనుంచి గానీ, తగిన ప్రోత్సాహ, సహకారాలు లేకపోవడంచేత, తన ఆశయాలు వదిలి పెట్టడానికి మనసొప్పక, అయన అప్పుడప్పుడు నిరుత్సాహంతో ఆలోచిస్తూ కూచుంటాడు. ఒకరోజు అటువంటి స్థితిలో ఉండగా, ఒక మిత్రుడు ఒక పుస్తకం పంపించాడు.

అది జి. జనరాజదాసు వ్రాసిన పుస్తకం.

పుస్తకం మొదటిలో మిత్రుడు ఇలా వ్రాశాడు. "నీ కొక విన్న బహుమానం పంపిస్తున్నాను. నీకు సంబంధించిన వాక్యాలు పేజీ ప్రక్కన గుర్తించి ఉన్నాను. నీవు అపుడప్పుడు అనుకున్నట్టుగా, నీ జీవితం ఎన్నటికీ వృధాకాదు. కొంతకాలం తర్వాత దేశం నీ మార్గాలను తప్పకుండా గుర్తిస్తుంది, వుపయోగించుకొంటుంది.

పేజీ ప్రక్కన గుర్తింపబడిన వాక్యాలు ఇవి,

"మనం ఒక దశలోనుండి, మరొకదశలోనికి అభివృద్ధి చెందుతాము. ఒక ఉన్నతమైన స్థితికి ఎదిగి, జీవించడం సాధ్యమైన తర్వాత, ఈ పెరిగినదశ మాత్రమే మనకు నిజమైనది. ఇంతకు పూర్వం ఉన్నదశ, మనకిప్పుడు నిజంకాదు.

ఈ మాటలు నీకు సరిగ్గా సరిపోతాయి. ఎందుచేతనంటే, నీవు ఈలోకంలో బ్రతుకుతున్నా, ఈలోకంకంటే ఉన్నతంగా పెరిగావు. ఒక ఉన్నతమైన మానసికస్థితిలో పనిచెయ్యడం, జీవించడంనీకు సాధ్య

మైంది. అందువలనే నీవు ఆశావాదివి. ఆశావాదం అంటే నీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని కాక, అంతకంటే ఉన్నతమైన లోకాల్ని ఊహించి దృఢనిశ్చయంతో, ఆ ఉన్నత లోకంలోనికి ప్రవేశించి అందులో జీవిస్తున్నావు. నిత్యకృత్యాలతో బాధ్యతలతో నీచుట్టూ ఉన్నలోకంలో యితరులతో కలిసిమెలిసివుండే జీవితం ఒకటి. అదే ప్రపంచం నీ సృజనాత్మక దృష్టికి నీ వూహకు మరొక విధంగా కనబడుతుంది.

మనకు వాస్తవంకాని యీ ప్రపంచం మనకు అవసరంలేదని కాదు. అయితే మనంపెరిగిన ఉన్నతమైన వాస్తవ ప్రపంచం మీద దాని ఉపయోగం ఆధారపడి ఉంటుంది.

ఆ ఉన్నతమైన ఊహాలోకం మనల్ని అనునరించే ఉంటుంది. కాని అప్పుడప్పుడు మెరుపుమెరిసినట్లుగా మాత్రమే మనం దానిని చూడగలం.

సత్యమైన ఆ లోకంలోనికి నువ్వు ఇప్పుడే ప్రవేసించావు. అందువలననే నీవు ఉన్నతస్థితికి చేరుకోవాలని ఎదురు చూస్తున్నావు. ఆ ఎదురు చూడడంలోనే ఔన్యత్యం ఉంది. ఆ ఔన్యత్యమే దైవాంశ.

స్వార్థ రహితంగా నిన్ను ముందుకు నడిపించేది ఆ దైవాంశే. నీవు ఒకరికి సహాయము చేసినా, ఊహించినా, సృజనాత్మకంగా సృష్టించినా, ప్రేమించినా, నీ జీవితాన్ని నడిపించేది ఆ దివ్యశక్తి మాత్రమే.

ఆశావాదికి, స్థూలమైన యీ ఆకారాలకంటే ఊహలే ప్రధానమైనవి.

'ఈ లౌకిక ప్రపంచంతో పూర్తిగా బ్రతకడం నీకు సాధ్యం కాదు' అని ఆలోచించే స్థితికి నీవు చేరుకున్నావు. నీవు ఒక గౌరవనీయమైన వృత్తిలో స్థిరపడ్డావు. నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని నీ జీవితం హాయిగా గడుస్తుంది అని నీకు తెలుసు.

అటువంటి విజయం మాత్రమే పొందటానికి కృషిచేయాలని నీవు భావించడంలేదు. ఎన్ని కష్టాలొచ్చినా, అవమానాలు ఎదురైనా లెక్క

చెయ్యకుండా, నీవృత్తిలో, నీ ఆదర్శాలను సాధించాలని నీవు కలలు గంటున్నావు.

ఇప్పుడు నీవు ఉన్న మానసిక స్థితిలోనే, కొన్నివందల మంది ఉన్నారు. కాని వారికీ నీకూ చాలా భేదం ఉంది. నీ ఆశయాలకు నిన్ను బద్ధుణిగా చేసేది నీఊహా శక్తికాదనీ, క్షణమాత్రంగా దృగ్గోచరమవు తున్న ప్రభువు యొక్క దివ్యశక్తే అనీ నీవు గాఢంగా నమ్ముతున్నావు.

ఈ ప్రభువు నిజంగా ఉన్నట్లయితే, అతనిని నీవు అర్థం చేసుకో గలిగితే, అతనికి సర్వం సమర్పించి చరితార్థుడవు కావాలని నీవు కోరుకుంటున్నావు.

ఎక్కడో ఒంటరిగా, అడవుల్లోనో, ఆశ్రమాల్లోనో కూర్చొని ధ్యానిస్తూ ఆ ప్రభువును దర్శించడం సాధ్యంకాదని నీకు తెలియక పోలేదు. నీసంగతి మాత్రమే నీవు ఆలోచించుకోవడం నీకు సాధ్యం కాదు. నీమీద చాలామంది ఆధారపడి ఉన్నారు. వాళ్లకోసం నీవు ఏదో ఒక వృత్తిని అవలంభించాలి.

వృత్తిలో లీనమై పనిచేస్తూనే ఆ ప్రభువును సేవించడం సాధ్యమవుతుందేమోనని నీవు ఆశిస్తున్నావు. ప్రతి మానవుని ఆత్మ మరొకని ఆత్మకు ఏదో ఒక సందేశాన్ని ఇస్తుంది. నేను యిప్పుడు చెప్పినవి నేను నీకిచ్చిన సందేశాలే! నిజంగా ఇవినాకు ఇతరుల ఆత్మల నుండి లభించినవే. ఇతరులు అన్నదమ్ములుగా నాకిచ్చిన నందేశా లను నేను నిన్ను సోదరునిగా భావించి, అందిస్తున్నాను.

ఆ పుస్తకంలోని యీ వాక్యాలు చంద్రశేఖరానికి తన ఆశయాలమీద, కళాకార్యక్రమాల మీద, జీవితం మీద, మరీ మరీ నమ్మకం కలుగచేశాయి.

ప్రభుసందర్శనం

చంద్రశేఖరం తన దైవాన్ని ఒక మానవ రూపంలో దర్శించాలని ఆశించాడు అంటే, ఏదో సాధువుగా, బాబాలాగా, స్వామిజీలాగా నన్యాసిలాగా, గడ్డం, మీసాలతో, కాషాయవస్త్రాలతో కాదు.

ఆధునికుడైన ఒక వ్యక్తిగా, భార్యా పిల్లలతో సంసారం చేసే ఒక గృహస్థుడుగా, నవనాగరికునివలె దుస్తులు ధరించి, సాధ్యమైతే ఒక నటుడుగా, ప్రేక్షకులను ఆనందింపచేస్తుంటే చూడాలని అనుకున్నాడు.

ఒక్కొకసారి ప్రభువును ఆరూపంలో మనస్సులో అనుకొని, అతని రూప దర్శనం కోసం ప్రార్థించేవాడు. తనకోరిక ఫలించనపుడు, ఆవేదనతో కన్నీరు కార్చేవాడు. అప్పుడప్పుడు మనసువిరిగి, ప్రభువును నిందించేవాడు.

ఒకరోజు ధ్యానంలో ఉండగా ఈ మాటలు వినిపించాయి. "నీ అన్వేషణ త్వరలోనే సమాప్తమవుతుంది. నీప్రభువు నీశరీరంలోనే ఉన్నాడు. నీకు దూరంగా ఎక్కడోలేడు.

గురుశిష్యులకు భేదం లేదు. ఇద్దరూ ఒకటే, అదే నత్యము. అద్వైతమైన అనంతశక్తి రెండు రూపాలుగా మారుతుంది. అరూపాలే గురు శిష్యులు. అది ఆవ్యక్తశక్తి అడే నాటకం. గురువు నీవే, శిష్యుడవు కూడా నీవే. ఇద్దరూ నీలోనే ఉన్నారు. ఈ సత్యం నీకు త్వరలోనే అనుభవానికి వస్తుంది. నీ ప్రభువును ఎక్కడో దర్శించాలని అన్వేషించకు."

చిత్రమైన నటుడు-విచిత్రమైన కళానిలయం

నీవు పత్రికా విలేఖరివా?
నాటకరంగానికి సంబంధించినవాడివా?
భారతీయుడవా? విదేశీయుడవా?

ఎవ్వరైనాసరే, దక్షిణ భారతదేశంలో, నాటకరంగానికి అంకితమైపోయిన మహానటుడైన ఒకరిని చూడాలని అసక్తితో ఉంటే, మద్రాసుకు వచ్చి, అభిరామపురంలో నాలుగవవీధిలో తొంభై ఆరవనెంబరు గృహంలోకి అడుగుపెట్టు.

నిన్ను విరునవ్వుతో ఒకవ్యక్తి ఆహ్వానిస్తాడు. అతనివయసెంతో నీవు నిర్ణయించలేవు. అయన నిన్ను తన గదిలోనికి తీసుకొనివెళ్లి కూర్చోమని సవినయంగా మనవిచేస్తాడు.

ఆగది చూచి నీవు ఆశ్చర్యపోతావు. ఎన్నో వస్తువులు కుప్పలు తిప్పలుగా పడిఉంటాయి. ఒకసారి గది అంతా చూడగానే, తళాలున నిన్ను ఒక పెద్ద చిత్రపటం ఆకర్షిస్తుంది. అపటం చార్లీ చాప్లిన్‌ది. గదిలో మూడు బీరువాలనిండా పుస్తకాలుంటాయి. అయిదారు అరలుగల షెల్ఫులో ఉత్తరాలఫైళ్లు ఉంటాయి. ఒక బెంబీమీద టైప్‌రైటరూ, కాగితాలూ, కలాలూ ఉంటాయి. గోడలకు, టాగూర్, భరతముని, నటరాజువి పటాలుంటాయి. కోటు, తలపాగా, ధరించిన ఒక భారతీయుని పటం కూడా ఉంటుంది. ఒకవైపున చందనపుమాల వేసిన ఒకవిదేశీయుని ఫోటో ఉంటుంది. మరొకవైపు ఒమర్‌ఖయ్యాం, పటం ఉంటుంది. రష్యాకు వెళ్లబోతున్న భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గంవారిని 1967లో శ్రీమతి ఇందిరాగాంధీ అభినందిస్తున్న దృశ్యం కనిపిస్తుంది. దానిలో చంద్రశేఖరంగారు కూడా ఉన్నాడు.

గదిమధ్య, ఒకకుర్చీ, మంచం, పడక, ఒకపక్క దుస్తుల బీరువా ఉంటాయి.

ఒకవైపు ఒకటేబిల్ పైన, లక్ష్మీ, రాధాకృష్ణులు, ఈశ్వరుడు, విగ్రహాలు : ఆవైపు, ఈవైపు, కంచుతో చేసిన అందమైన దీపస్తంభాలుంటాయి. మధ్య, కొయ్యతో చేయబడిన పాదరక్షలు, షిర్డీసాయిబాబా పఠం ఉంటాయి. వెనుక అజంతా చిత్రాల కార్డులుంటాయి.

ఒకవైపు టేపురికార్డరు, కట్టలు కట్టలుగా పుస్తకాలు, నవ్యానపత్రాలు, అందుకొన్న బహుమతులు ఉంటాయి.

అవన్నీ చూస్తూ, ఏం మాట్లాడాలో తెలియక, నోటిలోనుంచి మాటలురాక నువ్వు అలాగే కూచోనిఉంటావు. ఎలాగో నర్దుకొని, నీవు వచ్చిన ఉద్దేశం ఏమిటో చెప్తావు. ఆయన తనగదిని ఉద్దేశించి "యిక్కడ నాగ్రంథాలయం. ఇది నా ఆఫీసురూం, ఇదే నా పడకగది, ఇదే నా ప్రార్థనా మందిరం" అని నాలుగు మూలలను చూపిస్తూ పనిబిడ్డలా నవ్వుతాడు. అంటే All in one room only అన్నమాట.

ఒక బీరువా తెరిచి చూపిస్తాడు. దానినిండా రకరకాల విగ్గులు మేకప్ వస్తువులుంటాయి.

ఒకపెద్ద క్యాలెండరు మోత్తరు కాగితం నీకు ఆయన చూపిస్తాడు. దానిలో అరవైఐదు రకాలవిభిన్న వేషాలలో చంద్రశేఖరం కనిపిస్తాడు.

"అద్భుతం, విచిత్రం!" అని నీవు మనసులోనే అనుకుంటూ, ఇంత ప్రతిభావంతుడైన వ్యక్తి మరెవరైనా ఈదేశంలో ఉన్నారా అని నీవు ఆలోచనా నిమగ్నుడవై పోతావు.

అప్పుడు ఆయనే సంభాషణ ప్రారంభిస్తాడు.

"ఇదే నా కళానిలయం. ఇవిగో "రంగజ్యోతి" మానపత్రికలు. 14 ఏళ్లనుంచీ, చిన్నమాసపత్రిక నడుపుతున్నాను. ఆర్థికంగా ఎటువంటి ఆదాయంలేదు. దానిని నిర్వహించడం కష్టంగా ఉంది. ఆపడం మరీ కష్టంగా వుంది. యిది ఒక యజ్ఞంగా భావిస్తున్నాను.

అదిగో ఆ నటరాజ విగ్రహాన్ని చూస్తుంటే, బ్రహ్మాండమైన ఈ విశాలవిశ్వంలో, మనమూ ఒకభాగమేననీ, మనలో ఉన్న, దైవ స్వరూపమే కళగా ప్రకటితమవుతుందనీ జ్ఞాపకం వస్తుంది.

అదిగో ఆ శ్రీగంధపు మాలవేసివుందే, ఆ ఫోటోలో ఉన్నవ్యక్తి గ్రాంట్ ఆండర్సన్-లండన్‌లో ఉంటాడు. ఆయన్ను నేను 1932లో కలునుకున్నాను. మనదేశానికి వచ్చి పర్యటించాడు.

ఆయన నాకు మేకప్‌కళలో గురుతుల్యుడు.

అదిగో ఆ 'ఒమర్‌ఖయ్యం' చిత్రపఠం. అది చూస్తుంటే ఆయన సిద్ధాంతాలు, తత్వమూ, కవిత్వమూ, జ్ఞాపకంవచ్చి ఉత్సాహంతో యువకునివలె భావిస్తాను. దైవస్వరూపమే, ప్రకృతి, పురుషులుగా మారి, మరల లీనమైపోవడమే ప్రేమ, అని ఒమర్‌ఖయ్యాం ప్రభోధిస్తున్నట్లుగా అనిపిస్తుంది.

ప్రేమ, నవ్వు (హాస్యము) భగవంతుడు మానవునికి ప్రసాదించిన రెండు గొప్ప వరాలు. ఇవి మనిషికి ఆత్మశాంతిని ఆనందాన్ని కలిగిస్తాయి.

ఆనందం లేనప్పుడు, ప్రపంచంలో, దేశాల మధ్య, జాతుల మధ్య, శాంతి అనేది ఉండదు.

కళ అన్ని మతాలకంటె ఉన్నతమైన మతము. చంద్రశేఖరం రవీంద్రుని ఫోటో తీసుకొని ఇలా అంటాడు. "ఆయన గీతాంజలి నాకోసమే రాశారేమోననిపిస్తుంది. నా మనను ఆయన గీతాలతో, తత్వాలతో శృతికలిపి పాడుతున్నట్లు అనిపిస్తుంది. గీతాంజలి ఆధారంతో నేను "నాటక గీతాంజలి" వ్రాశాను." —

చంద్రశేఖరంగారి పుస్తకాలబీరువా దగ్గరికివెళ్లి చూడు. ఆయన గ్రంథాలయంలో, నాటకరంగానికి నటునకు సంబంధించిన అపూర్వమైన గ్రంథాలెన్నో కనిపిస్తాయి. నాటక నిర్మాణం, దర్శకత్వం, మేకప్,

నాటకం, దాని సాంఘిక, నై తిక విలువలు, మనదేశంలో రంగస్థల చరిత్ర, దేశదేశాల నాటకరంగ వివరాలు, కళాకారుల జీవితచరిత్రలు, ఎన్నో గ్రంధాలుంటాయి.

నాటకాలు, నాటికలు, ఏకపాత్రాభినయ నాటికలు, వక్తృత్వానికి సంబంధించిన పుస్తకాలు, నాటకరంగానికి సంబంధించిన పత్రికలు కూడా ఉంటాయి.

హాస్యము, నవ్వు, శృంగార గ్రంధాలు, ఆధ్యాత్మిక గ్రంధాలు ఎన్నోరకాలు ఉంటాయి. ఆయనచేసిన ప్రయోగాలు, ఏకపాత్రాభినయ ప్రదర్శనలకు సంబంధించిన వివరాలున్న పుస్తకాలు కూడా ఉంటాయి.

ఇంకా అచ్చుకాని రచనలు ఎన్నో ఉంటాయి. మేకప్ ఎలా చేయాలో యువకులకు వివరిస్తూ వ్రాసిన రచనలు ఉంటాయి. ఒక పెద్ద పెట్టెలో, ఎనభై పెద్ద పెద్ద ఫోటోలుంటాయి. అవి చూడడానికి ఎనభై మంది వ్యక్తుల ఫోటోల్లాగా కనిపిస్తాయి. అవి చంద్రశేఖరం, అన్ని రకాలుగా మేకప్ చేసుకొనిన సందర్భాలలో తీసినఫోటోల ఎన్‌లార్ మెంట్లు. అవి ఎన్నోసార్లు ఎక్సిబిషన్‌లలో ప్రదర్శింపబడినవి. ఆయన రష్యా, చైనాదేశాల పర్యటనలలో తీసిన ఫోటోలు, ప్రదర్శన లిచ్చినపుడు ప్రేక్షకులతో నటీనటులతో తీసిన ఫోటోలు ఎన్నో ఉంటాయి. ఆయన ప్రదర్శనలను ప్రశంసిస్తూ, పత్రికలలో వ్రాసిన వార్తలు వ్యాసాలు ప్రత్యేకంగా పెద్ద అట్టలమీద అతికించి ఉంటాయి. అవి ఇంగ్లీషు, తమిళం, తెలుగు, కన్నడం, మలయాళం, ఉర్దు, రష్యన్ భాషల్లో కూడా ఉంటాయి.

ఆయన తన నూతనమైన పద్ధతులను వివరిస్తూ ప్రభుత్వంతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫైళ్లు ఎన్నో కనిపిస్తాయి. ప్రభుత్వం ఆయన సూచనలు ఏవీ పాటించలేదని తెలుసుకొని నీవు ఆశ్చర్య నిమగ్నుడవైపోతావు. టేప్ రికార్డరు వినిపిస్తాడు. ఆయన ప్రదర్శన లిచ్చినపుడు రికార్డుచేసినవి అవి. వాటిల్లో ఆయన డైలాగ్సే కాక

ప్రేక్షకుల హర్ష ధ్వనాలు, నవ్వులు కూడా విన్పిస్తాయి. అదొక విచిత్రమైన అనుభూతి. ఆనందంతోనూ, విచారంతోనూ నీ కళ్లు వెమ్మగిల్లుతాయి.

మహాకవి 'గ్రే' వ్రాసిన వాక్యాలు జ్ఞాపకం వస్తాయి.

ప్రశాంత సాగర గర్భం
స్వచ్ఛమైన కాంతులోనే
అమూల్య రత్నాలను
కోకొల్లలుగా
తన మారుమూల గుహల్లో
దాచుకొని ఉంటుంది.

ఎవ్వరూ చూచి
ఆనందించని ఎడారిలో
సువాసనలు వెదజల్లుతూ
పూవులెన్నో వికసించి
నశించిపోతాయి, ఒంటరిగా—"

అయనతో మాట్లాడాలని, ఏవైనా ప్రశ్నలడగాలనీ నీవు అలో చిస్తుంటావు.

ఇంతలో కాఫీ వస్తుంది.

ఇప్పుడు నీవు ధైర్యం తెచ్చుకొని

"మీ వయసెంతండీ?" అని ఆసకితో అడుగుతావు.

"10-11-85 నాటికి 82 సంవత్సరాలు" అంటాడు ఆయన. నీవు ఆశ్చర్యపోతావు. ఆయనకు అంత వయసున్నట్లు కనిపించదు. తలవూర్తిగా నెరిసినట్లు లేదు, కళ్లజోడు వేసుకోకుండా చదువగల్లుతున్నాడు.

నిల్చున్నా, కూచున్నా, వంగిపోకుండా స్థిరంగా ఉన్నాడు.

ఇప్పుడు నీవు చంద్ర శేఖరాన్ని గూర్చి కొంచెం తెలునుకొంటావు. ఆయన సాంఘిక నాటకక ర్త, వినోదాన్ని అందించే నటుడు, విజ్ఞానాన్ని అందించే కళాకారుడు, తత్వజ్ఞుడు, అహార్యం (మేకప్)లో అరితేరిన కళాతపస్వి, నాటకనిర్మాత, హాస్యనటుడు, పత్రికారచయిత, అన్నీ కలిసిన సమగ్రమైన వ్యక్తి. యాభై ఏళ్లపాటు ఒంటరిగా నాటక రంగానికి సేవచేస్తూ, ప్రజలకు సేవచేస్తూ జీవితం గడిపిన ఒక ప్రతి భావంతుడైన, నటునిముందు కూర్చొని ఉన్నావు.

చార్లీ చాప్లిన్ పటాన్ని చూపిస్తూ, చంద్ర శేఖరం ఇలా అంటాడు,

"చాప్లిన్ పటాన్ని చూస్తుంటే, నాకెంతో ఉత్సాహం ఆవేశం కలుగుతాయి."

"నాటక రంగం ఒక చర్చి. అక్కడ హాయిగా నవ్వడానికి వీలవుతుంది" అని బెర్నార్డ్‌షా చెప్పిన మాటలు జ్ఞాపకం వస్తాయి.

నవ్వడానికి జాతిమత భేధాలు అడ్డురావు. సాంఘికమైన హెచ్చు తగ్గులు, రాజకీయ విభేదాలు, అటంకంకావు. హాస్యం అన్నిటికంటె అతీతమైనది నవ్వు ఒక విశ్వమతము.

చార్లీ చాప్లిన్‌ను చూస్తుంటే, ఆయన మనలో అంతర్గతమై ఉన్న దైవత్వాన్ని బహిరంగ పరుస్తున్నట్లుగా తోస్తుంది నాకు.

అదిగో ఆ ఫోటోలో అతలగుడ్డ చుట్టుకొనిఉన్న ఆయన లేట్ శ్రీ V.V శ్రీనివాసఅయ్యంగార్. దక్షిణభారత దేశంలోని గృహస్థ జీవిత సమస్యల్ని ఆధారంగా తీసుకొని, ఆయన చక్కని హాస్యనాటికలు వ్రాశారు. ఆయనను "మద్రాసు మోలియర్" అని అంటుంటాను. కొంతమంది మిత్రులతోకలిసి ఆయనవి మూడునాటకాలు ప్రదర్శించాను. నాలుగు నాటకాలు ఏకపాత్రాభినయంగా ప్రదర్శించాను. ఆయన మా రెండునాటకాలకు వచ్చిచూచి, ఆనందించి, అభినందించారు. ఆయన మహాపండితుడు. మద్రాసు హైకోర్టులో ప్రముఖ న్యాయవాదిగా వుండేవారు.

"నా ఆసక్తిని క్షమించండి. రెండు పాదుకలు ఆ టేబిల్ మీద ఉన్నాయే, అవి ఎవరివండీ ?"

"అది ఒక పెద్దకథ - అవి ఒక నన్యాసివి. ఆయన్ను నేను మొట్టమొదట ఖమ్మంమెట్టులో కలుసుకున్నాను. నేను ట్రావెలర్స్ బంగళాలో ఉంటే అక్కడికి వచ్చాడు. విశ్రాంతికోసం వచ్చానని చెప్పాడు. "భోంచేశారా ?" అని అడిగాను.

"లేదు" అన్నాడు.

"ఎక్కడ భోంచేస్తారు మీరు?" అని అడిగాను.

"అవన్నీ ఆ సర్వేశ్వరుడే చూస్తాడు" అన్నాడు.

ఆరోజుల్లో నేను చాలా నిరాశాపూరితమైన స్థితిలో ఉన్నాను. నేను భగవంతుణ్ణి ఎంత ప్రార్థించినా ఆయన వినిపించుకోవడంలేదు. దేవుడెక్కడైనా కనిపిస్తే చావగొట్టాలని అనుకుంటున్న రోజులవి.

ఆయన 'సర్వేశ్వరుడు' అనేమాట అనేసరికి నాలో ఏదో గగుర్పాటు కలిగింది.

ఆ సాధువు నా మానసిక స్థితిని అర్థం చేసుకున్నాడనీ నాలో ఆత్మవిశ్వాసం కలించడానికే వచ్చాడనీ నాకు నమ్మకం కలిగింది.

నాతో కూడా వచ్చి భోంచెయ్యమని పిలిచాను.

మేము హోటల్‌కు నడిచిపోతుండగా,

"సాయిబాబా ఎవరో తెలుసా? ఆ కృష్ణపరమాత్మే సాయిబాబాగా జన్మించాడు" అన్నాడు.

ఇద్దరం భోంచేశాం.

మరునాడు ఆయన మళ్లీ నాగదికి వచ్చాడు.

చాలాసేపు మాట్లాడాడు. ప్రకృతిని గురించి, జగత్తును గురించి, దైవాన్ని గురించి, ఏవేవో మాట్లాడాడు. ఆ వేదాంతాన్ని అర్థంచేసుకొనే మేధాశక్తి నాకు లేదు.

అయన పేరూ, ఊరూ, నేను అడగలేదు.

అయనను గురించి, అయన వేషభాషల్ని గురించి, నేనంతగా పట్టించుకోలేదు.

కొంతకాలం గడిచిన తర్వాత, నెల్లూర్లో, మా ఇంటికి వచ్చి కొన్నాళ్లున్నారు. స్నానంచేసి, భోంచేసేవాడు. విశ్రాంతి తీసుకొనేవాడు. సాయంత్రం మాతో కూడా కలిసి ప్రార్థనా గీతాలు పాడేవాడు.

నా భార్య, సాయిబాబాను గురించి ప్రార్థనాగీతాలు బాలా పాడేది. ఇప్పటికీ ఆమెకు సాయిబాబా అంటే బాలా భక్తి.

ఒకరోజు భోంచేస్తుండగా ఆయన ఇలా అన్నాడు. "సాయిబాబా నేనే అనుకోండి."

ఆయన పసిబిడ్డలా ప్రవర్తించేవాడు. ఆఖరురోజున మాకు తీర్థం యిచ్చి వెళ్లాడు.

అనంతమైన దివ్యశక్తి, అయన రూపంలో నాకు కనిపించినట్లు అనిపిస్తూ ఉంటుంది. అయనలో ఉన్న అనంతశక్తిలో నా ఆత్మ లీనమైపోవాలని నాకు కోరిక కలిగింది.

కొన్ని వారాలు గడిచాయి. అయన వీధిలో కనిపించాడు. అయన నా దగ్గరికి వచ్చి,

"ఈ పాదరక్షలు అరిగిపోయినవి. నాకు కొత్తవి కావాలి" అన్నాడు. నరేనని బజారుకి వెళ్లి అయనకు కొత్త పాదరక్షలు కొనిచ్చాను. పాతవి నేను తీసుకున్నాను, అయిదారు సంవత్సరాలు వాటిని, కృష్ణపరమాత్మగా, సాయిబాబాగా భావించి, పూజిస్తూ వుండినాను. తర్వాత కొంతకాలానికి వాటిని పూజించడం మానేశాను. బహుశా నా ఆత్మ అయనలో లీనమై పోయిందేమో! వాటిలో దివ్యకాంతులు కనిపించడంలేదు.

శివుడు, లక్ష్మి, రాధాకృష్ణ, విగ్రహాలు నాకు కొంతమంది సభలలో బహూకరించినవి. వాటిలో నాకు సౌందర్యం మాత్రమే

కనిపిస్తుంది. ఇవ్వుడు నాకు ప్రార్థనలుగానీ పూజలుగానీ అంత అవసరంగా కనిపించడం లేదు. ఎందుకంటే, ఆ సాధువు అనుగ్రహంవల్ల నేను ఆ సర్వాంతర్యామిలో ఒక భాగంగా భావిస్తున్నాను.

ప్రతిరోజూ కొన్ని గంటలు నా ఆత్మను విశ్వాత్మలో లీనమైనట్లు భావించుకొని ధ్యాననిమగ్నుడనై, ఆనందాన్ని శక్తిని, జ్ఞానాన్ని, ప్రేమను, సౌంతిర్యారాధనను, పెంపొందించుకుంటూ ఉంటాను.

ఆయన మాటలు వింటుంటే, ఆయన ఒక తత్వజ్ఞుడని ఆయనను అర్థం చేసుకోడం చాలా కష్టమని అనుకుంటావు.

"అయితే మీరు దేవుణ్ణి పూజించడం, ప్రార్థనలు చెయ్యడం అలాంటివేమీ చేయడంలేదా? మీకు ఈ వయస్సులో శక్తినీ, ఆరోగ్యాన్నీ ఇస్తూ, మిమ్మల్ని జీవితరంగంలో అలసిపోకుండా, ముందుకు నడిపించేదెవరు ?"

"వయసు నా శరీరానికే గానీ నాకు కాదు. ఎందుకంటే, నా ఆత్మకు వయస్సు లేదు. ఎప్పుడూ స్వచ్ఛంగా, నిత్యనూతనంగా ఉంటుంది అయినా, వయసు ప్రభావం శరీరానికి ఉంటున్నాది."

ఆయన మాటలు వింటుంటే, ఎంతో విచిత్రంగానూ వినోదంగానూ వుంటుంది.

"మీ అభిప్రాయాలు నూతనంగా ఉన్నాయి. లోకానికి ప్రబోధిస్తూ మీ అభిప్రాయాలు ప్రకటించకూడదా"

"నేనింకా అభ్యాశదశలోనే ఉన్నాను. పరిపక్వదశకు చేరుకోలేదు. నేను ఆశించే ఆత్మజ్ఞానం ఇంకా కలగలేదు, నా సిద్ధాంతాల మీద మనసును కేంద్రీకరించగలిగితే చాలు. మరొకరి సిద్ధాంతాల్లో పయనించి దారితెన్నూ కానక అవస్థపడడం నాకు ఇష్టం లేదు.

నాదృష్టిలో, ప్రార్థనలు, పూజలు, కష్టపడి పనిచేయడం, అన్నీ

నమానమే. నేను పూజలుచేసినా ప్రార్థించినా, అంతా ఆ సర్వేశ్వరుడే, నా రూపంలో, నాచేత చేయిస్తున్నాడు -

చంద్రశేఖరంగారిని గురించి తెలుసుకోవాలనే నీ ఆసక్తి నీకు కొంత సంతృప్తి కలిగించి ఉంటుంది. ఇంకా రంగస్థల అనుభవాల్ని గురించి తెలుసుకోవాలని ఆశగా ఉన్నా నీవేమీ ప్రశ్నించలేవు. ఆ విచిత్ర వ్యక్తిని గురించి ఆలోచిస్తూ నమస్కరించి బయలుదేరుతావు. ఎంతో ఆత్మీయతతో నిన్ను కౌగలించుకొని అయన నిన్ను సాగనంపకాడు. ఆ అనుభవాన్ని నీవు జీవితంలో మరిచిపోలేవు.

వాటక ప్రపంచంలో వవభావాలతో ఒంటరిగా పయనించిన సాహసవంతుడు చంద్రశేఖరంగారి వాటక జీవిత పరిస్థితులు గమనించి ఆలోచిస్తే రవీంద్రనాథ్ టాగూరు బెంగాలిలో రాసిన యీ గీతము యీ వాటక కాటసారికి అన్వయిస్తుంది అని తోస్తుంది.

ఒక్కడవేపో! పో! ఒక్కడవే
ఒక్కరైనా నీకేకకు ఓయనిరాకున్నా
ఒక్కడవే బయలుదేరు -
ఒక్కడవే బయలుదేరు
ఒక్కడవే! ఒక్కడవే! ఒక్కడే!
ఓరీ! ఓ అభాగ్యుడా,
ఊరంతా భయంచేత
గోడవైపు తిరిగిమాట
లాడకుండ నిలుచున్నా
మనసువిప్పి లోలోపలి
మర్మమేదో కంఠమెత్తి
నీకునీవె చెప్పవోయి
ఒక్కడవే! ఒక్కడవే! ఒక్కడవే!
ఓరి! ఓ అభాగ్యుడా!
ఊరంతా నిన్నొంటిగా
కారడవిని వదలి, తోడు
గా ఏవ్వరు రాకున్నా
ముళ్లదారితొ క్కిళ్లకు
కాళ్లు నెత్తురేచిమ్మగా

నీవొకడవే నడువవోయి
ఒక్కడవే ! ఒక్కడవే ! ఒక్కడవే !
ఓ రీ ! ఓ ! అభాగ్యుడా !
ఒక్కరైన నీముంగిట
కారుమబ్బు కాళరాత్రి
దీపమైన చూపకున్న
విడుగుమంట కాల్చులోన
పడిమండే నీగుండెల
ఒంటిగానే వెలగనీయి !
ఒక్కడవే ! ఒక్కడవే ! ఒక్కడవే ! బయలుదేరు.

ఇది యింగ్లీషు తర్జుమాకు విద్వాన్ కోట నుబ్రమణ్యశాస్త్రి గారి తెలుగు అనువాదం.

చంద్రశేఖరం పుట్టవలసిన కాలం దేశం?

డి. శ్రీరాములుగారి యీ వ్యాసం చదవండి

"జీవితం చాలా విచిత్రంగా వుంటుంది. వైచిత్యం అసలు ప్రకృతిలోనే వున్నదేమో! బండరాళ్ళలో పడ్డ గులాబీ విత్తనం ఏమాత్రం వానకురిసి తడిసి మొలకెత్తినా కలిసిరాని వాతావరణం దానిని ధ్వంసం చేస్తుంది.

డాక్టర్ చంద్రశేఖరం పుట్టవలసిన కాలం, దేశం, ఇది కాదేమో ననిపిస్తుంది. అప్పుడప్పుడూ, ఒకవిధంగా ఆలోచిస్తుంటే, కాలాన్ని మించిన వూహలు ఆయనవి. ఊహలు తెలవడం మొదలుపెట్టిన తరువాత ముప్పై సంవత్సరాల మండువేసంగులు ఆయనను కావి వేధించి పీడించాయి. అయినా మనిషి మాత్రం వంగలేదు. అందుకోలేక లొంగలేదు. కాని కాలమే ఆయనను ఇంకా అందుకోలేక పోతున్నాది.

నేను అనుకున్నవన్నీ నేనే సాధించగలగడం నేమగా చూడలేక పోవచ్చునేమో, అయినా, నేను చల్లిన విత్తనం ఒక రూపం దాల్చి పెరుగుతుంది. అది చావదు. నాకు తెలుసు — నాలాటివాళ్లే మరికొందరొస్తారు. ఆ మొక్కకు నీరు పోస్తారు. అది తప్పకుండా పుష్పిస్తుంది. ఫలిస్తుంది అంటారు చంద్రశేఖరం.

చంద్రశేఖరానికి వృద్ధాప్యం వచ్చింది. పొద్దు పడమటకు తిరిగింది తన రంగంలో తాను ఇంకా ఒంటి రెక్కతోనే కష్టపడవలసి వస్తోంది. తాను ఏం చేస్తున్నదీ తనకే సరిగ్గా అర్థంకాని రోజులలో ఏదో అగమ్యస్థానం కోసం మెలికలు తిరుగుపోతూ పరిశ్రమించి, కొంత వరకు ఒక స్థాయిని తాను చేరుకోగలిగాడు. ఎంతో నిర్వేదన కన్నీళ్ళలో కరిగిపోయింది.... ఒక అంతస్తు లభించింది. ఈ కృషి ఇంతటితో సమాప్తం కాకూడదు. తాను నేర్చుకున్న పాఠాలు మరికొందరు చదువుకోవాలి. వాళ్ళయినా "తన కష్టాన్ని" తప్పించుకోవాలి. అదే ఆయన ఆశయం."

1964 లో చంద్రశేఖరం షష్టిపూ_త్తి సందర్భాన ఒక కళాభిమాని, జర్నలిస్టు, డి. సుబ్బారావు 'నాదృష్టిలో చంద్రశేఖరం' అని ఎంతో ఆవేదనతో వ్రాసిన వ్యాసం యిది. అంటే యిరవైమూడు సంవత్సరాల ముందు అన్నమాట. తర్వాత కూడా యింతవరకు, ఎంతోమంది యిటువంటి భావాలనే ఉపన్యాసాల్లోను వ్యాసాల్లోను, వారి సమక్షంలోను వ్యక్తపరిచారు. ప్రజల మెప్పు, ఆదరణ (తాత్కాలికంగా అయినా) పొందిన వీరి కార్యక్రమాలను ఏ నాటక సంఘంగాని, వ్యక్తిగాని, ప్రభుత్వంగాని అకాడమీలుగాని చేపట్టలేను. వీరు కొనసాగించిన కార్యక్రమాలను ఆంధ్రలోనే కాదు భారతదేశంలో కూడా ఎవ్వరు జరిపినదిలేదు అని నిష్కర్షగా చెప్పవచ్చును. యికముందు ఎవరైనా చేపట్టడం బహుశా జరగదు. రోజులు మారినవి. పరిస్థితులు మారినవి. వూహలు మారినవి. వ్యాపారం, రాజకీయాలు, సినీమా మోజు ప్రజల జీవితంలో బొచ్చుకొని పోయినవి. నాటకరీతులు కూడా మారినవి. అయినా సిసలైన కళాకారులు ఏ కోద్దిమందో యిప్పటికీ ఎక్కడో వుంటారు. పబ్లీసిటీ ఆశ వారికి వుండనందున వారి విషయం అంతగా తెలియదు.

చంద్రశేఖరం ఎదుర్కొవలసి వచ్చిన సమస్యలు వారు పడిన బాధలు వారు సాధించిన కళాప్రతిభను తెలుసుకొన్న కొంత మంది నాటకకళతో సంబంధంలేని వారిలోనూ వున్నారు. 'మీరు యుగపురుషుడు' అని వారి పాదాలు తాకపోయిన 60 సంవత్సరాల పైబడిన తమిళవ్యక్తి ఎందుకు ఆలా అని వుంటారు? మద్రాసులో ఒక సారి ఆల్ యిండియా యూత్ ఫెస్టివల్ జరిగింది. వివిధ రాష్ట్రాల నుండి విద్యావంతులు అయిన యువతీ యువకులు 20, 25 సంవత్సరాల వాళ్ళు పాల్గొన్నారు. వీరిలో బాలామంది కళాకారులు, సంగీత, నృత్య, నాటక ప్రదర్శనాలు యిచ్చినారు. ఆ సందర్భాన చంద్రశేఖరం గారి 80 వేషాల మేకప్ ఫోటోల ప్రదర్శన అయిదు రోజులు జరిగినది. వీటిని ఆశ్చర్యంతో అనందంతో చూచిన ఒక ఉత్తర యిండియా యువకుడు చంద్రశేఖరంను కలుసుకొని ఆ కళలో ఆయన చేసిన సాధనలను

గూర్చి అనుభవాలను గూర్చి ప్రశ్నించి, తెలుసుకొని VAN GOGH జీవితం గూర్చి పుస్తకం ఒక్కటి వుంది, నవల విధానంలో, దాన్ని సంపాదించుకొని చదవండి. బాలా కాకపోయినా కొంతవరకైనా మీ జీవితం అటువంటిది అనుకొంటాను. అతను గొప్ప చిత్ర లేఖన (Painting) తపస్వి. తన కళ సాధించడానికి తగిన పరిసితులు వాతావరణం లేక ఎన్నెన్నో కష్టాలు అనుభవించాడు. తను బ్రతికి వుండగా తను చిత్రించిన అనేక Paintings కు గుర్తింపు తగిన ధర. రాలేదు. అతను చనిపోయిన తర్వాత అతని కళా ప్రతిభను పొగడినారు. లక్షలు లక్షలు యిచ్చి కొనుక్కొన్నారు. (ఒక చిత్రాన్ని ఒక అభిమాని రెండు కోట్ల రూపాయలకు కొన్న వార్త పత్రికలలో ప్రకటించ బడింది. యిది యిండియాలో కాదని చెప్పనవసరం లేదు.)

"ఒక మహావ్యక్తి అస్తమించినప్పుడు తరువాత ఎవరు వత్తురా అని భూమ్యాకాశాలు శోధించు చుందురు, ప్రజలందరు. కాని ఎవరు వస్తారు? ఎవరును రారు. వాని తరగతి వానితోనే సరి. మరొక క్షేత్రంలో వేరు భావములతో ప్రత్యక్షమవుతారు తరువాతి వ్యక్తి" అని Ralph Waldo Emerdon అన్నది ఒప్పుకోవలసినట్టుంది, యీ చంద్రశేఖరం విషయంలో.

కీ॥ శే॥ నోరి నరసింహ శాస్త్రిగారు నలభై సంవత్సరాలకు పూర్వమే తెలుగు సాహిత్యానికి ఎంతో సేవ చేసినవారు. వారూ చంద్ర శేఖరం ఒకమాటు రేపల్లెలో శాస్త్రిగారి యింట్లో కలుసుకోవడమైనది. చంద్రశేఖరాన్ని అనేక ప్రశ్నలు వేశారు. 'ధైర్యంతో ఆత్మవిశ్వాసంతో యీయన చేస్తున్న కృషిని ఆంధ్రులు అందరూ మెచ్చుకోక తప్పదు. గర్వపడక తప్పదు' అన్నారు. వారు ఒక మిత్రునికి 26-6-1948 న వ్రాసిన జాబులోని కొన్ని వాక్యాలు చదవండి.

"శ్రీ చంద్రశేఖరంగారు మీకు తెలిపినట్టు వారి సంభాషణలో వ్యక్తం చేసిన అద్భుత భావములు నన్ను మిక్కిలి ఆకర్షించిన మాట వాస్తవము. నేను ముఖస్తుతి ఎరుగనివాడను. కాని నాకు నచ్చి

నవి మనస్ఫూర్తిగా పొగడగలను. వారి భావములను పొగడితిని. వారానాడు ఒకఁడానివెంట నొకటిగా రంగస్థలమెక్కినప్పుడు వారికి కలుగు అనుభవములూ, ఎందుకీవిధముగా ప్రత్యేకముగా సంపాదన తక్కువతో సంచరించునది, అందులోని కష్ట సుఖములు, వారికి జీవిత మును గూర్చి తోచు కొన్ని భావములూ చెప్పినారు. కొన్ని విషయ ములు వారు చెప్పుచుండగా గ్రంథకర్త దృష్టితో వినుచున్న నాకు అవి విస్తరించినచో చక్కని నాటికలుగా రాయవచ్చునని తోచినది.

ఒకటి రెండు గంటలు వారితో జరిగిన సంభాషణల వల్ల వారు అసామాన్యమైన వ్యక్తిగా నాకు తోచినది. సంస్కారముగల పలు వురు నటులతో నాకు పరిచయమున్నది. వారి లోకజ్ఞానము నేను ఎరుగుదును. కాని శ్రీ చంద్రశేఖరంగారిలో అతిలోకమైన జ్ఞానము నాకు గోచరించినది." శాస్త్రిగారు యిట్టి నాటికలు ఏవైనా వ్రాసిరో లేదో తెలియదు. కాని ఆయన సంకల్ప బలమే కాబోలు చంద్ర శేఖరాన్నే తన అనుభవాలను ఆలోచనలను ఒక విచిత్ర అసాధారణ నాటిక వ్రాయను పురికొల్పింది. దానికి ఆయన 'రవ్వలు' అని పేరు పెట్టినారు. కాని 'ఉరుములు మెరుములు' తగిన పేరుగా తోస్తుంది. యిది ఏక పాత్రాభినయానికి పనికివస్తుంది కూడా, చదవండి.

ఉరుములు మెరుములు

షటప్, తల పేల్చేస్తాను, నోరు విప్పితే, ఎవరనుకొన్నావో జాగ్రత. దటీజ్ రైట్. అదీ పెద్దమనిషి తరహా. ఏవి ఇనప్పెట్టె తాళాలు? Thank you గుడ్‌బాయ్. ఎన్ని లక్షలున్నాయి? నాలుగా– ఐదా పదా- యా భైయా? ఎన్నివుంటే నాకెందుకు? నాకు ప్రస్తుతం కావలసింది ఐదు వేలే. థాంక్యూ. అప్పుడప్పుడు ఇటువంటి దానాలైనా - చేస్తూవుండు, పుణ్యం వస్తుంది. స్వర్గానికి పాస్‌పోర్టు దొరుకుతుంది. వెళ్ళడానికి ముందు ఒకసారి నిజరూపం దర్శనం యిస్తాను. (కళ్ళముసుగు, మీసం, గడ్డం, విగ్గు తీసేసి)

ఏం? అలా నోరు తెరచుకునిచూస్తున్నావు? చంద్రశేఖరంగారా అనేనా? యస్, నేనే. డాక్టర్ చంద్రశేఖరం, ది గ్రేటెస్టు మోనోయాక్టర్, మేకప్ ఎక్స్‌పర్ట్, క్విక్‌ఛేంజ్ స్పెషలిస్ట్. ఎంటర్‌టెయినర్. వెరయిటీ ప్రొడ్యూసర్ అండ్ స్టేజ్‌వర్కర్. మారువేషం వేసుకొని, టాయ్ పిస్టల్ చూపించి, భయపెట్టి, ఇనప్పెట్టె తీసి రూపాయలు దొంగిలించాడు. ఎందుకు? తన విద్యను చూచి పొగడేవారే కాని పోషించేవారు లేరు కాబట్టి, యీ తెలుగు దేశంలో. కాని, దేశసేవకులు, సదా ఖద్దరు ధారులు. జైలుకు వెళ్ళిన నాయకులు, గాంధితత్వ బోధకులు, మంత్రిపుంగవుల ముఖ్యస్నేహితులు, వారికి పిందులు సన్మానాలు చేసే దేశభక్తులు, త్యాగులు అయిన మీరు, బ్లాక్‌మార్కెట్ చేసి దొంగ పర్మిట్లు తెచ్చుకొని, ప్రజల కడుపులు కాల్చి, యిన్ని లక్షలు తాము సంపాదించుకొన్నారంటే యింతకు ముందు నేను నమ్మలేదు, ఏమిటీ? పర్మిట్లు మీ పేరటకాదా? మీ బావగారి పేరటనా? అదే, అదే, పెద్ద మనుష్యులు, బుద్ధిమంతులు, అందురూ చేసేపని. ఆస్తికూడా భార్య పేరటనే రాసివుంచు. ఎందుకైనా మంచిది. టైం అయింది. వెళ్ళి వస్తాను. కాని వెళ్ళడానికి ముందు ఒక మాంచి ఉపదేశం చేస్తాను. జాగ్రత్తగా విను. నీ దగ్గరికి ఎవరైనా సంగీత విద్వాంసులుగాని, కవులుగాని, చిత్ర లేఖకులుగాని, నటులుగాని, వస్తే వారు నీ డబ్బు కొఱకే బిక్షానికి వచ్చారని అనుకొని నిర్లక్ష్యంగా చూడక వారిని తగు రీతిని మాట లతోఅయినా ఆదరించు. (గొంతు తగ్గించి) కళయొక్క దైవత్వాన్ని గూర్చి జీవితానికి కళయొక్క ఉపయోగాన్ని గూర్చి కళారాధకులకు ఆశాభంగం కలుగజేస్తే వచ్చే కష్టాలను గూర్చి నష్టాలను గూర్చి మరొకసారి చెప్తాను.

యింకొకటి. నీవు ఉపన్యాసాలు యివ్వడం మానుకో. మీటింగ్స్‌లో ప్రిసైడ్ చేసి, కళమీద లెక్చర్లు యిచ్చి, పూల మాలలు సంపాదించుకోవడము కళాపోషణ అనుకోకు. గుడ్‌నైట్ .... (పోలీసు విజిలు వింటాడు) పోలీసులు ఇక్కడికి వస్తారేమో? దొంగ తనం చేశానని నన్ను పట్టుకు పోతారేమో? నో. ఈ గవర్నమెంటుకు

నాకూ ఏమీ సంబంధంలేదు. ఇంత టాలెంట్ వుండి, ఇన్ని స్కీమ్స్ వేసి, వూరువూరు తిరిగి అన్నిరకాల ప్రజలకు నా కళను పంచి పెడితే, నన్ను ఏవిధంగా ఆదరించారు కనుక? నాతో ఎలా సహకరించారు కనుక? నో! నో! దిస్ గవర్నమెంట్ హ్యాజ్ నథింగ్ టు డూ విత్ మి. ఇంకా ఇటువంటి వాడినుంచి డబ్బు కొట్టేసినందుకు నాకు రివార్డు యివ్వాలి. రానీ, చూదాం. థాంక్ గాడ్, అటువెళ్తున్నారు .... అవును. దొంగలుండగా ఆబోటుకెళ్ళడం పోలీసులకు అలవాటులేదుగా; యస్. మరచాను. రేపు ఉదయమే వెళ్ళి పోలీసు స్టేషనులో నామీద రిపోర్టుచేయి, కావలిస్తే నన్నుగూడా ఒక సాక్షిగా వేస్కో, గుడ్‌నైట్.

(పిచ్చివాడిలా గట్టిగా వెకిలిగా నవ్వుతూ) ఐదువేల రుపాయలు, ఫయివ్ థౌజెండ్ రుపీస్!.... యైటీ థౌజెండ్ అనాస్! ఎన్ని ప్రదర్శనాలు యిస్తే వస్తుంది? డొనేషన్సుకు ఎంత మందిని ఆశ్రయిస్తే వస్తుంది? దొంగతనానికి దిగితే నిమిషంలో సులభంగా వచ్చేసింది. కాబట్టి ఓ కళాకారులారా! మీ కళా కార్యక్రమాలకు డబ్బు అనేది ఆటంకమైతే యిటువంటి వారి యిండ్లలో దొంగతనం చేసిఅయినా కళను పోషించండి, లోకకళ్యాణానికి పాటుబడండి. కళకోసం డబ్బు ధారాళంగా ఖర్చుపెట్టేవారు మన దేశంలో లేరు. నాలుగు రూపాయిలిస్తే మహా పేట్రనైజింగ్‌గా మాట్లాడుతారు. దేవాలయాలు, వుత్సవాలు, వుభయాలు, పులిహోరలు, స్వాములవార్లు, హరికథలు, వీటికి సమర్పించుకొంటె చేసిన పాపాలు పోయి స్వర్గానికి జెట్ విమానంలో వెళ్తారని వీరి పిచ్చి నమ్మకం. కళారాధకులు కూడా దైవాంశ సంభూతులని, వారి విద్య కూడా దైవశక్తి అని, వారిని గౌరవించి పోషించే వారిని దేవతలు కాపాడ్తారని, పాపం, యీ పిచ్చి ప్రజలకు తెలేదు.

నా ఖర్మ, కాకపోతే, లోకాన్ని మహా వుద్ధరించేటట్టు యీ నాటకాలు నాకెందుకు? నాన్‌సెన్స్. కళ అనేది శుద్ధ అబద్ధం. ఏం? నాటకాలు లేకపోతే ఏం? సంగీతం లేకపోతే ఏం? సూర్యుడు

ఉదయించడూ? వర్షాలు కురవవూ? పంటలు పండవూ? ప్రజలు బ్రతకరూ? ఈ కళాకారులందరూ మోసగాళ్ళు, ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకోలేని శుద్ద సోమరులు. కళ! ఎక్కడ వున్నాది కళ? ఉపన్యాసాలలో వుంది. సన్మానాల్లో వుంది. రకరకాల పోజులలో వీధులలో కనబడే అడవాళ్ళ బొమ్మలలో వుంది. ఎవరికి కావాలి కళ? నిజమైన కళారాధకులు కళావంతులు. వాళ్ళవి దేవతా హృదయాలు. ఎటువంటి దుర్మార్గుడనైన, నీచుడనైన వాళ్ళ హృదయాలకు చేరదీసుకొంటారు, ఆదరిస్తారు.

ఇదో, భాయ్, ఇటు చూడు. ఈ వూళ్ళో ఎవరినైనా పిల్లను చూపిస్తావ్? ఏ వీధిలో ఏ గుడిసెలో వున్నా ఫరవాలేదు. ప్రస్తుతం నా ఆవేదనలో నాయీ బాధ మరిపించి నాకు మనశ్శాంతి యివ్వగలిగింది 'స్త్రీ'యే. కాని నాకు అటువంటి ప్రేమమూర్తి ఎక్కడ దొరుకుతుంది? ఎక్కడ చూచినా పతివ్రతలే కనబడుతున్నారు.

ఇదేమిటి? నేను బతికి వున్నానా చచ్చిపోయానా? నాలో ఎవరో ఏదేదో మాట్లాడుతున్నారు. నా దేహమేది? నేనెవరు? ఎక్కడ వున్నాను?

యస్. యుద్ధం యుద్ధం! మళ్ళీ యుద్ధం! మరొక యుద్ధం వచ్చి వేలకొలది ప్రజలు చచ్చిపోతుంటే అప్పుడు మా కళకు గిరాకీ. అప్పుడు ఉద్యోగస్తులు మాచుట్టూ తిరుగుతారు. బెనిఫిట్ పెర్‌ఫార్మెన్సెస్ అని మా నాటకాలు వేయిస్తారు, మాకు సేవ చేస్తారు. మమ్మల్ని కార్లలో తిప్పుతారు. దివ్యమైన భోజనాలు పెట్టారు. ఉత్తప్పుడు కళా కార్యక్రమాలుగా ప్రజల ఆనందంకోసం నాటకాలు వేయించడానికి మా గవర్నమెంటు రూల్సు లేవు అంటారు. యుద్ధాల్లో వాళ్ళకు అక్కడ బాధ. ఇక్కడ మాకు సుఖం. వాళ్ళ వారంతా ఏడుస్తూ ఉంటారు. మా వారంతా నవ్వుతూంటారు.

దేవా, భగవాన్, త్వరలో గొప్ప యుద్ధం తెప్పించు దేవా! ఇప్పుడే రాదూ? పోనీ. ఒక పెద్ద తుఫాన్, లేకపోతే ఆర్త్‌క్వేక్ అయినా సరే, ఫ్లడ్స్ అయితే మరీ మంచిది. మా నాటకాలకు గిరాకీ వస్తుంది.

స్టాప్. ఆపండి, ఆమేళం, ఆ ఉత్సవం. ఎవడురా దేవుడు? ఎక్కడ వున్నాడు? త్రాళ్లతో అష్టదిగ్బంధనం చేయబడి వజ్రాలతో రత్నాలతో చెమటకు కుమిలే ఆ విగ్రహంలో వున్నాడా అని అడుగుతున్నాను: చెముడా మీకు? పిరికి పందల్లారా: నోట మాట రాదేం? చెప్పండిరా జవాబు: దేవుడట, దేవుడు. ఇక్కడికి పంపండి, అతని పని చెప్తాను.

వచ్చావు? రా కూర్చో. ఆ కిరీటం తీసి కింద పెట్టు. అమెను తొడమీది నుంచి లేచి కింద కూర్చోమను. నేను ప్రేమించిన స్త్రీ - నా భార్య అయినా సరే — పక్కకుర్చీమీద కూర్చున్నా ఓర్వలేవే: వందలు వేలు ప్రజలు చూస్తుంటే సిగ్గు లేకుండా తొడమీద కూర్చో పెట్టుకుని పైన చెయ్యివేసి నడివీధిలో, నవ్వుతో కులుకుతూ పోతావు. నీవే కాదు, నీ జాతి అంతా అంతే. తొడమీద, నెత్తిమీద, దేహంలోనే అడదాన్ని ఎప్పుడూ ఉంచుకుంటారు, ఇతరులు ఎవరైనా లేపుకు పోతారేమో అనే భయం. అవునా?

ఇటు చూడు. నే నెవరో గమనించావా? నాచేత ఎన్ని స్తోత్రాలు చేయించుకున్నావు? ఎన్ని పూలమాలలు వేయించుకున్నావు? ఎన్ని ఉపవాసాలు చేయించావు? ఎంత కన్నీరు కారేటట్టు చేశావు? కడకు నీవు చేసిందేమిటి?

రాజ్యాలు, సింహాసనాలు, దివ్యభవనాలు వజ్రాలు నగలు గాని పదవులుగాని, లక్షల రూపాయలుగాని ఇవేమైనా ఇవ్వమని నిన్ను అడిగానా? ఇవేవీ అపేక్షించక, నీవు కళామూర్తివి, ఆనందమూర్తివి, సౌందర్యమూర్తివి, ప్రేమమూర్తివి అని, కళాసేవే దైవసేవ అని నమ్మి

నందుకు ఏమి చేశావు కడకు? నా సంసారానికి నాకు సంవత్సరాల బాటు ఎడపాటు కలుగచేశావు, దేశదిమ్మరిని చేశావు. నా ప్రదర్శనాలకు ఎవ్వరూ పిలవకుండా చేశావు. నాచేత అప్పులు చేయించావు ఎగవేయించావు. ఊరి ఊరికి ఇంటి ఇంటికి బిక్షానికి పంపావు. లేకపోతే పొగడ్తావు. మహా అదరించినట్టు నటిస్తావు, పైకి.

ఇదో: నీకు దేహం లేదు. ఒక రూపం అంటూ లేదు. ప్రాణం లేదు, అకలి లేదు. కష్టసుఖాలు లేవు, ఆశయాలు లేవు. అటువంటి నీకే గుళ్ళు గోపురాలు కావాలి. భూములు భవనాలు కావాలి. పెళ్లాలు సానులు, పూలు ఫలహారాలు, దుస్తులు నగలు, పొగడ్తలు స్తోత్రాలు కావలెనే, నేను ఎవరో తెలుసునా? మనుష్యుడిని, నాకు శరీరం ప్రాణం, అకలిదప్పులు, దివ్యమైన ఆశయాలున్నాయి. అటువంటి నాకు, నా హృదయం, నా ఆశయాలూ, వీటికి కావలసిన వాటిని అన్ని టినీ నాకు దూరం చేశావు.

సరే. వెళ్లు, వూరేగు. ఇప్పుడు నేను నేనుగా లేను. ఈ ఉద్రేకంలో నిన్ను ఏమి చేస్తానో. త్వరగా వెళ్లు. ఇంకొకసారి నీ పని చెప్తాను. ఏమి చెప్పబోతున్నావు? నీవు చెప్పబోయే సమాధానం నాకు తెలుసు. ఈ కష్టాలన్నీ నీ మేలు కోసరమే. నిన్ను పరీక్షించడానికే .... చచ్చిన తర్వాత స్వర్గంలోనికి తీసుకో వెళ్తాను, అంటావు. అంతేకదూ? అవసరంలేదు. బ్రతికి వుండగా లేని స్వర్గం చచ్చిన తరువాత ఎవరికి కావాలి? పోవోయి .... నేను ఆర్టిస్టును. నేనూ నీ మోస్తరు దేవుడినే పైకి మనిషి రూపంలో వున్నా? నా అనంద స్వర్గాన్ని నేను సృష్టించుకోగలను. నన్ను సరిగా అర్థం చేసికొని వచ్చేవారుంటె వారికీ నా స్వర్గంలో తావుయిస్తాను. అసలు నిన్ను యిన్ని అడుగుతుంటే నాకు ఎంత హాయిగా వున్నదో తెలుసా? (చేతులు పక్కలకు చాచి కళ్ళు మూసుకుని మహదానందంతో) నేను యిప్పుడుండేది స్వరంలోనే కళ్లు తెరచి ఇటు - అటు వెతికి)

దేవా, వెళ్లావా ? కోపం వచ్చిందా ? క్షమించు. ఈ లోకంలో నీవుతప్ప నాకెవ్వరూ దిక్కులేరు. ఎవ్వరికీ లేని గొప్ప విద్యల నిచ్చావు. మహాత్యాగి అయిన భార్యనిచ్చావు. ఏ వూరికి వెళ్ళినా ఏకొందరైనా నన్ను ప్రేమించి ఆదరించేట్టు చేశావు. ఏవివున్నా లేకపోయినా, నిన్ను తలచుకొని, నీలో ఐక్యమై, ఆనందించే శక్తిని యిచ్చావు. క్షమించు పొరపాటు చేశాను. నాకు ఈ కష్టాలు నీవల్ల కావు. ప్రజల వల్ల, అజ్ఞానులు, నాలోని నీ దివ్యశక్తిని గుర్తించి వుపయోగించుకోలేక పోతున్నారు. మతిచెడి అహంకారంతో నిన్ను దూషించాను. ఏమయినా సరే, నేనీకళను వదలను, ఈ నటన ద్వారానే నిన్ను చేరి నీలో కలిసి పోతాను. భగవాన్ .... భగవాన్ : (లోపలికి వెళ్తాడు)

* * *

యిదీ నాటిక.

యీ నాటిక స్క్రిప్టు వ్రాయడాన్నిగూర్చి చంద్రశేఖరం యీలా చెప్పినారు. 1949లో కాబోలు నేను గుడివాడలో ఒక చిన్న హోటల్లో 4 ,5 రోజులు బసచేశాను. ఒకరాత్రి నిద్రపోతూ వుండగా ఎవరో నన్ను పిలిచినట్టుంది. మేలుకొన్నాను. ఎవరూ కనబడలేదు. గంట సేపు నిద్రపట్టలేదు. నా ఆలోచనను గూర్చి ఒకనాటిక వ్రాయాలని హఠాత్తుగా తోచింది. పెట్టెతెరచి letter heads కాగితాలను తీసి రాయడానికి మొదలుపెట్టినాను. నిజంగా యిది నేను వ్రాసినది కాదు. ఏదో నాకు తెలియని ఒక శక్తి యీ చంద్రశేఖరం దేహాన్ని వుపయోగించుకొని యీ నగ్న నాటికను వ్రాసివుండాలి. తర్వాత నిద్ర పోయ్యాను. మరురోజు చదువుకొన్నాను. ఆశ్చర్యపడాను.

ఇందులోని పాత్ర చంద్రశేఖరం. ఎవరీ చంద్రశేఖరం ? ఎంతో ప్రతిభవుండి కూడా వాటిని ప్రదర్శించడానికి అనుకూల పరిస్థితులులేని అనేకమంది కళాకారుల హృదయాల్లోని ఆవేదన యీ 'చంద్రశేఖరం' అనే పాత్రగా పరిణమించింది. కొంతమంది ధనవంతులు కలుగజేసిన నిరుత్సాహం, సభల్లో వేదికలమీద పొగుడ్తూ, కళమీద ఉపన్యాసాలు దంచుతూ కళాపోషకులుగా చెలామణి అవుతున్న

కొంతమంది రాజకీయులు ఆచరణలో చూపిన నిరాదరణ, ప్రభుత్వం వారి నిర్లక్ష్యం యిటువంటి వాటివల్ల ఎన్నోబాధలు అనుభవిస్తున్న అనేకమంది వుత్సాహవంతులలోని భావాల తుపానే ఈ నాటికలోని మాటలుగా చిత్రించబడినవి.

దేవుడి విగ్రహం మీద (దేవుడిమీద కాదు) విరుచక పడడం, తనలోని ఆవేదనని మరిపించడానికి స్త్రీ స్నేహితం కోరడంలో మనం సాధారణంగా అనుకొంటున్న నీతి నియమాలకు విరుద్ధంగా వున్నట్టు, ప్రభుత్వంవారు ప్రదర్శనాలు ఏర్పాటు చేయటం కోసరం వరదలు, యుద్ధాలు భూకంపాలు రావాలి అని కోరడం కొంత విపరీతంగా వున్నట్లు వున్నా దీర్ఘంగా ఆలోచించేవారికి వీటిలో ఒక నగ్నసత్యం గోచరించక పోదు.

ఎందుకయ్యా, యీ నాటకాలు? మా దగ్గర డబ్బు దోచుకు పోవడానికే కదా, మా వూరికి రావడం, ప్రదర్శనాలివ్వడం అని కొందరన్నారు. ప్రజలు ఆనందం కోసరం కళాపోషణ కోసరం. మీ ప్రత్యేక ప్రతిభ ప్రకటించడానికోసరం ప్రదర్శనలు ఏర్పాటు చేయడానికి గవర్నమెంటు రూల్సు ఒప్పుకోవు అన్న ఉద్యోగస్తులు యుద్ధఫండు కోసరం, వరద తుఫాన్ మొదలైనవాటి బాధితుల సహాయార్థం ప్రదర్శనాలు ఏర్పాటు చేయడమే కాక ఫస్ట్‌క్లాస్ రైలు ఖర్చులు యిచ్చి, విందులు, భోజనాలు పెట్టారు.

'నేను దైవభక్తుడిని, శివపూజ చేసుకొనేవాడిని నాకు నాటకాలు ఏమిటి' అని అన్నవారూ వున్నారు.

వీరికందరికి జవాబు యీ నాటిక. మరియు—

ప్రజాసేవ అనేకమంది అనేకవిధాలుగా చేస్తారు. దేవుడి పూజ అనేకమంది అనేక విధాలుగా చేస్తారు. ఏ మార్గం నీవు అనుసరించితే ఆ మార్గంలోనే నేను నిన్ను నాలో చేర్చుకుంటాను అని గీతా వాక్యం అంటారు. కళ అనేది దైవంలోనుంచి వస్తుంది అని, అది

దైవశక్తి అని, కళాసేవకూడా దేవుడికి పూజ అని. ముక్తి పొందటానికి కళారాధన ఒక తపస్సు అని యీ నాటకంలోని పాత్ర నమ్మకం.

యిది చిన్న నాటికే. కాని యిందులో సమాజం ప్రభుత్వం, economics, మతం, వేదాంతం, - యిటివంటి వాటి మీద ఎన్నో వ్యాఖ్యాలు, విసురులు వున్నవి. ఎంతో భావయుక్తముగా చిత్రింపబడినవి. నాటికను మొదటిసారి చదివినప్పుడు కొన్ని భాగాలు కోపం తెప్పించవచ్చును. అయోమయంగా వుండవచ్చును. కాని దీనిలో ఏదో అంతరార్థం వుండాలని తోచక మానదు. తిరిగి, ఒకసారి చదివితే బోధపడక పోవచ్చును. తర్వాత ఒకసారి చదవడం అర్థం చేసుకోడానికి ప్రయత్నించడం - యీలా అయిదారుసార్లు జరగాలి. చంద్రశేఖరం గొప్ప వేదాంతి కూడా అని తోస్తుంది.

చంద్రశేఖరం కామెడినటనలో మేటి అని తెలిసినవారు తనే యిట్టి సీరియస్ పాత్రను స్టేజిమీద నటిస్తుంటే ఆశ్చర్యపడ్డారు. మొదట్లో యీ నాటికకు 'రవ్వలు' అని పేరు. నెల్లూరులో మొదటి సారిగా 'రవ్వలు' నటించినప్పుడు ప్రేక్షకులలో చాలామంది తికమకలైనారు. చంద్రశేఖరానికి పిచ్చి పట్టిందా అనుకొన్నవారూ వున్నారు. తర్వాత కొన్ని రోజులకు ఒక మిత్రుడు నా దగ్గరికి వచ్చి, 'అనాడు మీ గురువు నటించిన పాత్ర నన్ను రెండు మూడు రోజులు వేటాడింది. ఆ మాటలు వేషలు తలపుకు వచ్చి నిద్ర సరిగా పట్టలేదు. రచన, నటన. వీటిలో ఏది మరీ గొప్పో నేను చెప్పలేక పొతున్నాను' అన్నాడు.

తన నాటకపారీలో ఒకరుగా కొంతకాలం వారితో సంచరించిన జి. యస్. యన్. శర్మ (మైలవరం). వీరి సంచార నాటకరంగ ప్రదర్శనల రీతులను గూర్చి తన అనుభవాలను గూర్చి మచిలీపట్నంలో అప్పుడు ప్రచురించబడుచుండిన ప్రఖ్యాత వారపత్రిక, కృష్ణాపత్రికలో, ఒక చక్కని వ్యాసం వ్రాశారు. అందులోని కొన్ని వాక్యాలు యివి. "చంద్రశేఖరంగారు ప్రేక్షకులను ఎంతగా నవ్వించగలరో అంతగా

భయపెట్టగలరు. అంతేకాదు అంతకంటే యినుమిక్కిలిగా హృదయాన్ని కదిలించి కంట నీరెట్టించగలరు.

"ఓమారు నల్లొండజిల్లా సూర్యాపేటలో త్యాగరాజ వుత్సవాలకు వెళ్లాం. ఆయేడు గొప్ప గొప్ప పండితులు కవులు, గాయకులు, కథకులు మొదలగువారంతా వచ్చారు. అక్కడ అనాటి ప్రదర్శనలో 'రవ్యలు' అనే బహుపాత్రా పోషితమైన నాటికను నటించారు. కళాసేవే దేశసేవ దైవసేవ అని నమ్మి 'గొప్ప' వారిని, దైవాన్ని సేవించి, సహకారం, ఆదరణ పొందని ఒక అమాయిక కళాకారునికి ఒకస్థితిలో కలిగిన ఉన్నత్తా వస్థలోని వివిధ మనోవికారాలను వారు రంగస్థలం మీద ప్రదర్శిస్తుంటే, అచట చేరిన కళాకారులేకాక ప్రతి సామాన్య ప్రేక్షకుడు కూడా సానుభూతితో కన్నీరు కార్చారు. అనాడుగాని నేను పూర్తిగా అర్థం చేసుకోలేదు. చంద్రశేఖరంగారి తత్వాన్ని, ఆయనగారు మూర్తీభవించిన ఓ కళాతపస్వి. నాటకమన్నా, నటనన్నా వారికొక ఆరాధ్యవస్తువు. ఆ వస్తువును ఎవరైనా మలినపరచ ప్రయత్నించినా సహించలేని సాధుమూర్తి. వారి దృష్టిలో నటన ఒకానొక సుదీర్ఘతపః ఫలితం, నటుడు భగవత్ప్రసాదితుడైన పుణ్యమూర్తి.

శ్రీ చంద్రశేఖరం గారి వుధ్యమం నాటక ప్రచారం. నటుడు యోగి. నటన తపస్సు. ప్రదర్శన యజ్ఞం. ప్రేక్షకుల హృదయాలు స్వర్గద్వారములు వారి కృషి ఫలితం యావద్భారతదేశంలో అసంఖ్యాక నటీనటుల సృష్టి, అందులో నేను ఒక పరమాణువును."

శర్మగారూ, మీరు అదృష్టవంతులు. సముద్రం క్రింది ప్రాంతాల్లో విలువలేని మణులు వుంటాయట. చంద్రశేఖరం హృదయం మహాసముద్రము. అందులోని లోతుల్లోకి దిగి కొన్నిటిని మీరు చూడడమే కాక, ప్రజలకు తెలియచేశారు. వారి కార్యక్రమాల్లో సహకరించి నాటకాల్లో పాల్గొనడమే కాక వారితో అమిత సన్నిహిత సంబంధం గలిగే అదృష్టం నాకూ కలిగింది. మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. నెల్లూరులో నేను Lady Macbeth నటించడం

చూచి, నాదగ్గరకు వచ్చి నన్ను అభినందించి, తర్వాత తర్వాత వారి డ్రామా అకాడమీ ఏకాంకికల ప్రదర్శనల వుద్యమాల్లో నాకు ప్రధానస్థానమిచ్చిన మహానుభావుడు ఆయన. వారిని గూర్చి నేను వ్రాసిన వ్యాసాలు కొన్ని పత్రికలలో ప్రచురితమైనవి. యివన్నీ నా అదృష్టం.

వెనుకటి పేజీలలో చంద్రశేఖరంగారు నటనకు యిచ్చిన ఆధ్యాత్మిక విలువలను గూర్చి కొంచెం తెలుసుకున్నారు. వీటిని గూర్చి నటన రామాచారి సినీ హెరాల్డ్ పత్రికలో ప్రకటించిన అసాధారణ వ్యాసాన్ని ఆధారంగా తీసుకొని జి రామకృష్ణరావు దానిని విపులంగా వ్రాసిన యీ వ్యాసాన్ని యిప్పుడు చదవండి. వారిద్దరు చంద్రశేఖరానికి ఆప్తమిత్రులు.

నటనకళద్వారా మోక్షసాధన

కళ—
కళ కళ కోసమా ?
కళ డబ్బు కోసమా ?
కళ ప్రజల కోసమా ?

ఈ చర్చ ఒకనాటితో ముగిసేదికాదు. ఈ ప్రశ్నలకు జవాబులు ఎవరికి తోచినట్లు వారు చెపుతారు. తమ అభిప్రాయాలే నిజమైనవని ఎవరికి వారు భావిస్తారు. ఈ వాదోపవాదాలు వింటుంటే, అందరి మాటల్లోనూ కాస్త నిజం ఉన్నట్లే కనిపిస్తుంది. అందరి అభిప్రాయాలూ సహేతుకంగానే ఉన్నట్లు కనిపిస్తాయి.

దేశ కాల పరిస్థితులలో వచ్చే మార్పులు మన అభిప్రాయాల్లో కూడా మార్పులు తీసుకొస్తాయి. కాని ఈ 'మార్పు' అనేది మనల్ని ఎంతవరకు తీసుకు వెళ్తుందో ఆలోచించాలి.

కళ అంటే ఏమిటి ? అనే ప్రశ్నకు సరియైన నిర్వచనం తెలుసు కోవాలి, కళకు పరిపూర్ణమైన నిర్వచనం చెప్పవలసిన అవసరం ఉంది.

అనంతమైన దివ్యశక్తిలో లీనమై పోవడమే జీవిత పరమావధి అని మన తత్వజ్ఞులు అంటారు.

కొంతమంది దానినే 'మోక్షమని', కొంతమంది 'విముక్తి' అని అంటారు. మోక్షసాధనకు, యజ్ఞాలు, హోమాలు, జపతపాలు, వ్రతాలు, ప్రార్థనలు, దేవాలయాల్లోను, పూజా మందిరాల్లోను, విగ్రహారాధనలు, బలులు, దానధర్మాలూ చేస్తుంటారు.

కాని ఇవి అందరికి సాధ్యమయ్యేవి కావు.

ఈ కార్యక్రమాలన్నీ జరపాలంటే చేతినిండా డబ్బుండాలి తీరికా, ఓపిక ఉండాలి. ఇవి అందరికి లేవు.

అటువంటి వారి కోసం భగవంతుడు మోక్షసాధనకు మరి కొన్ని మార్గాలు చూపించాడు. సంగీతం, సాహిత్యం, చిత్రకళ, శిల్ప కళ, నాటకం, నాట్యం మొదలైనది.

త్యాగయ్య సంగీతంద్వారా, పోతన, సాహిత్యం వలన, వేమన, సౌందర్యారాధన, తత్వచింతనవలన, కూచిపూడి సిద్ధేంద్రయోగి నాట్యంవలన మోక్షాన్ని సాధించారు.

రవీంద్రుడు ఈ కళలన్నిటిలోనూ సిద్ధహస్తుడై తరించాడు.

వీరందరూ చరిత్రను సృష్టించిన చరితార్థులు.

కాని, నటన, మేకప్, మోక్షసాధనకు మార్గాలుగా నిర్ణయించుకున్న వారు చంద్రశేఖరంగారు ఒకరే నాకు కనిపిస్తున్నారు. మోక్షసాధనకు, దైవాన్ని దర్శించడానికి, ఆయన ఈ కళా రంగాలను ఎన్నుకున్నారు. లేక భగవంతుడు మానవుణ్ణి అర్థం చేసుకోడానికి చంద్రశేఖరం స్వరూపాన్ని సృష్టించుకున్నాడేమో ! రెండూ నిజమేననిపిస్తాయి.

సర్వాంతర్యామియైన సర్వేశ్వరుని అర్థంచేసుకోడానికి నటన ద్వారా ప్రయత్నించిన వ్యక్తి చంద్రశేఖరం గారొక్కరే నాకు కనిపిస్తారు.

ప్రజల ముందు నటించడం, ఆయనకు తపస్సు వంటిది. ప్రేక్షకులు ఆనందంతో తన్మయులై పోతుంటే వారిలో దైవస్వరూపం కనిపిస్తుందని అంటారు చంద్రశేఖరం.

రంగస్థలం ఆయనకు దేవాలయం.

ప్రేక్షకులు దైవస్వరూపాలు. నటన ఆయన వృత్తి. సంసార నిర్వహణ బాధ్యతలున్నాయి. సక్రమమైన ఆదాయం లేదు. ఆర్థికంగా పరిస్థితులు సరిగా లేవని ఆయనకు తెలుసు. కానీ కర్మయోగివలె తన పని తాను చేస్తూనే ఉంటాడు. ప్రేక్షకులను ఆనందింపజేస్తూ నాటక ప్రదర్శనలిస్తూనే ఉంటాడు. నటన ద్వారా సంఘసేవ చేశారు.

గ్రామాల్లోని రైతు కూలీలకు, ఫ్యాక్టరీల్లో గనుల్లో పనిచేసే కార్మికులకు, పెద్ద పెద్ద ప్రాజక్టుల్లో పనిచేసే కార్మికులకు, ఆసుపత్రులలో ఉన్న రోగులకు, జైళ్ళలో ఉన్న ఖైదీలకు, పాకీ పని వారికీ, వీధులు ఊడ్చేవారికి, ఆయన నాటక ప్రదర్శనలిచ్చి ఆనందింపజేశారు. ఈ ప్రదర్శనలన్నిటికీ టిక్కెట్లు లేవు. ప్రేక్షకులు స్వేచ్ఛగావచ్చి, హాయిగా నాటకాలు చూచి వెళ్లిపోయారు. ప్రాథమిక పాఠశాలల్లోని పిల్లలకు, విద్యార్థులకు, ప్రదర్శన లివ్వడం అంటే ఆయనకు ప్రత్యేకమైన ఆసక్తి.

ఆయన చేసిన సంఘసేవను కొంతమంది మెచ్చుకున్నారు గాని, తగిన గుర్తింపు, ఆదరణ లభించలేదు.

"నటనద్వారా మనలో ఉన్న దైవాన్ని దర్శించి లీనమై పోవచ్చు. "నేనెవరు?" అనే ప్రశ్నకు నటన ద్వారా సమాధానం లభిస్తుంది. అహంకారాన్ని తొలగించడానికీ, మానసికొన్నత్యాన్ని

సాధించడానికీ అనంత సంగీతంలో శృతికలపడానికి, నటన సులభమైన మార్గం" అంటారు చంద్రశేఖరం.

ఆయన నీతిబోధనలు చేయడు. రచనల్లోనూ, సంభాషణల్లోనూ, తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తాడు. అంతే. ఆయన వ్రాసిన నాటకాలు "నాటక భగవద్గీత" లోను "నాటకోపనిషత్తు" లోను, ఆయన లలో చనలు స్పష్టంగా కనిపిస్తాయి. అందరికీ అర్థమయ్యే సులభమైన భాషలో రాసిన ఆ నాటకాలు మనలో కొత్త ఆలోచనలు సృష్టింపజేస్తాయి.

ఆయన యీలా అంటారు.

"సత్యాన్వేషణలో పరుగులు తీయవద్దు. ముందు అపత్యమే మిటో తెలుసుకో. సత్యము దానంతట అదే కనిపిస్తుంది."

"దైవానికి సమర్పించేందుకు నాదగ్గర ఏమీలేదు.
నేను నన్ను త్యజించాను. నాచుట్టూ ఉన్నలోకాన్ని
త్యజించాను. శూన్యమై పోయాను.
నాలో ఉన్న దైవస్వరూపం, నా అంతరాత్మ.

సచ్చిదానంద స్వరూపంగా, ప్రకటితమై, నాచేత ఈ ప్రపంచ రంగస్థలంపై, ఎన్నో వేషాలు వేయిస్తుంది, ఎన్నో రూపాలుగా మారి జీవిస్తుంది. నాకు తెలిసింది ఒక్కటే. అది 'నేను' అనేది లేదు. నేను శూన్యము.

తత్వచింతనలో, ఇంకా తనకు అనుభవం ద్వారా పరిపూర్ణత కలగలేదని అంటారు చంద్రశేఖరం.

ఆయన జీవితాన్ని మనస్తత్వ శాస్త్రజ్ఞులు, పరిశోధకులు పరిశీలించాలి. బహుశా భవిష్యత్తులో ఈపని జరగవచ్చు.

భారత నాటకరంగ ప్రష్ట

(యింగ్లండులో ప్రముఖ నాటక ప్రదర్శకులలో నార్మన్ మార్షల్ ఒకరు. 1952 లో వారు డా॥ చంద్రశేఖరంగారికి వ్రాసిన జాబుకు తెలుగు అనువాదం.

"డియర్ డాక్టర్ చంద్రశేఖరం!

మీ కార్యకలాపాలను గూర్చి మీరు పంపిన భోగట్టానంతా చాలా కుతూహలముతో చదివాను. అందులోని కొన్ని విశేషాలను వ్రాసి ఉంచుకున్నాను. అన్యసహాయంలేక ఒంటరిగా మీకు మీరే ఒకవిశిష్టమైన నాటకరంగాన్ని సృష్టించడంలో మీరు చూపిన దీక్షనూ, ధైర్యాన్ని మెచ్చుకోవాలి. మీ కృషిలో ఎన్ని అడ్డంకులు వచ్చినా మీరు వెనదీయ లేదు. మీ కృషి చూచే భాగ్యం కలిగితే బాగుండునని అనిపిస్తోంది. నాటక కార్యక్రమాన్ని దేశసేవకు, ప్రజాసేవకు అంకితం చేసే కొత్త తరహా నటుల ద్వారా ఒక నూతన భారత నాటక రంగాన్ని సృష్టించ డానికి చాలా మంచి మార్గం మీరు కనిపెట్టారనుకొంటాను. ఈ కృషిలో మీరే స్వయంగా ఆశ్చర్యకరమైన ఆదర్శప్రాయంగా పనిచేస్తున్నారు. మీ ఆదర్శం ఇతరులకు ఉత్తేజం కలిగించి ఒక నాటికి ప్రజలంతా మిమ్మల్ని గమనించి నవభారత నాటకరంగప్రష్టగా పరిగణించి గుర్తించే రోజు రాగలదని హృదయ పూర్వకంగా ఆశిస్తున్నాను.

మనం మద్రాసులో కలుసుకొన్నప్పుడు ఇంకా చాలాసేపు ముచ్చ టించగలిగివుంటే బాగుండుననిపిస్తున్నది. ఐనా ఆమాట్లాడిన కొద్దిసేపటి లోనే మీరు నా ఉత్సాహానికి, ఉత్తేజానికి వికాసం కలుగజేశారు. మీరు పూనుకొన్న ఈ పనిలో మీకు వచ్చే ఆర్థిక ప్రతిఫలం అతి స్వల్పంగానే ఉంటున్నట్టే నాకు తోచింది. అయినా మీలాంటివారికి నాటకరంగాన్ని ప్రజానీకం మధ్యకు కొనిపోయినప్పుడు మీరు పొందే ఆనందం ముందు దీనిని మీరు లెక్కచేయరు. యిది అంతా ఒక ఆధ్యాత్మిక సాధనగా మీరు ఎంచడం సరిఅయినదే.

మా అంగ్ల నాటక రంగములో కూడా మీలాంటి పట్టుదల నిరా డంబరంగల నటులు ఇంకా కొంతమంది ఉండే బాగుండుననిపిస్తుంది.

(ఇంగ్లండులో ప్రముఖ నాటక ప్రదర్శకులలో నార్మల్ మార్షల్ ఒకరు. నార్మల్ మార్షల్ లండన్ న్యూయార్కులలో ఎన్నో ప్రదర్శనలనిచ్చి మన్ననలు ప్రశంసల నందుకొన్నాడు. యూరపులోని అనేక దేశాలలో షేక్స్పియర్ నాటకాలకు దర్శకత్వం వహించారు. అంతేకాదు నాటకరంగ విషయాన్ని గురించిన రచయితగాను, ఉపన్యాసకుడుగాను ప్రసిద్ధి చెందినారు. లండన్‌లో పేరు పొందిన ఎక్స్‌పెరిమెంటల్ థియేటరు - గ్రేట్ థియేటరుకు అతడు డైరెక్టరు.

లండన్‌లోని బ్రిటిష్ డ్రామాలీగ్'కు చేర్మన్‌గా కూడా వుండినారు! అంతగొప్ప వ్యక్తి యిటువంటి జాబు వ్రాయడం ఎంతో గొప్ప విషయం కదా.

బ్రిటిష్ కౌన్సిల్ అధ్వర్యాన ఒక నాటక బృందం మద్రాసుకు వచ్చి షేక్స్పియర్ నాటకాలలోని కొన్ని సీనులు నటించారు నార్మన్ మార్షల్ దర్శకత్వాన. ఆ రోజు చంద్రశేఖరం మద్రాసులో వుండటం జరిగింది. ఆ ప్రదర్శనానికి వెళ్ళి చూచాడు. తను చిన్నవయస్సులో వాటిలో వేసిన కొన్ని వేషాలు జ్ఞప్తికి వచ్చాయి. ప్రదర్శన అయిన తర్వాత స్టేజివెనుకకు వెళ్ళి యీయనను కలుసుకుని తను నటించిన పాత్రలను గూర్చి, తర్వాత తర్వాత తను జరిపిన కార్యక్రమాలను గూర్చి చెప్పాడు. వారు శ్రద్ధగా విన్నారు. కొన్ని ప్రశ్నలు వేసి వాటి సమాధానాలు కూడ విన్నారు. ఉత్తేజితులై మీ ప్రదర్శన రీతులను గూర్చి ముఖ్యంగా పల్లెల్లో, దూర ప్రదేశాలలో యిచ్చిన వాటిని గూర్చి మీ అనుభవాలు, ఆలోచనలను విపులంగా వ్రాసి పంపమన్నారు. చంద్రశేఖరం ఆశ్చర్యపడ్డాడు. నెల్లూరుకు వెళ్ళి తయారుచేసి టైప్‌చేయించి ఆ కాగితాలను వారు యిచ్చిన అడ్రెస్కు పంపాడు.

"మీరు పంపిన థోగట్టానంతా చాలా కుతూహలంతో చదివాను,

కొన్ని విశేషాలను రాసి వుంచుకొన్నాను." అనడంలో వీటికి ఆయన ఎంత విలువ కట్టారో మనం తెలుసుకోగలం.

నెల్లూరులో కాపురముంటున్న యీ నటుడు, ఆ రోజు మద్రాసులో వుండడం తటస్థించినందుననే భారతదేశానికే గర్వకారణమైన యిటువంటి అమూల్యమైన లేఖ కానుకగా మనకు లభించింది. ఎంత అదృష్టవంతులం, మన తెలుగువారం!

చంద్రశేఖరం రష్యాలో పుట్టివుంటే, యీయనకు పెద్ద బంగళా యిచ్చి, వీరి ప్రతిభ ప్రచారానికీ, కార్యక్రమాలకు కావలసిన సదుపాయాలన్నీ ప్రభుత్వం కలుగచేసి వుండడమే కాక విలువైన లెనిన్ ప్రైజుతో గౌరవించే వుండేవారని: అమెరికాలో పుట్టివుంటే లక్షల లక్షల డాలర్స్ సంపాదించుకుని వుండేవారని: జపాన్‌లో అయితే 'మానవ సెన్నిధి'గా పరిగణింపబడేవారని అన్నవారున్నారు.

కాని,

ఈయన పుట్టినది ఇండియాలో, అందులో తెలుగుదేశంలో.

'స్వంత పెరటిలోని తోటకూర'.

25 కాకపోతే 50 సంవత్సరాలకైనా వీరి కార్యక్రమాలకు సరైన విలువ కట్టే కాలం వస్తుందని అనుకొందాం.

నెల్లూరు వి. ఆర్. హైస్కూల్‌లో ఇంగ్లీష్ టీచర్‌గా చాలాకాలం పనిచేసినసి.యన్. విఠల్‌రావుగారి అన్న కుమారుడైన వి. వి. టోంపేగారు మచిలీపట్నంలోని హిందూ కాలేజిలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా వుండేవారు. 1965 లో ఆ ఊరిలో "డ్రామా ఎడ్యుకేషన్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఫెస్టివల్" జరిపిన కమిటీ ప్రెసిడెంట్. ఆ సందర్భంగా ప్రదర్శించబడిన పుస్తకాలు, ఛాయాచిత్రాలు చూచి ఉత్తేజితుడై తన నివాస గృహంలో

కొద్ది రోజులు అతిధిగా ఉండమని చంద్రశేఖరాన్ని కోరారు. కాలేజినుండి ఇంటికి వచ్చినతరువాత ప్రతిరోజూ 3, 4 గంటలు ముచ్చటించేవారు. కొన్ని పుస్తకాలు చదివేవారు. ప్రశ్నలు వేసి సమాధానాలు విని కొన్నిటిని అప్పటికప్పుడే నోట్‌బుక్‌లో వ్రాసుకొనేవారు. టోంపేగారు విద్యావేత్త మాత్రమేకాదు, లలిత కళాభిమాని, చిత్రలేఖకులు. చంద్రశేఖరంగారిని గురించి వీరు వ్రాసిన వ్యాసాలు కొన్ని పత్రికలలో ప్రచురింపబడినవి. (Collossus of Drama World) కొల్లోసస్ ఆఫ్ డ్రామా వరల్డ్ అనే పేరుతో 17-11-'81నాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దిన పత్రికలో ప్రచురింపబడిన వ్యాసంలోని ఈ వాక్యాలు చదవండి.

Dr. Chandrasekharam has entered his 81st year this November. Those who are less than his age, get a kick in their lazy backs when they see this dynamic old man still walk about with unyielding nerve and settled views on stage action, quick-make-up, dialogue-delivery, intonation and facial expression.

One is left wondering at his sagacity, which seems to increase with age. It is no exaggeration if we say that Chandrasekharam is a century ahead of his times. This is one of the reasons for his contemporaries not being able to appreciate him in the manner in which they ought to.

అంటే ఈయన అంచనా ప్రకారం చంద్రశేఖరం రాబోయే శతాబ్దంలో పుట్టి ఉండవలసినవన్న మాట.

నాటక రంగానికి భగవంతుని బహామతి

సి. బి. నాయగం

నవంబర్ నెలకు ఓ ప్రత్యేకత వుంది. వివిధ రంగాలలో పేరెన్నికగన్న ప్రముఖ వ్యక్తులు, మాతృదేశానికి ఎనలేని సేవలు చేసి పేరు ప్రతిష్ఠలు గడించిన మహనీయులు ఎందరో ఆ నెలలో జన్మించారు.

వారిలో ఒకరు నెల్లూరులో 10-11-1904 న మధ్య తరగతి మహారాష్ట్ర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. పెద్దవాడయాక ఒక మహనీయుడుగా పేరుప్రఖ్యాతులు గడిస్తాడని నాడు అతని తల్లిదండ్రులు గాని, బంధువులుగాని, ఆ వూరి ప్రజలుగాని అనుకోలేదు. చదువుకున్నది హైస్కూలు వరకు మాత్రమే. చరిత్ర, భూగోళం,లెక్కలు, ఇంగ్లీషు పాఠాలు, అందరితో పాటూ అభ్యసించాడు. పెద్ద అయాక, నడయాడే విశ్వవిద్యాలయంగా పేరు తెచ్చుకుంటాడనీ, ఆలోచనలను రేకెత్తించే ఎన్నో గ్రంథాలు ఆయన వ్రాసినవీ, ఆయన్నుగురించి వ్రాసినవీ, భారతదేశంలోనే గాక, విదేశాలలోకూడ చదవబడతాయనికూడ ఎవరూ వూహించివుండరు.

అనూహ్యమైన ఎత్తుకు ఎదగాలని కృషి చేస్తున్న ఆయన, తను జిడ్డుకృష్ణమూర్తి, రమణమహర్షి, ఉపాసినిబాబాల వలె తనదైన ఒక తత్వాన్ని. సిద్ధాంతాన్ని లోకానికి చెప్పబోతున్నానని అనుకోలేదు. "బాహ్య మనుష్యుడిని విసర్జించు. ఆత్మ తనుగా ప్రవర్తిస్తున్న మనుష్యుడిని గమనించు."అన్న మూల సిద్ధాంతాన్ని నమ్మాడాయన. ఎప్పుడూ పూజా పునస్కారాలతో రోజల్లా గడిపే యీయన, తన డెబ్బయ్యవ పడిలో పూజలు స్తోత్రాలు వదిలేసి "నాటకాలలో నటించిడటం – ఆత్మపరిశీలన" అన్న

అరుదైన గ్రంథాన్ని ఇంగ్లీషులో వ్రాస్తాడని అతని కుటుంబ సభ్యులెవరూ అనుకోలేదు.

ఆయనే డాక్టర్ చంద్రశేఖరం. నటుడు, విద్యావేత్త, తత్త్వవేత్త నాటక రచయిత, దర్శకుడు, ప్రదర్శకుడు, పాత్రికేయుడు, వ్యంగ్య కారుడు, ఆహార్యనిపుణుడు, వినోదప్రదర్శకుడు అయిన ఆయన 10_11_1983 న 80 వ ఏట అడుగు పెడుతున్నారు. మన మధ్యనే వుంటూ, ఎంతో వుత్సాహంతో, యువతకు తన అనుభవాల్ని ప్రతిభనూ ప్రేరేపణగా చవిచూపిస్తూ, ప్రేక్షకులను తన ప్రతిభతో ముగ్ధుల్ని చేస్తున్నారు.

"నిజంగా యీ రోజు భారతదేశ చరిత్రలోనే కాదు,ప్రపంచ నాటక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ గొప్ప రోజు!"

ఎవరీ నాయగం?

తమిళ, ఇంగ్లీషు నాటకాల్లో అనేక సంవత్సరాలు నటించి 10-12 ఏళ్ళకు పైగా చంద్రశేఖరంను అప్పుడప్పుడూ కలుసుకొంటూ వారి ప్రతిభను ఆలోచనలను చాలా వరకు అర్థంచేసుకొని గుర్తించిన మద్రాసీయుడు యీ నాయగం. ఒక సొవెనీరుకుగాను ఇంగ్లీషులో వ్రాపిన వ్యాసానికి తెలుగు అనువాదం యిది,

"ఒక్క వ్యక్తి నాటకరంగానికి పరిపూర్ణతనివ్వగలడా? ఒక్క వ్యక్తి వుద్యమాన్ని సాధించగలడా? ఇది సాధ్యం అని రుజువు చేసిన డాక్టర్ చంద్రశేఖరం నిజంగా అపురూపమైన వ్యక్తి. కోటికొక్కడు అయనకు వివిధ రంగాలలో మేధా సంపత్తికి జోహార్లు."

ఇలా పొగడుతూ వ్రాసినవారు మరెవ్వరోకాదు. నాటక గ్రంథ కర్త, విమర్శకుడు. ప్రఖ్యాత పాత్రికేయుడు అయిన నార్ల వెంకటేశ్వర రావుగారు ఒక వ్యాసంలో.

ఇంత జాస్తిగా పొగడ్తలను అందుకొన్న చంద్రశేఖరం నెల్లూరులో ప్రారంభించి సాధించిన కార్యక్రమాలను గూర్చి, వారి ప్రతిభను గూర్చి తెలుసుకోవలసిన అవసరం వుందికదా. వాటిని గూర్చి చదవండి.

వీరు మొదటిసారిగా నాటక హాలులో నటించడం ప్రారంభించింది 1924లో తన 20 వ ఏట ఇంగ్లీషు నాటకాల్లో. అంతకుముందు స్కూలులో చదివేరోజుల్లో తోటి విద్యార్థులతో పాటు గాడీఖానాల్లో, పెద్ద యిండ్ల వెనక ఖాళీస్థలాల్లో వెదురుబొంగులు, దుప్పట్లతో, చిన్నస్టేజి నిర్మించుకొని చిన్నచిన్న నాటకాలు వేసేవాడు. పెద్ద నాటకసంఘాలు తెలుగులో వేస్తూ వుండిన నాటకాలను అప్పుడప్పుడూ చూడడం, ప్రేక్షకుల కరతాళ ధ్వనులు వినడం జరిగింది.

తనుకూడా స్టేజినాటకాల్లో పాల్గొనాలనే కోరిక పుట్టింది. పద్యాలు పాటలు చేతకాదు. తెలుగు నాటకాల్లో పైకి రాలేడు. ఏమి చేయాలో తోచ లేదు, ఆ రోజుల్లో.

1925 నుండి 1929 వరకు నెల్లూరులో 'లిటరరీ క్లబ్' అనే పేరుతో ఒక నాటకసంఘం వుండినది. ఇంగ్లీషులో షేక్స్‌పియర్ నాటకాలు ప్రదర్శించడమే ఈ సంఘ ముఖ్యవుద్దేశం. ఇతర మెంబర్లు అందరూ బి. ఏ. పాస్ అయినవారే. జాస్తిగా వకీళ్ళు. వారి మొదటి నాటకం"జూలియస్ సీజర్"యిందులో యీయనకు నాలుగు చిన్న పాత్రలు యిచ్చారు. రకరకాల పాత్రలు నటించడం, ప్రతిపాత్రకు వేషం మార్చుకోవడం యీయనకు ఆనందం కలిగించింది. ముందుముందు క్రొన్ని కార్యక్రమాలకు యిదే పునాది కాబోలు. ఆ రోజుల్లో మగవాళ్లే ఆడవేషాలు వేసేవారు. అప్పుడు చంద్రశేఖరం వయస్సు 21. మంచి

బుగ్గలతో అందంగా వుంటున్నందున, తర్వాతి నాటకం 'కింగ్ లియర్'లో ప్రధాన స్త్రీ పాత్ర 'గోనెరిల్' పీరికి యిచ్చారు. నటన అంటే ఏమిటో తెలియదు. భయపడ్డాడు. ప్రొడ్యూసర్, డైరెక్టర్ అనే పదాలు అప్పట్లో లేవు. నటులచే రిహార్సల్స్ చేయించి ట్రైనింగ్ యిచ్చేవారిని కండక్టర్ అని పిలిచేవారు. ముంగమూరు నరసింహారావుగారు వారి కండక్టర్. వారి ట్రైనింగ్ వల్ల 'గోనెరిల్' పాత్రపోషణ చాలా గొప్పగా మెచ్చుకోబడింది. తర్వాత 'సింబెలిన్' నాటకంలో "రాణి" పాత్ర "మర్చంట్ ఆఫ్ వెనిస్‌లో"లో "పోర్షియా" పాత్ర యిచ్చారు. యీ సంఘం వారు చేసిన యితర నాటకాలు "హామ్లెట్", "మాక్బెత్", "ఒథెల్లో", "టెంపెస్ట్" "యాస్ యు లైక్ ఇట్". మద్రాసులో హైకోర్టు వకీలుగా వుండిన వి. వి. శ్రీనివాసయ్యంగార్ మద్రాసు ప్రాంతాల్లోని సంసార సంబంధమైన వినోద నాటకాలను ఇంగ్లీషులో వ్రాశారు. వాటిల్లో మూడు నాటకాల్లో ముఖ్య పాత్రలు ధరించారు. నెల్లూరు పట్టణంలోని విద్యావంతులు వీరి నటనను ఎంతో మెచ్చుకొన్నారు. నెల్లూరు రంగస్థలంలో మొదటిసారిగా ఒక స్థానం లభించింది.

ఈ క్లబ్బులోని ఇతర ముఖ్య నటులు : ముంగమూరు నరసింహారావు గారు, అల్లారెడ్డి సుబ్బరామిరెడ్డిగారు, అక్కరాజు మల్లికార్జునరావుగారు, స్వయంపాకుల జానకిరామమూర్తిగారు, పోలవరపు రామచంద్రరావుగారు, గంద్రకోట సంజీవరావుగారు, పి. పున్నయ్యగారు, యితరులు యాహ్యాలీ సాహెబ్‌గారు, ఆమంచర్ల సుబ్బుకృష్ణారావుగారు (ప్రెసిడెంట్) - అందరూ వకీళ్ళే. వి. వెంకోబరావుగారు, వై. వి. రావుగారు - వీరిద్దరు కూడా కొన్ని నాటకాల్లో ముఖ్య స్త్రీ పాత్రలు వేసినారు.

15-9-1927 న యీ క్లబ్ మెంబర్లు తీసుకొన్న గ్రూప్‌ఫోటో కాపీ ఒకటి యిప్పటికీ (1987) చంద్రశేఖరం వద్ద వున్నది.

తెలుగు నాటకాలు

"ఆంధ్రసభ" అనే పేరుతో తెలుగులో పురాణ నాటకాలు వేసే సమాజం ఒకటి వుండినది. ఇందులో చిన్నచిన్న వేషాలు వేసినాడు. ఈయన గొప్ప నటుడుగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్నది "వరవిక్రయం" నాటకంలో లింగరాజు పాత్ర—(1929)"యంగ్ డార్లింగ్ ఆఫ్ నెల్లూరు స్టేజ్" అని కొంతమంది పొగడేవారు.

మానోయాక్టింగ్

ONE-MAN THEATRE

చంద్రశేఖరం చదివిన హైస్కూలులో రామస్వామి అయ్యర్ అనే ఆయన ఇంగ్లీషు టీచర్‌గా వుండేవారు. వారు గొప్ప నటుడు వక్త. అప్పుడప్పుడు క్లాసులో ప్రఖ్యాత ఇంగ్లీషు నాటకాల్లోని కొన్ని సీనులు నటించేవారు. వారి ఉచ్చారణ, పాత్రలకు తగిన గొంతుమార్పులు, ముఖభావప్రకటన చాలా ఆకర్షణీయముగా వుండేవి. విద్యార్థులు అందులో ఒక సౌందర్యం వుందని గ్రహించారు. చంద్రశేఖరం, యింక యిద్దరు వారి ఇంటికివెళ్ళి తమకు తర్ఫీదు ఇవ్వమని కోరారు. వారు దయతో అంగీకరించారు. చిన్న పద్యాలతో ప్రారంభించారు. ఇలా రెండు మూడు నెలలు జరిగిన తర్వాత వుద్యోగం విరమించుకొని తమ స్వంత వూరు మాయవరం వెళ్ళినారు.

ప్రొఫెసర్ "కియా" అనే ఆయన ఒకమాటు స్కూలుకు వచ్చి ఇంగ్లీషులో మానోయాక్టింగ్ చేశారు. టిక్కెట్టు రెండు అణాలు (అంటే యిప్పటి పంద్రెండు పైసలతో సమానం). ఇది చూచిన చంద్రశేఖరం ఉత్తేజితుడైనాడు – పెద్ద అయిన తర్వాత తనూ యిట్టి ప్రదర్శనలివ్వాలి అని కోరిక పుట్టింది. లిటరరీ క్లబ్బులో ఇంగ్లీషు నాటకాలలో నటించడం ఈయనకు చాలా సహాయపడింది.

అప్పుడు వేసిన నాటకాల్లోని ఒక పురుషపాత్ర, ఒక స్త్రీ పాత్రగల సీనులను ఎన్నుకొని ప్రాక్టీసు మొదలుపెట్టినారు. ఆ రోజుల్లో మైకులు లేవు, గట్టిగా డైలాగులు ఉచ్చరించాలి – అందుకని జనం జాస్తిగాలేని ప్రదేశాలకువెళ్ళి పెన్నానది యిసుకలలోను, పొలాల్లోను ప్రాక్టీస్ చేశారు.

యాభైమైళ్ళ దూరంలో వున్న "కందుకూరు" హైస్కూల్లు హెడ్మాస్టర్ విస్సానరసింగరావుగారు తనకు స్నేహితుడు.అక్కడికి ఒకరోజు వెళ్ళి వచ్చిన ఉద్దేశం తెలిపి తన ప్రదర్శన ఏర్పాటు చేయమన్నాడు,కొంత సంకోచంతో వారు ఏర్పాటు చేశారు.

ప్రోగ్రాంలో ఒథెల్లో, మ్యాక్‌బెత్, స్కీమింగ్ లెస్టనెంట్, రెండు తెలుగు సీనులు,ప్రతి సీనుకు మేకప్ డ్రెస్సులు త్వరత్వరగా మార్చుకోవాలి.

భయంవేసింది, ఎలాగో అయిపోయింది. నరసింగరావుగారు 25 రూపాయలిచ్చి, "ఫరవాలేదు, కాని చాలా అనుభవం పొందాలి. యిలాగే అక్కడక్కడ ప్రదర్శనలిస్తూ వుండు. చెడ్డ విమర్శనలను లెక్కచేయకు. ఈ విద్యలో రాణించగలిగే సూచనలు వున్నవి" అని ప్రోత్సాహించారు.

కొంత దూరంలో వున్న "కనిగిరి"కి వెళ్ళి తన విద్య ప్రదర్శించారు. కొంత ధైర్యం వచ్చింది.

యిది జరిగినది 1928 లో—

తర్వాత సాహసంతో నెల్లూరు, గుంటూరు, కర్నూల్ జిల్లాలకు వెళ్ళి హైస్కూళ్ళలో ప్రదర్శనలిచ్చి మంచి అనుభవం సంపాదించి, తర్వాత నూతన వుత్సాహంతో ఆంధ్రలోనే కాక యితర రాష్ట్రాల్లో కూడా తన ప్రత్యేక విద్యను ప్రదర్శించాడు. 1953 లో ఢిల్లీ నగరంలో పదివారాలు వుండి వివిధ సంస్థలలో 53 ప్రదర్శనలు యిచ్చాడు.

రాష్ట్రపతిభవన్‌లో అప్పటి రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ప్రదర్శించి వారిమెప్పు పొందారుకూడా!

(1930—1936) ఈ రోజుల్లో జిల్లాజడ్జీలు, కలెక్టర్లు, కాలేజీ ప్రిన్సిపాల్స్ జాస్తిగా ఆంగ్లేయులు వుండేవారు. వీరి మెప్పుకూడా పొంది నారు. 1932 లో అనంతపూరు జిల్లా జడ్జి మ్యాక్‌వోర యిచ్చిన సలహా అసనురించి ప్రోగ్రాం అంతా కామెడీ సీనులతో వేయడం ప్రారంభించారు.

1935—36 లోనే అగ్రస్థాయిని అందుకొని ఆంధ్రలోనే కాక తమిళ, కన్నడ ప్రాంతాల్లో కూడా పేరుప్రఖ్యాతులు సంపాదించుకొన్నారు.

1936 నుంచి ప్రదర్శనం ముందు ఒక జాతీయనాయకునివలె ప్రత్యక్షమై ప్రేక్షకులను ముగ్ధులను చేయడం ప్రారంభించాడు యిలా నెహ్రూ, జాకీర్ హుసేన్, మహాత్మాగాంధి, మదన్‌మోహన్ మాలవ్యా వేషములలో అగుపడినాడు.

ప్రదర్శనాంతరం ప్రేక్షకుల నుద్దేశించి కొంచెం సేపు మాట్లాడడం వీరికి అలవాటు. వీరు మాట్లాడే "స్టైలు"ను గమనించిన చాలా మంది ఈయన B.A., నో M.A. నో చదివి వుండాలి అనుకొనేవారు. ఇంగ్లండులో అనుకొన్నవారు కూడా కొంతమంది లేకపోతేదు. నెల్లూరులో S.S L.C. వరకు మాత్రమే చదువు అని తెలుసుకొని ఆశ్చర్యపడే వారు.

1953 లో ఢిల్లీ కాన్‌స్టిట్యూషన్ క్లబ్బులో వీరి ప్రదర్శనాన్ని చూచి వీరి వుపన్యాసం విన్న దేవదాస్‌గాంధిగారు ఈయనను తర్వాత 2,3 రోజులకు కలుసుకోవడం తటస్థించింది. మాటల్లో వారు యిలా అన్నారు—

'After hearing you I began to wonder whether you should be conisdered a better actor or a better speaker.

55 సంవత్సరాల మనోయాక్టింగ్ చేసిన ఘనత వీరిదే'

17-7-85 న మద్రాసు భారతీయ విద్యాభవన్ హాలులో యీ సందర్భం పునస్కరించుకొని ఒక సభ ప్రదర్శనము జరిగినది.

ఈ ప్రత్యేక కళాకీర్తిలో ఇండియాలో "మకుటంలేని మహారాజు" వీరు. అవి నిస్సంకోచముగా చెప్పవచ్చును.

MONO ACTING FOR PLEASURE AND PROFIT అనే పేరుతో ఇంగ్లీషులో ఒక పుస్తకం ప్రచురింపబడినది. వీరు మానోయాక్టింగ్ నేర్చుకొనడానికి కారణాలు, ప్రయాణాలు అనుభవాలు, ఈ విద్య యువకులు నేర్చుకొంటే పొందే లాభాలు విశదంగా తెలుపబడినవి. ఈనాటి విద్యార్థులు, టీచర్లు తప్పక చదవవలసిన పుస్తకం.

సరస్వతీ అమెచ్యూర్స్

1931 లో "సరస్వతీ అమెచ్యూర్స్" అనే పేరులో కొంతమంది యువనటులు ఒక సమాజాన్ని స్థాపించారు. చంద్రశేఖరంను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. ఇంగ్లీషులో, తెలుగులో, నాటకాలు, నాటికలు ఆడేవారు. "షోరాబ్ రుస్తుం" అనే సీరియస్ వచననాటకం వేయించి "శభాష్" అనిపించుకొన్నాడు. కాలేజి, స్కూళ్ళ విద్యార్థులకు మోనోయాక్టింగ్‌లో కాంపిటీషన్‌లు ఏర్పాటుచేసినది యీ సమాజం.

1932 లో వీరు జరిపిన పోటీలలో పాల్గొనినవారిలో సినిమా యాక్టర్లు- సి. నాగభూషణంగారు, టి. వి. రమణారెడ్డిగారు, డైరెక్టర్ పి. పుల్లయ్యగారు వున్నారు.

ఈ సమాజం కండక్టర్ స్వయంపాకుల జానకీరామమూర్తిగారు. సంతపేటలో పెన్నానది గట్టుపక్కన ఒక విశాలమైన తోట – అందులో

ఒక చిన్న బంగళా వుండేది. ఆ కాంపౌండులోనే రిహార్సల్స్, చర్చలు, తోటలో టీ పార్టీలు, వేడుకలు జరిగేవి. టెన్నిస్ కూడా ఆడేవారు.

యిందులో యితర నటులు : యరగుడిపాటి సుబ్రహ్మణ్యంగారు, టి. సుదర్శనరావుగారు, చంద్రమౌళిగారు, ఒంగోలు పద్మరాజాగారు, నేలనూతల కృష్ణమూర్తిగారు, దుర్భా రామకృష్ణయ్యగారు, పత్తి సుబ్బారావుగారు, బూరుగపల్లి కృష్ణమాచారిగారు.

అప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్, మునిసిపల్ ఛైర్మన్‌గా వుండిన యాహ్వాలి సాహెబ్ అధ్యక్షులు. వీరు చిన్నచిన్న విషయాల్లో కూడా శ్రద్ధ తీసుకొనేవారు. నటులను తరచుగా కలుసుకొని పరిస్థితులు తెలుసు కొనేవారు. వీరు తర్వాత హైకోర్టు జడ్జిగా పని చేసినవారు.

నటుల మధ్య అప్పుడప్పుడు భేదాభిప్రాయాలు వస్తూ వుండేవి. కాని అధ్యక్షులు అతి చాకచక్యంగా రాజీ చేసేవారు. ఆయనంటే నటులకు ఎంతో గౌరవం, భయం వుండేది.

ఈ సంఘంలో నటులే మెంబర్లు. కమిటీలు నిబంధనలు తీర్మానాలు లేవు. నెలసరి చందాలు లేవు. డబ్బు అవసరమైనప్పుడు వారికి వారే చందాలు వేసుకొనేవారు. అధ్యక్షులు అప్పుడప్పుడు ధారాళంగా విరాళా లిచ్చేవారు.

ఆ వూరిలోని విద్యావంతులు చాలా మంది అసోసియేట్ మెంబర్స్‌గా వుండేవారు. జాస్తిగా వకీళ్ళు.

ప్రతి కార్యక్రమానికి రెండు రూపాయలకు తక్కువ లేకుండా విరాళాలిచ్చేవారు.

వీరూ, నటులు సంవత్సరానికొకసారి అధ్యక్షుల గౌరవార్థం టీ పార్టీ యిచ్చేవారు. అధ్యక్షులు కూడా వీరందరికీ ఒక పార్టీ యిచ్చే

వారు. మెంబర్లు అప్పుడప్పుడు తమకుతామే వంటలు చేసుకొని వెన్నెల భోజనాలు విందులు చేసుకొనేవారు.

విశాలమైన తోట, పరస్పర ప్రేమ అనురాగాలు యీ సమాజం జయప్రదం కావడానికి ఎంతో తోడ్పడినవి.

శ్రీ వి. వి. శ్రీనివాస అయ్యంగారు Dramatic Divertisiments అనే పేరుతో కొన్ని చక్కని నాటికలు ఇంగ్లీషులో వ్రాసినారు. వారిని Moliere of Madras అని పిలిచేవారు.

దక్షిణాత్యుల సంసార సంబంధమైన వినోద నాటికలు. మద్రాసులోని సుగుణ విలాస సభ చాలా తరచుగా వీటిని ప్రదర్శించేవారు. వీటిలో మరీ ఆదరణ పొందిన నాటికలు ;

The Surgeon general's Prescription,
The Sub Assistant Magistrate of Sultanpet,
The Tragic Denouement.

ఈ మూడు నాటికలను మొదటిసారిగా లిటరరీ క్లబ్బువారు ఆడారు. తర్వాత యీ సంఘంవారు అప్పుడప్పుడు యీనాటికలను ప్రదర్శించేవారు. ఒకసారి తమ వార్షికోత్సవానికి శ్రీ అయ్యంగార్‌వారిని ఆహ్వానించి వారి సమక్షాన మొదటి రెండు నాటికలు ప్రదర్శించి, వారి మెప్పు పొందారు.

యీ సంఘంవారు జాస్తిగా ఇంగ్లీషు నాటకాలు, నాటికలు వేసేవారు. వీటిలో షేక్స్‌పియర్‌వి The Merchant of Venice, Romeo and Juliet. షెరిడన్ వ్రాసిన Scheming Lieutenant, మాలియర్ వ్రాసిన Sganarelle. The Mock Doctor వున్నవి. తెలుగులో వరవిక్రయం, చంద్రగుప్త. శ్రీకృష్ణ తులాభారం వేశారు.

1935 లోనో 1936 లోనో అనేక కారణాల వల్ల ఈ సమాజం కొనసాగలేకపోయింది.

ఈ సరస్వతీ అమెచ్యూర్స్ సంఘం చంద్రశేఖరం కీర్తిప్రతిష్టలను వ్యాప్తిచేసిన మొదటి సంఘం అని చెప్పవచ్చును. అంతకుపూర్వం నెల్లూరు వారికి ఈయన నటుడుగానే తెలుసును. యిప్పుడు కార్యశీలిగా గుర్తింపు వచ్చింది.

నాటక విద్య
(DRAMA EDUCATION)

అంతవరకు ఆంధ్రలో ఎవరూ పూనుకొనని కార్యక్రమం యిది. బహుశా యీ దేశంలో కూడా. 1936 లో Academy of Dramatic Art అనే పేరుతో ఒక సంస్థ ప్రారంభించారు. ఈ పేరు అందరికీ వింతగా తోచింది. కొంత మంది పురప్రముఖులకు, కొంతమంది తోటి నటులకు యీ సంస్థ వుద్దేశాలను తెలియచేసి వారికి నచ్చ చెప్పి వారి సహకారంతో కార్యక్రమాలను ప్రారంభించారు. ఉద్దేశాలు: నాటకాలను గూర్చి, నటనను గూర్చి ప్రముఖులచే వుపన్యాసాలు, ఎక్సిబిషన్‌లు, ఎక్స్‌పెరిమెంటల్ ప్లేస్ వేయడం, నాటక కళకు సంబంధించిన పుస్తకములు సేకరించడం, స్కూలు నాటకాలలో విద్యార్థులకు సలహాలు యివ్వడం, మేకప్, డ్రెస్సు, రిహార్సల్స్ వీటిలో సహకరించడం.

1937లో కాలేజి విద్యార్థులకు యింగ్లీషులోను, తెలుగులోను నాటక కాంపిటీషన్‌లు ఆంధ్రలో మొదటిసారిగా జరిపించింది. మచిలీపట్నం, విజయవాడ నగరాల్లో కూడా ఆయా వూళ్ళల్లోని మిత్రుల సహకారంతో "డ్రామా ఎడ్యుకేషన్ అండ్ ఎంటర్‌టెయిన్‌మెంట్ ఫెస్టివల్స్" జరిపించాడు. 1963 లో హైదరాబాద్ వెళ్ళి కొంత మంది విద్యావంతులను కాలేజి ప్రొఫెసర్లను అభిమానులను కలుసుకొని వారి ఆధ్యర్యాన "డ్రామా ఎడ్యుకేషన్ వీక్" జరిపించినాడు. నగరంలోని పత్రికలు మంచి పబ్లిసిటీ

యిచ్చి యీ నవ్య కార్యక్రమాలను ఎంతో ప్రశంసించాయి. స్థానిక నటులకు కొంతమందికి యీ పబ్లిసిటీ కొంత అసూయ కలిగించిందని కమిటీ మెంబర్ల దృష్టికి వచ్చింది.

సరస్వతీ అమెచ్యూర్స్, యీ అకేడమీ సంస్థ నిర్వహించిన కార్యక్రమాలు కలెక్టర్ పోలీసు సూపరింటెండెంట్ వంటిజిల్లా అధికార్ల దృష్టికి వచ్చింది. వీటివల్ల చంద్రశేఖరానికి నెల్లూరు ప్రముఖులలో ఒకరుగా సంఘంలో స్థాయి లభించింది. తర్వాత తర్వాత నెల్లూరు జిల్లా జడ్జి - ఆంగ్లేయుడు W. W. Georgeson,'Refund'అనే ఒక ఇంగ్లీషు నాటికకు దర్శకత్వం వహించి రిహార్సల్స్ జరిపించడమేకాక, తనూ, తన భార్య - యిద్దరూ ఒక తమాషా నాటికంలో నటించడం కూడా జరిగింది. ఆంగ్లేయ జిల్లా జడ్జి ప్రతిరోజూ తన బంగళా నుంచి రిహార్సల్సు జరిగే చోటుకు కైంకు రావడం, నటులలో తనూ ఒకరుగా అనుకోవడం ఆ వూరి ప్రజలకు ముఖ్యంగా వకీళ్ళకు చాలా విచిత్రంగాను, ఆశ్చర్యంగాను వుండినది. ముంగమూరు నరసింహారావుగారు, ఆమంచర్ల బాలసుబ్రహ్మణ్యంగారు, నేలనూతల కృష్ణమూర్తి గారు టీచర్లగాను. కోనేరి రావు సాహెబ్ హెడ్‌మాష్టరుగాను, చంద్రశేఖరం బంట్రోతుగాను నటించారు.

1937 లో భాకీ ఎత్తున నాటకోత్సవం నాలుగు రోజులు యీ సంస్థ జరిపింది. మూడు రోజులపాటు దేశంలో పేరు ప్రఖ్యాతులు పొందిన కొంత మంది ప్రముఖుల ఉపన్యాసాలు, నాలుగవ రోజు పి. వి. రాజమన్నార్‌గారి "దయ్యాల లంక", ముద్దుకృష్ణగారి "అనార్కలీ" నాటికలు ప్రదర్శించబడినవి. అప్పుడు మద్రాసులో మంత్రిగా ఉండిన బెజవాడ గోపాలరెడ్డిగారు కడపటి రోజున అధ్యక్షత వహించారు.

ఆ రోజల్లో మద్రాస్‌లోని కళాక్షేత్రంతో లైటింగ్ ఎక్స్‌పర్ట్‌గా ఉండిన (Alex Elmore) తన భార్యతో ఈ సభలకు వచ్చి ఒక రోజు వుపన్యాసం యిచ్చి "దయ్యాల లంక" నాటికతో lighting arrangements చేయడం గమనించదగ్గ విషయం. 1956 లోనో 1957 లోనో భారత ప్రభుత్వంవారు స్థాపించిన Asian Theatre Institute కు డైరెక్టర్‌గా పని చేశారు. యీ సంస్థే తర్వాత National School of Drama గా మారింది. Alex Elmore నాటకాలపై కొన్ని వ్యాసాలు వ్రాశారు. యీ దేశంలోని నాటక సమాజాల వారికి, నటులకు చాలా వుపయోగకరమైన సలహాలు యిచ్చారు. యివి యిప్పటివారికి కూడా ఎంతో విలువైనవి.

ఈ అకేడమీ Advisory Committee లో తూమూలూరు శివరామయ్యగారు. రేబాల పట్టాభిరామరెడ్డిగారు, అప్పటి Imperial Bankకు Agentగా వుండిన వనీల వరసుగారు Deputy Collectorగా వుండిన యస్. యస్. రావుగారు పి. టి. గోపాలాచారిగారు అన్ని కార్యక్రమాల్లో రావుగారు చాలా శ్రద్ధ తీసుకొని చంద్రశేఖరానికి ఎంతో సహాయము సహకారము చేసినందునే యీ Academy చేపట్టిన పనులన్ని విజయవంతంగా జరిగినవి అని చెప్పాలి.

1938 లో యీ Academy వారు Goodwill day అనే వుత్సవం జరిపి అంతవరకూ జరిగిన కార్యక్రమాలను తెలియచేసి తమ అవసరాలను తెలియపరిచారు. చాలా మంది ధనంగానే కాక వస్తువులూ బహూకరించారు. ఆరోజు పి. వి. రాజమన్నార్‌గారి "విముక్తి" నాటిక ప్రదర్శించారు. రాజమన్నార్‌గారు యిందుకై ప్రత్యేకంగా మద్రాసు నుంచి వచ్చి అధ్యక్షత వహించి నాటికను చూచి ఎంతో మెచ్చుకొన్నారు.

మద్రాసుకు తిరిగి వెళ్ళిన తర్వాత నాటిక ప్రదర్శనను, చంద్ర

శేఖరాన్ని క్లాఫిస్తూ జాబువ్రాసి, యాభై రూపాయల విరాళం పంపారు. అప్పటి యాభై అంటే యీ రోజుల్లో వెయ్యికన్నా జాస్తి.

1957 లో చంద్రశేఖరం మద్రాసుకు తరలిన తర్వాత వుభయులు అప్పడప్పుడు కలుసుకొనేవారు, వారు హైకోర్టు చీఫ్ జస్టిస్ అయిన తర్వాత కూడా.

యస్. యన్. రావు బదిలి అయివెళ్ళిన తర్వాత చంద్రశేఖరంతో సహకరించిన వారిలో ముఖ్యులు ధరణికోటి శ్రీరాములుగారు, పి. రామమూర్తిగారు. వీరు ముగ్గురుని 'త్రిమూర్తులు' అని పిలిచేవారు. వీరూ యితరులు కలిసి ప్రదర్శనలు, మీటింగులు ఏర్పాటు చేసేవారు. ఏ.వి. పాత్రోగారు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా వుండేవారు. వారు యింగ్లీషులో చేపలుపట్టే వారి జీవిత కథ ఆధారంగా ఒక చక్కని నాటిక వ్రాశారు. యిందులో వారు ముఖ్య పాత్ర వహించారు. జిల్లా ఫారెస్టు ఆఫీసర్‌గా వుండిన సహానీగారు కూడా పాల్గొన్నారు.

వెనక సముద్రపు అలలు, నీలి ఆకాశం, ముందు సముద్ర తీరము-వీటితో నాటకం నడుస్తుంది. నీలి రంగు కాగితాలు గుడ్డలతో యీ వాతావరణం కోసరం పాత్రో, రామ్మూర్తిగార్లు మూడు రోజులు ముందు నుంచి శ్రమపడి కృషిచేసి సాధించారు.

1938 లో నెల్లూరులో ఆంధ్ర నాటక కళా పరిషత్తు సభలు జరిగినవి. ఆహ్వాన సంఘం వారు యీ అభ్యుదయ బృందం వారిని దూరంగా వుంచడం మంచిది అనుకొన్నారు. పరిషత్‌కు వచ్చిన డెలిగేట్లను ఆకర్షించడానికి ఏదైనా కొత్త కార్యక్రమం జరపాలి అని యీ "త్రిమూర్తులు" నిర్ణయించుకొన్నారు.

అంతకు ముందు నాటకాల్లో పాల్గొన్న నటుల స్త్రీపాత్రధారుల ఫోటోలు, వారందరూ ఏఏ సమాజాల్లో ఏఏ వేషాలు ధరించారో ఆ

వివరాలు, నాటక సమాజ సభ్యుల గ్రూప్ ఫోటోలు, ప్రెసిడెంట్ల ఫోటోలూ సేకరించి ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయవలసిందిగా నిర్ణయించుకొన్నారు. ఇంటింటికీతిరిగి వారంరోజుల్లో వీలైనంత సామగ్రి సేకరించారు. అప్పుడు అక్కడ మునిసిపల్ సూపరైవ్వజరుగా వుండిన చంద్రశేఖరం మిత్రుడు కే. శ్రీనివాసాచారిగారు తన యింటిలోని పెద్ద హాలును వారం రోజులు యిందుకు వాడుకోవడానికి అంగీకరించారు. ఇది వీరికి ఎంతో బలం యిచ్చింది. మరీ సంతోషమైంది.

మధ్యపతి సత్యసంధరావుగారు 19 వ శతాబ్దంలో జన్మించినవారు. నెల్లూరు నాటక రంగంలో 1938కి ముందు ముప్పైనలభై సంవత్సరాలుగా నాటకాలు వేయించి వాటిలో వేషాలు కూడా వేసిన వారు. చాలా సరదా మనిషి. ఆనాటి సమాచారాలు యువనటులకు అప్పుడప్పుడూ చెప్పుతూ వుండేవారు. వింటుంటే కొన్ని విషయాలు ఆశ్చర్యకరంగా వుండేవి. 1938 లో వారి వయస్సు యనభైకి పైగా వుండినది. అనారోగ్యంతో మంచం మీద పడుకొని వుండగా రామ్మూర్తిగారు, చంద్రశేఖరం వారి వద్దకు నోట్‌బుక్కు పెన్సిల్‌తో వెళ్ళి ముందుతరం నాటక చరిత్రను గూర్చి చెప్పమన్నారు. రోజుకు అరగంటకు పైగా మాట్లాడలేని స్థితిలో వుండినారు. 5, 6 రోజులు వెళ్ళి చాలా విలువగల విశేషాలను సేకరించి ఒక రిపోర్టు తయారు చేశారు. అందులోని విచిత్ర సంఘటనలలో ఒకటి :

ఒక నాటక సమాజం వారికి దర్బారు, అంతఃపురం, తోట, అడవి, వీధి, ఇటువంటివి రంగులతో చిత్రించబడిన పరజాలు సేకరించాలని అనుకొన్నారు—నెల్లూరులో ఆ పని చేయగలవారు ఎవ్వరూ లేరు—కడపలో యిద్దరు ముస్లింలు వున్నారని తెలిసింది. సమాజం సభ్యుడు ఒకాయన కడపకు వెళ్ళి వారిని కలుసుకొని నెల్లూరుకు వచ్చి మాకు సీనులు రాయండి. మీరు కోరిన డబ్బు యిచ్చి రానూపోనూ ఖర్చులు యిస్తా

మన్నారు. ఏ కారణం వల్లనో వారు అంగీకరించలేదు. ఎంతో బతి మాలుకున్నా ఒప్పుకోలేదు. విధిలేక ఆ సభ్యుడు తిరిగి వచ్చి, ఏమి చేద్దామా అని ఆలోచిస్తుంటే మరొక సభ్యునికి ఒక ఆలోచన తట్టింది. ఆయన ప్రభుత్వాధికారి. ఆ కడప ముస్లింలు నెల్లూరుకు అంతకు ముందు వచ్చినట్టు, అప్పుడు ఏదో నేరం చేసినట్టు ఒక తప్పుడుకేస్ పెట్టి వారెంట్ పంపి, వారిని అరెస్టు చేయించి నెల్లూరుకు పిలుచుకోవచ్చారు. ఎందుకో, ఏమవుతుందో అని వాళ్ళు భయపడుతుంటే, జైలుకుకాక ఒక మంచి యింట్లో వారికి బస యిచ్చి విందు భోజనం పెట్టి మర్యాదగా ప్రవర్తించటం వాళ్ళకు ఆశ్చర్యం వేసింది — తర్వాత విషయం వారికి తెలిపి సీనులు వ్రాయించుకొని పుష్కలంగా డబ్బు యిచ్చి వారిని కడపకు పంపినారట.

యీ ఎగ్జిబిషన్‌ను అంతకుముందు చంద్రశేఖరంతోటినటుడు, నాటి ప్రఖ్యాత ఫిలిం డైరెక్టర్ వై. వి. రావుగారు (యకగుడిపాటి వరదరావు) ప్రారంభించారు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. పరిషత్ సభలకు వచ్చినవారు చాలా మంది యీప్రదర్శనను చూచి ఎంతో మెచ్చుకొన్నారు. వారిలో ముఖ్యులైన వారిలో ఒకరైన రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు Visitors' Book లో యిలా వ్రాశారు !

"ఈ వస్తుప్రదర్శనమును చూచితిని అనగా నటశేఖరుల చిత్రపట ప్రదర్శనము. చాలాసంతసించితిని. భావి నటులకిది యపూర్వ విధానమై ఇతోధిక తేజోవంతమై వెలయుగాక."

రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ
28-12-1938

తర్వాత ఎవరి ఫోటోలు వారికి తిరిగి యివ్వడమైనది. నటుల, నాటక సమాజాల చరిత్రలు గల కాగితాలను కాశీచెంచు సుబ్రహ్మణ్యంగారు

తీసుకొని వెళ్ళారు. వీటి ఆధారంగా నెల్లూరు నాటక చరిత్ర వ్రాసి పుస్తకంగా అచ్చు వేయిస్తానన్నారు. ఇది చేయలేదు. సరికదా, ఎన్నిసార్లు అడిగినా ఎంతో విలువైన ఆ కాగితాలను వాపస్ కూడా చేయలేదు.

ఒక పెద్ద గదిని అద్దెకు తీసుకొని అందులో తను పుస్తకాలను, ఫోటోలను, యీ దేశంలోని నాటక కార్యక్రమాలను గూర్చి ఆ రోజుల్లోని ఇంగ్లీషు పత్రికలలో వచ్చిన Paper Cuttings ను అట్టకాగితాల మీద అంటించి వుంచేవారు. మద్రాస్ ప్రభుత్వపు అడ్వకేట్ జనరల్‌గా వుండిన సర్ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌గారు, శ్రీమతికమలాదేవి చట్టోపాధ్యాయ గారు ఈఆకేడమీకి వచ్చి చూచినవారిలోముఖ్యులు. Visitors' Book లో వారు వ్రాసిన వాక్యాలు చదవండి.

Sir Alladi Krishnaswamy Iyer

Mr. V. Chandrasekharam has taken me to his Institute He is inspired by a genuine love of art and acting in all its phases, and has an intimate knowledge and acquaintance with recent developments in the west. Coming from this district, I am extremely delighted to note that there is a genuine love of art here apart from the fact that Nellore has always taken a hearty place in histrionic art.

22—12—1938

Smt. Kamaladevi Chattopadhyaya

I was glad to have had the opportunity to visit this institution which is so bravely endeavouring to reform and regenerate dramatic art. I was pleased to see the little collection of literature, pictures, books and the earnest attempt at equipping. This effort needs every encouragement and help from the public, especially the art lovers.

22—2—1939.

మద్రాసుకు తరలిన తర్వాత యీ సంస్థకు "శకుంతల డ్రామా - అకేడమీ" అని పేరు పెట్టినారు.

ఏకాంక నాటక ప్రదర్శనలు :

ఆ రోజుల్లో పురాణ పద్యపాటల నాటకాలకే ప్రజలు టిక్కెట్లు కొనుక్కొని వెళ్ళేవారు. రంగులతో పూయబడిన పరదాలు, చమ్కీకోట్లు, హార్మోనియం, తబలా వుంటేనే అదొక నాటకంగా భావించేవారు. కాంట్రాక్టునాటకాలు జాస్తి అయినవి. "కిరాయినటులు" అనే పేరుతో ఒక జాతి ప్రవేశించింది. నాటకకళ దిగజారిపోయింది. యిటువంటి పరిస్థితుల్లో యీయనకు ఒక ఆలోచన వచ్చింది. యింగ్లీషులో వచననాటకాలు ఆడితే ఆ భాష తెలియనివారు టిక్కెట్లు కొనుక్కొని వచ్చి చూచి ఆనందిచేవారు. కాబట్టి తెలుగులోకూడా అట్టివి ప్రదర్శించాలి అని. తోటినటులు కొంతమందితో సంప్రదించారు. వారు వుత్సాహం చూపించారు. 1. దొంగాటకం 2. వద్దంటే పెళ్ళి 3. నలుగురు చెవిటివారు - ఈ మూడు నాటకాలు ఎన్నుకొని చక్కగా రిహార్సల్సుచేసి సాహసంతో మొదట ప్రదర్శనమిచ్చారు. యిందులో చంద్రశేఖరం, ధరణికోట శ్రీరాములుగారు, టి. వి. రమణారెడ్డిగారు, కొట్రా వెంకటాచలంగారు, నాగరత్నాబాయిగారు (అప్పుడు హైస్కూలులో 6 వ ఫారం విద్యార్థిని) అమ్మణ్ణి ముఖ్యపాత్రధారులు. తర్వాత నెల్లూరులోను, జిల్లాలోని కొన్ని వూళ్ళలోను, మద్రాసులోను ఏకాంకికలు ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పు పొందారు. నాగరత్నాబాయిగారి నటన ప్రత్యేక ప్రశంసలు అందుకోవడం ఒక విశేషం.

తర్వాత తర్వాత ఆంధ్రలోని అనేక వూళ్ళలో ప్రదర్శనలిచ్చారు. వీటికి టిక్కెట్లుకొనుక్కొని ప్రజలు రావడం గమనించాల్సిన విషయం. ఆ రోజుల్లో కొన్ని వూళ్ళలో కాలేజీలలో, ఏదో వుత్సవాల సందర్భాల్లో మాత్రం ఏకాంకికలను అప్పుడప్పుడు వేసేవారు. కాని, యిలా అనేక

చూళ్ళలో ఏకాంకికిల ప్రదర్శనలిచ్చి టిక్కెట్లు కొనుక్కుని ప్రజలా వచ్చేటట్టుచేసిన సంఘం యిది ఒకటే అనడం అతిశయోక్తికాదని చెప్పవచ్చును. 1944 నుంచి అక్కడక్కడ వీరు వేయించిన నాటికల ప్రదర్శనలకు అచ్చువేయబడిన నోటీసుల పైలును చూచిన నార్ల వెంకటేశ్వరరావుగారు "యివి ఆంధ్ర ప్రభుత్వపు ఆర్ఖైవ్స్‌లో చేర్చబడవలసిన అవసరం వుంది, దీనికి నేను సిఫారసు చేస్తాను. త్వరలో మీకు ప్రభుత్వం నుంచి జాబువస్తుంది." అన్నారు. అప్పుడు వారు ప్రభుత్వానికి కల్చరల్ అడ్వయిజర్‌గా వుండినారు. కాని యిది జరగకపోవడానికి ప్రభుత్వ అధికార్లే అశ్రద్ధ అయివుండవచ్చును.

తెలంగాణాలో

చంద్రశేఖరం మొదటిసారిగా తెలంగాణాలో తన కళాయాత్ర ప్రారంభించింది 1938 సంవత్సరములో. తన మానోయాక్టింగ్ ప్రదర్శనలు యివ్వడానికోసరం హైదరాబాద్ వెళ్ళాడు. తన పాతమిత్రుడూ అక్కడ ఒక హైస్కూల్‌లో టీచర్, ఆర్. హనుమంతరావుగారిని కలుసుకొన్నాడు. ఆయన కొంతమందికి పరిచయంచేసి అక్కడక్కడ కొన్ని ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అక్కడ నవాబులను కొంతమందిని కలుసుకొని వారి ఆస్థానాలలో మానోయాక్టింగ్‌చేసి వారి మెప్పుపొందినారు. వీరిలో సుప్రసిద్ధులైన నవాబ్ సర్ సాలర్ జంగ్ బహద్దూర్ఒకరు. ఆరోజుల్లోనే శ్రీమతి సరోజినినాయుడు సమక్షాన ప్రదర్శనం యివ్వడం జరిగింది. తరువాత కొన్నిసార్లు వెళ్ళి కొన్ని జిల్లాలలో పర్యటించి మానోయాక్టింగ్ చేసేవాడు.

తన డ్రామా పార్టీతో చంద్రశేఖరం తెలంగాణాకు వెళ్ళినది 1946 వ సంవత్సరంలో. మొదటి ప్రదర్శనము నిజాంరాష్ట్ర ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతి సంవత్సరం జరిపే మహాసభల సందర్భంలో

పల్లోండ టౌ్లో. ఆనాటి ఖభలకు అధ్యక్షులైన యల్. యస్. నారాయణ రావుగారు ఆదోనిలో వీటి ప్రదర్శనలను చూచి ముగ్ధులై నల్గొండ సభలకు ఆహ్వానించారు. ప్రేక్షకులు జాస్తిగా పండితులు విద్యావేత్తలు కొంతమంది విద్యార్థులు. యీ పార్టీవారికి యిది ఒక అదృష్టమేకాక పరీక్ష కూడా. నాటి ప్రదర్శనలో ఏకాంకికలతోబాటు "ఎంకి నరదాలు" అనే పాటల నాటిక ప్రేక్షకులు మెచ్చుకొని తరచుగా చేసిన కరతాళధ్వనులు (Applauses) నటీనటులకు ఆనందం వుత్సాహం కలిగించినవి. తన ఉద్యమం మీద చంద్రశేఖరానికి ఆత్మవిశ్వాసం జాస్తి అయినది.

తర్వాత మెదక్ జిల్లాలోని "కంది" గ్రామంలో జరిగిన నిజాం రాష్ట్ర కాంగ్రెస్ మహాసభలకు ఆహ్వానం వచ్చింది. ఆరోజు ప్రేక్షకులు దాదాపు పదివేలు అని కార్యకర్తలు అంచనా వేశారు. కొత్త పద్ధతి ప్రదర్శనం అయినా ప్రేక్షకులలో చాలామంది చదువుకొనిన వారు కాక పోయినా ఎంతో శ్రద్ధతో చూచారు.

తర్వాత హైదరాబాద్‌లో ప్రదర్శనలివ్వమని నగరప్రముఖులు కొందరు కోరారు. వీరిలో ముఖ్యులు వి. బి. రాజుగారు, సురవరం ప్రతాప రెడ్డిగారు. మొదటివారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత కొన్ని సంవత్సరాలు ఆంధ్ర ప్రభుత్వంలో మంత్రిగా వుండినారు. రెండవవారు సురవరం ప్రతాపరెడ్డిగారు, తెలుగు భాషాకోవిదులు విమర్శకులు. ఆ రోజుల్లో తెలంగాణాలో అతి ప్రచారంలో వుండిన గోల్కొండ పత్రిక సంపాదకులు. సికింద్రాబాద్ రైల్వే యిన్‌స్టిట్యూట్‌లోను హైదరాబాద్ రెడ్డిహాస్టల్లోను ప్రదర్శనలు జరిగినవి.

వీటిని గూర్చి 15-4-46 గోల్కొండ పత్రికలో ప్రతాపరెడ్డిగారు ఇలా పొగడినాడు.

చంద్రశేఖరం పార్టీ – ఏకాంకికలు

ఇటీవల నెల్లూరువాసులగు డాక్టర్ చంద్రశేఖరంగారున్నూ శ్రీమతి లక్ష్మీకాంతంగారు శ్రీమతి చంద్రబాలగారు శ్రీ విశ్వనాధరెడ్డిగారు హైద్రాబాదులో ఏకాంకికలను ప్రదర్శించి యెంకిపాటలను పాడినారు. అవన్నీ ప్రేక్షకులను చాలా ఆనందింపజేసెను. కొత్తపద్ధతి ఏమి బాగుండునా అని నిర్లక్ష్యతతో వచ్చిన ప్రేక్షకులంతా ఆనందమున ఉప్పొంగి బాగుంది చాలా బాగుంది అంటూ వెళ్ళిపోయినారు. కారణమేమనగా వీరినాటికలలో జీవమున్నది, వీరి అభినయములో ఉత్తమకళ ఉన్నది. వీరు ప్రదర్శించిన ఏకాంకికలు హాస్యరస ప్రధానములు. మన నాటకాలలో హాస్యాన్ని చక్కగా పోషించిన నాటకాలు చాలా అరుదు. ఏకాంకికలు మరీ అరుదు. అట్టిచో డాక్టర్ చంద్రశేఖరంగారు ఉత్తమహాస్యాన్ని పోషిస్తూ అభినయించినారు, ఉత్తమటాకీలు చూచిన తర్వాత ప్రేక్షకులకు ఇంటికి వెళ్ళిన తర్వాత ఒక గంటవరకెట్లు అందలి ఉత్తమభావాలు స్ఫురణకు వస్తుండునో అట్లే చంద్రశేఖరంగారి సున్నితమగు అభినయము చక్కని భావప్రకటన ప్రేక్షకులను చాలా ఆకర్షించినది. తక్కిన పాత్రధారులును తక్కువ వారుకారు. మహిళలిద్దరును బాగా పాడినారు చక్కని గానమాధుర్యమును వినిపించినారు. వేషాలు చాలా అనుగుణ్యముగా తీర్చినారు. ఎంకిపిల్ల యెట్లు కృష్ణా గుంటూరులలో ఉండునో అట్లే చంద్రణాల సిద్ధమైనది. నాయుడు బావ వేషముకూడా అట్లే తీర్చినారు, రెడ్డిగారు లక్ష్మీకాంతం అభినయం ఉత్తమస్థాయిలో ఉండినది.

వీరి ప్రదర్శనములో కొన్ని విశిష్టతలు కలవు. నల్గురేనల్గురు పాత్రధారులు. వారిపరికరాలుకూడా వారి వెంటనే కలవు. అనవసరమగు చిత్తరువులు కల పర్దాలులేవు. సాధారణమగు రంగుబట్టలను వెంటబెట్టుకున్నారు. వేషాలకవసరమగు పరికరాలు తెచ్చుకున్నారు. అంతే అంతటి

కొద్దిపాటి పరికరాలతో అంత గొప్ప ప్రభావమును ప్రేక్షకులపై వేసినా రంటే అదివారి అభినయవిశేషమే. చిన్న చిన్న సంఘటనలలోను సున్నితముగా తమతమ పాత్రలను నిర్వహించినారు. డాక్టర్ చంద్ర శేఖరంగారు గాంధీగారి వేషములో వచ్చి దర్శనమిచ్చినది చాలా అద్భు తము. గాంధీగారే వచ్చినట్లు తోపజేసినారు. వారీ విధముగా పదివురి రూపా లను అనుకరించువారని తెలిసినది. ఇది అసాధారణమగు శక్తి - మొత్తానికి నెల్లూరు నెరజాణలనిపించుకొన్నారు. చంద్రశేఖరంగారున్నూ వారి పార్టీ వారున్నూ వారిలోని కళను ఆంధ్రులాదరించుట అవసరము.

హైదరాబాద్‌లో వుంటున్న యీనాటి రంగస్థల ప్రముఖులు యిది చదివి ఏమంటారో?

Entertainment at Kothagudem

In aid of C E. R Club, Kothagudem, and before a distinguished gathering of officials, businessmen and others, Mr. Chandrasekharam and party gave a programme of modern one-act comedies and musical love duets on the 15th September in the picturesque Club open - air theatre. There were special lighting effects and stage settings thanks to the co-operation of the electricians, carpenters and fitters, and, these with the high talents of the artistes, made the show a very enjoyable one. Specially striking and admirable was Mr. Chandrasekharam's able make up as Pandit Jawaharlal Nehru seeing files in his office room.

Mention must be made of two scenes specially produced for the occasion showing the difference in the lives of two cooly families; one of a drunkard and the other of a loving husband. Mr. Chandrasekharam's ideas, powers of expression and the public spirit with which he is continuing this pioneer work was highly appreciated by the general public.

..ఇప్పుడు అమిత ప్రచారంలో వున్న హైదరాబాద్ బుల్లెటీన్ ఆ రోజుల్లో హైదరాబాద్‌లో ప్రచురించబడుతున్న ఏకైక ఆంగ్ల దిన పత్రిక. యీ డ్రామా పార్టీని గురించి తరచుగా యిట్టి వ ర్తలు ప్రకటించేది. చాలా వూళ్ళనుంచి చంద్రశేఖరానికి ఆహ్వానాలు C/o యీ పత్రికకు వచ్చేవి. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరు యిల్లెందుల రామచంద్రరావుగారు ఆ జిల్లాలోని కొన్నిచోట్ల యీ పార్టీచే ప్రదర్శనాలు పది చోట్ల ఏర్పాటు చేసి ఘనంగా ఆదరించారు.

వచన ఏకాంకికలు, మా నో యా క్టి ం గ్ ప్రదర్శనలు యీ ప్రాంతాల్లోని వారు చూడడం యిదే మొదటిసారి. ఒక వింతగా చూచి ఆనందించారు. నై జాం ప్రభుత్వం యూనియన్ గవర్న్‌మెంటుతో భాగమైన తర్వాత 1954 - 55 సంవత్సరాలలో చంద్రశేఖరం హైదరాబాద్‌లో 5,6 నెలలు మకాం చేసినారు. ఆప్పుడు ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు. తన భవనమున మానోయాక్టింగ్ ఏర్పాటుచేసి యితర మంత్రులను ముఖ్యమిత్రులను ఆహ్వానించారు. రాయచూర్, గుల్బర్గా, కరీం నగర్ జిల్లా కలెక్టర్లు ప్రదర్శినాలు ఏర్పాటు చేసేటట్లు చేశారు. వారి కళా పోషణ ఆదరణ మరువరానిది. ఆంధ్రరాష్ట్రం అవతరించిన తర్వాత కూడా అనేకమార్లు తెలంగాణాలోని వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలోను, హైదరాబాద్‌లోను ప్రదర్శనలిచ్చి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్నారు. డెక్కన్ క్రానికల్ యింగ్లీషు దినపత్రికవారు యీయనను గూర్చి చాలాసార్లు వ్యాసాలు ప్రకటించి ప్రోత్సాహం యిచ్చారు.

సులభ సంచార నాటక రంగం :

పట్టణాలకు దూరంగా వుండే వారికి, ముఖ్యంగా గ్రామాల్లో నివసించేవారికి – చదువు రానివారికి కూడా నాటకానందం కలుగచేయాలి

అనికోరిక కలిగింది, 1944 వ సంవత్సరంలో కొద్దిమంది నటీనటులతో కొద్దిపాటు పరికరాలతో వినోదప్రదర్శనలివ్వడం ప్రారంభించారు. వెరైటీ కోసరం పల్లెపాటలు, డ్యాన్సులు కూడా చేర్చేవారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లోను, బళ్ళారి జిల్లాలోను అనేక ప్రదర్శనలిచ్చేవారు. వీధులలో గాని, స్కూలు ఆవరణలోగాని ఎక్కడ పడితే అక్కడ తాత్కాలిక స్టేజీలు ఏర్పాటు చేసుకునేవారు. మైకా బొగ్గు గనులవద్ద, పారిశ్రామిక వాడల్లోని కూలీలకు ఆస్పత్రులలోని రోగులకు, జైళ్ళలోని ఖైదీలకు, యిలా ఎంతోమందికి దేశసేవ దైవసేవగా భావించి ఆనందం కలుగచేశారు. ఆ రోజుల్లో యింగ్లీషు, తెలుగు దిన వార పత్రికల్లో వీరి ప్రదర్శనలను గూర్చి చాలావార్తలు, వ్యాసాలు ప్రచురింపబడినవి. బళ్ళారిజిల్లాలో యీ ప్రదర్శనలనుగూర్చి వాటిపద్ధతులను గూర్చి 1952 లో 'ది హిందు' ఇంగ్లీషు దినపత్రిక సుదీర్ఘమైన వ్యాసం (బొమ్మలతో సహా) ప్రకటించింది.

"విశాలాంధ్ర" దినపత్రికలో రాంబొట్ల కృష్ణమూర్తిగారు, కృష్ణా పత్రికలో జి. యస్. ఎన్. శర్మగారు యీపద్ధతులను అర్థంచేసుకొని విలువలుకట్టి పెద్దపెద్ద వ్యాసాలు వ్రాశారు.

చ ద్రశేఖరంగారిని గూర్చిన కొన్ని వ్యాసాలు పఠించి వారిదీక్షను కొనియాడుతూ ఇంగ్లండులోని ప్రఖ్యాత డ్రామా డైరక్టర్ నార్మన్ మార్షల్ వ్రాసిన జాబు వెనుకటి పేజీల్లో మీరు చదివారు, "సింపుల్ ట్రావెలింగ్ థియేటర్ ఇన్ ఆంధ్ర" అనే పేరుతో యింగ్లీషులో ఒక పుస్తకం ప్రచురించబడింది. దీనిలో అనేక పత్రికలలోనివేకాక వీరి ప్రదర్శనలను ఏర్పాటు చేసినవారు, చూచినవారు, యీ ప్రదర్శనం విలువలు తెలుసు కొన్నవారు - కొంతమంది తెలిపిన అభిప్రాయాలు, మెప్పులు విశదంగా తెలుపబడినవి. అనేక పటాలు కూడా వున్నవి.

యిది భారతదేశంలోని ప్రతినటుడు, ప్రతినాటకాభిమాని, నాటక వుత్సాహి, నాటకరంగ చరిత్రకారుడు తప్పక చదవవలసిన అమూల్యమైన పుస్తకం.

ఎన్నో ఏకాంకికలు రాసి కొన్నిచోట్ల ప్రదర్శింపచేసిన ప్రఖ్యాత జర్నలిస్టు నార్ల వెంకటేశ్వరరావుగారు చంద్రశేఖరానికి ఒకసారి వ్రాసిన జాబులో యిలా అన్నారు .... "మీ గొప్పకళ మీ శక్తిసామర్థ్యాలు అంతకన్న మించిన నమ్మకముచే ప్రోత్సహించబడుచున్నవి. అందువల్ల మీరు ప్రారంభించిన నూతన నాటక కార్యక్రమం మన దేశంలోని వివిధ ప్రాంతాలకు వ్యాపించగలదని నా దృఢనిశ్చయం". కాని యింతవరకు యిది జరగలేదు అనే చెప్పాలి బళ్ళారి రాఘవ ఒకసారి చెప్పినట్టు చంద్రశేఖరం చనిపోయిన తర్వాత 25 సంవత్సరాలకైనా యీ వుద్యమానికి విలువ లభించి యిట్టి సంచార నాటక సమాజాలు ప్రతిజిల్లాలోను పుట్టడం జరుగుతుందేమో ! ఎవరికి తెలుసును ? ప్రఖ్యాత ఫిల్మ్ డైరెక్టర్. నటుడు, డాక్టర్. శాంతారాంగారు "బాలల ఫిలిం ఫెస్టివల్" సందర్భంలో మద్రాసుకువచ్చినప్పుడు వారుబసచేసిన హోటల్లో చంద్రశేఖరంవారిని కలుసుకున్నారు తన కార్యక్రమాలను గూర్చిన పుస్తకాలను ప్రెజంటుచేశారు వాటిలో "సింపుల్ ట్రావెలింగ్ థియేటర్ ఇన్ ఆంధ్ర" అనే పుస్తకం వారిని బాగా ఆకర్షించింది. 15 నిమిషాలు టైం యిచ్చినవారు దాదాపు ఒక గంటసేపు సంభాషించారు. "ఒక నిజమైనకళాకారుని నేను యీరోజున కలుసుకొన్నందుకు చాలాసంతోషడుతున్నాను. మీ చరిత్ర, మీ సంచార నాటకరంగం కొనసాగించిన పద్ధతులు చూస్తుంటే, వింటుంటే, యిది కథావస్తువుగా ఎన్నుకొని ఒక చక్కని ఫిలిం తీయాలనే కోరిక పుట్టింది. ఎప్పుడు యిది జరుగుతుందో నేనుచెప్పలేను" అన్నారు.

తర్వాత 3, 4 సంవత్సరాలకు చంద్రశేఖరానికి ఒక జాబు వ్రాస్తూ "ఆంధ్రాలో మీరు విజయవంతంగా సాధించిన యీ కార్యక్రమం యితర

రాష్ట్రాలకు ప్రాకుతుందని నా నమ్మకం", అన్నారు. కాని ఆంధ్రలోనే మాయమైనది.

ఆ రోజుల్లో (1944 నుంచి 1954) ఆంధ్ర, తెలంగాణా జిల్లాలలో చంద్రశేఖరం పేరు మోగిపోతూ వుండేది. యిప్పటి ప్రజలకు యీవిష యాలు తెలియకపోవచ్చును. మోనోయాక్టర్ అనీ. గాంధీ, నెహ్రూ వేషాలు వేసేవాడనిమాత్రం కొంతమందికి తెలుసు. ఎక్కడ బళ్ళారి? శ్రీకాకుళం జిల్లాలు? ఎక్కడ మహాబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాలు, ఇంత దూరప్రాంతాల్లో ప్రదర్శనలు ఎలా ఏర్పాటుచేయించుకోగలిగారు? ఎంత సాహసం, ధైర్యం, ఓపిక, పట్టుదల వుండాలి? తెలుసుకున్నవారికి ఇదంతా ఒకవింతగా తోచకపోదు.

చంద్రశేఖరం కార్యక్రమాలను గూర్చి పత్రికల్లో వార్తలు, వ్యాసాలు తెలుగులోనేకాక యితరభాషా పత్రికలలో కూడా ప్రచురించ బడినవి. యివన్నీ వీరికార్యక్రమాలను గూర్చి, పద్ధతులనుగూర్చి ప్రజలు తెలుసుకోడానికి ఎంతో వుపయోగపడినది.

బెజవాడలో అప్పుడు ప్రచురించబడుచుండిన "ప్రజామిత్ర", "వాహిని" తెలుగు పత్రికలలోను. యింగ్లీషు దినపత్రిక హిందూ (మద్రాసు)లో వచ్చిన వ్యాసాలు చదవండి.

బళ్లారి జిల్లాలో జరిగిన కృషిని గూర్చి ఆ వూరి వకీలు కె. రామ చంద్రరావుగారు వ్రాసిన వ్యాసం 12-10-52 హిందూలో ప్రచురించబడి నది. దానికి తెలుగుసేత చదవండి.

ఆంధ్రలో సులభ సంచార నాటకరంగం :

అన్ని రకాల ప్రజలు నాటక ప్రదర్శనములంచే ఎంతో ఆసక్తిని, ఉత్సాహాన్ని చూపుతారు. సాధారణ మానవులకు నాటక రంగమంచే ఉన్న

ప్రేమ ఎవలేనిది. ఆడంబరమైన దుస్తులు, పెద్ద ఆర్కెస్ట్రాలు, ప్రహ్మాండమైన సెట్టింగ్‌లు లేకపోయినా వీటిని ప్రజలు ఏమంత పట్టించుకోరు, మంచి నటన వుంటేచాలు: ఈ పరికరాలు ఏవి లేకపోయిలా నటనా సామర్థ్యానికి ప్రజలు ముగ్ధులౌతారు. ఈ సత్యాన్ని డా॥ చంద్రశేఖరంగారి నాటక బృంద సభ్యులు ఎన్నో సంవత్సరముల క్రితమే నిరూపించారు. ఈ బృందంలో వున్న ముఖ్య సభ్యులు ముగ్గురు మాత్రమే! వెల్లూరు "డ్రామా అకాడమి"కి చెందిన డా॥ చంద్రశేఖరం. ఏలూరు "లక్ష్మీ కళా సమితి" సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతం, బళ్ళారి "లలిత కళా మందిరం"శ్రీ డి. లోకాభిరాం. వీరిలో ఒకరు బృంద నిర్వాహకులు, ఒకరు దర్శకులు, ఒకరు మేనేజర్. వీరిప్రదర్శనలకు కావలసిన కొద్ది సంగీతవాద్యాలకు, చిన్న వేషాలు వేయడానికి, స్థానిక కళాకారుల సహకారం తీసుకొనేవారు. ఈ చిన్న బృందం బళ్ళారి జిల్లాలో ఎన్నో గ్రామములు పర్యటించి, ప్రజల ముంగిళ్ళలోనే నాటక ప్రదర్శనలిచ్చి ప్రజలను ఆనంద పరిచింది. వినోద నాటికలు, ఏకపాత్రాభినయం, జానపద గేయాలు వేషధారణ వీరు ప్రదర్శించే వాటిలో కొన్ని, ఆరుబయటనే చాలా ప్రదర్శనములు జరిగాయి. టిక్కెట్లు లేవు. కుతూహలమున్న వారందరూ వీరి కళా ప్రదర్శనాలను ఉచితంగా చూచారు.

రంగ పరికరాలు : రెండేరెండు ట్రంక్ పెట్టెలు, ఒక మేకప్ పెట్టె, కొన్ని సాదా రంగు తెరలు (ఇవి నిద్రపోవడానికి పక్కలుగాకూడా ఉపయోగపడేవి); వాయిద్యములు; ఒక తబలా, హార్మోనియం. ఇంతకన్నా చెప్పుకోదగ్గ విశేషమేమంటే గ్రామం చేరిన రెండే రెండు గంటల కాల వ్యవధిలో రంగస్థలాన్ని అప్పటికప్పుడే, అక్కడికక్కడే తయారుచేసే వారు. "టౌన్‌హాల్" అనే గ్రామంలో వీరి తొలి ప్రదర్శనం జరిగింది. గ్రామం మధ్యన వున్న ఒక మంటపాన్ని ఒక చక్కని నాటక వేదికగా మార్చివేసినారు. వారు అమర్చిన రంగస్థలం చూడ్డానికి ముచ్చటవేసింది.

నగరాల్లో ఎంతో ఖర్చుతో కట్టబడిన రంగస్థలాలకు యిది ఏ మాత్రం తీసి పోదని అనిపించింది. రాయదుర్గం, ఘరికొన్ని వూళ్ళలో భవంతుల వరండాలే వీరికి స్టేజి. ప్రక్కనున్న గది వీరి మేకప్‌రూం. ప్రేక్షకులు ఆరుబయట నేలమీద కూర్చునేవారు. తుంగభద్రా ప్రాజెక్టు కాలువలు త్రవ్వుతున్న కార్మికుల కోసరం ప్రత్యేకంగా ఆ ప్రాంత్రాలకు వెళ్ళి తమ ప్రదర్శనాల నిచ్చి వారికి ఆనందం కలిగించారు. బళ్ళారికి పదమూడు మైళ్ళ దూరంలో వున్న "గుడుతూరు"కు జీపులో ప్రయాణమయ్యారు. రాత్రి 7½ గం॥లకు చేరారు. భోజనాలు ముగించుకొని, తొమ్మిది గంటలకంతా ప్రదర్శనం ఆరంభించారు. ఈ స్వల్ప వ్యవధిలోనే రంగ స్థలం అమరిపోయిందంటే ఆశ్చర్యమే మరి. కొన్ని వెదురు వాసాలు, రెండు టార్పాలిన్లు ఆనాటి స్టేజి నిర్మాణానికి వీరు ఉపయోగించిన పరికరాలు. పైకప్పు ఆకాశమే! రెండవ స్థలం నారిహళ్ళ. రోడ్డుకు 8 మైళ్ళ దూరం సాయంకాలం 5 గ॥లకి చేరారు.

ఇక్కడ రెండు లారీలను ఒక దాని ప్రక్కన ఒక దానిని చేర్చి అద్భుతమైన స్టేజి తయారుచేసుకొన్నారు. ఆశ్చర్యం!వీరు నటిస్తున్నప్పుడు తమకేదో ఎబ్బెట్టుగా వున్నదని ఏ నటుడూ అనుకొన్నట్టులేదు. మామూలు రంగస్థలం మీద సంచరించినట్లే పాత్రధారులు ఎంతో సహజంగా నటిం చారు. ఆ ప్రదర్శనాలకు కొన్ని వేలమంది కార్మికులు వచ్చారు. ఆనంద భరితులైన కార్మికులు వీరికి నూట పడహార్లు బహూకరించారు. బళ్ళారి టౌనులో సెష్పల్ ఆర్మ్‌డ్ పోలీసులకు వారి కేంద్ర స్థానములోను, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు కలెక్టరాఫీసు కాంపౌండ్‌లోను: గవర్నమెంట్ హైస్కూళ్ళు విద్యార్థులకు వారి వారి పాఠశాలలలోను ప్రదర్శన లిచ్చి ప్రజామన్ననలను పొందినారు. సినిమాల మీద మోజుగల ఈ రోజుల్లో ముగ్గురు కళాకారులే నిరాడంబరంగా ఇంతటి చక్కని ప్రదర్శన అన్నిచ్చి నాటక కళకు మహత్తర సేవ చేస్తూ, ప్రజలను నాటకరంగాభిమా

నులను కావించడం ఎంతో అభినందించతగిన విషయం, వినోద ప్రదర్శనలలో వీరిది అందెవేసిన చేయి. హాస్యం బహు సున్నితమైనది. మోటు హాస్యం మచ్చుకైనా కనిపించదు.

కళాకారులు ప్రజలకు ఎంతో సేవచేయగలరు, నాటకం చూడ్డా మంటే వీలుపడని గ్రామాల్లో నివసించే మన ప్రజానీకానికి ఇటువంటి నాటక బృందాలు ఎంతో అవసరం, వ్యయప్రయాసలతో పనిలేని సూక్ష్మ పద్ధతులతో ముగ్గురే ముగ్గురు కళాకారులు దేశంలోని కుగ్రామాలు కూడా పర్యటించి ప్రజలను తమ ఆదర్శాలతో ఆనందోత్సాహితులను కావిస్తున్నా రంటే మనం నిజంగా గర్వపడాల్సి వుంటుంది.

నాటి ప్రదర్శనములను గురించి ముందుగా ప్రేక్షకులకు సులభ భాషలో తెలియజేస్తే అక్కడి ప్రేక్షకులు కూడా నాటి నూతన కార్య క్రమాన్ని ఆర్థంచేసుకొని ఆనందిస్తారు. పది సం॥ముల నుండి పట్టిన పట్టును విడవక డా॥ చంద్రశేఖరం దీక్షతో ఇట్టి కృషిని కొనసాగిస్తు న్నారు. తమ ప్రయత్నాలలో ఎన్ని ఒడిదుడుకులు సంభవించినా ముందుకు పురోగమిస్తున్న ధీరుడు.

నాటక రంగం ప్రజల్ని ఎంతో ఆకర్షిస్తుందని, మన దేశాన్ని అనేక రీతుల పురోగమ పంథాలో నడిపించేందుకు నాటకరంగం ఒక ఉత్తమ సాధనమని ఇప్పటికీ కొంతమందికి నచ్చచెప్పవలసి వుంటున్నది. నాటక ప్రవర్శనములు ప్రజలకు ఉల్లాసం కలిగించడమే కాదు. వినోదం కలిగించడమే కాదు. వారి భావనా శక్తికి మెరుగులు దిద్దుతుంది: అంత ర్ముఖులను కావిస్తుంది. ప్రజల భావనా జగత్తులను విస్తృత మొసర్చి సామాజిక జీవితాన్ని దర్శించేటట్లు చేస్తుంది. జీవితంతో సన్నిహిత బాంధవ్యాన్ని నెలకొల్పుతుంది. చుట్టూవున్న పరిస్థితులను నూతన దృష్టితో అవలోకించేందుకై మనిషిని ప్రోత్సహిస్తుంది. నాటక రంగం ఒక

విద్యాపీఠం. ప్రజల మనస్సులను తేటపరచి విద్యాత్మక పాత్రను కళా ప్రదర్శనం నిర్వహించగలదు అనే సత్యాన్ని విదేశాల వారు ఏనాడో గ్రహించారు. కొన్ని దేశాలలో ప్రభుత్వాలు వీటిని తామే నిర్వహిస్తున్నవి. కొన్ని దేశాలలో సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నవి. నటులను గౌరవిస్తున్నవి.

మనది స్వతంత్ర భారత దేశం. గ్రామ ప్రజలకు విద్యాబోధన జరుగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇందుకు నాటక రంగాన్ని ఎంతో ఉపయోగించుకోవచ్చును. కనుక మన ప్రభుత్వం వెంటనే నాటక రంగంపై జాస్తి శ్రద్ధ వహించి. నటులను ప్రోత్సాహించి. గొప్ప నటులచేత గ్రామాల్లో నాటక ప్రదర్శనా లిప్పించి. ప్రజల అభిరుచులను పెంపొందింప చేయడం చాలా అవసరం !

నాటిక రచన :

ఈయన అనేక నాటికలను రచించినవిషయం చాలామందికి తెలియదు. యితని మొదటి నాటిక "భలోషయ" 1929 లో రాయబడింది. 1932 లో "ఈజీ ఎమోషన్స్" (సినీమా మందులు) అనే పేరుతో ఒకనాటిక వ్రాశాడు. కోపం, దుఃఖం, నవ్వు, ప్రేమించడం, కవిత్వం చెప్పడం, పిచ్చిపిచ్చి మాటలుపలుకడం - యిటువంటివి మనుష్యులలో ప్రకోపించ డానికిగాను ఒక కెమిస్ట్రీప్రొఫెసర్ తనలేబొరేటరీలో ఎక్స్పెరిమెంట్స్ చేసి జయించడం, ఆమందులను కొంతమంది నిజజీవితంలో వుపయోగించు కోవడం-యిదీ కథ, 1932 లో రెండుసార్లు నెల్లూరులో, ఒక మాటు గుంటూరులో ప్రదర్శనలు జరిగినవి. లేబొరేటరి బ్యాక్గ్రౌండ్ సెట్టింగ్తో యిటువంటి ఎక్స్పెరిమెంటల్ ప్లే తెలుగులో వ్రాయడం. ప్రదర్శించడం - యిదే మొదటిసారి. యీ ఘనత కూడా చంద్రశేఖరానికే

చెందాలి. ఇది 1940 లో "ప్రజాబంధు" (మద్రాసు) పత్రికలో ప్రచురించబడినది.

యీయన వ్రాసిన నాటికలు :

1. యిదేమి నాటకం?
2. యిది నాటకం కాదా?
3. టిక్కెట్లు అమ్మడానికి పోతే!
4. ఆల్‌మోస్ట్ ఎక్స్‌పోజ్‌డ్
5. హ్యాపీ మిసరీ
6. పింగాణీ బొమ్మ *
7. భలే నటన
8. భలే తుఫాన్ *
9. భలే పెళ్ళాం
10. అతనా? యితనా? *
11. యిదీ, రెవెన్యూ యిన్‌స్పెక్టర్ బ్రతుకు

ఏకపాత్రాభినయ నాటికలు :

12. యిల్లాలి ముచ్చట్లు
13. రవ్వలు - (కర్మయోగం)
14. వాటకోప నిషత్తు

* యివి యింగ్లీషు నాటికలననుసరించి వ్రాయబడినవి.

నెంబరు 1 నుంచి 6 వరకు, నెంబరు 13 నాటికలు వట్టుల సమస్యలను గూర్చినవి. కొన్ని తన జీవితానుభవాలు, ఆలోచనలు తను ఎదుర్కొవలసివచ్చిన సమస్యలతో కూడినవి.

వీటిలో భలే తుఫాన్, భలే నటన, భలే పెళ్ళాం అనేక చోట్ల ప్రదర్శింపబడినవి.

1945 లో "ప్రజాక్షేమం" అనే నాటకం అప్పటి పార్వతీపురం సబ్‌కలెక్టర్‌గారి కోరికమీద ప్రాసి తనపార్టీతో ,ఆ ప్రాంతంలో ప్రదర్శించాడు. కొన్నిమార్పులతో యీ నాటకం యిప్పటికీ ప్రదర్శనయోగ్యమైనది.

మేకప్ :

యీయన 10, 11 సంవత్సరములు బాలుడుగా వుండేటప్పుడు ఒక యింగ్లీషుపత్రికలో ఒక ఆంగ్లేయుడు నాలుగువేషాలు వేసిన బొమ్మలు చూచాడు. ఆశ్చర్యపడ్డాడు. యిది ఎలావీలువుతుందా అని వాటిని పరీక్షించాడు. మీసాలు గడ్డాలు, టోపీల మార్పులవల్ల అని తెలుసుకున్నాడు. కొన్నిరోజుల తర్వాత తడిబొగ్గు నూరి దానితో తన ముఖం మీద రకరకాల మీసాలు గీచుకొన్నాడు. గడ్డాలు కూడా పూసుకోవడం తువాలుతో టోపీవో తలమీద మార్పులు. వీటిని అద్దంలో చూచుకొన్నాడు. వేరువేరు ముఖాలు కనబడ్డాయి. సంతోషించాడు. పెద్దఅయిన తర్వాత తనూ యిలాగేవేషాలు మార్చుకోవాలి అనే సంకల్పము ఆనాడే కలిగింది. ఆలాగే వుండిపోయింది. నాటకాల్లో వేషాలు వేయడం ప్రారంభించిన తర్వాత అవసరం, అవకాశాలు లభించాయి. తనుపాల్గొన్న మొదటి యింగ్లీషు నాటకం - జూలియస్ సీజర్ - లో నాలుగుపాత్రలు నటించడం, ప్రతిపాత్రకు ముఖమేకప్, డ్రెస్సు మార్చుకోవడం, అద్దంలో చూచుకోవడం అనందించడం జరిగింది. తర్వాత తర్వాత నాటక ప్రదర్శనల్లో రకరకాల పాత్రలు ధరించడం, వాటికి వివిధవేషాలు వేయడం జరిగింది. ఆ రోజుల్లోనే యీ మేకప్‌కళకు ఒక ప్రత్యేకత యివ్వాలని, సాధనలుచేసి తనముఖాన్ని అనేక ముఖాలుగా మార్చుకోవాలని సంకల్పం కలిగింది. కొంతకాలం అయిన తర్వాత దేశనాయకుల రూపాలు ధరించి ప్రదర్శనల్లో ప్రేక్షకుల ముందు అగుపడడం ప్రారంభించాడు. పండిట్ మదనమోహన్ మాలవ్యా, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మా గాంధి, కాశీవధుని

నాగేశ్వరరావు, సాయిబాబా వేషాల్లో ఆ రోజుల్లో దర్శనమిచ్చాడు. మద్రాసుకు తరలిన తర్వాత లెనిన్, రవీంద్రనాధ టాగూర్, డాకీర్ హుసేన్, యిందిరాగాంధి మోస్తరుగా కూడా స్టేజిమీద కనబడ్డాడు. తర్వాత తర్వాత ప్రపంచంలోని అనేక ప్రముఖులవలె నలభై వేషాలు, యితర స్త్రీపురుషుల వేషాలు నలభై వేసి మేకప్ కళకు వ్యక్తిత్వం సంపాదించిపెట్టి "మేకప్ మహర్షి" అని కొనియాడబడిన మహానుభావుడు.

తర్వాత ఢిల్లీ, హైదరాబాద్ మద్రాసు నగరాల్లోను, ఆంధ్రలో కొన్ని పట్టణాల్లోను, కాలేజీల్లోను, వేషాలఫోటోల ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి. యింగ్లీషులోను తెలుగులోను వేషాల బొమ్మలతో పుస్తకములు ప్రచురించబడినవి, ఢిల్లీ. శ్రీనగర్, బొంబాయి, మద్రాస్ నగరాల్లోని టెలివిషన్ సెంటర్లలో వీరి మేకప్ పద్ధతులు ప్రసారించబడినవి.

ప్రఖ్యాత Illustrated Weekly of India 11-9-87 to 18-9-87 వారంలో వెలువడిన పత్రికలో THE MAN WITH A THOUSAND FACES పేరుతో విలువైన వ్యాసం ప్రకటించబడింది.

యీ కళలో వీరి ప్రతిభను యితర దేశాల్లోని ప్రముఖులు కొందరు ప్రశంసించారు – ముఖ్యంగా రష్యాలో.

ఈ విశిష్టకళలో సాధనలు ప్రారంభించినది నెల్లూరులోనే.

నటన:

యీ దేశంలో ఎంతోమంది ప్రత్యేక ప్రతిభావంతులైన నటులు లేకపోలేదు. ఒక్కొక్కరికి ఒక విధమైన ప్రత్యేకత వుంటుంది. వారిలో యీయన ఒకరు. వివిధ రాష్ట్రాల్లోని విద్వాంసులు, వైస్ ఛాన్సలర్స్,

కాలేజి ప్రొఫెసర్స్, స్కాలర్స్, హైకోర్ట్ జడ్జీలు, ప్రముఖ న్యాయవాదులు, కాలేజ్ అండ్ హైస్కూల్ స్టూడెంట్స్ - యిటువంటి వారేకాక, చదువు రాని సామాన్య ప్రజలు, పురుషులు, స్త్రీలు, బాలబాలికలు. పల్లెటూరి రైతులు,కార్మికులు, బెస్తవారితో సహా, వీరి నటనను తిలకించి ఆనందించిన వీరి నటనలో ఒక ప్రత్యేకత వుండాలి కదా? వేరేనటులు లేకనే వీరు యిచ్చిన ఏకనట బహుపాత్రాభినయ ప్రదర్శనలలోను ఏకాంకికలలోను వీరు ధరించిన వివిధరకాల పాత్రల పోషణలో వీరుచూపిన విధానాలు, అసాధారణ ప్రతిభ, "ఆర్ట్ ఆఫ్ మోనోయాక్టింగ్" అనే యింగ్లీషు పుస్తకంలో విశదంగా తెలుపబడింది.

యీయన నాటకప్రదర్శనలలో కామెడీలే జాస్తిగా వుండేవి. కామెడీ నటన చాలా కష్టమైనది అని ప్రాశ్చాత్యదేశాలలోని ప్రముఖులు అనేక మంది అని వున్నారు. నటనస్థాయి తగ్గినా, మోతాదు హెచ్చుఅయినా, అపహాస్యనటన అవుతుంది. సీరియస్ పాత్రల పోషణలో నటన హెచ్చుతక్కువలు అంతగా లెక్కచేయవు. కామెడీనటన అలాకాదు. అందులో ఒకే ఒక ప్రదర్శనలో వైవిధ్యంతోకూడిన ఏడు ఎనిమిది పాత్రలు పోషించడం చాలాకష్టం అని వేరుగా చెప్పనవసరంలేదు. తన యిరవై అయిదవయేట ఆరవై సంవత్సరాల ముసలివాడుగాను, యనభైవ ఏట ముప్పైఏళ్ళ యువకప్రేమికునిగాను నటించి ప్రేక్షకుల మెప్పు పొందినతను యీయన.

వీరి కామెడీపాత్ర పోషణను ఎంతోమంది భారతీయులు, కొంత మంది పాశ్చాత్యులు మెచ్చుకొన్నారు. పొగడారుకూడా. వారిలో ఒకరైన శ్రీమతి సరోజినీనాయుడు 1938లోనే ఇలా అన్నారు. "వివిధ పాత్ర పోషణలో చంద్రశేఖరానికి ఆశ్చర్యకరమైన ప్రత్యేక ప్రతిభ కలదు. మానవ నైజాన్ని వివిధ కోణాల నుంచి శ్రద్ధగా పరిశీలించి, అతి

సున్నితమైన సరళిలో, వినోద ప్రధానంగా, ఎవరినీ నొప్పించని తీరులో వీరు ప్రదర్శించగలరు. సూక్ష్మబుద్ధి, సులభగ్రాహ్యత కలిగి ఔచిత్యంతో పాత్రపోషణ చేయగల ఒక అసాధారణ కళ వీరిది".

కొద్ది మాటల్లోనే ఎంతో గొప్పగా వ్యాఖ్యానించారు, యీ ప్రఖ్యాత కవయిత్రి విద్యాధికురాలు, దేశాభిమాని!

విదేశ కళా యాత్ర:

1953 లో వీరి కామెడీ నటనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. చైనాదేశం వారి ఆహ్వానం మీద ఆ దేశంలో అయిదు వారాలు పర్యటించిన యిరవైతొమ్మిది సభ్యులతోకూడిన భారత కళాకారుల బృందంలో వీరు ఒకరు. యితరులు సంగీత నృత్యకారులు. నటుడు వీరు ఒక్కరే. కామెడీ నటనచేసి ఆ దేశస్తులను నవ్వించి వారి మెప్పు పొందిన మొదటి భారతీయుడు.

ఈ బృందం గౌరవార్థం ఆ దేశపు అప్పటి ప్రధాన మంత్రి చౌ యన్ లాయి యిచ్చిన ప్రత్యేక విందు (Banquet) లో పాల్గొనే అపూర్వ అవకాశం కూడా వీరికి లభించించింది. యిది కూడా ఆంధ్రులకు గర్వకారణం.

వివరాలకు ....., పేజి చూడండి.

వ్యంగ్యం:

ఈయన వ్యంగ్య రచయిత కూడా. నెల్లూరులో వుండిన రోజుల్లోనే "అగ్నిహోత్రం" అనే చిన్నపత్రిక ప్రారంభించాడు. ఎడిటర్ : "నిప్పుతునక" అచ్చు, ప్రకటన : "అంధకారపురం" ఆ వూరి ప్రముఖ వారపత్రిక "జిమ్మిక్కైతు" రెండు శీర్షికలుగా దీనిని ప్రకటించింది. రెండవ శీర్షిక అప్పటి నాటకరంగ పరిస్థితులను గూర్చి రంగస్థల మార్కెట్‌లో కిరాయి నటీనటుల రేట్లు — ఏఏ పాత్రకు ఎంత కిరాయి–వారికి ఏఏ బిరుదు

కంట్రాక్టర్లు తమ డ్రామా నోటీసులలో అచ్చు వేయిస్తారో, ప్రేక్షకులను ఆకర్షించడానికి నాటక నోటీసులలో నాటి నటీనటులను ఏ ఏ విధంగా పొగడ్తారో, సినీమా హాల్స్ వారు నాటక ప్రదర్శనలకు డిమాండ్ చేసే రేట్లు, నిబంధనలు, టిక్కెట్లు కొనుక్కొని వచ్చే ప్రేక్షకులకు "కంట్రాక్టర్లు" యిచ్చే హితవులు; యిటువంటివి యింకా కొన్నిటిని చాలా చాకచక్యంగా చిత్రించాడు.

ఆ రోజుల్లో School Day వుత్సవాలు ప్రతి సంవత్సరం జరుగుతూ వుండేవి. వుదయం టిఫిన్, కాఫీ, మధ్యాహ్నం విందు భోజనం, సాయంకాలం టిఫిన్, తర్వాత వినోదాలు. ఆ రోజు జరిగిన అవకతవకలను గూర్చి Today's Special అని వ్రాసి చదివి అందర్నీ నవ్వించేవాడు.

పీరి నాటికలలో చాలావాటిల్లో వ్యంగ్యం వ్యక్తమౌతుంది. ఉరుములు - మెరుపులు నాటికలో ముఖ్యంగా.

తర్వాత అనేక రచనలను తెలుగులో "వ్యంగ్యానందం"; యింగ్లీషులో FOR THE DELIGHT OF THE ELITE అనే పేర్లతో పుస్తకాలను అచ్చు వేయించినాడు. యివి వినోద, విద్యాదాయక మైన అసాధారణ పుస్తకాలు.

చైనా దేశ పర్యటన – కొన్ని వివరాలు :

నెల్లూరులో వుండే రోజుల్లోనే చంద్రశేఖరం చైనా దేశానికి వెళ్ళే అవకాశం లభించింది. 1953 ఏప్రిల్ నెలలో విజయవాడలో 5,6 వారాలు మకాం పెట్టి కృష్ణా, గుంటూరు జిల్లాలలో కొన్ని గ్రామల్లో తమ పార్టీతో ప్రదర్శనాలిచ్చాడు. ఒక రోజు తనకు ఒక జాబు వచ్చింది. కవరు చింపి చదివినాడు. "ఒక కళా ప్రతినిధి వర్గం చైనా దేశానికి వెళ్ళబోతుంది,

దానిలో మానోయాక్టరుగా మిమ్మల్ని ఎన్నుకోవలసిందిగా సిఫార్సు చేశాము. వెంటనే పాస్‌పోర్టుకు దరఖాస్తు పెట్టి, మద్రాసుకు పెళ్ళి ప్రభుత్వం వారు త్వరగా యిచ్చేటట్టు ప్రయత్నించండి. మీ అంగీకారం జాబు మూలంగా 2,3 రోజుల్లో తెలపండి" అని వుంది ఆశ్చర్యం వేసింది. మరురోజు ఆ జాబు తనకు వ్రాసిన ఆంధ్ర పీస్ కౌన్సిల్ సెక్రటరీని కలుసుకొని వివరాలు అడిగినాడు. "చైనా దేశపు పీస్ కౌన్సిల్‌వారు ఢిల్లీలోని కమిటీ వారికి 2ళ మంది సంగీత, నృత్య కళాకారుల బృందాన్ని తమ దేశంలో 5 వారాలు పర్యటించి 6 నగరాల్లో ప్రదర్శనలివ్వడానికి ఆహ్వానం పంపినారు. ఆంధ్ర నుంచి ముగ్గురి పేర్లను సిఫార్సు చేయమని మన సంఘాన్ని కోరారు. ఆ ముగ్గురిలో మీ పేరు కూడా సిఫార్సు చేశాము. మిగిలిన యిద్దరికీ కూడా యీ విషయం తెలిపి పాస్‌పోర్టులు తెప్పించుకొని వుండండి అని వ్రాశాము. మీరు కూడా అలా చేయండి. ఢిల్లీ కమీటీవారు అఖిల భారత స్థాయిలో ఎన్నుకొంటారు. ఆంధ్రులలో ఒకరినిద్దరినైనా పంపిస్తే సంతోషించాల్సిన విషయం. మీ మానోయాక్టింగ్ యీ ప్రాంతాల్లో ప్రత్యేక కళ. కాబట్టి మీ పేరు ముగ్గురిలో కూడా సూచించి మీ కళ వివరాలు తెలసి, డాక్టర్ రాధాకృష్ణ, సరోజినీనాయుడు మీకు యిచ్చిన సర్టిఫికేట్లను జతపరచి ఢిల్లీ ఆఫీసుకు పంపినాము" అని చెప్పినారు.

తర్వాత కొద్ది రోజుల్లో విజయవాడ ఆఫీస్ నుంచి ఒక జాబు వచ్చింది. అందులో యిలా వుంది. "మిమ్మల్ని ఒక మెంబరుగా ఢిల్లీ కమిటీ నిర్ణయించుకొన్నట్టు మాకు జాబు వచ్చినది. మాకు చాలా సంతోషమైంది. ఆ బృందంలో నటుడు మీరు ఒక్కరే ఆవడం ఆంధ్రులు గర్వించవలసిన విషయంగా నేను భావిస్తున్నాను."

నెల్లూరు నుంచి ఢిల్లీ స్టేషన్ చేరేంతవరకే రైలు ఖర్చులు మీరు భరించుకొంటే చాలు. చైనాకు వెళ్ళి వచ్చి నెల్లూరు చేరేవరకు మీరు ఒక్క

పైసా కూడా ఖర్చు చేయవలసిన అవసరం లేదు. ఒక సూట్‌కేసులో 4,5 దుస్తులు మాత్రం తీసుకో వెళ్ళితే చాలు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం నుంచి మొదటిసారిగా యితర దేశానికి వెళ్ళి కళా ప్రదర్శనాలిచ్చే బృందంలో ఏకైక నటుడుగా మీరు ఎన్నుకోబడడం చాలా సంతోషం కలిగించింది."

తర్వాత జరిగిన విశేషాలను గూర్చి చంద్రశేఖరం చెప్పిన వివరాలు:

అప్పటికి ఏర్పాటై వుండిన 2 గ్రామ ప్రదర్శనాలు ముగించుకొని నెల్లూరుకు వచ్చేసి, మా యింట్లో వాళ్ళకు తెలియచేసి, జిల్లా కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి పాస్‌పోర్టు అప్లికేషన్ కొనుక్కొని వివరాలు వ్రాసి కలెక్టర్‌గారికి నేరులో అందచేసి త్వరలో వచ్చేటట్టు చేయమని కోరు కొన్నాను. వారు దానిని పోలీసువారికి పంపడం. "అభ్యంతరం లేదు" సర్టిఫికేట్ చురుకుగా పంపడం, వారం రోజుల్లో పాస్‌పోర్ట్ రావడం జరిగింది.

ఇంతలో భారతదేశ కళాకారుల బృందం ఒకటి. చైనాకు జూలై నెలలో వెళ్ళుతుందనే వార్త న్యూస్ పేపర్లలో ప్రకటించబడింది అందులో నా పేరు వుండడం చూచి ఆనందపడ్డాను. సిఫార్సు చేయబడిన ముగ్గురిలో నన్ను మాత్రం ఢిల్లీ కమిటీ ఎన్నుకొన్నట్టుంది.

ఢిల్లీ వారు ఎన్నుకొనని యిద్దరు ఆర్టిస్టులకు వారి వూరిలోని సభలు వారు అభినందన సభలు జరిపి వీడ్కోలు పార్టీలు యిచ్చినట్లు తెలుగు పత్రికలలో వార్తలు వచ్చాయి.

నెల్లూరులో కూడా యిట్టివి నాకు జరుగుతాయి అని అనుకొన్నాను- కాని యిది జరగలేదు. కొద్దిగా ఆశాభంగం కలుగకపోలేదు.

వెంటనే ఎన్నెన్నో ఆలోచనలు ప్రశ్నలు వచ్చాయి. మొదటిది ముఖ్యమైనది, ఆహారం విషయం. పాములు కప్పలు వారు తింటారటనే• మాంసం, చేపలు, కడకు కోడిగుడ్లు కూడా నేను తిననే? నా భోజనం విషయం ఏమిటి? నా మానోయాక్టింగ్ యింగ్లీషులో. సంగీత నృత్యకారుల మోస్తరు కాదు. ఢిల్లీ నుంచి విమాన ప్రయాణం యింతకుముందు ఎప్పుడూ చేయలేదు. విమాన ప్రమాదాలను గూర్చి అప్పుడప్పుడు వార్తలు వస్తుంటాయి. యిదొక దిగులు. "యీ అవకాశం వదలుకోకు అంతా చక్కగాజరుగుతుంది" అని నాలో నుంచే ఎవరో పలికినట్టు తోచింది. వెళ్ళాల్సిందే అని నిర్ణయించుకొన్నాను.

ఆ రోజుల్లో మద్రాసులోని ప్రఖ్యాత ఫిలిం డైరెక్టర్ కే. సుబ్రహ్మణ్యంగారికి నేనంటే ప్రత్యేక అభిమానం. అప్పటికే కొన్ని విదేశాలకు వెళ్ళి వచ్చినవారు. పాస్‌పోర్ట్ కోసం మద్రాసుకు వెళ్ళినప్పుడు వారిని కలుసుకొని వారి ఆశీస్సులు అందుకొన్నాను.

కొంచెం సంకోచంతో ఆ దేశంలో భోజనం విషయం ప్రస్తాపిం చాను. "మద్రాస్ నుంచి నలుగురు, మైసూర్ నుంచి ఒకరు, శాఖాహారులు వస్తున్నారు. మీ ఆహారం విషయం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటారు. చైనా దేశం కాబట్టి బియ్యపు అన్నానికి లోటులేదు. పెరుగు కూడా దొరుకుతుంది" అని చెప్పేటప్పటికి సగం భయం పోయింది.

పాస్‌పోర్ట్ రెండు రోజులలో యిచ్చారు. తీసుకొని నెల్లూరికి వచ్చి మరురోజే ఢిల్లీకి బయలుదేరినాను.

అప్పటికి రెండు రోజుల ముందే మిగత కళాకారులు ఢిల్లీ చేరు కొన్నారు. వారికి వీడ్కోలు విందులు చైనాదేశపు రాయబారి భవనం లోను, యింకొక చోట జరిగినవట. వాటికి నేను హాజర్ కాలేకపోయ్యాను, అఖిల భారత పీస్ కౌన్సిల్ అధ్యక్షులయిన డాక్టర్ కిచ్లూగారు మా బృందం

మెంబర్లనంచరిని వారి యింటికి పిల్చి ఆ దేశంలో మేము ఎక్కడెక్కడ ఎలా ప్రవర్తించవలసినది, విశదంగా చెప్పి మన దేశానికి కీర్తి తేవలసిన బాధ్యత మీ మీద వుంది అని హెచ్చరించారు. మాలో జాస్తి మంది అంతకుముందు విదేశాలలో పర్యటించిన వారుకాము. భోజన టేబిల్స్ వద్ద మేము గమనించాల్సిన విషయాలు కూడా చెప్పినారు.

ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి మరురోజు హాంగ్‌కాంగ్ చేరుకొన్నాము. మరురోజు రైలులో బయలుదేరి చైనా సరిహద్దులు చేరుకొన్నాము. అక్కడ ప్రయాణపత్రాలు తనిఖీ అయిన తర్వాత చైనాదేశంలోని క్యాన్‌టాన్ నగరం చేరుకొన్నాము. మరురోజు అక్కడ నుంచి స్పెషల్ ట్రైన్‌లో చైనా రాజధాని పెకింగ్‌కు బయలు దేరినాము. మూడు రోజుల ప్రయాణం రొట్టె, వెన్న, పాలు, కాఫీ, పళ్ళు, బియ్యపు అన్నం, పోపులేని కాయకూరలు సమృద్ధిగా వుండినవి.

కాని తెలుగుదేశం వాడిని. పచ్చడిలేదు. చింతవండు చారులేదు. మజ్జిగలేదు. ఏలాగో పెకింగ్ చేరుకొన్నాము.

మరురోజు మమ్మల్ని యూనివర్సిటీ చూడడానికి పిలుచుకొని వెళ్ళారు మమ్మల్ని ఆహ్వానించడానికి కాచుకుని వున్న వారిలో ఖద్దర్ లాల్చీ. ధోవతి ధరించిన భారతీయుడు ఒకరు. వారు అక్కడ హిందీ ప్రొఫెసర్. వారిని పక్కకు పిలుచుకుని పోయి 'అయ్యా' నేను దక్షిణ భారతీయుడిని. "నాకు కందిపప్పు, చింతపండు కావాలి. యిక్కడ దొరకుతాయా" అని అడిగినాను. "చింతపండు దొరకదు. పులుపు పండ్లు, ఎండినవి, పెసలపప్పు కూడా దొరుకుతాయి. నేను రేపు మీ హోటల్‌కు వచ్చి అక్కడివారితో చెప్పి తగిన అనుకూలాలు కలుగజేస్తాను." అనేటప్పటికి కొండంత ధైర్యం వచ్చింది. అలాగే చేశారు. ఆ ఎండు పళ్ళు వుడకపెట్టి మిరియాలపొడి వుప్పు కలిపితే చారు. పెసలు మెత్తగా

వుడకపెట్టి వుప్పు కలుపుకొంటే పెసలపప్పు, రెండూ కలుపుకొని కాయ గూరల ముక్కలు కలుపుకొంటే పులుసు. మీగడతో కూడిన పెరుగు సీసాలలో యిచ్చేవారు. ఆపిల్ పండ్లు, మంచి రొట్టె వెన్న. అక్కడి భోజనమే "ఫసంద్" అనిపించింది.

ఆంధ్రులకు ప్రత్యేక సంతోషవార్త.

చైనాలో పెసరట్లు వేయించిన ఘనతనాదే.

మేము వుండిన హోటల్లో వంటాధిపతికి ఆంగ్లీషులో మాట్లాడడానికి వచ్చను. అతనికి పెసలపప్పు చూపించి, అది నూరి పెనము మీద కొంచెం వెన్నవేసి పిండిని నాలుగు అంగుళాల వెడల్పులో చదర పరిచి 4,5 కాల్చి యిస్తే సంతోషిస్తాను." అన్నాను, నేను చెప్పినట్లే ఆరు ఆట్లుచేసి నా టేబిల్‌కు మరురోజు తెచ్చి, "రుచి చూచి మార్పులు ఏమైనా కావలిస్తే చెప్పండి ఆలాగే చేస్తాను" అన్నాడు. భలే రుచిగా వుండింది. బిందర్ గొడుగుపేటలోని సుబ్బయ్య జ్ఞాపకం వచ్చాడు. మరి చైనా వంటవాళ్ళకు పేరు ప్రఖ్యాతులు వూరకే వచ్చాయా?

అతనికి థాంక్స్ చెప్పి మరురోజు నుంచి అందరికీ ఒక ఆట్టు వడ్డించమన్నాను. అందరూ వాచిపోయినట్టు తిన్నారు.

పెకింగ్ నుంచి న్యాన్‌కింగ్ నగరం మేము తర్వాత వెళ్ళవలసినది. అక్కడి హోటల్‌వారికి యీ పెసరట్లు తయారుచేసే విధం ముందుగా తెలపమని కోరినాను. ఆలాగే చేశారు. సైజ్ తెలప లేదు కాబోలు. అక్కడి వారు బిస్కట్‌ల సైజులో మొదటిరోజు తయారు చేయడం తమాషాగా వుండినది. అప్పటి నుంచి మేము వెళ్ళే ప్రతి వూరిలో ఆ హోటల్ వరికి ముందుగా వ్రాయడం వాళ్ళు తయారు చేయడం మేమంచకం, ముఖ్యంగా శాఖాహారులు తృప్తిగా తినడం,! ఎంతో హాయిగా వుండింది.

మా కళా యాత్రను గూర్చిన ప్రత్యేక విషయాలు. వారి కళా ప్రదర్శనలు, కళాకారులకు ఆ దేశంలోని ప్రభుత్వం, కలుగచేసే సౌకర్యాలు ప్రజలు ఆదరించే విధాలు విశదంగా వ్రాయాలంటే అధమం నూరు పేజీల పుస్తకం అవుతుంది. ఆ దేశంలో కళాకారులు దేశ ఔన్నత్యానికి తోడ్పడే వారని భావిస్తారు. యీ దేశంలోనో?

విశ్వగాళ్ళగాను, ఎంగిలి ఆకులలోని మెతుకుల కోసరం వచ్చే కుక్కలి మాదిరి నన్ను చూచిన భాగ్యవంతులు, ప్రభుత్వ అధికారులు, మంత్రులు ఎంతో మంది వున్నారని చెప్పడానికి నా అనుభవాలు ఎన్నో వున్నవి, దేశ సౌభాగ్యానికి నేను, నా తోటి కళాకారులుచేసిన కృషికి దేశ మాత ఎంత సంతోషపడుతున్నదో, మాకు లభించిన నిరాదరణకు ఎంత విలపిస్తున్నదో "మా తెలుగు తల్లికి మల్లెపూలదండ" అని సభలలో పెదవుల నుంచి వచ్చే పాటలు విని ఆ తల్లి ఎంత నవ్వుకొంటూ వుంటుందో! లేక కన్నీరు కారుస్తుంటుందో!

కొంత మంది భాగ్యవంతులు, ప్రభుత్వాలు చూపిన నిరాదరణ, నిర్లక్ష్యం, అవమానం - వీటిని పొందిన కళాకారులను విచారించి ఒక రిపోర్ట్ తయారు చేయడానికి ఒక కమిషన్ ఏర్పాటుచేస్తే ఎంతో వుపయోగ పడుతుంది.

ఈ విషయానికి చైనాయాత్రకు సంబంధం లేదనుకోకండి.

ఢిల్లీకి తిరిగి వచ్చిన తర్వాత హిందూస్తాన్ టైమ్స్ ఆంగ్ల దిన పత్రికలో మా చైనా పర్యటనలోని యితర విశేషాలను గూర్చి నేను వ్రాసిన వ్యాసం కడపటి పేజీలలో చదవవచ్చును.

చంద్రశేఖరానికి ఆ దేశంలో జరిగిన రెండు అనుభవాలు:

1. ఆ దేశం ప్రధాన మంత్రి యిచ్చిన ప్రత్యేక విందు (Banquet) లో ఒక అతిధిగా హాజర్ కావడం-

2. పెకింగ్ నగరంలో హోటల్ నుంచి థియేటర్‌కు వెళ్ళే దోవతో యితర ట్రాఫిక్ పూర్తిగా ఆపివేయడం, నగర ప్రజలు రోడ్ల పక్కన నిలబడి, యిండ్లపై నుంచి చూచి నవ్వుతూ చప్పట్లు కొట్టడం, కొంతమంది పాటలు పాడడం పూలు చల్లడం.

యీ రాష్ట్రంలోని ఏ ప్రముఖ మంత్రికై ఏ యితర దేశంలోనైనా యిట్టివి జరిగి వుంటాయా?

ఆ నగరంలో యిచ్చిన ఒక ప్రదర్శనంలో మూడు వన్స్‌మోర్స్ తీసుకోవడం, కడపటిసారి కర్టన్ ముందుకు వచ్చి నేను నా కృతజ్ఞతను తెలిపినప్పుడు ప్రేక్షకులు లేచి నిలుచుకొని రెండు నిమిషాలు కరతాళధ్వనులు చేయడం, నా ప్రత్యేక అదృష్టం.

ఇంతకు నేను చేసినది : ఒక యింగ్లీషు పద్యాన్ని పంద్రెండు మంది బాలుడు, యిద్దరు బాలికలు, వివిధ రీతులలో ఒప్పగించడం. దీనిలో ఏమి గొప్పతనం వుందో, కడుపులుబ్బేటట్లు ఆ దేశపు ప్రజలు ఎందుకు నవ్వినారో. నాకే ఆశ్చర్యం వేసింది.

మా బృందంలో కథక్ నృత్యరాలు మంచి అందకత్తెయీ విషయంలో యిలా నాతో అనింది, నవ్వుతూ.

"మేము ఆడవాళ్ళం, ఎంతో మేకప్ చేసుకొని, ప్రత్యేక దుస్తులు ధరించి స్టేజిమీదికి వస్తాము. నాట్యం చేస్తాము. మీరు ఒకలాచ్చి, ఒక సిల్క్ పైపంచ ధరించి ముఖానికి కొంచెం పౌడర్ మాత్రం అద్దుకొని, ఏవో నాలుగు మాటలు చెప్పి, యీ ప్రజలను యింత గొప్పగా ఆకర్షిస్తున్నాడు, నాకు అసూయగా వుంది." అని అభినందించడం ఆంధ్రునిగా నేను ఎంతో అనందించాను. గర్వించాను కూడా.

ఉన్నతమైన నైతిక ప్రమాణములు :

వీరు తను ఎన్నుకొన్న ఆశయాలను సాధించడానికి ఎన్నో సమస్యలను ఎదుర్కొవలసివచ్చింది. అయినా ధైర్యంగా కొనసాగించారు. కాని తనను అతిగా పోగడినవారే కొంతమంది నిరాదరణచూపడం వాటక ప్రపంచంలో కృషి చేస్తున్న కొంతమందికి కలిగిన అసూయ, వారువేసిన అడ్డంకులు, చూపిన నిర్లక్ష్యం కొంతవరకు క్రుంగదీసి వుండవచ్చును. కాని వేటినీ యీయన లక్ష్యం చేయలేదు. తన కళా యాత్రను విరమించలేదు, యిదే ప్రజాసేవ, దేశసేవ, దైవసేవ అని పూర్తిగా నమ్మి జీవితము గడిపిన కర్మయోగి. ధనార్జనకోసరం ఎట్టి పరిస్థితులలో కూడా దిగజారలేదు. యిట్టి గుణసంపత్తి కలిగియుండుట అరుదైన విషయం.

వార్ల వెంకటేశ్వరరావుగారు వీరిని గూర్చి ఒక పుస్తకంలో యిలా వ్రాశారు. "గత అర్ధ శతాబ్ది కాలంగా నాకు డాక్టర్ చంద్రశేఖరంగారితో పరిచయం వుంది. రానురాను ఆయనపట్ల, ఆయనలోని నటుడిపట్ల నా ఆరాధ్యభావం పెరుగుతూ" వస్తోంది. నిరాశావాదులు నిండిన యీ తరంలో ఆయన ఒక ఆశాజీవి. భజంత్రీగాళ్ళ గుంపులో వ్వేచ్ఛా వూపిరి పీల్చాలనుకొంటాడు ఆయన. స్వార్థంతో నిండిన యీ శకంలో నిస్వార్థ సేవకుడుగా ఆయన కృషి వేనోళ్ళ కొనియాడదగినది.

చంద్రశేఖరం పైకి మేక. లోలోపల సింహం. తన కళ అవున్నాయతిన్ని గూర్చి అసామాన్యమైన నమ్మకము, గర్వం కూడా.

ఇందుకు ఒక నిదర్శనం చంద్రశేఖరానికి ఆంధ్ర ప్రభుత్వం నెలకు ఆయిదు వందల రూపాయలభత్యం జీవింతాంతం వరకు యిచ్చేటట్టు ఒక వుత్తరువును 1986 లో జారీ చేసింది. ధననష్టం లెఖ్ఖచేయక దానిని నిరాకరిస్తూ. ఆ వుత్తరువును పంపిన అధికారికి చంద్రశేఖరం

ప్రవాసిన జాబును జాగ్రత్తగా చదవండి. ఆ మాటల forceకు భంగం కలగకుండా తెలుగులోనికి తర్జుమా చేయడం అతి కష్టం.

కళాకారుల self-dignity కాపాడుకొనడానికి నిశ్చయంగా, ప్రవాసిన జాబు. "సింహం గడ్డి తినదు" అని నిరూపించాడు.

Letter—Dated 12th May, 1985

To
Sri. E. V. SUBBA RAO,
Director of Cultural Affairs,
Ravindra Bharathi,
HYDERABAD - 500 004.

Dear Sir,

I have received your kind letter No. 261/B1/85-6 dated 1-4-1985 regarding sanction of financial assistance of Rs 500/- a month to me and to thirteen others, and also the telegram asking me to send an identity certificate urgently. I thank you.

You have sent along with your letter a copy of G. O. No. RT 1553 G A D dated 27-3-85. The order seems to be ambiguous. According to the first para the financial assistance offered is for ominent persons who are in indigent circumstances, meaning those who are poor and needy (according to my dictionary). In the second paragraph it says that it is in recognition of their eminence. If this be so, it must be called 'reward' or 'award'. The G.O. is ambiguous, and the meaning is not clear. If the second one is correct, the receipient need not necessarilly be poor and in indigent circumstances.

In either case I cannot appreciate the stipulation that I will not be entitled for any award or financia1

assistance or honorarium by any academy or government becaue of the charity of Rs 500/- a month the Government of A. P. wants to give to me. It will not be a surprise if I am chosen for some international award sooner or later.

If the Government of A. P., however, wants to recognise my eminence in acting which is considered to be of a high order, my distinguished achievements in the creative art of make-up and various kinds of theatre activities during the last sixty years - and for over forty years without any other source of income, and continuing my work as a mission in life even in spite of being aware that it would not get me enough money, and if the Government wants to reward me, it should offer an amount in keeping with its dignity and mine. It may be a lumpsum of atleast one lakh of rupees, and not a petty amount of Rs 500/- a month.. Or it may be Rs 2,000/- a month as recommended by Mr. T. Babul Reddy, M. P. some two or three years back, in a letter to the then Minister for Cultural Affairs, Mr. Ramakrishnama Raju which was sent to him by Mr. Babul Reddy as per the suggestion of the minister.

In addition to this, the Government should decide to utilise my exceptional talents and knowledge. This will benefit the public too, specially the youth through drama entertainments and drama education, and also enable me to earn money. I have already written to you in my letter dated 2—4—1985, suggesting that you provide opportunities to the people by arranging my ONE-MAN THEATRE SHOWS in which I act different types of roles with quick-changes of make-up, the kind of which people in Andhra cannot get from anyone else

in India. May I be allowed to impress on you the fact that my talents in acting are considered to be of a high order which, coupled with my unique make-ups, can be experienced by the people when I am alive only. I am already 81 now, and anything may happen anyday. But I am glad I am in a fairly good state of health, and can carry on if provided with opportunities and facilities required by one of my age and status in art.

The contents in this letter may make one imagine that I think too much of myself, and that I am haughty and greedy. My thoughts are based on what many of my admirers and connoisseurs of art said of me in letters to me, in journals and newspapers, and in speeches on the platform.

I know it is not customary for the Government to receive letters of this kind from artists, specially actors. But THE LORD OF MY ART compels me to write like this throwing caution to the winds. Talents, which I call mine, are not really of this worldly Chandrasekharam. They are really HIS,, and are finding expression through this physical body, as though they are mine.

I have great respect personally for you and a very few others dealing with papers about me. Please consider this a kind of argument between a father and his son or like a much-loving wife and husband, and is without any kind of malice towards anyone or the Government The A. P. Government, for me, is like an ununderstanding wife with keys of the cash box with her.

The address to which you sent the letter is quite correct. You will find it at the top of this letter also.

Thanking you,

Yours faithfully,
V. CHANDRASEKHARAM.

P. S. Regarding IDENTITY CERTIFICATE, this is not necessary now. I wonder how a gazetted officer in Tamil Nadu Government can be expected to issue such a certificate to me.

ఈయన ప్రవర్తించిన విధం, వాడిన మాటలు, చాలా మందికి ఆశ్చర్యం ఆందోళన కలుగచేసినవి.

ఈయన జాబుకు, ముఖ్యమంత్రికి వ్రాసిన పత్రిక బహిరంగ లేఖకు, సమాధానాలు రాలేదు. ప్రభుత్వపు వుత్తరువులలో (G. O's) 'Eminenent men of letters and arts' అని పొగడ్తారు. కాని యిట్టి వారు వ్రాసిన జాబులను ఎంత నిర్లక్ష్యంగా తొక్కి వేస్తారు? తెలుగు దేశం వారి నిర్భాగ్యం కదూ. "పరిస్థితులు 'clean' చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టినాను" అన్నాడే మొదట తనను తాను 'clean' చేసుకోడే" అని విమర్శించిన వారున్నారు.

నెల్లూరు వి. ఆర్. హైస్కూల్ హెడ్‌మాష్టర్‌గా కొంతకాలం పని చేసిన భైరవరసు సుబ్బారావుగారి కుమారుడు త్రివిక్రమరావుగారు కవి, రచయిత, మద్రాసులో వుంటున్నారు. చంద్రశేఖరాన్ని అప్పుడప్పుడు కలుసుకొనే వారు. పైకి కనబడ్తున్న చంద్రశేఖరం వేరే అసలు చంద్రశేఖరం వేరే అని తెలుసుకొన్నారు. ఆ చంద్రశేఖరం గాంభీర్యాన్ని, ఆలోచనలను తెలియచేసే యీ గేయాన్ని 1977 అక్టోబర్‌లోనే రచించారు.

ప్రస్తుతపు పరిస్థితుల్లో ధైర్యంగా ప్రతి వూరిలోను యిలా గర్జన చేయగల కళాకారుడు ఒక్కడైనా వుండడం అవసరం. యిట్టివారే మార్పులు తేగలరు. ఒక నూతన యుగాన్ని సృష్టించగలరు.

నా కళ

ఏ ప్రభుత్వం ఆమెను గెలువలేదు.
ఏ రాజకీయ వేత్తా ఆమెను పీడించలేడు.
ఏ ముఠా ఆమెను జయించలేదు.
ఏ ధనికుడూ ఆమెను కొనలేడు.
ఏ పొలిమేరలూ ఆమె ఆత్మను బంధించలేవు.
ఏ దేశానికీ,
ఏ భాషకూ,
ఏ సమితికీ,
ఆమె చెందింది కాదు !
కాంగ్రెసా, తెలుగుదేశమా, కమ్యూనిస్టా? లేక జనతానా, బి. జీ. పియా?
ఏ ఒక్కటితోడిదీ కాదు
కానీ నిరంతరం ప్రజలలో అలా వుంది.
అయితే ఆమెలో మీరు కనుగొంటారు,
ఆ సహజ సిద్ధమైన రాజసం
ఆ పల్నాటి రైతుబిడ్డ ఘర్మకణం
ఆ వక్రవాద నియంతృత్వపు తీపరం!
ఒక్కొక్కవేళ నీలి యమునలా
ఉద్ధృతరక్త స్రవంతితో విజృంభిస్తాయి ఆమె కుహరాలు !
మహోన్నత సనాతనత్వ
గంభీర రుధిరంతో

సామూహికత్వ సమోష్ణ రక్తంతో
ఆత్మ వికసితత్వంలో ఊగుతోంది
ఉదాత్తమైన దోలల్లో!
బూర్జువా హస్తాల నుండి
పీడిత ప్రజల తరగతుల్లోకి
సాగిపోతున్నది—
సామ్రాజ్య వాదులహస్తాల నుండి
స్వేచ్ఛా శూన్యంలోకి!
కానీ,
ఆ సామ్రాజ్య, స్వేచ్ఛాశూన్య, నిరంకుశత్వ
తత్త్వాలన్నీ నాశమై మాయమయ్యే
రోజు వస్తుంది—తప్పక వస్తుంది.
కానీ ఆమె జీవిస్తూనే ఉంటుంది!
నిండు జీవితంతో సంతోషంతో ప్రతికి ఉంటుంది!
ఏ ప్రభుత్వం ఆమెను బంధించలేదు!
ఏ మంత్రీ ఆమెను కించ ఐుచలేడు!
ఏ తత్త్వం ఆమెను అధికరించలేదు!
అక్కడే ఆమె ఉంది తెలుసుకోండి,
నాతో ఉంది; మనతో ఉంది.
ఆమె ఎవరో కాదు;
నా రచనలూ,
నా నాటక కళా కౌశలత్వం,
నా వేషధారణా ప్రతిభలతో కూడిన
నా అసాధారణ కళా ప్రదర్శనం,
నా కళా దేవతే, ఆమె.

ఈ శతాబ్దపు నాటకరంగస్థల ప్రముఖుడు :

నెల్లూరు వారు ఎంతో అదృష్టవంతులు. దాదాపు యాభై ఏళ్ళుగా రంగస్థలంలో వివిధ కళా నైపుణ్యం కలిగి కళా రాయబారిగా యితర రాష్ట్రాలకు, కొన్ని విదేశాలకు వెళ్ళి తన ప్రతిభను ప్రదర్శించి, మెప్పు పొంది పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న ఏకైక కళాకారుడు నెల్లూరీయుడు. కొత్తకొత్త పద్ధతులలో కొత్తకొత్త కార్యక్రమాలకు పునాది జరిగినది నెల్లూరులోనే.

నూరేళ్ళ తెలుగు నాటకరంగంలో అరవై ఏళ్ళకు పైగా పాల్గొని తనకు తానే ఒక ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించుకొన్న మహానుభావుని జన్మస్థలం నెల్లూరు.

నటన నవ్వు - వీటిద్వారా ఆత్మసాక్షాత్కారం పొందవచ్చునని ప్రపంచానికి చాటిన కారణజన్ముడు నెల్లూరీయుడే.

నెల్లూరు ఆంధ్రరాష్ట్రంలోనిది. యావద్భారత నవ్యనాటకరంగ చరిత్రలో తెలుగు నాటకరంగానికి ఒక విశిష్టమైన స్థానం లభింపచేసినది. "మా ఆంధ్రుడే", "మా నెల్లూరీయుడే", "మావాడు చంద్రశేఖరం" అని, గర్వంతో చెప్పుకోవడమేకాక దండోరా మోగించడానికి ఆంధ్రులకు అవకాశం లభించింది.

ఈ శతాబ్దపు భారత రంగస్థల ప్రముఖుడు THE THEATRE-MAN OF THIS CENTURY - యీ మన చంద్రశేఖరం.

ప్రశంసలు, అభినందనలు, సన్మానాలు

కళాభిమానులు చాలా మంది - పురుషులు, స్త్రీలు వీరిని గూర్చి ప్రత్యేక వ్యాసాలు యింగ్లీషులోను, తెలుగులోను వ్రాశారు. వీటిలో చాలా వ్యాసాలు దిన వార పత్రికలలో ప్రచురించబడినవి.

తెలుగుదేశంలో చాలా వూళ్ళలోను, ఢిల్లీ, వారణాసి, తిరుచిరుపల్లి నగరాల్లో కొన్ని సమాజాలవారు అభినందన సభలు ఏర్పాటు చేశారు. చాలా చోట్ల ప్రశంస పత్రాలు సమర్పించారు. కొన్ని చోట్ల నిధులూ బహూకరించారు. కవులు కొంతమంది పద్యాలు పాటలు రచించి చదివారు. యివన్నీ, డాక్టర్ చంద్రశేఖరం - ప్రశంసలు, అభినందనలు పేరుతో పుస్తకంగా వెలువడింది.

మద్రాసులోని మురళీరవీ ఆర్ట్ సెంటర్ వారి ఆధ్వర్యాన 1981 జూలై నెలలో సుప్రసిద్ధ గాయకులు డాక్టర్ బాలమురళీకృష్ణగారి జన్మదిన వుత్సవాలు మూడు రోజులు జరిపినారు. ఆ శుభసందర్భాన చంద్రశేఖరానికి "నటసుధార్ణవ" అను బిరుదుప్రదానం చేశారు. డాక్టర్ బాలమురళీకృష్ణగారు బిరుదు పత్రం అందచేశారు.

నిజంగా, ఒక మహార్ణవములో నిగూఢమైన నిక్షేపాలు వున్నట్లే యీ చంద్రశేఖరం లోను ఎన్నో రసాలు నిమిడివున్నాయి.

హాస్యం, వినోదం, నవ్వు వీటిద్వారా సంఘానికి చంద్రశేఖరంగారు చేసిన సేవలకు గుర్తింపుగా కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతిస్వామివారు 4-4-85 న మద్రాసులో సన్మానించి 501 రూపాయలు బహూకరించారు. దీన్ని కొంతమంది ఒక వింతగా ఆ రోజు భావించారు.

హైదరాబాద్ నగరంలోని పురప్రముఖులు కొంతమంది ఒక కమిటీగా ఏర్పడి 19-6-1984 న చంద్రశేఖరాన్ని ఘనంగా సన్మానించారు. బొంబాయిలో ప్రస్తుతం నివసిస్తున్న ప్రఖ్యాత కవి, గాయకుడు, నటుడు, నాటకరచయిత, వేదాంతి అయిన డాక్టర్ హరీంద్రనాథ్ చట్టోపాధ్యాయ నాటి సభకు ముఖ్య అతిథిగా ప్రత్యేకంగా బొంబాయినుంచి విమానంలో వచ్చారు. తన యనభయి ఆరపవేట యీ మహా

మనీషి. ‌ అప్పటికి యనభవయవయస్సులోనున్న యీ కారణ జన్మడిని పూలకిరీటంతో అలంకరించిన దృశ్యం అపూర్వమైనది.

పక్క-పక్కన వున్న యీ యిద్దరు మహానుభావుల పోటోలను హైదరాబాద్‌లోని యింగ్లీషు తెలుగు పత్రికలలో చూచినవారికి కనుల పండుగగా వుండినది. భారత నాటకరంగ చరిత్రలో అది ఒక పుణ్య దినం. ఆ పండుగ దినాన హరీంద్రనాథ్ యిచ్చిన వుపన్యాసం ప్రేక్షకులను ఎంతో ఆకర్షించి తన్మయుల చేసింది. కరతాళ ధ్వనులు మారు మోగినవి. కళాకారులను గూర్చి చంద్రశేఖరాన్ని గూర్చి వారు చెప్పిన అసాధారణమైనట్టి ఆలోచనలు రేకెత్తించే వాక్యాలు చదవండి.

'I am proud of myself coming here invited which is a great thing at this age. I have come to honour one of the finest creations of the Creator. I have come to the conclusion long ago that the Creator cannot bear on his shoulders all the responsibilities. that he has involved for himself after making creation. So he has made the artist. He has made them come down as his representatives. But unfortunately there are very few who can well represent him.

Chandrasekharam has gone through hell, but he has reached Heaven. Don't imagine that an artist goes through colourful mileu. It is from the pain of the artist that beauty is born. Without agony nothing can happen by way of creation. Shakespeare said "All the world is a stage and men and women are merely playears". But whereas this great artist is concerned I think,for him, all the stage is his world And it is true, and he cannot look into any corner of the world without the eye of the Creator.

He eannot help mixing with the people. So he is a people's man. He has worked for the people inside the jails. Perhaps this is only because of the spiritual quality in an artist like him. It is not a joke to be an artist. To be an artist you have to be a servant of the people and of the whole world. Only by serving, serving and serving, one becomes a master, and only a master can be a true player. Master only can serve Through that service he becomes greater and a greater master. To be associated with Chandraekharam is a great thing.

I shall not forget this particular evening when my soul has gone right into his soul. There are few great artists like him in our country.

శ్రీ కృష్ణతులాభారంలో త్రాసులో వుంచబడిన సత్యభామ ఆభరణాలు ఎంత నిరుపయోగమైనవో ప్రజలు చేసిన సన్మానాల ముందు యిట్టి వాక్యాల ముందు, పద్మభూషణాలు, అకేడమీ నేషనల్ అవార్డులు అంత విలువ లేనివి అని చెప్పవచ్చును.

ప్రజల హృదయాల నుంచి వెల్లువలుగా ప్రవహించే ప్రశంసల ముందు ప్రభుత్వాల మామూలు సంవత్సర గౌరవచిహ్నాలు ఎంత మాత్రం?

అభినందనపత్రాలు సమర్పించినవారు.

21_3-1948 విశాఖపట్నం : లలిత కళా సమితి

16_5-1951 తెనాలిలో : ఆంధ్ర నాటక కళా పరిషత్తు

19_12-1953 హన్మకొండ : (వరంగల్) లలిత కళామండలి ప్రభుత్వోన్నత పాఠశాల

19-4-1954 విజయనగరం : రాఘవ స్మారక దినోత్సవ సంఘం

21-5-1961	గుడూరు : సంస్కృతీ సమ్మేళనము
10-4-1966	రాజమండ్రి : వైజర్స్ ఆర్ట్స్ ఎకాడమీ
1968	ఢిల్లీ : ఆంధ్ర అసోసియేషన్
13-3-1968	విశాఖపట్నం : విశాఖపట్టణ కళాభిమానులు
28-10-1972	హైదరాబాద్ : నటరాజ సాంస్కృతిక కళాసమితి
7-8-1977	సూళూరుపేట : యంగ్‌మెన్ రిక్రియేషన్ క్లబ్
1980	విశాఖపట్నం : బళ్ళారి రాఘవ శత జయంతి ఉత్సవ కమిటీ
21-3-1980	మద్రాసు : శ్రీ యార్లగడ్డ రాజ్యలక్ష్మి వెంకన్న చౌదరి కళా పీఠం - 1001 రూపాయలు నిధి బహూకరణ
5-4-1981	హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
6-7-1981	హైదరాబాద్ : మురళీరవళీ ఆర్ట్స్ సెంటర్, మద్రాసు "నటసుధార్ణవ" బిరుదుప్రదానము
8-7-1981	హైదరాబాద్ : పోతుకూచి బృందం
21-1-1983	హైదరాబాద్ : శ్రీ కళానికేతన్, హైదరాబాద్ జూలూరు వీరేశలింగం అవార్డు - 1118 రూ॥లు నిధి బహూకరణ కూడా.
21-2-1983	వారణాసి : కాశీ హిందూ విశ్వవిద్యాలయ ఆంధ్ర సమితి
25-2-1983	హైదరాబాద్ : కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, హైదరాబాద్
31-3-1984	మద్రాసు : మద్రాసు సంగీత నాటక నృత్య సాహిత్య ఐక్య అకాడమీ
2-4-1984	హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ కళా వేదిక

7-4-1984	తిరుచిరుపల్లి : కైలాసపురం క్లబ్ B. H. E. L. Township
19-6-1984	హైదరాబాద్ : నగర అభిమానుల కమిటీ యిరవై వేల రూపాయల నిధి బహూకరణ కూడా
8-4-1985	మద్రాసు : కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ జయేంద్ర సరస్వతీస్వామి వారిచే 501 రూపాయల నిధి బహూకరణ

27-11-1974 తమిళనాడు సంగీత నాటక అకాడమీ వారు వీరి మానోయాక్టింగ్ ప్రదర్శన ఏర్పాటుచేసి, సన్మానించి, రోజు బహూకరించారు. కార్యక్రమానంతటిని టేప్‌చేసి వుంచుకొన్నారు, ముందు తరం వారి కోసరం.

ఆగష్టు 1975 కర్ణాటక ప్రభుత్వం వారు తమ యిన్‌ఫర్మేషన్ డిపార్ట్‌మెంటు తరపున ఒక ప్రదర్శనము ఏర్పాటు చేశారు. అప్పటి డైరెక్టర్ బి. జి. కుల్కర్ణి యీయనను తమ రాష్ట్రంలోని ప్రతి జిల్లా ముఖ్య పట్నాలలో తన విద్యను ప్రదర్శించవలసినదిగా కోరారు. కాని కొన్ని గృహ పరిస్థితులవల్ల యిది జరగలేకపోయినది.

10-9-1981 తమిళనాడు ప్రభుత్వం వారి G. O. No. 579 తేది 5-5 81 ప్రకారం యువసంక్షేమ డిపార్ట్‌మెంటు ఆధ్వర్యాన్న ప్రభుత్వ మ్యూజియం థియేటర్లో వీరి మానోయాక్టింగ్ ప్రదర్శన జరిగినది. వెయ్యి రూపాయల నిధి, తంజావూరు ప్లేట్ బహూకరించారు. 9-9-81 నుంచి వారంరోజులు మ్యూజియం ఎక్సిబిషన్ హాలులో వీరి మేకప్ ఫోటోలు, మేకప్ సామగ్రి, వీరి యితర కార్యక్రమాలకు సంబంధించిన పత్రికలలోని రిపోర్టులు, ఫోటోలు, పుస్తకాలు ప్రదర్శించారు.

ఈ ప్రభుత్వం వారు యిట్టి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం యిదే మొదటిసారి ఆనాడు థియేటర్ ముందుభాగం రంగురంగుల ఎలెక్ట్రిక్ దీపాలతో అలంకరించడం ఒక విశేషం.

ఆంధ్రుడైన చంద్రశేఖరానికి యీ ప్రత్యేక గౌరవం లభించడం ఆంధ్రులకు గర్వకారణము.

ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన కార్యక్రమాల సంవర్ధన తీయబడిన ఫోటోలు, రికార్డుచేయబడిన ఆడియో టేపులు చంద్రశేఖరం భద్ర పరచివుంచుకొన్నారు.

* * *

ప్రముఖ నెల్లూరు వారపత్రిక జనీక్రైతు 5-8-1949 సంచికలో అప్పుడు నెల్లూరులోనే కాపురముంటున్న ఆచార్య ఆత్రేయ వ్రాసిన యీ విమర్శా ప్రశంస చదవండి.

డాక్టర్ చంద్రశేఖరం నటుడేకాడు; ఒక సంస్థ

ఆంధ్రనాటక రంగంలో చంద్రశేఖరంగారు ఎన్ని సంవత్సరాలుగా కృషి చేస్తూన్నది తెలియనివారు చాలా అరుదుగా వుంటారని భావిస్తా. కానీ ఆయనింతవరకేం సాధించారన్న ప్రశ్న అందరు వేస్తున్నారు. వేసుకొంటూన్నారు. ఆ ప్రశ్నకు నరైన సమాధానం తోచనందువల్లనే ప్రజలు వారి నాదరించటంలో కొంచెం మందగిస్తున్నారేమో. మొన్న 23 తేదిన నెల్లూరు టౌన్‌హాల్లో వారి నాటికాప్రదర్శనలు చూచాం. నెల్లూరు పౌరులకు ఆ ప్రదర్శనాలు సుపరిచితాలే. అవి కేవలం మచ్చుతునకలు-చంద్ర శేఖరం కళాజీవం ఇంకా వాడిపోకుండా వుందని తెలియచేయటానికి మాత్రమే ఉపయోగించినవి.ఆ ప్రదర్శనాలలో చివరిది"రవ్వలు" కొందరిని కలవరపరచివుంటుంది. తప్పదు. కళాకారుడు తన నిరాశాభావాంధకారంలో మునిగి వున్మత్తుడై వుద్రేకంతో చేసే ప్రేలాపన అది. చూస్తూ, ఆనందిస్తూ

పోషించలేక ఆదరించకపోతూన్న తన ప్రజలను చూచి ప్రతికళాజీవి ఒకప్పుడు కాకున్నా ఒకప్పుడైనా వున్మత్తుడౌతాడు, వుగ్రుడవుతాడు, అప్పుడు తన ఆవేదనను ఆవేగంతో వెలువరిస్తాడు, అది సత్యమైనా అప్రియంగా కొందరికుంటుంది, కానీ ఉన్మత్తుడైన ఒక కళాజీవి చంద్ర శేఖరాన్ని, నెమ్మదిగానున్న ఒక చంద్రశేఖరం ప్రదర్శించాడన్న సూక్ష్మ విషయాన్ని గ్రహించగల ప్రేక్షకుల కందులోని యథార్థం అవగతమవు తుంది.

చంద్రశేఖరంలో ఆలాంటి మన: ప్రవృత్తి ఏర్పడటానికి కారణం వారి కళా ప్రతిభను మనం గుర్తించీ వుపయోగించుకో లేకపోవడమే. చంద్రశేఖరం ఒక నటుడుగాడు : ఒక సంస్థ. అచృష్ట్యా వారి నాదరించడం అవసరం.

మొన్నటి ప్రదర్శనాల్లో పేర్కొనగ్గవి శ్రీ హరనాథ్‌గారి వాద్య సమ్మేళనం, వారి కుమారులు చి॥ నర్సు, అనంద్‌ల నృత్యాలు. ఈ పసి బిడ్డలలో అప్పుడే ఎంత కళాప్రతిభ! సానబెడితే రత్నాలవుతారు. "నాటక హింస"కు నావరకు నేను నవ్వలేదు; కన్నీరు పెట్టాను - కిరాయినాటకాల వారి చేతుల్లో నాటకంపడుతూన్న పతనాన్ని చూచి!

చంద్రశేఖరంగారింకా కొత్త ప్రదర్శనలు, ప్రజోపయోగకర మైనవి, సామాన్య ప్రజాజీవిత ప్రతిబింబాలైనవి తీసుకొని పురోగమిస్తా రని, వారికి నిజంగా ప్రజాదరణ తప్పక లభిస్తుందని ఆశిస్తా.

— ఆచార్య ఆత్రేయ

* * *

నిర్లక్ష్యం :

1980 సంవత్సరం డిసెంబరు నెల 13, 14 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారు ఆంధ్ర నాటకరంగ శతజయంతి

సందర్భంలో చదువబడిన ప్రసంగవ్యాసాల సంకలనం "నూరేళ్ళ తెలుగు నాటకరంగం" పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. ఇందులో చంద్రశేఖరం ప్రసక్తి లేకపోవటం క్షమించరాని నేరం. దీని సంపాదకుడు, శ్రీ మొదలి నాగభూషణశర్మగారు. అప్పుడు అకాడమీ అధ్యక్షుడు కే. వి. గోపాలస్వామిగారు. ఆంధ్ర యూనివర్శిటీ రిజిస్ట్రార్‌గా వుండినప్పుడు ఎంతో నాటక కృషి చేసినవారు.

1948 లో యూనివర్శిటీలో జరిగిన నాటకోత్సవాల్లో చంద్రశేఖరం తన పార్టీతో వేసిన ఏకాంకికల ప్రదర్శనలను, అంతకుముందు 1940 లో మద్రాసులో ఆంధ్ర నాటకకళా పరిషత్తు సందర్భాన జరిగిన సభలలో అతని పార్టీవారు ప్రదర్శించిన మూడు ఏకాంకికలను చూచి యితర ప్రేక్షకులతో ఆనందించి అభినందించటమే కాకుండా స్వయంగా చంద్ర శేఖరాన్ని కలుసుకొని తనమెప్పును తెలియచేయడం - తను కావలి కాలేజి ప్రిన్సిపాల్‌గా వుండినప్పుడు చంద్రశేఖరంచేత లెక్చర్ డెమాన్‌స్ట్రేషన్ ఏర్పాటుచేసి పొగడ్తలతో ఆకాశానికి ఎత్తినవారు యీ గోపాలస్వామిగారు.

చంద్రశేఖరం ఉద్యమాన్ని వీరూ యితర రచయితలు, ఎందుకు యిట్టి నిర్లక్ష్యం చూపినారో ఎవరికి తెలుసు?

అకాడమీవారే కాదు - యితరులు కొంతమంది వ్రాసిన పుస్తకా లలో యీయన కృషినిగూర్చి తెలుపకపోవడం నాటకరంగం దురదృష్టం. యివన్నీ చంద్రశేఖరానికి ఏ విధమైన బాధగాని, నిరుత్సాహంగాని కలిగించలేదు.

చంద్రశేఖరం చరిత్ర వ్రాసేవాడు కాదు. చరిత్ర సృష్టించిన మహానుభావుడు.

ముగుసనిక :

కొంతమంది ప్రత్యేక ప్రతిభావంతులనుగూర్చి ప్రఖ్యాత రచయిత వాకాటి పాండురంగరావుగారు చక్కని పుస్తకం ఒకటివ్రాశారు. అందులో చంద్రలేఖరాన్ని వారుమాత్రం శ్లాఘించారు.

*　　*　　*

సుప్రసిద్ధ జర్నలిస్టు పి. బి. కె. ప్రసాద్‌గారు "ఆంధ్రప్రభ" దిన పత్రిక ఎడిటర్‌గా వుండినప్పుడు 17-7-81 తేది గల పత్రికలో వారిచే వ్రాయబడిన ప్రశంసాపూర్వకమైనట్టిన్ని, ఆలోచనలు రేకెత్తించేట్టిన్ని యీ వ్యాసం చదవండి.

అతిథులతో కొంచెం సేపు

సర్వకళా శోభితంకాని రంగం ఏదీ ఉండదేమో అనిపిస్తుంది. రంగు రంగుల మానవ జీవితానికి అర్థం కల్పించేవాడూ, విభిన్న కళల ద్వారా, భాష్యాలద్వారా పరామర్థం చూపించేవాడూ ఈ మానవుడే. మంచి-చెడుల పూర్ణకుంభమైన మానవుని చేష్టలను ఒకప్పుడు కఠినంగా, మరొకప్పుడు వ్యంగ్యంగా, ఇంకొకప్పుడు దువ్వినట్టు ఆలవోకగా, కళాత్మకంగా చిత్రించేవాడు కవి అయినా,కళాకారుడైనా,నటుడైనా, ఆనందించవలపించే, అభినందించవలసించే.

ఒక్కొక్కప్పుడు అనిపిస్తూంటుంది — కర్నాటక సంగీత మూర్తిత్రయం పుట్టి ఉండకపోతే సరిగమలకే పుట్టగతులుండేవా అని. ఒక బిత్తోవెన్, ఒక మోజార్ట్, ఒక పుడ్వొకిన్, ఒక స్టానిస్లావస్కీ, ఒక వాగ్నర్, ఒక బాలమురళీ లేకపోతే సంగీత, చలనచిత్ర, నాటకాది రంగాలు వెలవెలపోవా అవి. అలాగే ఆహార్య కళ (మేకప్ ఆర్ట్‌లో అందెవేసిన చెయ్యి గ్రాండ్ అండెర్సన్ లేకపోతే నటుల మొగాలు వెలాతెలా పోవా అనే అని

పిస్తుంది. నెల్లూరు డాక్టర్ చంద్రశేఖరాన్ని తలచుకున్నా అంతే అనిపిస్తుంది.

ఈ ప్రపంచమంతా ఏదో తనకు "అప్పుపడి" ఉన్నట్టుగా అడుగడుగునా ముఖం జారవేసుకుని కూర్చున్న వాళ్ళ సంగతి చెప్పలేము గాని సమస్యలను చమత్కారంతో, చతురిమతో, వ్యంగ్యంగా, ఎవరి కథ వారికి తెలిసి వచ్చేట్టుగా, సామాజిక స్పృహతో కళారూపాలలో ప్రదర్శించి చూసి. "నాలిముచ్చిల్ని" సహితం రసజగత్తులోకి తీసుకురాగలమన్న విశ్వాసం ఉన్నవాడు చంద్రశేఖరం. అతని వయస్సు 77 ఏళ్ళయినా మనస్సు పాతికేళ్ళ ప్రాయంలో ఉంది. తెలుగు నాటకరంగానికి వందేళ్ళ చరిత్ర అయితే చంద్రశేఖరం యేకపాత్రాభినయ జీవితానికీ, అతని ఆహార్య కళకూ ఇది అరవయ్యవ వసంతం. ఏనాడో మద్రాసులో స్థిరపడిన గొప్ప తెలుగువాడు ప్రభుత్వం అందదండలు లేకపోయినా తన తనాన్ని అఖండంగా అఖిల భారతంగా నిఖిల జగత్తులో నిరూపించుకున్నవాడు. గనుక హైదరాబాద్‌లోని కళాభవన్‌లో తన కళాఖండాల ప్రదర్శన తానే యేర్పాటు చేసుకున్నాడు. ప్రాసిన నాల్గు పుస్తకాలనూ అయినకాడికి అమ్మి అయినా సొమ్ము చేసుకుందామని కూడా వచ్చాడు.

"నేను దొంగతనం చేస్తే డబ్బులు సంపాదించగలను, మోసం చేసినా సంపాదించగలను. వెండితెరకు ఎక్కి-కూడా సొమ్ములు చేసుకోగలను. నా ఏకపాత్రాభినయాన్ని వ్యాపారకళగా మార్చినా డబ్బులు చేసుకోగలను. ఎవరిఅదృష్టం ఎవరు చెప్పగలరు? ఒకరోజున అకస్మాత్తుగా నేనొక మంత్రిని అయిపోయి, లోకులు కాకులై కూస్తున్నట్లు నేనూ అవినీతికి లోనైపోతే లక్షలే ఆర్జించగలను, ఒక బడా పరిశ్రమనే నెలగొల్పను" అంటున్న చంద్రశేఖరానికి పెద్ద అఘాతం యేదో జీవితంలో తగిలిఉండాలి.

"ఉండాలి" యేమిటి? తగిలింది. అది ఆంధ్రోద్యమ సమయం. నెల్లూరు పట్టణంలో భాగమైన పేదాయపాలెంలో ఆనాటి కలెక్టర్ పి. ఎల్. సంజీవరెడ్డిగారు డాక్టర్ చంద్రశేఖరానికి కొంత భూమి ఇచ్చారట. (ఆ తర్వాత ఆ కలెక్టర్ మారిపోయాడు లెండి). తీరా రూ. 400 లు ఎందుకో కట్టమన్నారట. చంద్రశేఖరం కట్టారు కూడా. అయితే కడచిన పదేళ్ళుగా ఆ భూమికి పట్టానూ రాలేదు, చంద్రశేఖరానికి భూమీ దక్కలేదు. నాటి నుంచి నేటివరకూ కలెక్టరుకు, మంత్రికి, ప్రభుత్వ సలహాదారుకు, చివరికి ముఖ్యమంత్రికి కూడా చంద్రశేఖరం ఉత్తరాలు అదేపనిగా వ్రాసి వ్రాసి విసుగేసి కూర్చున్నారు. ప్రజాస్వామ్యంలో చకచకా పనులు కావడమంటే ఇదేమరి! కడుపు నిండిన ఆర్టిస్టుకూ, కడుపు మండిన ఆర్టిస్టుకి కూడా తేడా అక్కడే ఉంటుంది. అందుకే చంద్రశేఖరం కోపానికి సుదర్శన చక్రమంత తాపం పుట్టుకొచ్చింది.

అయినా అతను చలించలేదు. సుప్రసిద్ధ మేకప్ ఆర్టిస్టుగా, మోనో యాక్టర్‌గా విశ్వరూప సందర్శనం చేసి పేరూప్రతిష్ఠా తనకేగాక పుట్టి నింటికీ మెట్టినింటికీ తెచ్చిన చంద్రశేఖరం యేకాంతంగా జీవితాన్ని డానికి వన్నెతెచ్చే నాటక కళనూ కాపాడుకుంటూనే కాపాడుకుంటున్నాడు. అయినా ఈ కళాపోషకుడు 'కొన్ని పనిముట్లు కావాలని, మేకప్ సరంజామా కోసం మూడువేలు ఖర్చు చేశాను, అధమం మరి రెండు మూడు వేలయినా ఖర్చవుతుంది, కలకత్తా నుంచి విగ్స్ తెప్పించుకోవా'లని 1964 లో రాష్ట్రప్రభుత్వానికి పెట్టుకున్న మొర అరణ్య రోదనమే అయింది. చంద్ర శేఖరం రిమైండర్లకు జబాబు కూడా లేదు! "నేనేమీ నిరసన ప్రదర్శనలు చేయబోయడం లేదు, సత్యాగ్రహం చేయబోయడం లేదు, విగ్స్‌కు డబ్బు కావాలని పెట్టుకున్న సదరు దరఖాస్తు ఇందుమూలంగా ఉపసంహరించు కుంటున్నానని చంద్రశేఖరం ఉత్తరం గూటించగానే విద్యాఖ గూడ విరిగినంత పనయి, ఆ తర్వాత ముభావంగా కూర్చున్న చంద్రశేఖరం

మువ్వనాన్ని భంగనరుస్తూ "ఈ దరఖాస్తు కాస్త పూర్తిచేసి పంప వలసిందిగా" మూడుసార్లు మనవి చేసుకున్నదట !

చంద్రశేఖరం ఒక విధంగా ప్రాక్పశ్చిమాలకు తాను ఎంపిక చేసుకున్న ఇతి వృత్తాల ద్వారా కళావారధిగా పనిచేశారని చెప్పాలి. రసగంగాధరుడు చంద్రశేఖరం. గళాన్ని సంగతికి తగినట్టుగా సందర్భానికి అతికేట్టుగా పాత్రోచితంగా ఆన్వయపరచి, సమన్వయ పరచడంలో గురువు రామస్వామి అయ్యర్‌కు తగిన శిష్యుడు చంద్రశేఖరం. ఎంతటి కళా శేముషి. వైదుష్యం లేకపోతే ఆకారాల్లోనే గాక ఇతరుల ఆలోచనల్లోకి కూడా వొరబడి సర్ సి.పి.గారు, శ్రీనివాసశాస్త్రిగారు, సత్య మూర్తిగారు వంటి హేమాహేమీలను సహితం మంత్రముగ్ధుల్ని చేయగలడు?

మనిషిలో నిరాడంబరమే మనసులో కల్మషాన్ని కడిగి వేసింది. చంద్రశేఖర్ మోనో-యాక్షన్ వడ్డించిన పిస్తరిలా యే కొలది మంది ఉన్నతుల కళాభిరుచి కోసమో ఉద్దేశించిందికాదు. పదిమందికీ కళనూ, విజ్ఞానాన్ని పంచడం అతని వంతు. అందుకే యుద్ధకాలంలోనూ ఆ తరవాత, అతను "పింపుల్ ట్రావెలింగ్ థియేటర్"ను స్థాపించాడు. వ్యవసాయ కార్మికులకూ కర్మాగారాలలో, కళాక్షేత్రాలలోని కార్మికులకూ. గని పని వారికీ, ఆసుపత్రులలోని రోగులకూ. ఖైదీలకూ బస్సు వర్కర్లకూ, ప్రెస్ వర్కర్లకూ — ఈయన ఎన్నెన్నో వినోదాత్మక విజ్ఞానదాయకమైన ప్రదర్శనలు ఇచ్చాడు. ఈ ప్రదర్శనలకోసం అతడు కోరేది "రవీంద్ర భారతి" వంటి ఖరీదైన వేదికలను కాదు, పట్టెమంచం అయినా బావడి అయినా బెంచీలుఅయినా వట్టి వరండా అయినా చివరికి నడికొడ్డే అయినా- అతను పట్టింది బంగారంగా వాలువందులూ తీసిన కళా ఖండంగా రూపు దిద్ది తీరవలసిందే.

1947 లో విజయనగరంలో "మూడు లాంతర్లు కూడలి" లో నడి వీధిలో ప్రదర్శనం యిచ్చి అయిదువేల మంది జనాన్ని ఉర్రూత లూగించాడు.

1929 లో తొలి యేకపాత్రాభినయం చేసింది మొదలూ ఇంత వరకూ నాలుగు వేలకు పైచిలుకేగాని, అంతకు తక్కువ ప్రదర్శనివ్వని చంద్రశేఖరం ఒక పంజాబ్ మినహా అన్ని రాష్ట్రాలూ సందర్శించి, ప్రదర్శనలిచ్చారు. 1953 లో చైనావెళ్ళిన భారత కళాకారుల బృందంలో యేకైక మోనోయాక్టర్‌గా, వినోదపాత్రగా వెళ్ళిన వ్యక్తి ఈయన ఒక్కరే.

యిట్టి ప్రతిభా సంపన్నుడయిన చంద్రశేఖరాన్ని చూస్తుంటే ఒకనాడు యూరప్‌లో వికాసియుగానికీ, రచనలో, కళారంగంలో చమత్కారానికి నాంది వాచకం పలికిన డిడెలో, వోల్టేర్‌లు గుర్తుకు వస్తారు. ఆర్టు థియేటర్ మూవ్‌మెంట్ ప్రారంభించిన రిచర్డ్ వాగ్నర్ తలపునకు వస్తారు. సాంఘిక సంస్కరణలకు రచనా వ్యాసంగాన్ని కళగా మార్చుకున్న ఎమిలీ జోలా జ్ఞప్తికి వస్తాడు. అమెరికా కళారంగంలో తన ముద్రవేసుకోడానికి వెదుకులాడుతుంటే తోడూ నీడా కావల్సిన క్రీక్, ఆసియాలు మనస్సురణకు వస్తారు. చంద్రశేఖరం తల పెట్టిన సింపుల్ ట్రావెలింగ్ థియేటర్‌కూ ఒకనాడు న్యూయార్క్‌లో వెలసిన ఉత్తేజపూరితమైన గ్రూప్ థియేటర్‌కూ వ్యత్యాసాల కంటే పోలికలే ఎక్కువ. ఒక తరం తరం అమెరికన్ నటులను లీ స్ట్రాక్‌జర్ తర్వీదు చేసినట్టే. చంద్రశేఖరం చేతుల కమ్మచ్చు లాగిన కళాకారులెందరో మరెందరో....

— ఎ. బి. కె.

ఈ వార్తలు కూడ చదవండి

చైనా యాత్ర

1953 లో చైనా దేశానికి వెళ్ళిన కళాకారుల బృందంలో ఒక్క సభ్యుడుగా చంద్రశేఖరం వెళ్ళిన విషయం, ఆ దేశంలో అతని ప్రత్యేక అనుభవాలను గూర్చి ముందు పేజీలలో చదివినారు.

ఇప్పుడు ఆ బృందం వారి కార్యక్రమాలను అనుభవాలను గూర్చి ఢిల్లీలోని ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హిందుస్తాన్ టైమ్స్‌లో (22-11-53) ప్రచురించబడిన యీ వ్యాసంచదవండి.

* * *

INDIAN ARTISTS IN CHINA

By V. CHANDRASEKHARAM

(Member of the Indian Artists' Detegation to China)

During our five week's stay in China, we visited six cities, and gave thirteen performances. Our programmes consisted of (1) vocal music—Hindustani and Carnatic, (2) instrumental—veena, violin, sitar, jalatarang, and tabla, (3) folk songs and national songs,

dances in Kathak, Bharata Natyam and Kathakali styles and (4) humorous recitations in English.

The programme began every day with the singing, of *Vande Mataram* in chorus. It would be too much to expect the Chinese to appreciate our classical music; yet, being great lovers of art and music, the Chinese were willing listeners and they appreciated the recitals, applauded generously, and tried to know the intricacies therein They enjoyed the dances much more and the dance artists drew continued applauses and encores. The rhythmic movements, the graceful gestures, the intricate steps won their admiration, and the musical beats from the bells on the ankles aroused their curiosity. In the Kathakali dance they found a similarity in their classical Peking Opera, and appreciated the make-up and the dance play. Not only did they enjoy folk songs and Tagore's songs but liked their contents. Another popular item was a Hindi song — *Indi-Chini-Bhai Bhai*—specially written for the tour by Mr. Harindranath Chattopadhyaya. They also reacted enthusiastically to the writer's hnmorous recitation too, and laughed heartily and boisterously. Two instruments which aroused great interest were the *jalatarang* and the *tabla*. They found in one of the drums of the *tabla*, a striking likeness to one of their ancient instrumentss the Gei Ku, and watched with considerable interes, the supple and rapid beatings with both hands.

Stage Setting

Our performances commenced every day at 8 p.m. They were held in regular theatres, and admission wat by invitations to difierent groups. The stage setting was very simple and elegant. There were

cut-out designs of two temple towers on one side and a cottage and a plantain tree on the other at the back of the stage. Behind these was a plain cloth curtain like a cyclorama and by manipulating the lights just in front of it (but yet hidden from the view of the audience) special effects as blue sky with clouds, moonliht, etc., were produced. This was a typical Indian background and had a very pleasing effect. There were always 15 to 20 stage-workers to look to the lighting, mike and other stage arrangements.

The way the Chinese audiences encouraged us and showed their love and regard to artists was a thing which I had not experienced anywhere in India during my 25 years' experience on the stage. As soon as the curtain opens, they would greet each artist by clapping their hands, and when the artist bowed to acknowledge the clapping, there was even greater enthusiasm. After the dropping of the curtain, they would applaud again for 2 to 3 minutes. When specially pleased with a particular item, the whole audience would clap in a particular way, reminding us of our *talam*. That meant an invitation to the artist to appear once again. There were occasions when they would not allow the next item to begin until the particular artist had appeared before them twice, and also did the same once again.

Immediately after the show, the audience would stand up and applaud, the curtain would open and the artists appear standing in a row. Local young artists, mostly ladies, would get on the stage with bright cheerful faces, present each of us with a beautiful bouquet of different flowers, shake hands, and clap. This had a fine tonic effect, and we felt we were in the land of Gandharvas.

Care and Attention

The theatres were very spacious with separate rooms for make-up for ladies and gentlemen, for tuning instruments and for resting. There were rows of mirrors on tables with lights on either side in the make-up rooms, with wash ·basins and more often with hot and cold water. There were electric fans in each room and at Nanking where the weather was very hot—boxes and big buckets with ice were kept to cool the temperature in each room. There were luxurious sofas in the wait ing rooms where an artist could stay till he or she got the advance call, or after finishing one's work. Fruits and cakes and cigarettes were kept in plenty in each room, and there were boy and girl attendants to get us coffee or tea or cool drinks whenever we wanted.

Our Chinese interpreters were always with us, and it is not possible here to say with what great love, respect and care we were treated by our hosts under the able direction of Mr Hu-Chung-Pu. All of them were youngsters who received college education but they willingly and joyfully did all kinds of odd jobs as if they were mere attendants.

A doctor and a nurse were always with us with a chest of medicines—not only in our hotels and in the train but also at the theatre. They would go from room to room, making kind inquiries and render aid immediately whenever necessary. At Peking and Shanghai, we had intimate group discussions on dance, drama, music and literature, where we learnt from each other about respective arts and conditions in the two countries, and experiences. In matters of music and dance, there were practical demonstrations to illustrate certain

points and to promote better understanding. There was also exchange of presents, of musical instruments, gramophone records and books. While the peformances have helped in a general understanding and appreciation of our arts and laid the foundations for renewed friendship between Indians and the Chinese, these conferences have contributed a good deal in furthering the study of cultural traditions and artistic achievements of the two great nations.

We saw some of their performances with items of classical opera, folk-songs, folk-dances, group songs, orchestra, acrobatics, magic and ventriloquism We visited the homes of two distinguished actors in China, Mei La Fang, the greatest actor in China and the Director of the Classic, Opera Research Institute, and Mr Yun Shil Hai, a famous opera actor, both of whom are held in great esteem by the people and the Government alike, and we heard with great interest their experiences. We had informal talks with several famous actors and actresses. We visited a musical conservatory and a film studio. We had receptions, banquets and farewell parties in each city where compliments were paid in glowing terms to our rich cultural heritage and attainments and influence dating back to 2,000 years.

Our second performance at Peking on July 24 was attended by the Chairman, Mao-Tse-tung, Premier Chou En-lai and other leaders of Central people's Government. After the show, Mr Chou En-lai honoured us at a banquet, and the gaiety was heightened by the news of armistice on the Korean front. Mrs Sun Yat Sen was a prominent visitor at our last show in Canton in the Sanyet Sen Memorial Hall, an octagonal building with seating accommodation for 5,000.

It will be difficult to believe that our journeys in China were by a special train with four carriages—two for our group of 29 artists. Each carriage with six rooms and each room with four berths; one carriage for the interpreters and our luggage, and one dining car wherein, besides rich breakfast, lunch and dinner at fixed hours, we could have cakes, fruits, coffee or tea whenever we wanted. At every place, we were lodged in high class hotels where we were very comfortable. A word of compliment is due to the attendants and bearers there who would enter our rooms with smiles and answer our requirements cheerfully. Sixteen of us were from South India with a strong partiality not only for rice which we were getting in plenty but also *curd*, *rasam*, *dal* and *dosais* which the Chinese cooks prepared and served us willingly and made us feel quite at home.

Farewell Scenes

Another thing which requires mention is the recept tion and farewell at each railway station. On our arrival, officials of the local Peace Committee and local dignitaries in art and literary circles would stand in a row, shake hands and welcome us. And then a group of local art workers—young men and women—would rush towards us with bright smiles, offer each of us a big bouquet of lovely flowers and, arm-in-arm, lead us to our conveyances waiting outside, clap their hands, wave and sing till we had left for our hotel.

The same happened at the time of our departure too; only the claps and the shaking of hands were more vigorous. As the train was about to start, they would sing in chorus, clap and wave their hands till we had gone out of sight.

This tour of ours has proved that artists, as cultural ambassadors, can lay surely and quickly the foundations for peace and friendship between nations and help much in renewing friendship and understanding between one another.

Surely, the Chinese—both the people and the Government—have recognized the fact that the artist has a very important part to play in the reconstruction of one's country, and are doing their best to provide facilities for the unhampered practice of their respective arts, to provide favourable conditions for living decent lives and to honour them.

One parting reflection : *The Chinese seem to speak very little of art. They simply work.*

(Hindustan Times)

చంద్రశేఖరం యిలా అంటాడు. "ఆ దేశకళా పర్యటనలో మా విచిత్ర అపూర్వ అనుభవాలను గూర్చి యింకా ఎంతో వ్రాయవచ్చును యివయింతా నిజమా అని యీ దేశపద్ధతులకు పరిస్థితులకు అలవాటు పడిన వారు సందేహించవచ్చును.

మా బృందంలో ఒక నృత్యకళాకారిణిగా వచ్చిన చంద్రలేఖ (మద్రాస్)చే వ్రాయబడి అప్పుడు ప్రచురించబడుతుండిన భారత్ జ్యోతి ఆంగ్లపత్రికలో ప్రచురించబడిన నాలుగు సుదీర్ఘ వ్యాసాలలో యింకా ఎన్నో విషయాలు తెలుపబడినవి. యీ వ్యాసాలు పుస్తకంగా అచ్చు వేయబడి వుంటే యిప్పటి కళాకారులకు ఎంతో విద్యాదాయకంగా వుండేది."

నాటకకళ-విద్య

చంద్రశేఖరం ప్రారంభించి కొనసాగించిన "నాటకవిద్య" కార్య క్రమమాలను గూర్చి ముందు పేజీలలో చదివినారు. యీ ప్రణాళిక ప్రకారం మచిలీపట్నం (బందర్)లో జరిగిన సభలు, ప్రదర్శనాలను గూర్చి అప్పటి ప్రఖ్యాత "కృష్ణాపత్రిక" 30-12-50 తేది గల పత్రికలో ప్రచురించబడిన వ్యాసం చదవండి :-

నెల్లూరు డ్రామా అకాడమీవారి తరపున కడచిన నెల 20 వ తేదిని బందరు గవర్నమెంటు బాలుర ట్రైనింగు స్కూలు ఆవరణలో సభ జరిగినది- సబ్‌జడ్జి శ్రీ ఎ. రంగనాధంచెట్టిగారు అధ్యక్షత వహించినారు-

ప్రధమమున నాటకకళకు సంబంధించిన పుస్తకములు, పత్రికలు' బొమ్మలు. వ్యాసములుగల ప్రదర్శనమును (ఎగ్జిబిషన్) అందరు చూచారు. డివిజనల్ యిన్స్పెక్టర్ శ్రీ డి. రామయ్యగారు దీనిని చూచి యిలా అన్నారు. "వినోదానికేకాక, వృత్తిగా, నాటకకళను వుపయోగించుకోవ డానికి ఎటువంటి అవకాశాలుంటవో యీ ప్రదర్శనము తెలుపుతుంది. యిటు వంటి సమాచారాలను, విలువగల తమ అనుభవాలను చంద్రశేఖరంగారు తెలుగులో తయారుచేసి సామాన్య ప్రజలందరికి అందుబాటులో వుండేటట్టు సేవచేయుట అవసరము."

నేషనల్ కాలేజి లెక్చరర్ శ్రీ యం. శివకామయ్యగారు "నాటక రంగం-విద్య" అను విషయముపై ఉపన్యాసమిస్తూ, కళయొక్క ప్రయో జనము, విద్యావిధానంలో నాటకకళకు ప్రత్యేక స్థానం యివ్వవలసిన అవ

సరాన్ని గూర్చి విపులంగా చెప్పుతూ యీ విషయాలలో చంద్రశేఖరంగారు చేస్తూన్న సేవల గూర్చి తెలిపినారు.

అధ్యక్షులు నాటకప్రయోగమునందుగల ఆనందమును తెలుపుతూ చంద్రశేఖరంగారి శక్తిసామర్థ్యాలనూ కళాదీక్షనూ ప్రశంసించారు.

అకాడమీ నిర్వాహకులు చంద్రశేఖరంగారు యీ రెండు నెలల్లో తమ అకాడమీ తరపున జరిగిన కార్యక్రమం తెలిపి, తమతో సహకారం చేసిన వారికందరికీ వందనములు సమర్పించారు. ముఖ్యంగా ట్రైనింగు స్కూలు హెడ్మామాష్టర్ శ్రీ డి. సత్యనారాయణమూర్తిగారు స్కూలు విద్యార్థులతోపాటు తమకు చూపిన ఆదరణకు, తమ కార్యక్రమాలు ఎన్నో అవకాశాలు కలుగచేసినందుకు వారికి తమ కృతజ్ఞత తెలిపినారు.

తరువాత ట్రైనింగు స్కూలు విద్యార్థులు, శ్రీమతి లక్ష్మీకాంతం, చంద్రశేఖరంగార్ల సహకారంతో ఎంకిపాటలు, నాటకహింస, దొంగాటకం, వీటితో కూడిన నాటకప్రదర్శననిచ్చారు. తరువాత శ్రీమతి లక్ష్మీకాంతం గారి కళాకౌశలాన్ని మెచ్చుకొని స్కూలు తరపున హెడ్మాష్టరుగారు ఆమెను సన్మానించారు.

ఆంధ్రదేశంలో, వయోజన విద్యావ్యాప్తికి అనరరీ ఆర్గనైజర్‌గా పనిచేయుచున్న శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు, యం. ఏ. డాక్టర్ చంద్రశేఖరంగారి ఈ ప్రదర్శనము దర్శించిన సందర్భములో "విజిటర్స్ బుక్కు"నందు ఇట్లు వ్రాసిరి :-

"మచిలీపట్నం గవర్నమెంటు ట్రెయినింగు స్కూలులో డాక్టర్ చంద్రశేఖరంగారిచే యేర్పాటు చేయబడిన ప్రదర్శనమును తిలకించి, కొంతకాలము పాటు వారితో కాలక్షేపముచేసి, వారి అనుకరలు విద్యా కౌశలమును, కొంత చవిచూచి, ఎంతయూ సంతోషభరితుడ నైతిని, సక్ర

మమైన శాస్త్రీయ పద్ధతులతో నాటకకళను గ్రామ సీమల సేవకై వినియోగించుటనుసది వీరొక పనిగా పెట్టుకొని కృషి చేయుటెంతయూ ముదావహము, దేశములో ప్రజ్ఞకు కొదువలేదు. కాని, అప్రజ్ఞను సుశిక్షితము గావించుకొనవలెననెడి చిత్తవృత్తి మాత్రము మృగ్యముగా నున్నది. డాక్టర్ చంద్రశేఖరంగారు మాత్రం అట్టి చిత్తవృత్తిగలవారు కానందుకు వారినెంతేని అభినందించుచున్నాను. ఆడంబరములేని క్రొత్తరకపు రంగస్థల సన్నివేశము వరుస, నాతి దీర్ఘమైన కాలములోపల, ఏర్చి కూర్చిన కార్యక్రమముతో, గ్రామీణులకు నాటక ప్రదర్శనములిచ్చి, తద్వారా వారికి విజ్ఞానమునూ వినోదమునూ సమకూర్చవలసియున్న తరుణమిది. డాక్టర్ చంద్రశేఖరంగారి కృషి విజయవంతమగుగాక!"

* * *

నెల్లూరు నుంచి బందరు వెళ్ళి అక్కడి వారి ఆదరణ సహకారం పొంది ఏ సంస్థ జరపని యిట్టి కార్యక్రమాన్ని ఒక సామాన్య వ్యక్తి నిర్వహించడం, ఆశ్చర్యం కలిగించక మానదు.

ఆత్రేయగారితోపాటు చంద్రశేఖరం ఒక సంస్థ అని యితరులు కొంతమంది అనడం అతిశయోక్తి కాదని చెప్పక తప్పదు.

* * *

సులభ సంచార నాటకరంగం

బెళ్ళారి జిల్లాలో జరిగిన కార్యక్రమాలను గూర్చి "హిందు" ఆంగ్ల దినపత్రికలో ప్రచురించిన వ్యాసం ముందు పేజీలలో చదివినారు.

విజయనగరంలో నడివీధుల్లోను యితర చోట్ల ప్రదర్శనలు యిచ్చి చరిత్ర సృష్టించిన యీ వ్యాసాలు చదవండి.

విజయనగరం నడివీధుల్లో

తన సంచార నాటకరంగం ప్రణాళిక ననుసరించి చంద్రశేఖరం విజయనగరంతో ఒక ప్రత్యేక చరిత్ర సృష్టించాడు.

1948 లో తన మానోయాక్టింగ్ ప్రదర్శనమివ్వడానికి ఆ వూరికి వెళ్ళినాడు. మహారాజాకాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణగారిని కలుసుకొన్నాడు. వారు మరురోజు సాయంత్రమే కాలేజి విద్యార్థి సంఘం తరపున మహారాజాగారి ఆస్తబల్ హాలులో ప్రదర్శనం ఏర్పాటుచేపినారు.

ఆ ఆవరణలోనే ఆ హాల్ పక్కనే వున్న మహారాజాగారి సంస్థాన వుద్యోగస్తుల రిక్రియేషన్ క్లబ్ మెంబర్లను ఆహ్వానించారు. అందరూ చూచి ఆనందించారు.

రిక్రియేషన్ క్లబ్ సెక్రటరీ చంద్రశేఖరాన్ని కలుసుకొని మరురోజు వుదయం తమ యింటికి అతిథిగా రావలసిందిగా ఆహ్వానించారు. భోజనం అయిన తర్వాత ఆస్తబల్ హాల్ తమ క్లబ్‌వారి యాజమాన్యాన వుందని, నగరప్రజల వినోధార్థం ప్రదర్శనలు ఏర్పాటు చేసుకోవచ్చునని. వుచితంగా యిస్తామని చెప్పినారు. తెలుగులో ప్రదర్శనలిచ్చే బృందం ఒకటి తనకు వుందని వారిని పిలిపించి ఏకాంకికలు ప్రదర్శనలివ్వాలని కోరిక వుందని చంద్రశేఖరం చెప్పినాడు. ఆ సెక్రటరీగారు సంతోషంతో అంగీకరించడమే కాక, ఆ ఆవరణలో వున్న పక్క గదుల్లో బృందంవారు వుండవచ్చునని అన్నారు. వారికి కృతజ్ఞతలు తెలిపి చంద్రశేఖరం తన హోటల్‌కు వెళ్ళి వెంటనే ఏలూరులోని లక్ష్మీకాంతమ్మకు, నెల్లూరులోని విశ్వనాధరెడ్డికి చంద్రబాలతో రమ్మనమనిజాబులు వ్రాసినాడు. వారు ముగ్గురు వచ్చివారు

విశ్వనాధరెడ్డిగారు చంద్రబాలగారు వీరిద్దరూ ఎంకిపాటలు పాడుతూ నటించడం ప్రత్యేక ఆకర్షణ. దీనికి హార్మోనియం, తబలా కావాలి. "మా

వూరిలో చొప్పల్లి సూర్యనారాయణ భాగవతర్ వున్నారు. వారిని కలా కోండి" అని ఒకరు సలహా యిచ్చారు. వారు అంతా విని హార్మోనియం. తప్నా, ఫిడిల్, క్లేరియనెట్ గల ఒక ఆర్కెస్ట్రా వరికి ఏర్పాటుచేశారు. వారి సహకారంతో రెండు ప్రదర్శనాలు ఆస్తబల్ హాలులో జరిగినవి, ఆ వూరిలోని ఒక సినీమా మ్యానేజర్ మంచి పబ్లిసిటీ యిచ్చారు. టిక్కెట్లు కొనుక్కొని ప్రజలు వచ్చినారు.

"అయ్యకోనేరు" గట్టుమీద ఒక ఆంజనేయ మందిరం వుంది. అక్కడ భాగవతర్‌గారు ఒక ప్రదర్శనం ఏర్పాటు చేశారు. అక్కడి అరుగుస్టేజి. పక్కన మందిరమే మేకప్‌రూమ్. ప్రేక్షకులు నడివీధిలో కూర్చొన్నారు. ముందువున్న చెట్లపైకి ఎక్కి కొందరు చూచారు.

ఆంజనేయుడు బ్రహ్మచారి; ఆయన సమక్షంలో ఎంకి, నాయుడు బావగార్ల ప్రేమగీతాలు; విశేషం కదూ?

ఆ వూరి ప్రముఖస్థలం మూడులాంతర్లు అంటారు. అక్కడ 20, 25 బస్సుల కంపెనీ ఒకటి వుంది. దాని ప్రొప్రైటర్ ఒక రాజుగారు. అక్కడి మూడురోడ్ల కూడలివద్ద హరికథలు అలాంటివి అప్పుడప్పుడు ఏర్పాటుచేస్తూ వుంటారట. ఆ రాజుగారు చంద్రశేఖరాన్ని కలుసుకొని "మూడులాంతర్ల వద్ద మీ ప్రదర్శనము ఏర్పాటు చేయాలని మా మిత్రుల కోరిక. మీ ప్రణా నాటక రంగంగూర్చి నిన్నటి ప్రదర్శనం మధ్య మీరు యిచ్చిన వుపన్యాసం మమ్మల్ని పురిగొల్పినది. మీరు అంగీకరిస్తారని మా నమ్మకం" అన్నారు. యిటి అవకాశం దొరికినందుకు చంద్రశేఖరం సంతోషించి "సరే" అన్నాడు.

ఆ మోటార్ కంపెనీ ఆఫీస్ ముందు కొన్ని బెంచీలు బొంగులు, టార్పాలిన్లతో స్టేజి.వెడల్పు అయిన ముందు వీధి, యీ ప్రక్క ఆ ప్రక్క వున్న రెండు వీధులు జనంతో నిండిపోయింది. శ్రీరంగం నారాయణ

బాబుగారు యీ బృందాన్ని గూర్చి ప్రదర్శన ప్రత్యేకతను గూర్చి ముందుగా ప్రేక్షకులకు తెలిపినారు. వచ్చిన ప్రజలు దాదాపు 5 వేల మంది. హాయిగా చూచారు విన్నారు ఆనందించి వెళ్ళిపోయినారు.

నిర్వాహకులు ఎంతో సంతోషపడ్డారు. నటీనటులకు బహుమతులు యిచ్చారు. తమ 25 బస్సులలో దేనిలోనైనా ఎన్నిసార్లైనా ప్రయాణం చేయవచ్చునని చంద్రశేఖరానికి ఒక ఫ్రీ పాస్ అందచేశారు.

"మీది నిజమైన ప్రజానాటక వుద్యమం" అని శ్రీరంగం నారాయణ బాబుగారు శ్లాఘించారు.

వి. బి. కె. ప్రసాద్‌గారు తమ వ్యాసంలో తెలిపినది యీప్రదర్శన గూర్చే.

కళాపోషణ, కళాకారులకు ప్రజల ఆదరణకు తార్కాణం : మరు రోజు నుంచి జట్కాబండి వాళ్ళు, రిక్షాబండి వాళ్ళు చంద్రశేఖరం వద్ద డబ్బు తీసుకొనేవారు కాదు. మిఠాయి అంగడివారు, పూలు అమ్మేవారు, యీయనను పిలిచి వుచితంగా యిచ్చేవారు.

అన్నిటికన్నా మించినది : తర్వాత రెండు సంవత్సరాలకు చంద్రశేఖరం విజయనగరం వెళ్ళాల్సివచ్చింది. అక్కడి నుండి శ్రీకాకుళం పోవాలి అని ఒక రిక్షా ఆతనిని పిలిచి బస్సు స్టాండ్‌కు పిలుచుకోమన్నాడు. వెళ్ళుతుంటే ఒక చోట రిక్షాను ఒక వైపుకు తిప్పినాడు. "ఏమిటి యీ వైపు కదా పోవాల్సింది" అని చంద్రశేఖరం అన్నాడు. "వెనక మీరు వచ్చినప్పుడు ఆ వైపు వుండింది. యిప్పుడు మార్చారు. మూడులాంతర్లు వద్ద మీరు వేసిన డ్రామాను గూర్చి నేను, మా వాళ్ళు అప్పుడప్పుడు అనుకొంటుంటాం. మీరు చల్లగా వుండాలి" అని బస్సుస్టాండ్‌లో సామాను దింపి, ఎంత బలవంతపరచినా డబ్బులు తీసుకోక రిక్షాను త్వరత్వరగా తొక్కుతూ వెళ్ళిపోయినాడు.

"యిటువంటి కళాపోషణ అనేక చోట్ల పొందిన నేను ఎంత అదృష్టవంతుడిని!" అంటాడు చంద్రశేఖరం.

ఆ రోజుల్లోనే హజరత్ బాబాగారు బాబామెట్టలోని తమ ఆశ్రమంలో రెండు ప్రదర్శనాలు ఏర్పాటుచేసి బృందం వారు చేస్తున్న మానవ సేవను పొగడారు. నెల్లిమర్ల జూట్‌మిల్స్ కార్మికులకుగాను వారి సంఘం ప్రెసిడెంట్ వెంకట్రావుగారు ఒక ప్రదర్శనం ఏర్పాటుచేసి బృందం వారికి రొక్కం సమర్పించారు.

ఈ పార్టీవారు యిలా వీధుల్లో ప్రదర్శనలు యివ్వడం చాలా మందికి ఆశ్చర్యం కలుగచేసింది.

* * *

1951 లో హరిజన్‌దినసందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్‌గారి కోరిక మీద గూడూరులో తాలూకా ఆఫీస్ ఎదుటి మైదానంలో ఆరు బయట ప్రదర్శనమివ్వాల్సివచ్చింది. స్టేజికి ఏమి చేయాలో తహసీల్దార్‌గారికి తోచలేదు. చంద్రశేఖరం సలహా మీద దగ్గరలో వున్న ఒక మైకా కంపెనీ నుండి మైకా రవాణా చేసే చెక్క పెట్టెలను తెప్పించి వాటితో, రంగు గుడ్డల పరదాలతో, చక్కని స్టేజి తయారు చేయబడింది. ప్రదర్శనము సాఫీగా జరిగిపోయింది.

నాటక కళను జాతీయోన్నత్యానికి వినియోగించి, సేవ జేయుడమే

వారి జీవిత కాంక్ష:

కళ - జీవితము, రెండున్నూ అవిభాజ్యాలు. జీవిత పరమార్థానికి కళ ఆధారశిల. కళ వివిధ రూపాలలో వికసించినప్పుడే, మానవసంఘం సిరి

సంపదలతో - విజ్ఞాన విభూతులతో కళకళలాడుతుంది. అందువల్లనే, ఏదేశమైనా ఔన్నత్యం పొందినదంటే అచ్చట కళ అభివృద్ధి చెందిన దన్నమాట - అని విజ్ఞులు చెబుతూ వుంటారు.

ఈ సత్యాన్ని దృష్టిలో పెట్టుకుని, మన ఆంధ్రభూమిని పరికించినట్లయితే మనకు ఆశాపూరితమైన విషయాలు గోచరించవు. ముఖ్యంగా జీవితానికి దర్పణం కాగలిగిన నాటక కళ మిక్కిలి పతనావస్థలో వుండడం చూస్తే శోచనీయ మవుతుంది. అజ్ఞానిని, విజ్ఞానిని, సుజ్ఞానిని చేయాలంచే నాటకరంగం ఒక మంత్రదండంవలె పనిజేస్తుంది. ప్రపంచములో నేడు ముందుకు నడచిన దేశాలలో నాటకరంగం నిర్వహించిన పాత్ర అమోఘమైనది, అద్వితీయమైనదీని.

కాని మన తెలుగునాట, నాటకరంగం తన లక్ష్యాన్నే విస్మరించింది, కళ స్వార్థపరులకు అమ్ముడుపోయింది. నాటకము ఒక వ్యాపార సాధనమై పోవడంతో రంగభూమి అల్పులకు, కళావ్యభిచారులకు రంగభూమి అయిపోయింది.

ఇట్టి పరిస్థితులలో డాక్టర్ చంద్రశేఖరంగారి వంటి కళోత్సాహి కర్తవ్య పరాయణత్వంతో ముందుకు వచ్చి నాటకకళకు ఒక కొత్త రూప మిచ్చి, కొత్త పద్ధతులతో ప్రదర్శనాలను ఏర్పాటుచేయ నుద్యమిస్తు ఒక కొత్త జీవిత వికాసాన్ని కల్గింప పూనుకొనడం - నిజంగ ఒక కొత్త సందేశము.

జీవితానికి వినోదం ఒక మాత్ర అంటారు చంద్రశేఖరంగారు. వినోదం ద్వారానే విజ్ఞానాన్ని పెంపొందిస్తానంటారు. ఆయన, అన్నట్లుగానే ఆయన ప్రదర్శించే ఏకాంక నాటకాలు వినోదకరములు. విజ్ఞాన పూరితములుగానే వుంటాయి. వధ్యాలు, పాటలు, రాగాలు, తబలా మోతలు,

ఉమ్మిక్కోట్లు, బొమ్మల పరదాలు మొదలైన ఆట్టహాసాలు ఏమి లేకనే జనరంజకంగా ప్రదర్శనాలనిస్తు చంద్రశేఖరంగారు నాటకరంగ చరిత్రలో నవ్యశకాన్ని కొనితెచ్చారు.

సున్నితమైన హాస్యంతో కూడిన వచన నాటకాలను, ప్రదర్శిస్తూ గంటల తరబడి ప్రజలను రంజింప చేయగలరు ఆయన.

శ్రీ చంద్రశేఖరంగారు ఉత్తమనటులు మాత్రమేగాదు, అపూర్వ మైన మేకప్ ప్రవీణులు. కొలది నిమిషాల వ్యవధిలో, గాంధీ, జవహర్‌లాల్, జిన్నా, మాలవ్య - నాయకుల వేషాలను వేసి, అచ్చం, వారివలెనే మారి పోగల ఆహార్య రచనా నైపుణ్యం వారికి వుంది. ఈ చాతుర్యాన్ని చూడవలసినదే కాని, వ్రాయలేము.

నటీ నటులు సర్దుకొని అయినా కడుసామర్థ్యంతో నటించి, ప్రేక్షకులను ముగ్దులను జేస్తారు. ఏకాంకికలు మాత్రమేగాక జానపద గీతాలు - నృత్యాలు - వ్యంగ్యాభినయనాలు మొదలైన వాటిని కూడా ప్రవర్శించి ప్రేక్షకులను ఆనంద పరవశులను జేస్తారు.

రాజకీయాలకు - వర్గాలకు - కక్షలకు - అతీతమైన ఒక పవిత్రాశయంతో కళను ఆరాధిస్తూ, నేటికి రెండు దశాబ్దములుగా కళాతపస్సు చేస్తున్నారు.

నాటక కళను జాత్యాన్నత్యానికి వినియోగించి తద్వారా ప్రజలకు దేశానికి, ఓపినంత సేవ చేయడమే శ్రీ చంద్రశేఖరంగారి జీవిత కాంక్ష. ఆంధ్రమహాజనులు యీ సత్యాన్ని గుర్తించి కళకు కళాకారులకు తోడ్పడి జాతి శ్రేయానికి దోహదమివ్వడం తమ ప్రధానాశయంగా భావించాలి.

(ప్రజా మిత్ర)

పల్లెప్రజలకు చంద్రశేఖరంపార్టీ ప్రదర్శనాలు

ఆ ఊరి పేరు గంగపట్నం, నెల్లూరు తాలూకాలోనిది. గ్రామ చావిడీ వద్ద కొన్ని స్కూలు బెంచీలతో ఒక ఎత్తైన వేదిక - దాని ముందు నిలువుగా రెండు కొనలలో రెండువెదురు కర్రలు; వాటికి అడ్డంగా మరొక వెదురు కర్ర, దీనికి రెండు పెట్రోమాక్సు దీపాలు ప్రేలాడుతున్నాయి.

దాదాపు మూడువేల మంది ప్రజలు, ఎవరైన మంత్రిగారి ఉపన్యాసమా కాదు-ఆహారం, ధాన్యం. చక్కెర, గుడ్డలు యిటి సమస్యల పరిష్కార విషయమా-కాదు. పోనీ, దేవుడు, భక్తి, వైరాగ్య-విషయమా-అవీ కావు. మరెందుకు చేరినట్టు యింత జనం? ఎమిటా ఆకర్షణ?

చంద్రశేఖరంపార్టీవారి నాటక ప్రదర్శనం. యింతే!

ఈ పార్టీలోనా, పేరులు ప్రమోగి, బిరుదులు మీద బిరుదులు గల గొప్ప నటులు ఒక్కరూ లేరు. సినిమా స్టార్లూ లేరు. ఏమి నాటకమో, ఏవరెవరు ఆడుతారో, వాళ్ళకే తెలియదు.

శ్రీ హరనాధ్‌గారి కుమారులు ఆనంద్, నరసు అను బాలురు రాధాకృష్ణుల నృత్యముతో ప్రోగ్రాం ప్రారంభమయింది. తర్వాత చంద్రశేఖరంగారు కళవల్ల ప్రజలకు కలిగే వుపయోగం, జీవితం సౌందర్యమయంగా వుండడానికి కళయొక్క అవసరం, నాటి కార్యక్రమంలోని, విషయాలు, విశేషాలు. నాటి నటులు, వారి యోగ్యతలు, తాము వేసే నాటికలకు, సాధారణంగా ప్రజలు చూచే నాటకాలకు, గల భేదం, వీటిని చూచి ఎలా అనందించవలసింది, విధంగా తెలియజేసి, ప్రేక్షకులలో ఒక విధమైన వుత్సాహం కలుగజేశారు. వెంటనే శ్రీ మల్లాది విశ్వనాధ కవిరాజుగారి "దొంగాటకం" అనే వినోద నాటికను శ్రీమతి యిందిరాదేవి, శ్రీ వెంకట

చలంగార్లతో ప్రదర్శించారు. నాటికలోని సంఘటనలు, సంభాషణలు వీటికి మెరుగైన నటుల వాచకపద్ధతి, అభినయం, ప్రేక్షకుల నాకర్షించి ఆనంద పరవశులుగ జేసినవి, తర్వాత ఆ బాలురిరువురున్నూ "చల్ మోహనరంగా" పాటను పల్లెటూరి యువకుడు పడుచువేషాలలో ఆ శృంగార నృత్యం చేస్తుంటే, ఆ ప్రజల ఆనందం అనుభవింపవలసిందే కాని చెప్పడానికి శక్యం కాదు. తిరిగి "ఊడ్పులకు మేమెడతాము" అనే రైతు కూలీలు పడే బాధలను చూపే నృత్యముచేసినప్పుడు కళలద్వారా ప్రజలకు వినోదంతో పాటు విద్యా, విజ్ఞానం కూడా ఎంత లభింపచేయవచ్చునో రూఢి అయింది.

నాటి ప్రోగ్రాంలో "మాయావేషం" అనే మరొక తమాషా నాటిక; యుండినది. చంద్రశేఖరంగారు యిందులో జట్కా వానివలె, పోస్టుమెన్ వలె, మూగ జ్యోతిష్కునివలె ఒక షావుకారువలె, 10 నిమిషాలలో నాలుగు వేషాలు మార్చుకుని ఆశ్చర్యం కలుగజేశారు.

నాటకం, నృత్యం వీటిద్వారా దేశసేవ, ప్రజాసేవ చేయవచ్చునని-ఇందులో గొప్ప గొప్ప కుటుంబాల వారుకూడా పాల్గొనవచ్చునని, స్త్రీల మాయావేషాలకు పురుషులు లోబడి, తమ తమ అవసరకార్యాలను మాన కూడదనియీనాటికద్వారా సందేశం యివ్వబడినది, తర్వాత వేషము, స్వరము మార్చుకుని, కొంత మనోయాక్టింగ్ చేయడమేకాక చంద్రశేఖరంగారు మహాత్మ గాంధివలె వేషము ధరించి మన బాపూజీ రూపం తిరిగి చూడ గలుగు భాగ్యాన్ని కలుగజేశారు.

ఆ వారంలోనే చంద్రశేఖరంగారు తమపార్టివారితో మైపాడు. యిందుకూరుపేట. అనే చుట్టుప్రక్కల యున్న పెద్దగ్రామాలలో, యిదే విధంగా, గ్రామ చావిళ్ళ వద్ద. వేలకొలది ప్రజలకు టికెట్లు లేక ఉచిత ప్రదర్శనలిచ్చి కళాసేవ చేసినారు.

కళద్వారా సామాన్య ప్రజలకు వినోదం విజ్ఞానంతో పాటు నూతన సందేశాలను అందజేస్తున్న ప్రజానాటక కర్మయోగి కళారాధకుడు - యీ చంద్రశేఖరం. "ప్రజానాట్య మండలి", "లిటిల్ థియేటర్", "రెపర్టరీ థియేటర్" అవి అనేవి కొంతకు కొంతకు కలిసి యీ నూతన ప్రస్థానంలో యున్నవి.

చంద్రశేఖరంగారు ఒక వ్యక్తేకాదు. అతను ఒక సంచార సంస్థ. వారిది ఒక సంఘం కాదు-ఒక కళా వ్యవ్యమం.

యింతకాలము తన కళా ప్రచారానికి తన ఆశయ సిద్ధికిగాను ప్రజలను, ప్రభుత్వ అధికార్లను ఆశ్రయించి, ఉపయోగ పరచుకొన్నారు యికమీదట వీరిని. వీరి విద్యను, అనుభవాలను. ఉపయోగించుకొన వలసిన బాధ్యత ప్రభుత్వానిది, ప్రజలది. (వాహిని)

గమనిక :- యీ నర్సు అనే అప్పటి ఏడు సంవత్సరాల బాలుడు ఎవరో కాదు. నరసింహాచారి అనే పేరుతో తన భార్య వసంతలక్ష్మితో నృత్య ప్రదర్శనాలను భారత దేశంలోనే కాక అనేక యితర దేశాలలో కూడ యిచ్చి గొప్ప కీర్తి పొందినవారు.

---

* * *

యిటువంటి విచిత్రాలు ఎన్నో! ఎక్కడైతేనేమి? నాటకరంగమంటే పెద్ద, చిన్న, హాలులా కాదు. పెద్ద నాటకం కానీ, ఏకాంకికలు కానీ మానో యాక్టింగ్ కానీ, పద్యాలు పాటలుండనీ లేకపోనీ, సెటింగ్స్ వుండనీ లేక పోనీ, ప్రేక్షకులకు సోఫాలు గాని, కుర్చీలు బెంచీలుగానీ, నేల కానీ, నటీ నటులు, ప్రేక్షకులు. రసానుభూతి. యివీ నాటకరంగం సజీవంగా వుండేటట్టు చేసేవి అని నిరూపించినవాడు చంద్రశేఖరం.

చంద్రశేఖరం ప్రారంభించి సాధించిన యీ సులభ సంచార నాటక రథం (Simple Travelling Theatre) భారత నాటకరంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయతగినది.

ఆంధ్రలోనే కాదు, భారత నాటకరంగంలోనే యిట్టి ప్రత్యేక చరిత్ర సృష్టించిన మహానుభావుడిని నెల్లూరువారేకాదు తెలుగువారు అందరు అభినందించి గర్వించక తప్పదు.

1947 లో చంద్రశేఖరం తన సంసారముతో మద్రాసుకు తరలినాడు. అక్కడ కొన్ని నూతన కార్యక్రమాలు ప్రారంభించినాడు. నూరేళ్ళ ఆయస్సు నిండిన తెలుగు నాటకచరిత్రలో మరికొన్ని అధ్యాయాలను సృష్టించినాడు.

ప్రఖ్యాత జర్నలిస్టు, నాటకకర్త విమర్శకుడు నార్ల వెంకటేశ్వరరావుగారు యీయన్ను గూర్చి యిలా అన్నారు.

కోటికొక్కరు

ఒక వ్యక్తి నాటకరంగానికి పరిపూర్ణత నివ్వగలడా? ఒక్క వ్యక్తి వుద్యమాన్ని కొనసాగించగలడా?—ఇది సాధ్యం అని రుజువుచేసిన డాక్టర్ చంద్రశేఖరం నిజంగా అపురూపమైన వ్యక్తి—కోటికొక్కరు. ఆయనకు వివిధరంగాలలో వున్న మేధాసంపత్తికి జోహార్లు.

అహోరాత్రకళలో ఆయనకున్న అద్భుత చాతుర్యాన్ని వివరిస్తాను ముందు. గాంధీ నుండి ఐన్‌స్టీన్, హిట్లర్ నుండి నెహ్రూ, బెర్నార్డ్‌షా నుండి ఏ.వి.పల్లి రాధాకృష్ణన్, రూపురేఖల్ని నిమిషాలలో మార్చగల ఐంద్రజాలికుడు ఆయన. కేవలం రూపురేఖల్నేగాక, భావప్రకటనలోనూ,

ఉచ్చారణలోనూ, అభినయంలోనూ ఆయావ్యక్తుల్ని అద్భుతంగా అనుకరించి అందరినీ అబ్బెరువుపడేలా చేసిన ఆయన నేర్పు అరుదైనది. బహుముఖ (రూప)ప్రజ్ఞాశాలి అంటారాయనను, నేను అది తప్పంటాను. రూపురేఖల్లో నేగాక, వైవిధ్యంగల ఆయావ్యక్తుల వ్యక్తిత్వాలను అనుకరించటం ఆయనకు ఒక్కడికే చెల్లింది. "బహురూపవ్యక్తి"గా ఆయన్ను పిలవడం ఆయన ప్రతిభను తక్కువ అంచనా వేయడమే.

తన కంఠంలో ఎన్నో గొంతులు, శబ్దాలు అవలీలగా పలికించ గలడు ఆయన. సింహంలా గర్జించగలడు. కోయిలలా కూయనూ గలడు. ఏకకాలంలో పది, పన్నెండు కంఠాలను అనుకరించ గలడు కనుకనే ఆయనను "ఒకే వ్యక్తి అయిన నాటకశాల" (One - man Theatre) అన్నారు.

తనకున్న ప్రతిభను వాడుకుని ఆయన లక్షలు గడించి వుండ వచ్చు. కాని ఆయన కళకే అంకితమై కళకోసం, ప్రజలకోసం తన జీవితాన్ని కొనసాగిస్తున్న ధన్యజీవి. నాటకరంగస్థలానికి ప్రేక్షకులు రావాలి అని అందరూ అంటుంటే, డాక్టర్ చంద్రశేఖరం నాటకరంగ స్థలాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లాడు. ఎడ్లబండి,డీసల్ ట్రక్-ఏ వాహనం దొరికితే అందులో మారుమూల పల్లెలకు, పొలాలకు, కార్ఖానాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎవరు పిలిచినా వెళ్ళి, అక్కడి ప్రజలకు వినోదాన్ని పంచి, వారి జీవితాలలోని స్థబ్ధతను కొంతకాలమైనా నివారించటానికి కృషిచేశారాయన. ఆయన బడుగు ప్రజలకు, అనాధ ప్రజలకు, విచారగ్రస్థులకు సేవచేయటంలో ఉత్సాహం చూపినా, అన్ని వర్గాల వారిలోనూ ఆయన కలిసిపోగలడు. ఆయన ఉన్నతమైన సంస్కారం, ఆకర్షణీయమైన అలవాట్లు, అందర్నీ మురిపిస్తాయి.

భారతదేశంలో పల్లెసీమలో నాటకకళను విస్తరింపచేసిన వారిలో ఆయనను ప్రథముడిగా చెప్పవచ్చు. అతి చిన్న నాటక బృందంతో, ఎక్కడైనా సులువుగా అమర్చుకోగల "స్టేజి" సామానుతో పల్లె పల్లెలోనూ నాటక ప్రదర్శనలిస్తూన్న ఆయన, తనే ఒక నాటక వుద్యమంగా కృషి చేస్తున్నాడు.

డాక్టర్ చంద్రశేఖరంగారి సంచార నాటకశాలలో ఎందరో నటీనటులు శిక్షణ పొందారు. ఆయనకున్న నిస్వార్థ సేవా తత్వతర లేమి జేత, కొంత మంది తర్వాత ఆయనను విడిచి సినిమాలలోనూ, నాటకాలలోనూ నటించటానికి వెళ్ళిపోయారు. ఆయన నిరాశ చెందలేదు. క్రొత్తవారిని చేర్చుకుని మళ్ళీ తన యజ్ఞం కొనసాగిస్తూనే వున్నాడు. అలా ఆయన "ఒకే వ్యక్తిగల శిక్షణాసంస్థ" అయాడు. (One-man institution)

ఇప్పుడాయన ఎనభైయేళ్ళవాడు. అయినా ఆయనలో యువకుడిలో వున్న వుత్సాహం వుంది. గతంలో లాగే నమధికోత్సాహంతో, రేపటి మీద, రేపటి తరం మీద, కొండంత ఆశతో తన వుద్యమాన్ని కొనసాగిస్తూ పోతున్నాడు. రేపు నిశ్చయంగా ఆయనదే. భావితరంగూర్చి మాట్లాడుతున్నప్పుడు ఆయన ముఖంలో క్రొత్త కాంతి, వుత్సాహం, మనకు కనిపిస్తుంది.

ఆయనలోని కళాతృష్ణకు అవధులులేవు. నాటకకళపై ఎన్నో పుస్తకాలను సేకరించారాయన. ఆ కళకు సేవచేసే వుద్దేశంతో ఒక పత్రికను, కొన్ని పుస్తకాలను, కరపత్రాలను ప్రచురిస్తున్నారు. ఏకాంకిక నాటికలను, చిన్న హాస్య నాటికలను ప్రదర్శిస్తున్నారు. ప్రతివూళ్ళోనూ ఎగ్జిబిషన్స్ నిర్వహించి, నాటకకళపై వుపన్యాసాలు యిచ్చి ప్రజల్ని మేల్కొలుపుతున్నారు. తన జీవితమంతా నాటకకళకే దత్తత చేశారు.

గత అర్ధశతాబ్దికాలంగా నాకు డాక్టర్ చంద్రశేఖరంగారితో పరిచయం వుంది. రాను రాను వ్యక్తిగా ఆయనపట్ల, ఆయనలోని నటుడిపట్ల, నా ఆరాధ్యభావం పెరుగుతూవస్తోంది. నిరాశావాదులు నిండిన యీ తరంలో ఆయన ఒక ఆశాజీవి. భజంత్రీగాళ్ళ గుంపులో వ్వేచ్ఛా వూపిరి పీల్చాలనుకుంటాడాయన !

స్వార్థంతో నిండిన యీ శకంలో నిస్వార్థ సేవకుడుగా ఆయన కృషి వ్వేనోళ్ళ కొనియాడదగినది !

నాటకేతర సమాచారాలు :

జననం : 10-11-1904 లో నెల్లూరు టౌన్‌లో తిప్పరాజువారి వీధిలో తండ్రిగారి స్వంత గృహంలో. మహారాష్ట్ర స్మార్త వైశ్య కుటుంబం.

తండ్రి : వైద్యుల సుబ్బారావు, తల్లి : సీతాదాయమ్మ

వివాహం : 1926 లో. భార్య : శకుంతలాబాయి

చదువు : S. S. L. C. వరకు వి. ఆర్. హైస్కూలులో. 1921 లో తండ్రిగారు చనిపోయినందువల్ల పైచదువులకు వీలులేకపోయినది.

1922 నుంచి 1924 వరకు తిరుపతిలో వుద్దరు, నెయ్యి వ్యాపారం. 1922 లో గయలో జరిగిన యిండియన్ నేషనల్ కాంగ్రెస్ సభలకు ఒక మిత్రునితో కలిసి రైలు టిక్కెట్టు లేకనే సాహసంతో ప్రయాణం. అక్కడ కమిషన్ మీద పుస్తకాలు అమ్మి ఆ సొమ్ముతో తిరిగి ప్రయాణం.

1925 ఆఖరు నుంచి 1940 వరకు జిల్లా బోర్డ్ ఆఫీసులో గుమాస్తా ఉద్యోగం. 1930 నుంచి అప్పుడప్పుడు సెలవు తీసుకొని మానోయాక్టింగ్ ప్రదర్శనాల కోసరం దేశసంచారం.

1940 నుంచి 5 సంవత్సరాలు జీతనష్టం మీద సెలవు. 1945లో రాజీనామాచేసి, ఉద్యోగవిముక్తుడై, జీవితాన్ని పూర్తిగా నాటకకళకు అంకితం

"జిల్లాబోర్డ్ ఆఫీసులో పని చేస్తుండే రోజులలో ప్రెసిడెంట్ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, మేనేజర్ కె. రామచంద్రరావుగారు తన నాటకకార్యక్రమాలకు యిచ్చిన ప్రోత్సాహం, చూపిన ఆదరణ, మరువ లేనిది" అంటాడు చంద్రశేఖరం.

1974 లో 70 వ యేట భీష్మప్రతిజ్ఞాంతి.

1980 లో శతాభిషేకం సహస్ర చంద్రదర్శన.

1984 లో స్వర్ణాభిషేకం.

నటన దీక్షాపరుడు

మూడవ భాగం

మద్రాస్‌కు తరలిన తర్వాత
మద్రాసులో చంద్రశేఖరం కార్యక్రమాలు

1957లో తన కోడలైన యస్ జానకిని సినీమాలలో నేపధ్యగాయనిగా ఏవియం స్టూడియో వారు ఎన్నుకొన్నందున చంద్రశేఖరం తన సంసారముతో నెల్లూరు వదిలి మద్రాసుకు తరలవలసి వచ్చింది. యిక్కడ నాటక పరిస్థితులు వాతావరణం తన ఆశయాలకు అనుకూలంగా లేనట్టు తోచింది. కాని యిక్కడ కొన్ని ఆకర్షణలు కూడా వుండినవి. బ్రిటిష్ కౌన్సిల్ అమెరికన్ సెంటర్, వీటి లైబ్రరీలలో నాటకాలకు సంబంధించిన పుస్తకాలను చదవడానికి, ఆ దేశాలనుంచి వచ్చిన నాటక బృందాల ప్రదర్శనాలను చూడడానికి, వారిలో కొంతమంది నటీనటులను కలుసుకోడానికి అవకాశాలు లభించాయి. మద్రాసులోని కొన్ని కాలేజీలలో, హైస్కూళ్లలోను, రిక్రియేషన్ క్లబ్బులలోను, తన మానో యాక్టింగ్ ప్రదర్శనల నివ్వడం ప్రారంభించాడు. అప్పుడప్పుడు యితర రాష్ట్రాలకు కూడా వెళ్లేవాడు. నాటక విద్య ప్రణాళిక ప్రకారం హైదరాబాద్, మచిలీపట్నం, బెజవాడ నగరాలలో ఎగ్జిబిషన్‌లు, వుపన్యాసాలు ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. రష్యాకు 1967లో కళాకారుల బృందంలో మేకప్ స్పెషలిస్ట్‌గా వెళ్లినాడు. తన కొత్తగా ప్రారంభించిన కార్యక్రమాలు పుస్తకాలు, మాస పత్రిక ప్రచురణ, మేకప్ కళలో సాధనలు. - వీటిని గూర్చి,ప్రదర్శనలను గూర్చి, కొన్ని వివరాలు యిప్పుడు తెలుసుకొందాం.

ప్రణాళికలు పుస్తకాలు

నెల్లూరులో వుండినప్పుడు తను చేపట్టి సాధించిన కార్యక్రమాలు యువ నటీనటులకు చాలా ఉపయోగకరమైనవని చంద్రశేఖరానికి రూఢిగా నమ్మకం కలిగింది. నటీనటులు పల్లెల్లోను స్కూళ్లు కాలేజిలలోను వినోద నాటికలు అడి వారికి నట నానందం కలిగించడం, యివన్నీ ఒక నూతన సంఘ సేవ అని, దేశ సేవ, అని ధ్రుఢనిశ్చయానికి వచ్చాడు. ప్రతిభ వుండికూడా నాటకాల లో పాలొనడానికి అవకాశాలు అనుకూలాలు లేని నటులు చిన్న బృందాలుగా ఏర్పడి కొద్దిపాటు పరికరాలతో ప్రదర్శన లివ్వడానికి యిదొక దివ్యమైన సులభ మార్గం అని, తను నిరూపించిన పద్ధతి చాలా వుపయోగపడునని, ప్రతి జిల్లాలోను యిట్టి డ్రామాపార్టీ ఒకటి అయినా అవసరమని, యిందుకు ఒక ప్రణాళిక తయారు చేశాడు. కేంద్ర ప్రభుత్వానికి, ఆంధ్ర, తమిళనాడు ప్రభుత్వాలకు దీని వివరాలను గూర్చి ఎన్నో జాబులు వ్రాశాడు. తన ప్రత్యేక విద్యను, అనుభవాలను యీనాటి యువకులకోసం, ముందుతరంకోసం, ఏలా వుపయోగించుకో వచ్చునో - వీటిని గూర్చి ఎన్నో సలహాలు యిచ్చాడు. కాని ఏమి వుపయోగం లేకపోయింది. నిర్లక్ష్యానికి భాధపడ్డాడు.

నెల్లూరులో ప్రారంభించిన అకాడమీ శ్రీశకుంతల డ్రామా అకాడమీ అని పేరు పెట్టినాడు. కొత్త కొత్త పుస్తకాలు సేకరించి డ్రామా లైబ్రరీ అభివృద్ధి చేశాడు. 'రంగజ్యోతి బుక్స్' పేరుతో ఇంగ్లీషులోను, తెలుగులోను దాదాపు పండ్రెండు పుస్తకాలు ప్రచురించాడు.

30 సంవత్సరాలకు పైగా అధ్యాత్మిక చింతన వుంటున్న విషయం పాఠకులకు తెలిసినదే.

దానికి ప్రాధాన్యత యిచ్చి, తన ఆలోచనలను అనుభవాలను తెలిపే పుస్తకాలను మొదట అచ్చు వేయించాడు.

మానోయాక్టింగ్ కళారీతిని గూర్చి, కాలేజీలోని, హైస్కూళ్లలోని టీచర్లు, స్టూడెంట్లు చదవ వలసిన విలువైన పుస్తకం. THE ART OF MONO - ACTING FOR PLEASURE AND PROFIT పేరుతో ప్రచురించాడు.

యిది అచ్చు అయి బైండింగ్ చేయనున్న రోజుల్లో Chris Harris అనే ఆంగ్లేయుడు బ్రిటిష్ కౌన్సిల్ తరఫున మద్రాసుల్లో కామెడీ మానోయాక్టింగ్ చేశాడు. అ ప్రదర్శనకు చంద్ర శేఖరం వెళ్లాడు. బైండింగ్ కాని తన పుస్తకాన్ని మరురోజే అతనికి అందజేశాడు. ఆ పుస్తకం చదివిన యీ మహానటుడు చంద్రశేఖరానికి వ్రాసిన జాబులో యిలా వుంది.

Dear Dr. Chandrasekharam,

I was delighted to receive your two books and the chart which I found most interesting. I have a feeling that we share many views in common regarding laughter and comedy, and I am only sorry that I was not at Madras longer in order that I could have met you. However, it gives me immense delight to know that similar work is being done here Your skill as a make - up artist is magnificient but I really believe that in the end it is the acting that counts.

As and when your book is finished I would very much like to see it, I know of no similar book to this, and it will be of grea interest to my follow actors in England.

I have a feeling that I saw you in the audience on iday evening, and if I did - then atleast I can have claim-dto have seen you - if only at a distance.

You must be great inspiration to young actors in India - they certainly need encouragement when no money is available from central bodies. It is a crying shame when there is such a dramatic heritage in India.

With kindest regards and warmest greetings.

CHRIS HARRIS.

(Chris Harris, Founder member of the Avon Touring Company in Bristol and the Madrigal Players, gave hig one - man performance of KEMP'S JIG in November 1979 in Museum Theatre.)

యీ ప్రముఖ అంగ్లేయ నటుడు యీ పుస్తకంలోని విషయా లకు ఎంత విలువ కట్టినాడో చూడండి.

తను సాధించిన సంచార నాటకరంగంను గూర్చి Simple Travelling Theatre in Andhra అనే పుస్తకాన్ని యింగ్లీషులో అచ్చు వేయించాడు. ఇండియాలోనే కాదు ప్రపంచంలోని నటీ నటులు, క్రిటిక్స్, ఎంతో ఆసక్తితో చదివే అసమానమైన విలువైన పుస్తకం యిది. తెలుగు దేశంలోనే యిట్టి పుస్తకాలకు విలువ కట్టకపోవడం మన దేశం దురదృష్టం. మేకప్ పుస్తకాలు తను వేసిన మేకప్ బొమ్మలతో యింగ్లీషులో 6 పుస్తకాలు, 'వేషానందం' అనే పేరుతో తెలుగులో ఒక పుస్తకం అచ్చు వేయబడినవి. యివేకాక యింకా కొన్ని పుస్తకాలు కూడా ప్రచురించబడినవి. పట్టీ చూడండి.

Educative and Enlightening Books by and about Dr. Chandrasekharam

1. A Short Peep into the Mysterious Theatre World of Dr. Chandrasekharam.

2. Dr. Chandrasekharam.
   Actor - entertainer and Actor - educator.

3. Chandrasekharam Social Dramatist and Spiritual Thinker.

4. Art of Mono-Acting for Pleasure and Profit.

5. 50 years of Stage Activities of Dr. Chahdrasekharam

6. Nataka Bhagavad Geetha.

7. Play - Acting and Self - Realisation.

8. For the Delight of the Elite.
   (Humour & Satire, Pun & Parody)

తెలుగులో అచ్చుఅయినవి

1. నాటకోపనిషత్ - ఏకపాత్ర నాటిక.
2. కర్మయోగం (ఏకపాత్ర నాటిక).
3. వేషానందం.
4. వ్యంగ్యానందం.
5. ప్రశంసలు– అభినందనలు.

అచ్చు కావలసివవి

1. చంద్రశేఖరంగారి డెభై ఏళ్ల నాటక చరిత్ర.
2. మేకప్ ఎలా వేసుకోవాలి.
3. ఆంధ్రలో సంచార నాటకరంగం.
4. నేను తెలుసుకొన్న చంద్రశేఖరం (అభిమానులు వ్రాసిన వ్యాసాల సంపుటి).
5. తను వ్రాసిన నాటికల సంపుటి. .

. బీరువాలో తుప్పు పడుతున్న మిగతా పుస్తకాలు త్వరలో అచ్చు కాకపోతే పురుగులకు ఆహారం అయ్యే ప్రమాదం వున్నది. దేశానికి ఎంత నష్టం అవుతుందో వేరుగా చెప్పాల్సిన అవసరం లేదు. పూర్వకాలంలో తాటాకుల మీద రాసేవారు. వందల వందల సంవత్సరాలైనా వుండేవి. యీ రోజుల్లో కాగితాల మీద రాసినవి త్వరలో ముద్రణ కావల్సిన అవసరం వుంది. తెలుగు దేశంలోని ప్రతి జిల్లాలోను, ప్రతి తాలూకాలోను ఎంతోమంది నటీ నటు లున్నారు. వీరిలో చాలామంది ఎన్నోరకాల స్టేజి అనుభవాలు ఆలోచనలు కలవారున్నారు. ముందు తరం వారికి – ప్రేక్షకులకు కూడా యివి పుస్తకాలుగా రావలసిన అవసరం వుంది. యిందుకు రాసేవారు కావాలి. అచ్చువేసే వారూ కావాలి. అమ్మేవారూ కావాలి కొనేవారూ కావాలి. అధమం ప్రతి పబ్లిక్ లైబ్రరీలో యీ పుస్తకాలు వుండేటట్టు చూడాలి. పుస్తక ప్రచురణ విక్రయం చేసే కంపెనీవారలు పూనుకొంటే యిది సాధ్యం అవుతుంది.

తన పుస్తకాలు యీ రోజుల్లో విక్రయం కావడం కష్టం అని తెలిసి కూడా కాగితాలఖర్చు, అచ్చుఖర్చు, తానే భరించి, విలువైన యిన్ని పుస్తకాలను ప్రచురించిన చంద్రశేఖరానికి ఆంధ్రదేశమే కాక భారతదేశం ఎంతో ఋణపడి వున్నది.

ఈయనలో ఒక లోపమున్నది. పుస్తకాలు అమ్ముడు పోవడా నికి యీ రోజుల్లో అవలంబించాల్సిన పద్ధతులు ఈయనకు తెలియదు. ఎవరైనా చెప్పినా చేయడు. యిట్టి కళా మూర్ఖుడు ఈయన.

ప్రదర్శనలు

తన మానోయాక్టింగ్ ప్రదర్శనలు కొనసాగించాడు. మద్రాసు లోనేకాక ఆంధ్రలోను, తమిళ, కేరళ, కన్నడ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, అస్సాం, బెంగాల్ రాష్ట్రాల్లోని కొన్ని నగరాల్లోను యిచ్చారు. ఈయనను 1929 నుంచి 1985 వరకు బహుపాత్రాభినయ ప్రదర్శనలను యిచ్చి తెలుగు జండా ఎగరవేసినాడు. యీయనను Grand Father of Mono - acting In India అనడం అతియోశక్తి కాదు.

ఏకాంకికలు

నెల్లూరులో వుండగా తనతో సహకరించేవారు వుండేవారు. అది పెద్దనగరం కాదు. ప్రదర్శించడానికి టౌన్‌హాల్ ఒక్కటే అయినా తక్కువ బాడుగకు దొరికేది. ఖర్చులకు కావలసిన వరుమానం జాస్తి కష్టంలేక వచ్చేది.

తెలుగులో ఏకాంకికల ప్రదర్శనలిచ్చే సంఘాలు మద్రాస్‌లో అంతగా లేవు. మద్రాస్‌లోని కొన్ని సభలవారు నాటకపోటీలు ఏర్పాటు చేస్తుంటారు. వాటిలో ఏకాంకికలకు కూడా అవకాశాలు యిచ్చేవారు. యీ తరుణం పురస్కరించుకొని. యీ నగరంలోని కొన్ని సంఘాలవారు ఏకాంకికలను ప్రదర్శిస్తుంటారు. అప్పుడప్పుడు సభలు, సన్మానాలు యిటువంటి సందర్భాలలో కూడా ఏకాంకికలను స్టేజి చేయడం కద్దు.

కాని ఒక వుద్యమంగా ఏకాంకికలను పబ్లిక్ ప్రదర్శనలగా యిచ్చేవారులేరు. వాటిని ఏర్పాటు చేసేవారూలేరు.

మద్రాసులోని పరిస్థితులు వేరు అని తెలుసుకొన్నాడు. తను ఒక సంఘం స్థాపించాలనీ తనతో తోడ్పడేవారి కోసరం వెతకడం ప్రారంభించాడు. యిలా వుండగా:

యీ నగరంలో సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ అని ఒకటి వున్నది. అక్కడ మీ ఏకాంకికల ప్రదర్శన చూడాలని కొంతమంది మెంబర్లు కుతూహలంగా వున్నారు. అని మిత్రుడు టి. చలపతిరావు గారు (మ్యూజిక్ డైరెక్టర్) ఒకరోజు చెప్పినారు. "నాకు ట్రూప్ లేదు. నేను యివ్వలేను. ముఖ్యంగా ప్రతిభకల నటి ఒకరు అవసరం అన్నాడు, "చంద్రశేఖరం.

"మా యింటిదగ్గర ఒక యువతి వున్నది. మంచినటి. ఆమెను మీకు పరిచయం చేస్తాను. అప్పుడప్పుడు నాటకాల్లో పాల్గొంటూ వుంటున్నది. సినిమాల్లో వేషాల కోసం ప్రయత్నం చేస్తున్నాది. ఆ అమ్మాయితో నాటికల ప్రదర్శనం తయారుచేయండి" అన్నారు. అలాగే చేశారు యింకకొంతమంది యువకులను చేర్చుకొని ఒక పోగ్రాం తయారు చేశారు. అందులో తను వ్రాసిన 'భలే పెళ్లాం' అనే నాటిక ఒకటి. అందులో ఆ అమ్మాయి చాలా గొప్పగా చలాకీగా నటించింది. ఆనాడు ఆమె నటనా ప్రతిభను గుర్తించిన ఒక ఫిలిం డైరెక్టర్ రెండు మూడు రోజుల్లోనే తను తీయబోతున్న కొత్త ఫిలింలో ఒక ముఖ్యపాత్రకు యీ యువనటిని ఎన్నుకొన్నారు. మొదటిసారిగా ఆమె సినీమాల్లో నటించే అవకాశం రావడం తన ప్రదర్శనలోను, తను వ్రాసిన నాటికలోను కావడం చంద్రశేఖరానికి ఎంతో సంతోషం కలిగించింది. తర్వాత యీ ట్రూప్ గూడూరులో డ్రామా కాంపెటిషన్‌లలో 'దొంగాటకం'లో ప్రదర్శించిన యీ యువ నటికి మొదటి ప్రైజు వచ్చింది. తర్వాత విజయవాడలో విజయ మహల్ సినిమా హాల్లో ఒక ఆదివారం వుదయం యీట్రూప్ నాటికల ప్రదర్శనం యిచ్చింది. అక్కడ కూడా యీ అమ్మాయి నటనను ప్రేక్షకులు మెచ్చుకొన్నారు.

యీ యువనటి ఎవరో కాదు. యిప్పటికి మూడుసార్లు జాతీయ అవార్డు పొందిన 'ఊర్వశి' శారద యీమె.

కొన్ని తెలుగు సినిమాలలోను అనేక తమిళ సినిమాల్లోను నాటకాల్లోను పాల్గొని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొన్న 'మణిమాల' అనే తెలుగు ఆమె కూడా ఆ రోజుల్లో చంద్రశేఖరంతో యింగ్లీషు తెలుగు నాటికలలో పాల్గొని ఎంతో సహకరించింది. అమె తండ్రి కోకా సాంబశివరావుగారు యిచ్చిన ప్రోత్సాహం మరువలేనిది. తర్వాత వుద్యోగాలు వ్యాపారాలు చేసే కొంత మంది యువనటులతో అప్పుడప్పుడు బయటవూళ్లలో ప్రదర్శనలిచ్చాడు. యిందులో ముఖ్య నటులు : వి.నాగరాజారావు, భాస్కర్. స్త్రీపాత్రలు వేసినవారు : లక్ష్మీకాంతమ్మ, సీతాదేవి, మీనాదేవి.

ఒక పురుషపాత్ర, ఒక స్త్రీపాత్ర గల, నాటికల ప్రదర్శనలు అనేకములు తమిళ, ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్ రాష్ట్రాలలోని కొన్ని నగరాల్లోను ఢిల్లీలోను, యిచ్చారు. వీటిల్లో కూడా తనతో యీ ముగ్గురు స్త్రీ పాత్రలు నటింపారు. యీలా ఒక నటుడు ఒక నటి కలిసి ప్రదర్శనలిచ్చి ఒక నూతన నాటక ప్రదర్శన రీతిని సృష్టించి సాదించినది చంద్రశేఖరం ఒక్కరే.

మద్రాసులో ప్రదర్శనలివ్వడానికి యిక్కడవున్న కొంత మంది నటులను తన పార్టీ ప్రదర్శనాలలో పాల్గొనమని కోరినాడు. ఒక్కరూ సాహసించలేదు.

తనతో కలవరు. ఎన్నెన్నో కారణాలు వుంటాయి. ఏమి. చేయాలోతోచలేదు. నిరుత్సాహం కలిగింది.

టి. నగర్‌లో డాక్టర్ 'గాలి బాలసుందరరావుగారు' వుండేవారు పాండీబజార్లోని తమ క్లినిక్ పక్కనే రెండు వందలమంది కూర్చో

కలగిన హాల్ నిర్మించి అందులో గదిసెట్టింగ్ స్టేజి, లైటింగ్, మైక్ వీటితో కూడిన ఒక చిన్న స్టేజి తయారుచేశారు. వారు కొన్ని నాటకాలు వ్రాశారు. వాటిని అందులో వేయించారు. యితరుల నాటకాలకు దాదాపు వుచితంగా యీ హాల్ యిచ్చేవారు. కొంతమంది యువతీ యువకులకు నటనలో ప్రతిభ పొందేందుకు అవకాశాలు కల్పించారు, వారితో ఏకాంకికలు ప్రదర్శించే 'రెపర్టరీ' ప్రారంభించాలని చంద్రశేఖరం తలచారు. కాని యిది జరగలేకపోయింది. వేలకొలది అభిమానులను దుఃఖసాగరంలో ముంచి యీ మహామనీషి 'డాక్టర్ బాలసుందరరావుగారు' చనిపోవడం యీ నగరవాసుల దురదృష్టం.

చంద్రశేఖరం పార్టీ ప్రదర్శించిన నాటికలలో తరచుగా వేయబడినవి. విశ్వనాధకవిరాజుగారి 'దొంగాటకం', అపశ్రుతి తన 'భలే పెళ్లాం' యితర నాటికలు :

తను వ్రాసిన 'అతనా, యితనా', 'బంగారు బొమ్మ', 'భలేనటన' పాటలు పద్యాలతో కూడిన 'నాటకహింస' (కంట్రాక్టు నాటకాల ప్రదర్శనలలోని పద్ధతులను వెక్కిరిస్తూ నెల్లూరు డి శ్రీరాములుగారు రచించిన విచిత్ర వ్యంగ్యనాటిక). సంసార సంబంధమైన వినోద కథలు సున్నితమైన హాస్యం. వాడుక భాషలో సంభాషణలు, నటీ నటుల నటనా సామర్థ్యం, ఐక్యత, మానవత – యివీ చూడవచ్చిన ప్రేక్షకులను ఆకర్షించి ఆనందింపచేసినవి. యీలా ఏ బృందమైనా యీవిధంగా సాధించవచ్చును" అంటాడు చంద్రశేఖరం.

కొని ? ? ?

మేకప్

చంద్రశేఖరం మద్రాసుకు వెళ్లడం ప్రపంచంలో ఎవ్వరూ చేయని ఒక నూతన కళా సృష్టికి దారి తీసింది. అంతకు ముందు మానోయాక్టింగ్‌లో వేస్తూ వుండిన వివిధ వేషాలతో పాటు మదన్ మోహన్ మాలవ్యా, నెహ్రూ, మహాత్మాగాంధీ వేషాలు వేసి దర్శన మిచ్చే వారు. అప్పుడప్పుడు కొన్ని సందర్భాలలో టంగుటూరి ప్రకాశం పంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు, కందుకూరు వీరేశ లింగం, యన్. జి. రంగా, తాపీ ధర్మారావు, మోస్తరు వేషాలు వేసి ప్రేక్షకులకు దర్శనమిచ్చి ఆశ్చర్యం, ఆనందం కలుగ చేసి నారు. కొన్ని తెలుగు పత్రికల ద్వారా యీ విషయాలు చాలా మందికి తెలిసి పోయినది. వారిలో ఆంధ్రులైన వి. కుటుంబరావుగారు ఒకరు. వీరికి మద్రాస్ మైలాపూర్‌లో 'ఫొటో ఆర్ సెంటర్' పేరుతో ఒక ఫొటోస్టుడియో వున్నది. ఫిల్మ్‌రోల్ డెవలప్ చేయించుకొని కాపీలు ప్రింట్ చేయించు కోవడానికి ఆ స్టుడియోకు చంద్రశేఖరం ఒకరోజు వెళ్లి, మూడవ రోజు కాపీలు తీసుకోవడానికి అక్కడికి వెళ్లినాడు. కుటుంబరావుగారు కాపీలు యిచ్చి రసీదు వ్రాయ డానికి పేరు అడిగినారు. పేరు విని "నెహ్రూ, గాంధీ వేషాలు వేసేది మీరేనా? చాలా సంతోషం. నాకు ఒక ఆలోచన తట్టింది. మీకు వీలు చూచుకొని ఒకరోజు మధ్యాహ్నం 2, 3గంటల మధ్య దయచేసి రాకోర్తాను. ఆ టైంలో నాకు తీరికగా వుంటుంది. ఒక ముఖ్యమైన విషయం మనమిద్దరం మాట్లాడుకోవాలి 'అన్నారు. అది ఏమయి వుంటుందో అని ఆశ్చర్య పడుతూ చంద్రశేఖరం వచ్చే శాడు.

రెండు రోజులైన తర్వాత కుటుంబరావు గారిని కలుసుకోడానికి వెళ్లినాడు. ఎంతో మర్యాదగా ఆహ్వానించి వారు యీలా అన్నారు.

"చంద్ర శేఖరం గారూ, మీరు వేసిన గాంధి నెహ్రూల బొమ్మలు పత్రికలలో చూచి ఆశ్చర్యపడ్డాను.

యీ దేశంలోని యితర దేశాల్లోని కొంతమంది ప్రఖ్యాత పురుషులవలె మీరు ఇంకా కొన్ని వేషాలు వేయండి. వాటిని నేను ఫొటోలు తీస్తాను. ఒక నూతన కళ సృష్టించినట్టు అవుతుంది. యిక్కడనే నా ప్రైవేట్ గదిలో మేకప్ చేసుకోవచ్చును" అన్నారు. యిది విన్న చంద్రశేఖరానికి ఎంతో ఆనందం కలిగింది. దీనితోపాటు ఎన్నో ప్రశ్నలు కూడా. యిది సులభ సాధ్యమైనది కాదు. ఆ ఆ వేషానికి సరిపోయే విగ్గులు మీసాలు, గడ్డాలు, దుస్తులు కావాలి. ఫొటోలకు అయితే అనుభవంగల వేరే మేకప్ ఆర్టిస్టు అవసరం. ఏమి చెయ్యాలో తోచలేదు. కుటుంబరావుగారికి కృతజ్ఞత తెలిపి "అయినా, ఫొటోలకు ఎంతమాత్రం తృప్తిగా మేకప్ చేయగలనో నాకు సందేహంగా వుంది" అన్నాడు. 'భయపడకండీ. ఒకసారే కాదు, అవసరమైతే 5,6 సార్లు ఫొటోలు తీస్తాను' అని వారు ప్రోత్సాహించారు. చంద్రశేఖరానికి ధైర్యం వచ్చింది 'ఫొటోలు తీయడానికి తను చెప్పినట్లు తృప్తిగా మేకప్ చేయగల వ్యక్తి కోసం ప్రయత్నం చేసి, సంపాదించుకొని వస్తాను" అని చెప్పి తిరిగి తన కృతజ్ఞత తెలియచేసి వచ్చేశాడు.

'జెమినీ స్టుడియోలో మేకప్ అసిస్టెంటు 'రాము' వున్నాడు. అతను మీకు పనికి వస్తాడు' అని ఒక మిత్రుడు సలహా యిచ్చాడు. ఆయన్ను కలుసుకొని విషయమంతా చెప్పిన వెంటనే ఆయన అంగీకరించారు. తన మేకప్ సామగ్రితోనే కుటుంబరావుగారి స్టూడియోకు వచ్చి మేకప్ చేసి ఫొటో తీయడం పూర్తి అయ్యేంత వరకు వుండి వెళ్లేవారు. యీలా దాదాపు పది వేషాలకు మేకప్‌చేశారు. మీసాలు గడ్డాలు క్రీప్ హేర్‌తో తయారుచేసి అంటించేవారు ఒక్కొక్క వేషానికి గంటన్నర రెండు గంటలు పట్టేది. 'ఐడ్‌స్టిక్' వేషానికి తల వెంట్రుకలుకూడా యీలాగే చా చాక్యంగా క్రీప్ హేర్‌తోనేచేశారు

యిందుకు దాదాపు మూడుగంటలు పట్టింది. యితని సహకారం మరువ లేనిది. యింతలో ఏదో ఫిలిం కంపెనీ వారినుంచి పిలుపు వచ్చింది. ఆయనకు తీరిక లేకపోయింది. 'మీ దయవల్ల నేను కొన్ని కొత్త అవియాలు తెలుసుకో గలిగినాను. మీకు నా కృతజ్ఞతలు తెలుపు కొంటున్నాను. మూడు నెలలయిన తర్వాత మిమ్మల్ని కలుసు కొంటాను.' అని చెప్పి వెళ్లినారు.

అప్పటికి తీసిన ఫొటోల బ్లాకులు చేయించి చంద్రశేఖర్ ఒక చిన్న పుస్తకం అచ్చు వేయించాడు. అది చూచి మెచ్చుకొన్న డాక్టర్ సూరి భగవంతంగారు "యింకా కొంతమంది మహానుభావుల వేషాలువేయండి. మేకప్ కళకు ప్రాధాన్యత యిచ్చినవారు అవుతారు అన్నారు." చంద్రశేఖరం ఆనందంతో పొంగిపొయ్యాడు.

కుటుంబరావుగారికి కూడా వుత్సాహం జాస్తి అయింది. వేరే మేకప్ ఆర్టిస్ట్ కోసం ప్రయత్నం చేయండి. యింకా కొన్ని ఫొటోలు తీస్తాను" మీ మానో యాక్టింగ్ ప్రదర్శనలతో మీ అంతట మీరే వేసుకొంటారు కదా. యింతలోవాటి ఫొటోలు తీయవచ్చును అన్నారు.

చంద్రశేఖరం తనంతటతనే మేకప్ వేసుకొనడం ప్రారంభించాడు.

జాస్తి పరికరాలు అవసరంలేక, మిూసాలు, గడ్డాలతోనే సరి పెట్టుకోగల కొంతమంది ప్రఖ్యాతుల వేషాలు కూడా వేసుకొన్నాడు, మహాత్మాగాంధి వేషానికి తలగుండు కొట్టించుకొన్నాడు. రామకృష్ణ పరమహంస వేషానికి రెండు మూడునెలలు జుట్టు పెంచుకొన్నాడు.

యింకా కొన్ని ఫొటోలు తయారైనవి.

టి నగర్‌లో భద్రారావు అనేవారు ఒకరున్నారు. నాటకాలకు, సినిమాలకు మేకప్ వేస్తుంటారు. వారిని గూర్చి ఎవరో తర్వాత చెప్పి

నారు. చంద్రశేఖరం వారిని కలుసుకొని అప్పటికి తీసిన ఫొటోలను చూపి యింకా కొన్ని వేషాలు వేయాలని కోరిక కలిగింది. మీరు సహకరించాలి అని కోరాడు. "ప్రసిద్ధ పురుషుల వలె నేను యింతవరకు ఎవరికీ మేకప్ చేయలేదు. అవకాశాలు కూడా రాలేదు. నాకు సంతోషంగా వుంది". అని వారు అంగీకరించారు యీ విషయం కుటుంబరావుగారికి చెప్పినారు. వారు సంతోషించి "మీకు వీలు చూచుకొనిరాండి. తిరిగి ప్రారంభిస్తాం" అన్నారు. కొన్ని రోజులైన తర్వాత మళ్లీ వేషాలు వేయడం ఫొటోలు తీయించుకోవడం మొదలు పెట్టినాడు చంద్రశేఖం.

భద్రారావుగారు చాలా సరదా మనిషి. సినిమాల్లో మేకప్ చేసేవారు చాలా మంది వీరికి తెలుసును. కావలసిన విగ్గులు కొన్ని వారే తెచ్చేవారు. కొన్నిటిని చంద్రశేఖరం స్వయంగా స్వంత ఖర్చుతో తయారు చేయించు కొనేవారు.

చాలా ఫొటోలు తీసిన తర్వాత కుటుంబరావుగారు తన ఫొటో స్టుడియోను తన కుమారులకు అప్పగించి యిక్కడికి 12 మైళ్ల దూరంలో వున్న ఒక గ్రామంలో కొన్ని ఎకరాల స్థలం కొని అక్కడ ఒక యిల్లు కట్టుకొని స్థిరపడి వ్యవసాయం ప్రారంభించారు.

దేశ విదేశ ప్రజల మెప్పుపొందిన యీ ప్రత్యేక కళలో యింకా కొన్ని సాధనలు చేసి యింకా కొన్ని వేషాలు వేసి ఫొటోలు తీయించు కోవాలి అని తర్వాత కొన్ని సంవత్సరాలకు చంద్రశేఖరానికి అవేశ పూరితమైన కోరిక కలిగింది. ఫొటోలు అంత శ్రద్ధగా ఎవరు తీస్తారు? వ్యాపార రీతిలో ఫొటోస్టుడియో వారికి ట్రైం వుండదు తగు లైటింగ్, కెమెరా సరిచేసుకోడానికే గంటపైన అవుతుంది అలోచనలో పడ్డాడు. రోజులు జరిగే కొద్ది ఆందోళన జాస్తి అవుతూ వచ్చింది.

టి. నగర్‌లో లోడీఖాన్ వీధిలో 'సుబ్రహ్మణ్యం' అని ఒకరున్నారు డాక్యుమెంటరీ సినిమాలే జాస్తిగా తీస్తూవుంటారు చాలా నెమ్మదిమనిషి. వారితో చంద్రశేఖరానికి అంతకు ముందు కొంత పరిచయం వుండినది. వారి వద్దకు వెళ్ళి తను వచ్చిన పని తెలిపినాడు. వారు దయతో అంగీకరించారు. భద్రారావుగారు మేకప్ చేయడానికి ఒప్పుకొన్నారు. కొన్నిటికి కావలసిన ప్రత్యేక విగ్గులను, గడ్డాలను చంద్రశేఖరం తనే తయారు చేయించు కొన్నాడు. వారిద్దరి సహకారంతో మరి కొంత మంది ప్రఖ్యాతుల వేషాలు, కొన్ని స్త్రీ వేషాలు సిద్ధమైనవి.

చంద్రశేఖరానికి ఆనందం పొంగిపోయింది. అప్పటి ప్రెసిడెంట్ జ్ఞాని జైల్‌సింగ్ వేషం వేయాలని ఒకరోజు కోరిక పుట్టింది. గడ్డం, మీసం తయారు చేయించుకొని, కోటు పైజామా కుట్టించుకొని. తలపాగాకు తగిన గుడ్డ కొనుక్కొని తన మేకప్ చేసుకున్నాడు, అద్దంలో చూచుకున్నాడు. తృప్తిగా వుండినది.

ఉస్మాన్ రోడ్డులో ఫొటో స్టుడియో వున్న శివన్నారాయణ గారు యీ వేషం ఫొటో తీసినారు యిది చూచినవారు ఆశ్చర్య పడారు. తర్వాత తన ఎనభైవ ఏట (1984లో) యీ రోజుల్లో ప్రచారంలో వున్న కొంతమంది ప్రముఖుల వేషాలు వేయాలి అని సంకల్పం కలిగింది. వీటికి విగ్గులు, మీసాలు అవసరం. ప్రఖ్యాత విగ్ మేకర్ శ్రీ చౌదరిగారు ఈయనకు అంతకు ముందు తెలిసినవారు. నాగార్జున నగర్‌లో స్వంత యిల్లు. వారి యింటికి వెళ్ళి వారితో వచ్చిన పని ఏమిటో తెలిపినాడు. ఇందిరాగాంధి, సత్యసాయిబాబా వేషాలకు విగ్గులు, రజనీష్ వేషానికి అవసరమైన బట్టతల విగ్గు, గడ్డం, శంకరాచార్యుల వేషానికి గడ్డం తయారుచేశారు. చంద్రశేఖరం యింటికే వీరు వచ్చి మేకప్ కూడా చేసినారు. చిన్న కెమెరాతోయింట్లోనే ఫొటోలు తీయడం జరిగింది.

వీటిలో ఇందిరాగాంధీ, శంకరాచార్యుల వేషాలు చాలా గొప్పగా రావడం చూచిన వారికి ఎంతో అశ్చర్యం వేసింది. యివి ఆ ఆ అసలు మనుష్యుల ఫొటోలు కావు అనుకోవడం కష్టం అని ఎంతోమంది అన్నారు కూడా చూచినవారు. యిండియాలోను యితరదేశాల్లోని నలుభై మంది ప్రఖ్యాత పురుషుల స్త్రీల వేషాల బొమ్మలతో THE MAGIC OF PORTRAIT MAKE-UP అనే పేరుతో ఒక పుస్తకం అచ్చు వేయించినారు.

యిట్టి నూతనకళారూపాన్ని సృష్టించి యిన్ని వేషాలు వేసినవారు భారతదేశంలో ఈయన ఒక్కరే కావడం ఆంధ్రుల అదృష్టం. మన దేశానికే కాదు ప్రపంచానికే యిది ఒక నూతన కళా కానుకగా భావించాలి. యీ మేకప్ ఫొటోల ఎగ్సిబిషన్‌లు ఢిల్లీ, బొంబాయి, హైదరాబాద్, నగరాల్లోను, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, తమిళనాడులోని తిరువిరుపల్లిలోను మద్రాస్ నగరంలో ఆరు సార్లూ, యింకా కొన్నిచోట్ల విద్యా సంస్థలలోను ఏర్పాటు చేయబడినవి.

తమిళనాడు ప్రభుత్వంవారు ఎగ్మూర్‌లోని తమ మ్యూజియం ఎగ్సిబిషన్ హాలులో 10-9-81 నుంచి వారం రోజులు యీ ఫొటోల ఎక్సిబిషన్ ఏర్పాటు చేసి ఈయనను సత్కరించారు.

ఢిల్లీలోని సంగీతనాటక అకాడమీ వారు 12-12-82 నుంచి 15-12-82 వరకు లలితకళా అకాడమీ ఆర్ట్‌గ్యాలరీలో మేకప్ ఫొటోలను ప్రదర్శించారు వాటిని చూచిన ఢిల్లీలోని కొంత మంది ప్రఖ్యాత కళాకారులు ప్రాతలో తెలిపిన మెప్పులు దేశానికి ఒక పెన్నిధి.

ఢిల్లీ దూరదర్శన్ కేంద్రములో మూడుసార్లు, బొంబాయి కేంద్రంలో రెండుసార్లు, మద్రాసు, శ్రీనగర్ కేంద్రాలలో ఒక్కొక్క సారి చంద్రశేఖరం మేకప్ వేసుకొనే పద్ధతులు ప్రసారింపబడినవి.

ఆంధ్రప్రభుత్వవారుగాని, అంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ వారుగాని యిట్టి కళను ఆదరించకపోవడం, కృషి, ఫలితాలను ఏవిధంగా గుర్తించక ఉపయోగించుకోక పోవడం ఆంధ్రుల దురద్రుష్టమే కాక, సిగ్గుచేటు అన్నవారున్నారు.

ఢిల్లీ దూరదర్శన్ వుదయం, ప్రసారం కోసం చంద్రశేఖరం సంక్షిప్తనాటక చరిత్ర 15 - 2 - 88న బొంబాయిలోని ఒక యూనిట్ వారు వీడియో తీసినారు. యిందులో యీయన తన 84 వ ఏట మహాత్మాగాంధి, రవీంద్రనాథ్ టాగూర్, యం. జి. రామచంద్రన్ గార్లవేషాలు వేసి ఆశ్చర్యం కలుగచేశారు.

యీ వీడియో తీసిన వారు తెలుగు వారు కాదనడంలో ఆశ్చర్యం లేదు.

కొన్ని ప్రశంసలు

మద్రాస్ హైకోర్టు ముఖ్య జడ్జీలు డాక్టర్ పి. వి. రాజమన్నార్ గారు, టి. రామప్రసాదరావు గారు. ప్రస్తుతం పాండిచ్చేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా వుంటున్న డాక్టర్ కే. వెంకట సుబ్రహ్మణ్యం గారు యిచ్చిన అభిప్రాయాలు చదవండి.

P. V. Rajamannar, D. LITT. L. L. D. MLL.,
Chief Justice of Madras (Retd.) **30th March 1963**

My dear Chandrasekharam,

Many thanks for your booklet "Man with Many Faces" which you were kind enough to give me. You know that I have always admired you for many things, for your single-minded devotion to the Theatre Art, for your high talents in acting, and for your mastery of the Art of Make-up. This publication of yours gives only a brief account of your genius and of the most

interesting stage - art of make - up. The several pictures in the booklet, representing you in the make - up of several well - known personalities and types of persons seen in daily life, amply reveal your genius in this direction.

The booklet, however, leaves me with a feeling of sadness because your genius, though well - appreciated by art lovers who happen to witness a demonstration, has not received the recognition which it deserves, from the State or the Institutions set up by the State for cultural activities.

I look forward to a much more larger volume dealing with the art of make-up and your personal experiences in this field. Ofcourse, I expect the book to more profusely illustrated.

I have also one suggestion to make, namely, that you should bring out a children's edition of the book dealing with make-up. Mimic talent is latent in every boy and girl, and educationists over the world today are agreed that this talent should be developed. Your book will fulfil a real need in this direction.

I congratulate you on your publication, and trust that your achievements in the future will far surpasst that you have been able to do so far.

With kind regards,

Yours sincerely

P. V. RAJAMANNAR

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌వారు మేకప్ ఫొటోలను 1979 సెప్టెంబరు నెలలో వారం రోజులు మద్రాసులోని పి.సి ఆర్ట్ సెంటర్‌లో ప్రదర్శించారు. యీ సందర్భంలో యిద్దరు ప్రముఖులు పంపిన వుత్తరాలను చదవండి.

T. Rama Prasada Rao,
Chief Justice

High Court Buildings.
Madras - 600 001.

Dear Tiru Surendran,

I am happy to receive your letter of the 20th September, 1979 in connection with the exhibition, which you are arranging of the Photographs of Dr. Chanara Sekharam, as an artist. It is but fitting that you have undertaken such an exhibition. The caption given to the plaque which you have prepared to publicise and the 65 disguises of Dr. Chandrasekharam would thri anyone who is interested in art and culture. I was wondering whether I was witnessing in the plaque Dr. Radhakrishnan or Dr. Zakir Hussain or Mahatma Gandhi. In fact it is Dr. Chandrasekharam. This is what real disguise means and what an artist can do to bring out his real merit and his prowess.

. I have known Dr. Chandrasekharam and I always found in him that simplisity and nobility which are absent in an artist of that repute. His affectionate approach to his friends is by itself a feature which is not generally present in well-known people of culture

I am happy that you are propagating the message of live culture through the plaque and the photographs your exhibition is bound to be successful.

Yours sincerely,

T. RAMA PRASADA RAO

To

Sri T. Surendran, Organ sing Secretary,
Akhila Bharatiya Vidyarthi Parishad, - Madras - 17

Dr. Venkata Subramanian is a great educationist and is now Vice Chancillor of Pondichery University.

Dear Tiru Surendran,

Thank you for your letter of 20–9-1979.

It will be no exaggaration to say that Dr. Chandra sekharam is one of the pioneers of stage play in this country. He is one of those dedicated few who have, by dint of merit is enriching stage acting for over half a century. No wonder, he has been acclaimed far and wide as a great exponent of the drama.

It is very appropriate that you are exhibiting the make-up photographs of Dr. Chandrasekharam to the public

I am sure the exhibition will be a feat for the eye. as well as the mind .

I send my regards and greetings to Dr. Chandra-sekharam.

Yours sincerely,

K. Venkata Subramanian

యిట్టి గొప్పకళకు తగిన ఆదరణ, ప్రచారం, గుర్తింపులేక పోవడం విచారించాల్సిన విషయం.

ముందు ముందు ఏ యితర దేశస్తుడో యీ చంద్రశేఖరం విషయాలు తెలుసుకొని, గుర్తించి ,ఏదో విధంగా వుపయోగించుకోవడం జరగవచ్చును. అప్పుడు మనం కళ్లు పూర్తిగా తెరచుకొందాం, "మావాడు చంద్రశేఖరం" అని గొప్పగా చెప్పుకొందాం. పొగడ్దాం. గర్వించుకొందాం. జయంతి వుత్సవాలు జరుపుకొందాం. డాక్యు మెంటరీలు తీద్దాం మనం తెలుగువారమనిరుజువు చేసుకొందాం.

రష్యా యాత్ర

భావకవిత పల్లె పాటల ప్రసిద్ధ గాయని శ్రీమతి వింజమూరి అనసూయాదేవి వ్రాసిన యీ వ్యాసం మొదట చదవండి. బహుపాత్రాభినయ బహు వేషరచనా నిపుణులైన డాక్టర్ చంద్రశేఖరం గారి మేకప్ ఫొటోల ఎగ్జిబిషన్ ఒకటి 22-12-66న మద్రాసు త్యాగరాయనగర్‌లోని కేసరి హైస్కూల్లో ఏర్పాటు చేస్తున్నామనీ, కార్య నిర్వాహక వర్గంలో నన్నొక సభ్యురాలిగా ఉండమని, ఆంధ్ర ప్రముఖులొకరు నన్నడిగారు. అరే! మన చంద్రశేఖరం గారిని గౌరవం చేస్తుంటే, అ కమిటీలో నేను ఉండకపోతే ఎలాగ? అనిపించి అత్యంతానందంతో వెంటనే 'సరే' అన్నాను. కమిటీ అధ్యక్షులు కళాతపస్వి పద్మశ్రీ నాగయ్యగారు.

చంద్రశేఖరం గారంటే నాకు గౌరవమే గాక చెప్పలేని 'ఎడ్మిరేషన్' కూడా. ఆయన వట్టి నటుడే కాదు, గట్టి మేకప్ ఎక్స్‌పర్టు మాత్రమే కాదు, ఆయనొక మహావ్యక్తి. అర్థం చేసుకుంటేనే అర్థం అయ్యే వింత ప్రకృతి. అర్థం చేసుకుందామన్నా అర్థం కాదేమో అని భయమేసే వింత వేదాంతం, ఆయన పైకి నిశ్చలమైన నీరు, కాని ఆయన లోపల ఎన్నో ఉపగ్రహాలున్నాయి. ఎన్నో విషయాలు ఆయన చెపుతుంటే శ్రద్ధగా విన్న నావంటి వారికి చంద్రశేఖరం గారి కళా దృక్పథమేదో బాగా తెలుస్తుంది.

సరే, అనుకొన్న ప్రకారము 22-12-66 న చంద్రశేఖరం గారిని గౌరవించే సభ. వారి మేకప్ ఫొటోల ఎగ్జిబిషన్ ఏర్పాటు అయ్యాయి.

ఇంక ఆనాటి మేకప్ ఫొటోల ప్రదర్శన ప్రారంభకులు, కాంగ్రెస్ అధ్యక్షులు, సాహితీపరులూ అయిన శ్రీ. డి. సంజీవయ్య గారు, ఆయన ఉపన్యసిస్తూ "అనేక ఘనకార్యాలు చేసిన డాక్టర్ చంద్ర శేఖరంగారు ఒకే ఒక మహాఅపచారం చేశారు. అది ఆయన ఆంధ్ర దేశంలో పుట్టడమే! ఆయనచేత విదేశాల్లో ప్రదర్శన లిప్పించాలి. అందుకు కృషి ఈనాడే ప్రారంభం కావాలి." అన్నారు. సంకల్ప సిద్ధులైన సంజీవయ్యగారు అన్నమాట ప్రకారం మరు సంవత్సరమే చంద్రశేఖరంగారిని రష్యాకు కళా పర్యటనకు పంపించారు.

చెప్పినట్లే చేశారు సంజీవయ్యగారు. లండన్‌లో వుంటున్న తన మిత్రునికి జాబు రాశారు. భారత ప్రభుత్వం తరఫున యితర దేశాలకు పంపబడే కళాకారుల బృందాలలో యీయన్నూ ఒక మెంబరుగా ఎన్ను కోమని సిఫార్స్ చేస్తూ దీనికి సంబంధించిన మంత్రికి జాబు రాశారు.

యింతలో అనుకొనని విచిత్ర సంఘటన రష్యా యాత్రకు కారణమయింది. ఆనంద్ సినిమా హాలులో ఏదో ఫిలిం చూడాలని చంద్రశేఖరం టికెట్టు కోసం అరగంట ముందుగా వెళ్లి కొనుక్కొని బయటికి వచ్చాడు. ఆ ఆవరణలోనే పక్కన మిద్దె గోడకు తగిలించి వున్న OFFICE OF ISCUS AND READING ROOM బోర్డు చూచారు. సీట్ రిజర్వేషన్ వుందికదా యీ అరగంట అక్కడ కాలక్షేపం చేయవచ్చునని ఆ గదిలోనికి వెళ్లాడు. అక్కడ యింగ్లీషు భాషలో మాస్కోలో ప్రచురించబడిన కొన్ని పత్రికలు టేబిల్ మీద వుండినవి. 'మాస్కో న్యూస్' పత్రిక చదవడం ప్రారంభించాడు. అందులో ఒక వార్త: భారతదేశ స్వాతంత్ర్య యిరవైవ సంవత్సరపు వేడుకలు వుజ్బెకిస్తాన్‌లో వారం రోజులు జరుగుతాయని, యీ సందర్భాన ఏడుగురు సభ్యులు గల ఒక కళాకారుల బృందాన్ని పంపించవలసినదిగా ISCUS అఖిల భారత కౌన్సిల్‌ను కోరడమైనది - అనివుంది. వెంటనే ఒక ఆలోచన తట్టింది. సినిమా చూచి యింటికి వచ్చాడు.

మరురోజే సంజీవయ్యగారికి యీ విషయం జాబు రాశాడు. సంజీవయ్యగారు ISCUS అధ్యక్షులు కే. పి. మీనన్‌గారికి చంద్ర శేఖరాన్ని ఆ బృందంలో ఒక సభ్యుడుగా ఎన్నుకోమని సిఫార్స్ చేయడం, మీనన్‌గారు అంగీకరించడం, వారి ఆఫీస్ నుంచి ఆహ్వానం రావడం జరిగింది. యిది తెలుసుకొన్న తమిళనాడు ISCUS ప్రెసిడెంట్ శ్రీమతి కుమార మంగళంగారు తన కమిటీని సంప్రతించ నందుకు, చంద్రశేఖరం మద్రాస్‌లో వున్నా అతను తెలుగు వాడై నందుకు అక్షేపణ ఢిల్లీకి తెలియజేశారు. కాని వుపయోగం లేక పోయింది. ఆల్ యిండియా లెవల్‌లో సెలెక్షన్ జరిగిందని, ప్రతిభా వంతుడైన మేకప్ ఎక్స్‌పర్ట్‌గా ఆయనను తీసుకోవడమైనది అని జవాబు రావడం ఆమెకు అమితమైన కోపం తెప్పించింది.

యీ విషయంలో సంజీవయ్యగారు ఎంతో శ్రద్ధ తీసు కొన్నందునే చంద్రశేఖరానికి ఉజ్బెకిస్తాన్‌లో పర్యటనేకాక మూడు రోజులు మాస్కోనగరంలో గడపడం, 29 అంతస్తుల హోటల్లో 28వ అంతస్తులోని గదిలో వుండడం, ఆ నగరంలోని కొన్ని ముఖ్య స్థలా లను సందర్శించడం ప్రసిద్ధి చెందిన 'ట్యూబ్' రైలులో ప్రయాణం చేయడం జరిగినవి.

రష్యా నుంచి తిరిగి వచ్చిన తర్వాత చంద్రశేఖరం సంజీవయ్య గారిని కలుసుకొని తన కృతజ్ఞతలు తెలియచేసినాడు. నెహ్రూ వేషంలో స్టేజి మీద దర్శనమిచ్చినపుడు ఒక రష్యన్ యువతి మాల వేయడం, మరొకరు ఆటోగ్రాఫ్ సంతకం చేయించుకొనడం, యీ రెంటి ఫొటోలు SOVIET LAND పత్రికలో పెద్ద బొమ్మలతో ప్రచురింప బడినవని వాటిని చూచి సంజీవయ్యగారు చాలా సంతోషించారని వారి సెక్రటరీ S. K.రావుగారు జాబు రాసినారు. యూనియన్ మంత్రి పదవిలో వున్నా మద్రాసుకు వచ్చినప్పుడు రెండు మూడుసార్లు GUEST HOUSE కు పిలిపించుకొని ఏవేవో మాట్లాడేవారు. సాహిత్య ప్రియుడు కాబట్టి దాశరథి గారిని పిలిపించుకొని సంభాషించేవారు.

యీ సందర్భంలో ఒకసారి చంద్రశేఖరం యిలా అన్నాడు. "మద్రాస్‌లోను, హైదరాబాదులోను, ఢిల్లీలోను మంత్రులుగా వుండి, యిప్పటికీ వుంటున్న వారు కొంతమంది, మంత్రి సింహాసనాలు అలంకరించక ముందు తమంతట తామే నన్ను పల్కరించి నమస్కారం చేసేవారు. కాని పదవులు వచ్చిన ఒక్కరూ నా ప్రతిభను గుర్తించి విలువకట్టి వుపయోగించుకోలేదు. యిది యీ దేశ ప్రజల దురదృష్టం. సంజీవయ్యగారు ఏ పదవిలో వున్నా పాత మిత్రులతోను సాహిత్య కళారంగాల్లోని వారితోను ఒక సామాన్య వ్యక్తిగా ప్రవర్తించే వారు. ఒక బీద కుటుంబంలోని బాలుడిగా చదువుకొనే రోజుల సంగతులు చెప్పేవారు. యితరులు ఏమనుకొంటారో అనే ఆలోచన వారికి లేనే లేదు. యిటువంటి మహనీయుని ఫొటో, పెద్ద సైజులో నా గదిని అలంకరించి వుండడం నా అదృష్టం"

SOVIET LAND తెలుగు పత్రిక 1967 నవంబర్ సంచిక లో ప్రచురించబడిన చంద్రశేఖరం వ్యాసం చదవండి.

ఆంధ్రవటుని సోవియట్ యాత్రానుభవాలు

కళాకారుల ప్రతినిధి వర్గం ఉజ్బెకిస్తాన్‌కు వెళ్ళబోతున్నదనీ, దానిలో

మీరూ వెళ్తారా అనీ ఇస్కన్ కార్యదర్శి నుండి వచ్చిన ఉత్తరం చూసి, నా కళ్ళను నేనే నమ్మలేక పోయాను. ఇరవయ్యవ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగే భారత సంస్కృతీ ఉత్సవంలో పాల్గొనడానికి అది ఉజ్బెకిస్తాన్ వెళ్తోంది. నటునిగా ఎన్నాళ్ళుగానో సోవియట్ దేశానికి వెళ్దామని ఉవ్విళ్ళూరుతున్నాను. కనుక ఆ ఆహ్వానం వెంటనే స్వీకరించాను.

నాతో బాటు యీప్రతినిధి వర్గంలో లక్నో గాయకి బీగం అక్తర్, ఒరిస్సాకు చెందిన గాయకులు రఘునాథ్ పాణిగ్రహి.

ఒడిస్సీ నర్తకి శ్రీమతి సంయుక్త పాణిగ్రహి, నృత్యోపాధ్యాయుడు కెలుచరణ్ మహాపాత్రా, ఢిల్లీ గాయని శ్రీమతిసురేంద్రకౌర్, ఢిల్లీ రచయిత, ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ శివదాన్‌సింగ్ చౌహాన్ వున్నారు. మేము బయలుదేరడానికి ముందు రాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, భారతదేశంలోని సోవియట్ రాయబారి కార్యాలయ సంస్కృతి శాఖ అధిపతి శ్రీ యం. ఐ. దనికోవ్, 'ఇస్కస్' అధ్యక్షుడు, సోవియట్ దేశంలో మన పూర్వ రాయబారి కె. పి. యస్. మీనన్ మాకు దర్శనమిచ్చారు. మాస్కో చేరిన మరునాడు ఓక్స్ ఉప కార్యదర్శి శ్రీ ఇవనోవ్ తమ కార్యాలయంలో మాకు సన్మాన సమావేశం జరిపారు. ఆ సాయంకాలం జరిగిన సభలో మొదటిసారిగా మేము మా ప్రదర్శన లిచ్చాము. సానిక కళాకారుల ప్రదర్శనలు చూశాము. నా మేకప్ ఫొటోల ప్రదర్శన కూడా జరిగింది. క్రెమ్లిన్, భూగర్భ రైల్వే, బాల సంఘ భవనం చూశాక, అర్ధరాత్రి తాష్కెంట్ చేరుకున్నాము.

ఉజ్బెక్ రిపబ్లిక్ అధ్యక్షురాలిని ఉదయం కలుసుకున్నాము. ఆ సాయంత్రం భారత సంస్కృతి ఉత్సవానికి ప్రారంభోత్సవం జరిగింది. భారత - సోవియట్ మైత్రిని వ్యక్తపరిచే ఉపన్యాసాలు జరిగాయి. మాస్కోలోని భారత రాయబారి శ్రీ కేవల్ సింగ్ కూడా ప్రసంగించారు. మా కళాప్రదర్శనలూ, ఆ రోజున ఇంకో భారతీయ బృందంలో అక్కడికి వచ్చిన యామినీ కృష్ణమూర్తి, పద్మిని, రాగిణి, బిస్మిల్లాఖాన్, సునీల్‌దత్, రాజ్‌కపూర్ ప్రదర్శనలు కూడా జరిగాయి.

ఈ ఉత్సవంలో భాగంగా రాజస్తాన్ అనువర్తిత అలంకార కళా ప్రదర్శన, భారత దేశపు బొమ్మల, పుస్తకాల, ఛాయా చిత్రాల ప్రదర్శన, జరిగాయి. ఈ ఉత్సవానికి తాష్కెంట్ నగరం జండాలు మొదలైన వాటితో చక్కగా అలంకరింపబడింది. ఈ పండగ పది రోజుల పాటు జరిగింది. ఒక పార్కు ఇందు కోసం ప్రత్యేకంగా

ధీపాలతో అలంకరింపబడింది. తాష్కెంట్ అన్నది మనకు కొత్త పదమేమీ కాదు. శత్రుత్వాలను విరమింప జేసేస్నేహ స్థావరమని దాని అర్థంకదా! ఉజ్బెక్ కళాకారులు యింతకుముందు భారతదేశానికి వచ్చి, తమ నృత్యగాన ప్రదర్శనలతో మనలను ఆనందింప జేశారు కూడా.

తరువాత మేము ప్రాచీన నగరాలైన సమర్కండ్, బుఖరా లకూ, నూతన నగరాలైన చిర్చిక్, అల్మలిక్‌లకూ, మాస్కో సమిష్టి క్షేత్రానికీ, లెనిన్ సమిష్టి క్షేత్రానికీ వెళ్లి ప్రదర్శన లిచ్చాము. మా ప్రదర్శనలన్నీ ఉజ్బెక్ ప్రేక్షకుల ప్రశంసల నందుకున్నాయి. జవహర్‌లాల్ నెహ్రూ వేషం వేసుకుని నేను రంగస్థలం మీదికి వచ్చినప్పుడు ప్రేక్షకులు ఎంతో సేపు హర్షధ్వానాలు చేసి, మన మహా నాయకుని పట్ల గౌరవాన్ని ప్రదర్శించారు.

సమర్కండ్ మాకు అపూర్వమైన స్వాగతమిచ్చింది. నగరం లోనికి రాక ముందరే డప్పుల వాద్యంతోనూ, నృత్యాలతోనూ మాకు ఆహ్వానం జరిగింది. మా కళాకారులు వారితో బాటుగా కలసి సరదాగా నృత్యం చేశారు.

నలభైఏళ్ళకు పైనుండి నటునిగా వున్న నేను సోవియట్ ప్రభుత్వం ప్రజలకు పట్టణాలలోనే గాక, గ్రామాలలోనూ సాంస్కృతిక వినోదాలను కల్పిస్తుండటమూ, కళాకారుల నైపుణ్యాభివృద్ధికి వారికి తోడ్పడటమూ సుఖజీవనం కల్పించడమూ గమనించి సంతోషించాను.

నమ్మలేని విజాలు

తాష్కెంటు నగరంలో తనకు జరిగిన రెండు వింత సంఘట నలను గూర్చి చంద్రశేఖరం యీలా చెప్తాడు.

"అది ఆ వూరిలో మా మొదటి ప్రదర్శనం. నెహ్రూ వేషంలో స్టేజి మీద కనబడి రెండు మూడు వాక్యాలు మాట్లాడటమే నా పని. అరగంట ముందే తయారై ఒక బోట కూర్చొని వున్నాను. అందరూ నన్ను - ఆ నెహ్రూను - ఆశ్చర్యంతో చూచి వెళ్తున్నారు. అక్కడ

వున్న ఆ నగర ప్రముఖులు ఒకరు నా వద్దకు వచ్చి గౌరవ పూర్వకంగా ఆ 'నెహ్రూ'కు నమస్కారం పెట్టి నిలుచుకొన్నారు. 'యీయన మీతో మాట్లాడవలెనని కుతూహలంగా వున్నారు. దయ చేసి రాండి' అన్నారు. మా యింటర్ ప్రిటర్‌రు నన్ను ఒక పెద్ద గదిలో నికి పిలుచుకోపోయినారు. ఒక పెద్ద టేబిల్, దానికి నాలుగు పక్కల్లో సోఫా కుర్చీలు. నన్ను ఒకదాని మీద కుర్చోమన్నారు. ఎందుకా అని నేను ఆలోచిస్తుంటే ఆ ఉజ్బెక్ పెద్ద మనిషి ఒక ట్రేలో టీ తీసుకొని వచ్చి, అసలు జవహర్‌లాల్ నెహ్రూ గారు మా నగరం సందర్శించి నప్పుడు కొంచెం ముందుగా వచ్చి యీ గదిలో యీ సోఫా మీదనే కూర్చొని వుండగా వారికి టీ అందచేసే గౌరవం నాకు లభించింది. యీ రోజు యీ నెహ్రూగారికి అలాగే టీ యిచ్చే భాగ్యం నాకు కలిగింది' అన్నారు.

ఎంత! అదృష్టం ఎటువంటి సంఘటన మన దేశం వారు నమ్మరాని యింకొక సంఘటన.

తిరుగు ప్రయాణం విమానంలో తాష్కెంటు నుంచి మాస్కో నగరం చేరి అక్కడ నుంచి ఢిల్లీకి. తాష్కెంట్‌లో Air Port నుంచి విమానం వద్దకు నడచి పోతున్నాను. ఒక చేతిలో Brief case, యింకొక చేతిలో Photo enlarger, బుజం మీద Woollen over cout. యిది జారి పోతుండడం మాకు వీడ్కోలు యివ్వడానికి వచ్చిన ఒక పెద్ద మనిషి నా అవస్థ చూచి నావద్దకు వచ్చి ఆ కోటూ, Brief case తనకివ్వమని అడిగినారు. అతని హోదా నాకు తెలుసును.

నేను 'యివ్వను, యివ్వను', అని అంటుంటే ఆ పెద్ద మనిషి బలవంతాన తీసుకొని విమానం ఎక్కి పైన Rack మీద పెట్టి నవ్వుతూ Shakehand యిచ్చి వెళ్లి పోయినాడు.

అతనెవరోకాదు ఉజ్బెకిస్తాన్ రాష్ట్ర విద్య విజ్ఞాన శాఖల మంత్రి. ఆశ్చర్యం వేసింది.

'రంగజ్యోతి' మాసపత్రిక

నాటక విద్యాప్రణాళిక అనుసరించి 1972లో 'రంగజ్యోతి' పేరుతో చంద్రశేఖరం ఒక మాస పత్రిక ప్రారంభించినాడు. యీ దేశంలోని, యితర దేశాల్లోని ప్రఖ్యాత నటీనటులను గూర్చి, వారి వారి కార్యక్రమాలను గూర్చి, తన అనుభవాలు, ఆలోచనలను గూర్చి,- యింకా ఎన్నో విద్యాకరమైన విషయాలు, కొన్ని నాటికలు యిందులో ప్రకటించేవారు.

ఎనిమిది వందల కాపీలు ముద్రించి, తనమిత్రులకు, నాటకాలకు సంబంధించిన కొంతమందికి పోస్ట్ చేయడం ప్రారంభించాడు. యిలా ఒక సంవత్సరం జరిగింది.

తర్వాత కొంతకాలానికి ఎలెక్ట్రిక్ కరెంట్‌కోత వచ్చినందున అచ్చు ఆఫీసువారు ప్రింట్ చేయలేమన్నారు. 10,12 పేజీలైనావేయమని అచ్చు ఆఫీసువార్ని కోరాడు. యింతలో న్యూస్ ప్రింట్ కాగితాలధర విపరీతంగా పెరిగిపోయింది.

నాటక రంగానికి సంభంధం లేని కొంతమంది అభిమానులు మొదటిలో తమ వ్యాపార కంపెనీల తరఫున అడిగిన వెంటనే ప్రకటనలు దయతో పంపేవారు. ఆంధ్రప్రభుత్వం వారు కొన్ని సంవత్సరాలు పంపి ఆపివేసినారు. విరాళాలు చందాలు పంపినవారు కొద్దిమందే.

యిటువంటి పత్రిక చాలా ఉపయోగకరమని, అవసరమని వ్యాపార రీతిలో ప్రకటించిన ఎడల ఏజంట్ల ద్వారాను చందాదార్ల

ద్వారాను కొన్ని వేల కాపీలు ప్రతినెల అమ్ముడు పోతాయని చాలా ఆదాయం వుంటుందని కొంతమంది సలహా యిచ్చారు. యిది ఆయనకు నచ్చలేదు. గుమాస్తా, అటెండర్, ఆఫీసుకు ప్రత్యేకస్థలం, లెఖలు చూచుకోవడం, పత్రికలు కట్టలు కట్టించి ఏజంట్లకు రవాణా చేయడం - ఎంతో శ్రమ కష్టాల పని. అడ్వర్టైజుమెంట్లకు యితర వూళ్లకు తరచుగా పోవడం కష్టం. అందువల్ల పాత పద్ధతే కొనసాగించాలనుకొన్నాడు. పేజీలు తగ్గించాడు నాటకాల విషయాలకు వినోదదాయకమై నట్టి రచనలకు ప్రాముఖ్యత యివ్వడం మొదలెట్టినాడు. ఇలా వుంటుండగా పత్రికా నిర్వహణకు అకాడెమీ కార్యక్రమాలు కొన్నిటిని కొనసాగించడానికి ధనము వచ్చేందుకు తోడ్పడే రెండు సంఘటనలు జరిగినవి. యివి మొదట ఎంత ధైర్యమిచ్చినవో తర్వాత అంత నిరుత్సాహం, బాధ కలిగించినవి.

మొదటిది

హైదరాబాద్ నగరంలో ఒక పెద్ద కంట్రాక్టర్ వున్నాడు. కోటీశ్వరుడు, సాంస్కృతిక కార్యక్రమాలకు డబ్బు విరివిగా ఖర్చు పెట్టే వాడని పేరు తెచ్చుకొన్నారు.

ఆయన పినతండ్రి చంద్రశేఖరం డ్రామాపార్టీలో చాలా సంవత్సరాలు పాల్గొని, నటనా కౌశల్యాన్ని పెంపొందించుకొని, తర్వాత సినిమా ప్రపంచంలో ప్రవేశించి డబ్బు, పేరు, ప్రఖ్యాతలు సంపాదించుకొన్నాడు. నటనలో చంద్రశేఖరం తన గురువు అని గర్వంతో చెప్పుకొనేవాడు.

యిది తెలుసుకొన్న ఆ కంట్రాక్టర్ తన పినతండ్రి పేరట అవార్డుగా చంద్రశేఖరానికి పదివేలరూపాయలు యిస్తానని వాగ్దానం చేశాడు. పత్రికలో యీ వార్త ప్రకటింప చేశారు. ఒక సభ ఏర్పాటు చేసి ఆ రోజు బహుకరిస్తానని చంద్రశేఖరానికి 26 - 5 - 83న జాబు వ్రాసినారు. పత్రికకు అకాడమీ కార్యక్రమాలను యీ ధనాన్ని

వుపయోగించుకొనవచ్చునని యీ అమాయక నటుడు సంతోష పడ్డాడు. చంద్రశేఖరం ఆ కంట్రాక్టర్‌గారికి యీ విషయం జ్ఞాపక పర్చుస్తూ తర్వాత రెండు జాబులు కూడాపంపినాడు.

ఆయనగారు అయిదుసంవత్సరాలైనా యింతవరకు సమాధానం యివ్వలేదు. (యింతవరకు కూడా 1988) చంద్రశేఖరానికి నిరుత్సాహం కలిగింది.

రెండవది.

యింతకన్నా ఘోర సంఘటన ఒకటి 1984లో జరిగింది. హైదరాబాద్‌లో ఒకరు వున్నారు. ఆయన పెద్దవకీలు. 2,3, హోటళ్ల అధిపతి. కోటీశ్వరుడు అంటారు. నలభైఏళ్లకు పైగా చంద్రశేఖరానికి మిత్రుడు. హైదరాబాద్ వెళ్లినప్పుడు తరచుగా వారి యింటికి వెళ్లి కలుసుకొని వచ్చేవాడు. ఆయన బాగా ఆదరించేవారు కూడా. 25-12-1983 న హైదరాబాదులో చంద్రశేఖరానికి జరిగిన ఒక సన్మాన సభలో వీరిని ఒక వక్తగా పిలిచారు. తన వుపన్యాసంలో కొండంత ఎత్తున పొగడ్తూ "చంద్రశేఖరం డబ్బు కోసం ఎప్పుడూ పాకులాడలేదు. ఎంతో కష్టపడుతూ తన యనభైవ వయసులో కూడా కష్టపడుతూ తన కళా కార్యక్రమాలను సాగిస్తున్నాడు అయనకు ఎనభైవేల నిధి బహూకరించడం అవసరం, అన్నారు తర్వాత తన అధ్యక్షత కొంతమంది నగర ప్రముఖులతో కమిటీ. ఏర్పాటుచేసినారు. చంద్రశేఖరం కళా ప్రతిభ, సేవల, గుర్తింపుగా కళాప్రపంచంలో అతని అంతస్తుకు తగినట్టు గౌరవించాలి అని ఒక సభ ఏర్పాటు చేసి ఆరోజు యాభైవేలనిధి బహూకరించాలి అని నిర్ణయించుకొన్నారు. వసూళ్లు సావెనీర్‌కు అడ్వర్‌టైజ్ మెంట్లు సంపాదన ప్రారంభించారు.

19.6.1984 న రవీంద్ర భారతి హాలులో వైభవంగా సభ ఏర్పాటు చేశారు.

పూర్ణకుంభంతో ఆయనను హాలులోనికి పిల్చుకొని వెళ్లినారు. స్టేజి మీద కూర్చొపెట్టి ఆనాటి వుత్సవానికి ముఖ్య అతిథి బొంబాయి నుంచి వచ్చిన హరీంద్రనాథ్ చటోపాధ్యాయ చేత పూల కిరీటంతో అలంకరించారు. 50 వేలు యిస్తున్నామని సభికులకు తెలిపి అప్పటి మంత్రి హరిరామ జోగయ్య చేత ఒక పళ్లెం అందచేశారు.

సభ ముగిసిన తర్వాత హోటల్‌కు వెళ్లి చూచుకొంటే యిరవై వేల రొక్కం, ముప్పైవేలకు ఒక చెల్లని చెక్కు, వుండినవి. 'హిందూ', యితర యింగ్లీషు తెలుగు దినపత్రికలలో యాభైవేలు యిచ్చినట్లు వార్తలు వచ్చినవి. గౌరవం, పబ్లిసిటీ, కమిటీ అధ్యక్షులకు లభించింది. వాహినీవారి "పెద్ద మనుష్యులు" సినిమా జ్ఞాపకం వస్తుంది. మద్రాసు నుండి హైదరాబాదుకు రానూ పోనూ ఖర్చులు, తన భోజన ఖర్చులు కూడా తానే భరించుకోవలసి రావడం, యిది సన్మానావమానం అంటాడు చంద్రశేఖరం.

యీ విషయాలన్నీ 'రంగజ్యోతి' పత్రికలో ప్రచురింపబడింది. అధ్యక్షులుగాని, ఏ మెంబరుగాని ఆక్షేపణ తెలుపలేదు. సమాధానం యివ్వలేదు. తర్వాత అడ్వర్టైజ్‌మెంట్ల ఛార్జీల వసూళ్ల ద్వారా పది వేల దాకా వసూలయిందని తెలిసినది. ఆ డబ్బు ఏమైనదో అదీ తెలియదు.

యీ కమిటీ అధ్యక్షులు జనతా పార్టీ నాయకులు శ్రీ.టి. బాబుల్ రెడ్డిగారు. అప్పుడు రాజ్యసభ మెంబరు కూడా. రమణా రెడ్డి అవార్డు వాగ్దానం చేసి వాక్ దహనం చేసిన కంట్రాక్టరు శ్రీ టి. సుబ్బ రామిరెడ్డిగారు. కామిడి యాకర్ కీ రిశేషులు టి.వి. రమణారెడ్డి స్వర్గంలో ఏడుస్తూ వుండక పోతాడా? వాగ్దానాలు వాక్‌దహనాలు అయినవి. యీ రెండు సంఘటనలు చంద్రశేఖరాన్ని ఎంతో క్రుంగ దీసినవి. ఆరోగ్యం మరల దెబ్బతిన్నది. అయినా ఆధ్యాత్మిక చింతన గలవాడు కాబట్టి నిరసన తెలపలేదు. విధికి లోబడినాడు.

అయినా చలించలేదు. ఆత్మానందంతో జీవిస్తున్నాడు. అవార్డ్‌లు దానం చేయడం ఒక వేడుక సరదా, అయిపోయినట్టుంది కొంత మందికి ధన సంపాదన కూడా, అంటారు.

"లోగుట్టు పెరుమాళ్ళకే ఎరుక"

యిట్లుండగా 1985 అఖరులో అచ్చుఆఫీస్ టి. నగర్ నుంచి 8 కిలో మీటర్ల దూరం వున్న సాలిగ్రాంకు మార్చినారు. అంత దూరంలో పోవడం రావడం కష్టం.

వీటి అన్నిటిని బట్టి ఎంతో బాధపడి విధిలేక పత్రికా ప్రకటన 1985లో ఆపుకొన్నాడు. "నా దేహంలోని జ్యోతి వెలుగుతుండే వరకు యీ 'రంగ జ్యోతి' వెలుగుతూనే వుంటుంది" అని గర్వంతో అనేవాడు. కాని యిది జరగక పోవడం యీయన్ను యింకా క్రుంగ దీసింది. ఆరోగ్యం మరీ దెబ్బతినింది. రెండు నెలలు మంచలో వుండాల్సివచ్చింది. యింక కొంత విశ్రాంతి తీసుకోమని బంధువులు ముఖ్య స్నేహితులు సలహాలు యిచ్చారు కళాకార్య క్రమాలు నా తపస్సు అన్నాడు. కొంచెం తగినా. ఏదో ఒక పనిజరపక పోతే నా ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుంది. నా కళాశక్తి నాకు బలం యిస్తుంది అన్నాడు యీ కళా మూర్ఖుడు.

యింతలో హైదరాబాదులో 1985లో జరిగిన World Humour Conferenceకు ఆహ్వానం వచ్చింది. ఒక బంధువును తోడుగా తీసుకొనివెళ్ళి ఆ సభలలో ప్రదర్శనలిచ్చి వెలిగేట్లు మెప్పిం పొంది మద్రాసుకు తిరిగి వచ్చినాడు. యిక 'రంగజ్యోతి' పత్రికకు అడ్వర్‌టైజ్‌మెంట్ల విషయంలో కొన్ని విశేషాలు తెలుసు కొందాం.

అడ్వర్టైజుమెంట్లు

'రంగజ్యోతి' మాసపత్రికప్రారంభించిన మొదటి రోజుల్లో కొంత మంది అభిమానులు సంతోషించి మంచి ప్రోత్సాహము యిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో అప్పుడు మంత్రిగా వుండిన వాసుదేవ రావుగారు రంగజ్యోతికి ప్రత్యేక అదరణ చూపినారు. అగ్రింకోర్ పొగాకు కంపెనీ డైరెక్టర్ చిలుకలూరిపేట ఒక కళాభిమాని ఒక వ్యాపారుని చేత వెయ్యి రూపాయలు విరాళము యిప్పించినారు. యితర కొంతమంది మిత్రులు ప్రకటనలు యిప్పించినారు. చంద్ర శేఖరం ఉప్పొంగి పొయ్యాడు. మద్రాస్‌లో అనేక సినిమా కంపెనీ లున్నాయి. వీళ్ళ బొమ్మలు వాటి వార్తలు వేస్తేనే ప్రకటనలు ఇస్తారు అని ఒకరు చెప్పినారు. వరుమానం తగ్గింది. తర్వాత ఒక వార పత్రికలో ఇతర ఊళ్ళలో ఉండే కొంతమంది పత్రికల ఏజంట్లు కమిషన్ మీద అమ్ముతామని వ్రాసారు. కాఫీలు ప్యాక్ చేయడం రైలు స్టేషన్‌లో పార్శిల్ ద్వారా పంపించడం చాలా శ్రమగా ఉండినది. అయినా 3, 4 నెలలు ఇలా చేశారు. కాఫీలు చేరలేదని ఒకరిద్దరు వ్రాయడం ఆశ్చర్యం కలిగించింది. కొంతమంది ఏజంట్లు సినిమా అడతారల బొమ్మ కవరు పేజీ మీద వేయించండి. కొంచెం సినిమా వార్తలు కూడా వ్రాయండి. రెండు వందలు, మూడు వందలు కాఫీలు కూడ అమ్మగలను అని వ్రాసారు. నాటక రంగ విషయమే తప్ప రాజకీయ వార్తలుగాని, సినిమా వార్తలుగాని ప్రక టించడం ఈయనకు ఇష్టం లేదు. అందువలన 40 పేజీల నుంచి 24 పేజీలకు తగ్గించాడు. సం॥ చందా 10 రూ॥ అన్నాడు. పత్రిక అందుకొన్న వారు ప్రకటనలు విరాళాలు పంపించవలసినదిగా కోరాడు. మదరాసు నగరంలోని 3, 4 కంపెనీల వారు అడగగానే పంపించే వారు. వీటి కోసం కొంతమంది ప్రముఖ వ్యాపారస్తులను కలుసు

కున్నప్పుడు వారి నిరాదరణ కొంత నిరుత్సాహం కలిగింది. పత్రికను మెచ్చుకుంటూ కళారంగంలోని ప్రముఖులు, మిత్రులు పత్రికలోని విషయాలు చాలా ఆకర్షణీయంగాను, విద్యాదాయకంగాను వినోద దాయకంగాను ఉన్నవని జాబులు వ్రాసినారు. ఇతర ఊళ్ళలోని మిత్రులు ఇద్దరు, ముగ్గురు రూ. 116 పంపినారు. అల్ప సం తోషి అయిన చంద్రశేఖరం పొంగిపోయాడు.

మద్రాసులో కళా ప్రదర్శనలను ఏర్పాటు చేసే సభల వారు ప్రతి సంవత్సరం ఒక సావెనీర్ వేసి ఎన్నో ప్రకటనలు సంపాదించు కొంటుంటారు. చాల డబ్బు మిగులుతుంది. యిది సులభమార్గం అని ఒక మిత్రుడు సలహా యిచ్చాడు. తను అడిగిన వెంటనే సంతో షముగా యిచ్చే ప్రత్యేక అభిమానులు మద్రాసులో అయిదుగురో ఆరు గురో వున్నారు. అది చాలదు. చంద్రశేఖరం ఆలోచనలో పడ్డాడు. సావెనీర్‌కాక .రంగజ్యోతి ప్రత్యేక సంచిక ప్రచురించాలని ప్రకటనలకు ఇతర ఊళ్ళకు కూడ వెళ్ళి ప్రయత్నం చేయాలని సంక ల్పించాడు. కొన్ని ఊళ్ళకు వెళ్ళాడు. పలుకుబడి వున్నవారు తనకు తెలిసినవారు కొన్ని కంపెనీల నుంచి ప్రకటనలను యిప్పిం చాలి. నలుగురైదుగురు యిందుకు దయతో అంగీకరించారు. అక్కడి వారిని ఆశ్రయించి కొన్ని ప్రకటనలు సంపాదించాడు. గుంటూరులో కోట్లమీద వ్యాపారం చేసే పొగాకు కంపెనీలు అనేక ములు ఉన్నవికదా అని అక్కడికి మొదట వెళ్లినాడు. అడిగిన వెంటనే 3, 4 కంపెనీల వారు చెక్కులు అప్పటికి అప్పుడే ఇచ్చినారు. కొంతమంది ప్రొప్రయిటర్‌లను చూడటానికే కష్టం అయినది. కొంత మంది నిరాకరించినారు. ఇటివి జరగడం సహజమే ! కదా.

అయితే ఒక చోట ఒక తమాషా జరిగినది. మరీ పెద్ద కంపెనీ కాని, ఒక ఆపీసుకు వెళ్లాడు. కార్డులోనికి పంపించాడు. ఆ ప్రొప్రయిటర్ బయటికి వచ్చి యీయనను చూచి "మేము ఉదయం నుంచి రాత్రి 9, 10 గం॥ దాకా కష్టపడి సంపాదించేది మీ పత్రిక

కోసమేనా! మీ పత్రిక వలన మాకు ఏమి ఉపయోగం? అని కోపంతో మాట్లాడాడు." నేను ఏదో సమాధానం చెప్పబోతుంటే ఇంతలో ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీస్ జమాన్ కుడి భుజం నుండి వ్రేళ్ళాడే పట్టాతో వచ్చినాడు. వెంటనే అతనిని చూచి చిరునవ్వుతో అతనిని మర్యాదగా లోపలికి పిలుచుకొని పోయినాడు. ఈ సంఘటన చంద్రశేఖరానికి కోపం తెప్పించలేదు. నటుడు తన జీవితంలో విభిన్న పాత్రలు అభినయించాలి కదా. ఆయన అన్నమాటలు నాటకములో ఒక డైలాగ్‌గా భావించి నవ్వుకుంటూ వచ్చివేశాడు.

ఇటువంటివి వ్యాపారాలలో, రాజకీయాలలో జరగడం సహజమే కదా.

ఇక మదరాసులో జరిగిన విచిత్రాలు కూడ చదవండి. 'The national Engineering Co.' అని ఒక పెద కంపెనీ ఉంది. దాని యజమాని ఒక తెలుగు ఆయన ఉన్నారు. బాల మంచివారు. అతనిని కలుసుకోండి. ఆయన తప్పక ఇస్తారు! అని ఒక మిత్రుడు సలహా ఇచ్చారు. అక్కడికి వెళ్లి కార్డు పంపిస్తుండగనే లోపలికి రమ్మన్నారు అని వార్తవచ్చింది. ఆయనను చంద్రశేఖరం చూడడం కలుసుకోవడం ఇదే మొదటిసారి. అయినా కాఫి తెప్పించి ఇచ్చారు. చంద్రశేఖరం చెప్పినది అంతా విని కొన్ని కారణాల వల్ల నేను ప్రకటన ఇవ్వలేను' అని అన్నాడు. చేసిన మర్యాదకు సంతోషించి చేయనిదానికి విచారపడుతు బయటికి వచ్చివేసాడు. ఏమిటో ఆ కారణం.

యస్. మహాలింగం అని మదరాసులో ఒకరు ఉన్నారు. శక్తి గ్రూప్ అని అయన చేతి క్రింద ఎన్నో Industries ఉన్నవి. వారి స్వగ్రామము కోయంబత్తూరు జిల్లాలోని 'పొల్లాచి' 20సం॥ పూర్వము తన దక్షిణ దేశ పర్యటనలో ఆ ఊరికి వెళ్ళి అయనను కలుసుకొని తన Mono - Octing గురించి చెప్పాడు. అప్పటికి అప్పుడే తన అధ్వర్యాన జరుపుతున్న పాలిటెక్నిక్ కారులో పిలుచుకొని వెళ్ళి ఆ

నాటి సాయంత్రమే ప్రదర్శన ఏర్పాటు చేసారు. చూచి సంతోషించారు. తరువాత కొంత కాలానికి మదరాసు వచ్చి ఇక్కడనే స్థిరపడి ఒకరోజు తను వేస్తున్న Mono – Acting ప్రదర్శనానికి ముఖ్య అధితిగా రావలసినది అని చంద్రశేఖరం వారిని కోరినాడు. ఆయన అంగీకరించి వచ్చి ప్రదర్శనం తరువాత ముప్ప తన వెలబుచ్చారు.

తరువాత కొంత కాలానికి రంగజ్యోతి ప్రత్యేక సంచిక ప్రకటనలు అడగటానికి ఆయన ఆఫీసుకు వెళ్ళాడు. Private Secretaries తన కార్డు ఇచ్చాడు. ఆయన అది తీసుకొని వెళ్ళి మహాలింగంగారికి నేను వచ్చిన వార్త తెలిపినాడు. ఆయన నన్ను చూడటానికి నిర్ణా కరించాడట. తరువాత రెండురోజులకు పాల్లాబిలో మదరాసులో జరిగిన ప్రదర్శనలను జ్ఞాపికి తెస్తూ ఒకలేఖ వ్రాశాడు. తిరిగి తరువాత ఆఫీసుకి వెళ్ళాడు. అంతకు ముందు జరిగినట్టే ఈసారి కూడ జరిగినది. ధనవంతులు, కోటీశ్వరులు కొంతమంది ఎప్పుడు, ఎందుకు ఏవిధంగా ప్రవర్తిస్తారో తెలియదు. తరువాత కూడ రంగ జ్యోతి పత్రిక ప్రతినెల ఆయనకు పంపేవాడు.

తన నాటక కార్యక్రమాలను ఒక తపస్సుగా భావించినందు వలన ఎన్ని అడ్డంకులు వచ్చినా తనునే తలచిన కార్యక్రమాన్ని మానుకోలేదు. తనను ప్రత్యేక సంచిక ప్రచురణ నిరాధరణ చేసిన వారి మీద పగలేదు. కాని జరిగిన వాస్తవాలు పత్రికలో పుస్తకాలలో తెలియచేస్తాడు.

మరొక విచిత్ర సంఘటన

మద్రాసు నగరంలోని ఆంధ్రా బ్యాంక్ డివిషనల్ మేనేజరు అప్పుడు శ్రీకృష్ణమూర్తిగారు. వారికి మంచి పలుకబడి ఉన్నది. పత్రికను మెచ్చుకున్నవారిలో ఈయన ఒకరు. కళావాహిని అనే తెలుగువారి సభకు అధ్యక్షులుగా ఎన్నో చక్కని కళా కార్యక్రమాలు ఏర్పాటు చేసేవారు. వారిని ఆశ్రయించాను. వారు దయతో అంగీకరించి బ్యాంక్‌లోని ఒక గుమస్తాకు 5, 6 పేర్లు చెప్పి ఆయనను ఆ కంపెనీలవారి వద్దకు పిలుచుకొనిపోయి తన మాటగా అడ్వర్టైజ్‌మెంట్లు ఇప్పించమన్నారు. అందులో 3 కంపెనీలవారు హోల్‌సేల్ నూనె వ్యాపారస్తులు. మొదట ఏల్చూర్ కంపెనీ, యాదాళం. కంపెనీవారి వద్దకు పిలుచుకొని పోయినారు. వారు ఇద్దరు అప్పటికి అప్పుడే చెక్కులు ఇచ్చినారు. తరువాత ఇంకొకరి వద్దకు పిలుచుకొని పోయినారు. అది చాల పెద్ద కంపెనీగా తోచింది. 3, 4 ఫోన్ టేబిల్ మీద ఉన్నవి. ఆ వ్యాపారస్తునితో వీరు పత్రిక ఒకటి ప్రచురిస్తున్నారు. ఒక ప్రకటన యివ్వమని బ్యాంక్ మానేజర్‌గారు చెప్పి పంపించినారు. అయన నన్ను ఉద్దేశించి 'మీరెవరో నాకు తెలుసును. కాని అడ్వర్టైజ్‌మెంట్ ఇవ్వను' అని నిర్మొహమాటంగా చెప్పినారు. అంతకు ముందు చంద్రశేఖరం అయన్ను చూచినవాడు కాదు. ఆ గుమస్తాకు ఆశ్చర్యం వేసింది. తరువాత కొంతకాలానికి ఆ వ్యాపారస్తుడు కళలకు సాహిత్యానికి పోషకుడు అని ఒక మిత్రుడు చెప్పాడు. అయన ఆరోజు అంత కఠినంగా మాట్లాడినారో చంద్రశేఖరానికి తెలియకుండా అయినా లెక్కచేయలేదు. అప్పటినుంచి అయనకు రంగజ్యోతి పత్రిక పంపించడం ప్రారంభించాడు. తన మానోయాకింగ్ ప్రదర్శనకు ఒకసారి ఆహ్వానం పంపాడు. అయన వచ్చి పూర్తిగా చూచి వెళ్ళిపోయినాడు. తరువాత కొన్ని సభలలో ఇద్దరు కలుసుకొనేవారు 12 సం॥ పత్రిక పంపినా 10/- రూ చందాగాని, విరాళంగాని అడ్వర్టైజ్‌మెంట్ ఒకటైనా ఇచ్చినవాడు కాదు. అయినా చంద్రశేఖరం లెక్కచేయలేదు.

అంతటితో ప్రత్యేక సంచికకు అడ్వర్టైజ్‌మెంట్‌లు అడగటం మానుకున్నాడు. వచ్చిన వాటితోనే ఒక ప్రత్యేక సంచిక ముద్రించాడు. ఎంతో విలువైన వ్యాసాలు కొంతమంది ప్రముఖులచేత వ్రాయించి కొని ప్రకటించాడు. వానిని చదివినవారు. కొంతమంది చంద్ర శేఖరంను శ్లాఘిస్తూ జాబులు వ్రాసారు కూడా.

ఏదయిన ఒక మంచి కార్యం మొదలెట్టినప్పుడు అనేక అటం కాలు రావడం సహజం అని తెలుసుకొని తన పత్రికను కొనసాగిం చడం ప్రారంభించాడు. తరువాత కూడ ఇతర ఊళ్ళలో కొంతమందిని ఆశ్రయించినప్పుడు వారిచేత కూడ ఇట్టి అవమానాలు జరిగినా వాటిని లెక్కచెయ్యడం మానివేశారు. ఒకచోట ఒక ఆయన పూజలకు యజ్ఞాలకు, గీతోపన్యాసాలకు డబ్బు ఖర్చు పెడితే పుణ్యం వస్తుంది. నేను చచ్చిపోయినా తరువాత నాకు స్వర్గంలో తావు వస్తుంది. నాటకాలకు డబ్బు ఖర్చు పెడితే పాపం వస్తుంది అని చెప్పడం కూడ జరిగినది. అవునండి, నిజమేను మీరు ఈ విషయం ప్రజలకు బోధిస్తే దేశానికి మేలుచేసినవారు అవుతారు, అని చంద్రశేఖరం ఎమత్కరించి తనలో తాను నవ్వుకుంటూ వచ్చేశాడు. తరువాత 1985 లో నిర్వహణ మానివేసి బంధ విముక్తుడైనాడు.

ఆంధ్ర ప్రభుత్వంవారు ప్రకటనలు కొంతకాలం యిచ్చేవారు. అప్పుడప్పుడు మానివేశేవారు. మానివేసినపుడంతా హైదరాబాద్‌కు వెళ్ళి Information Department డైరక్టరును అడ్వర్టైజ్‌మెంట్ లకు సంబంధించిన అసిస్టెంటు ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్ను కలుసుకొని 'ఏమండి యిలా చేస్తున్నారే ఇది కళకు సంబంధించిన పత్రిక. దీనికి ప్రత్యేక అదరణ ఇవ్వవలసిన భాద్యత మీకు ఉంది. అని కోరెవాడు ఆ ఉద్యోగస్తులు చక్కగా అదరించేవారు అలాగే చేస్తామనేవారు. మద్రాస్‌కు వెళ్ళి ఒక అప్లికేషన్ పెట్టండి' అనడం అప్పుడప్పుడు ఇవ్వడం జరిగింది.

యిలా ఉంది ప్రభుత్వం ఆదరణ.

మీ పేరు చేర్చి పంపుతుంటాము అని, చెప్పినారు. కొంతకాలం అలాగే పంపినారు. తరువాత ఛీప్ మినిష్టర్‌గా వచ్చిన ఒకరు (చెన్నారెడ్డి గారనుకొంటాను) అన్ని పత్రికలకు ప్రకటనలు ఆపివేయండి అని వుత్తరువు చేశారట. ప్రభుత్వ పద్ధతులు విచిత్రంగా ఉంటవి. ఒక ముఖ్యమంత్రి వస్తాడు. కొన్నిటిని చేయమంటాడు. కొన్నిటిని వద్దంటాడు. "తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పత్రికలకు ప్రకటనలు ఇచ్చే విషయంలో N.T రామారావుగారు ప్రకటనలు ఇచ్చే విధానాన్ని పూర్తిగా మార్చివేసినారట. కళల విషయంలో చాల మార్పులు తెచ్చినారట. ఇది చాలామంది కళాకారులకు అసంతృప్తి కలిగించినవి అని వినికిడి.

అసూయ - నిర్లక్ష్యం

సృష్టిలోనే కొంతమందికి అసూయ, ఈర్ష్య వుండడం సహజం కాబోలు. దేవుళ్లు, బుషులలో కూడా వున్నట్టు కొన్ని పురాణాల్లో కథలలో వింటుంటాం. రాజ్యాధిపతుల విషయం సరేసరి, యీ నాటి రాజకీయుల విషయం చెప్పవలసిన అవసరమే లేదు. యీ రోజుల్లో రచయితలు, సంగీత విద్వాంసులు, నృత్యకారులు కొంత మంది - బహిరంగ పత్రికలలో కూడా జవాబులకు ప్రతి జవాబులు వెల్లడించడం, మనకు తెలిసినదే. కాని నటులు యింత స్థితికి దిగ జారినట్టు కనబడదు. లోలోపల చెలరేగే మంటలు యితరులకు వ్యక్తం కాకుండా అణచు కొనేటట్టుంది. పత్రికలకు జాబులు వ్రాసినా స్టేజి నటుల విషయంలో వారు ప్రకటించడం అనుమానం.

నేనూ నటుడినే. కొన్ని సందర్భాలలో నాకూ కొన్ని దుర్బుద్ధులు పుట్టుక రాకపోలేదు. మద్రాసుకు తరలి వచ్చిన తర్వాత - బహుశా 1960 నుంచి కాబోలు ఆధ్యాత్మిక చింతన వుండడం వల్ల నాకు నేనే ప్రశ్నించుకొనేవాడిని. దీనివల్ల నాకు ఏమి లాభం ? వారు 'ఒకవిధంగా గొప్పవారైతే నేనూ యింకొక విధంగా' అని తృప్తి పడే వాడిని. ఎవరికీ ఏ విధంగానైనా హాని చేసే పనులు నాకు తెలిసి నేను చేయలేదు. అని చెప్పగలను.

కాని నాకు హాని చేయబూనిన వారు, చేసినవారు లేకపోలేదు, అవి తాత్కాలికంగా నాకు ధననష్టం, మనోబాధ కలిగించినవి. కాని నా నటన దీక్షను నేను కొనసాగించడం ఆపలేకపోయినవి.

1969లో విశాఖపట్నంలో వుండగా నా ప్రత్యేకాభిమాని భూషణదాస్‌గారు నన్ను అప్పటి ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

కే. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ వారికి పరిచయం చేసి నా శక్తి సామర్థ్యాలను విద్యార్థుల కోసరం వినియోగించు కోవడం అవసరం అని సలహా యిచ్చారు. వారు అంగీకరించి పక్కనే వున్న రిజిస్ట్రార్‌తో నా మేకప్ ఫొటోల ఎగ్సిబిషన్, నా మానోయాక్టింగ్ ప్రదర్శన, నాటకాభిమానుల కోసరం ఒక ఉపన్యాసం ఏర్పాటు చేయమని చెప్పి నారు. రిజిస్ట్రార్‌గారు యూనివర్సిటి నాటక విభాగం డైరెక్టరుగారు మంత్రి (యింటిపేరు) శ్రీనివాసరావుగారికి యీ విషయం తెలిపి, ఖర్చులు ఎంత అవుతుందో తెలపమన్నారు. ఆ మొత్తం మంజూర్ చేసి డైరెక్టర్‌కు అందచేశారు. తేదీలు యితర ఏర్పాట్లను గూర్చి మాట్లాడానికి నేను ఆ డైరెక్టర్ రెండు మూడు సారులు కలుసు కొన్నాము. యిద్దరం అన్నీ నిర్ణయం చేసుకొన్నాము. కాని ఆ ప్రారంభ తేదీకి రెండురోజుల ముందే ఆ డైరెక్టర్ హైదరాబాద్ వెళ్లారని, వారం రోజులయిన తర్వాత తిరిగి వస్తారని తెలుసుకొని ఆందోళన పడ్డాను. ఆశ్చర్యము వేసింది. అప్పటికి 10, 12 రోజుల నుంచి హోటల్లో కాచుకొని వుండిన నాకు ముందుగా ఎందుకు తెలపలేదో దేవుడి కెరుక. యిక వుపయోగం లేదని మద్రాసుకు బయలుదేరి వచ్చాను. దీనివల్ల నాకు దాదాపు మూడు వందల రూపాయలు నష్టం కూడా కలిగింది.

నా కార్యక్రమాలు యూనివర్సిటీలో జరిపితే నాకు పెద్ద పేరు వస్తుందని, వారికి వుండే ఖ్యాతి తగ్గి పోతుందని యూనివర్సిటీలో కార్యక్రమాలు అపివేయడానికి మార్గం తోచక వారిని విశాఖపట్నం నుంచి వెంటనే వెళ్లిపోమన్నారట అక్కడికే, వెంకటేశ్వరరావుగారు.

ఆ ముందు రోజుల్లో కూడా వెంకటేశ్వరరావుతో కొన్ని అనుభవాలు యిబ్బందులు కలిగించిన సందర్భాలు వున్నవి, అంటాడు చంద్రశేఖరం.

1954వ సంవత్సరంలో చంద్రశేఖరం తెలంగాణాలోని వరంగల్ జిల్లాలో ముఖ్య పట్టణమైన హన్మకొండలో కొన్ని ఏకాంకిల ప్రదర్శనలు ఏర్పాటు చేశాడు. ప్రస్తుతం తెలుగు సినిమాలలో ప్రఖ్యాత నటిగా రాణిస్తున్న శ్రీమతి నిర్మలగారు, యీ వెంకటేశ్వర రావు గారు ముఖ్య పాత్రధారులుగా ముద్దుకృష్ణగారు రచించిన టీ కప్పులో తుఫాన్ అనే నాటిక విజయవాడలో ప్రదర్శించేవారు. వారి నిద్దరిని హన్మకొండలో ఆ నాటికను ప్రదర్శించవలసినదిగా కోరాడు. యిద్దరూ అంగీకరించారు. నిర్మలగారు రెండురోజుల వచ్చారు. మరురోజే వెంకటేశ్వరరావు గారి నుండి గుండె ఆగేట్టు టెలిగ్రాం వచ్చింది.

Suffering fever - Cyclonic weather - Regret not starting.

కాని నిర్మలగారు చాలా గొప్ప నటి. రెండు రోజుల్లో వేరే నాటికలు చంద్రశేఖరంతో ప్రాక్టీస్ చేసినారు. 23-10-54 న జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. కృష్ణస్వామి అయ్యంగారి అధ్యక్షతన అనుకొన్న తేదీన ప్రదర్శన జరిగింది. ఆ టెలిగ్రాం, ప్రదర్శన అచ్చు నోటీసు రెండూ చంద్రశేఖరం పాత ఫైళ్లలో యిప్పటికీ వున్నవి. నిర్మలగారి సహకారం మరువలేనిది. వెంకటేశ్వరరావు గారి ద్రోహం కూడా.

అయినా యిది యింతటితో మరచిపోయి విశాఖపట్నం వెళ్లినప్పుడతను యీ కుర్రవాడిని పలుకరిస్తూ వుండేవాడు చంద్రశేఖరం. హైదరాబాద్‌లో ఏ. ఆర్. కృష్ణ అనే వారున్నారు. నాటక రంగ విషయంలో ఎంతో కృషి చేసినవారు. చంద్రశేఖరంకు యీయన అంటే చాలా ప్రేమ. అయినా ఆయన హైదరాబాద్‌లో చంద్రశేఖరం జరుపుతుండిన కార్యక్రమాల్లో అంతగా వుత్సాహం చూపేవారు కాదు. తన రాజ్యంలో చంద్రశేఖరానికి పేరు ప్రఖ్యాతులు రావడం యిష్టం లేదు కాబోలు.

చంద్రశేఖరానికి వీరివల్ల కలిగిన సంఘటన ఒకటి చెప్పాలి.

కాంగ్రెస్ ప్రభుత్వంలో భాట్టం శ్రీరామమూర్తిగారు మంత్రిగా వుండినప్పుడు నాట్యవిద్యాలయం ఒకటి పెట్టి యీ కృష్ణగారిని ప్రిన్సిపాల్‌గా నియమించారు. 1983లో కాబోలు చంద్రశేఖరం హైదరాబాదులో వుండగా ఆ స్కూలుకు వచ్చి విద్యార్థులకు హిత బోధ చేయవలసినదిగా కృష్ణగారు అహ్వానించారు. తేదీ టైం చెప్పి నారు. బికడ్‌పల్లిలోని ఆ స్కూల్‌కు చంద్రశేఖరం వెళ్లినాడు. ఆయన అక్కడ లేడు. ముందు హాల్‌లో వున్న గుమాస్తాలు తమకు ఏమీ తెలియదని చెప్పి దగ్గరలో వున్న కృష్ణగారి యింటికి ఫ్యూన్ ద్వారా కబురంపినారు. ఆ ప్రముఖుడు ఏ స్థితిలో వున్నాడో మంచం మీద పడుకొని వుండి క్లాసుకు పిలుచుకు పోమన్నాడు. ప్రభుత్వపు హూదాలో వున్న తను తన ఆహ్వానం మేరకు వచ్చిన యీయనను కలుసుకొని ఆదరించడం తన హోదాకు తక్కువ అనుకొని నాడు కాబోలు. ఆ ఫ్యూన్‌ను యీ మహానటుడిని క్లాసుకు పిలుచుకో మన్నాడు. చంద్రశేఖరం ఎంతో బాధపడినా లెక్కచేయక తనే క్లాసుకు వెళ్లి విద్యార్థులను కలుసుకొని ఏదో హితభోద చేసి వారి మెప్పుపొంది వచ్చినాడు. జరిగిన అవమానాన్ని వెంటనే మరచిపోయి నాడు.

సంస్కృతి గలిగిన గొప్పవారు కొందరు దేశంలో లేకపోలేదు. ఎవరిని ఎలా ఆదరించాలో వారికి తెలుసును. యీలాటివి కూడా చంద్రశేఖరం అనుభవాల్లో కొన్ని వున్నవి. వాటిలో ఒకటి.

1967లో చంద్రశేఖరం ఢిల్లీ నగరంలో కొన్ని వారాలు వుండినాడు. P.B.I. లో ఉద్యోగి, మిత్రుడు వేమరాజు భాను మూర్తిగారి యింట్లో యీయన బస. ఆఫీసులో తన దగ్గరికి పాత్ర కేయులు వస్తూ వుండేవారు. వాళ్లలో కొంతమందితో దక్షిణాదిలో వుండే గొప్ప నటుడు. మేకప్ స్పెషలిస్టు. ఒకరు తన అతిధిగా వుంటు న్నారని చెప్పుకొనేవారు. వారిలో యిద్దరు నన్ను కలుసుకొన్నారు: City In Today అని చంద్రఖశేరాన్ని గూర్చి కొంచెం గొప్పగా ఒక

యింగ్లీషు దినపత్రికలో వ్రాశారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా డైరెక్టర్ యిబ్రహాం అల్కాజీగారు అది చదివి తన విద్యార్థులకు మేకప్ డెమాన్స్ట్రేషన్ యివ్వవలసినదిగా చంద్రశేఖరాన్ని అహ్వానిస్తూ జాబు రాశారు. రామకృష్ణపురంలో వుంటున్న బసకు కారు పంపినారు. స్కూల్‌కు వెళ్లిన తర్వాత అల్కాజీగారు ఒక గదిలో చంద్రశేఖరాన్ని కలుసుకొని కొంచెంసేపు సంప్రతించారు. మధ్యలో బిస్కట్టులు, టీ వచ్చినవి. తరువాత ఆ స్కూల్‌లో మేకప్ టీచరు గారు అక్కడికి వచ్చి క్లాస్‌రూమ్‌కు పిలుచుకొని పోయినారు. మేకప్ డెమాన్స్ట్రేషన్ జరిగింది. అంత గొప్ప స్కూల్‌లో అటువంటి వారి ముందు తన మేకప్ పద్ధతులను డెమాన్స్ట్రేషన్ చేయటానికి చంద్ర శేఖరానికి కొంత భయాన్ని కలిగించినది. అయినా సాహసించారు. విద్యార్థులు ఇతర టీచర్లు చాలా ఉత్సాహంతో చూచారు. మీటింగ్ అయిన తర్వాత అల్కాజీగారు చంద్రశేఖరాన్ని పొగడి, యిద్దరూ వుండే ఫొటో తీసిన తర్వాత తిరిగి స్కూల్ కారులో యింటికి పంపి నారు.

యీ రెండు సంఘటనల గూర్చి చదువరులే తమ నిర్ణయం చేసుకోవాలి.

ఆంధ్ర ప్రభుత్వంలో పి. బి. ఆర్. కే. ప్రసాద్ కల్చరల్ అపిర్స్ సెక్రటరీగా వుండినప్పుడు వారు 19-6-84న హైదరాబాద్‌లో జరిగిన సన్మాన సభకు హాజరైనవారు. ఆ ప్రసాద్‌గారు తర్వాత కొన్ని నెలలకు చంద్రశేఖరాన్ని ఒక సభలో కలుసుకొని, మిమ్మల్ని గూర్చి పూర్తి విశేషాలు తెలుసుకోవాలని వుంది. రేపు మీరుంటున్న హొటల్‌కు కారు పంపిస్తాను. మా యింటికి వచ్చి మీ నాటక కార్యక్రమాలను గూర్చి చెప్పండి అన్నారు. అలాగే చేశారు. చంద్రశేఖరం మీద సదభిప్రాయం కలిగింది. మిమ్మల్ని ఏవిధంగా వుపయోగించుకోవచ్చునో ఆలోచించి మీకు తెలుపుతాను అన్నారు. తర్వాత ఒక నెలకు మద్రాసులోని ఒక కార్యక్రమంలో పాల్గొన

డానికి వచ్చినప్పుడు చంద్రశేఖరం వారిని కలుసుకొని ఆ మీటింగ్ అయిన తర్వాత తన యింటికి వచ్చి తన గదిలోని లైబ్రరీని యితర సామాగ్రిని చూడమని ప్రార్థించారు. అప్పటికి రాత్రి 8-30 అయినా ప్రపాద్‌గారు దయతో అంగీకరించి అలా చేసినారు. కాని తర్వాత కొద్ది రోజులకే వేరే ఢిపార్ట్‌మెంటు సెక్రటరీగా బదిలీ చేసినందున ఏమీ చేయలేక పోయినారు.

యీర్ష్య, నిర్లక్ష్యంతో పాటు యిట్టి ప్రేమాదరణలు చంద్ర శేఖరానికి వుత్సాహం బలం చేకూర్చినవి.

ఒక మంత్రిగారి ఆదరణ- యింకొక మంత్రి నిర్లక్ష్యం

తెలుగుదేశం ప్రభుత్వం రాకముందు కడపటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా రామకృష్ణమరాజుగారు కల్చరల్ అఫీర్స్ మినిస్టరు. ఒకరోజు చంద్రశేఖరాన్ని తమ ఆఫీసుకు అహ్వానించి దాదాపు ఒక గంటసేపు గడిపినారు. చంద్రశేఖరం కళాప్రతిభలను గూర్చి కార్యక్రమాలను గూర్చి తెలపమన్నారు. శ్రద్ధతో విన్నారు. మధ్య మధ్య కొన్ని ప్రశ్నలు వేసేవారు. తర్వాత యీలా అన్నారు. "మిమ్మల్ని గూర్చిన కాగితాలబట్టి మాటలబట్టి, నా ప్రశ్నలకు మీరు యిచ్చిన సమాధానాలబటి, నేను గ్రహించినది ఏమంటే "మీరు సామాన్యమైన నటులుకారు. ఎన్నో విధాల ప్రత్యేక కృషి చేసినవారు. యింత వరకు ప్రభుత్వం మిమ్మల్ని ఏవిధంగా ఆదరించినట్లు కనబడదు. మీకు సాంస్కృతిక రంగంలో ఒక ప్రత్యేక హోదా కలిగించి నెలకు రెండువేలకు తక్కువ లేకుండా గౌరవ వేతన యిచ్చి మీ అనుభవాలను ఉపయోగించుకొనవలసిన అవసరం వుంది. మీరుగా అర్జీ పెట్టుకోవద్దు.' ఎవరైనా ప్రముఖుని చేత నాకు పర్సనల్‌గా జాబు వెంటనే వ్రాయించండి" అన్నారు.

తనను అనేకసార్లు పొగడిన మిత్రుడు, పార్లమెంట్ మెంబరు అయిన పి. బాబుల్ రెడ్డిగారికి చంద్రశేఖరం యీ విషయం చెప్పినాడు. ఆ మరురోజే వారు ఒక వుత్తరం వ్రాసి ఒక మిత్రుని ద్వారా మంత్రిగారికి స్వయంగా అందచేశారు.

కాని దాదాపు వారం రోజుల్లోనే ఆ కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది సాంస్కృతిక

మినిస్టర్ అయిన వేగొండి వెంకటరామ జోగయ్యగారు 19-6-84 హైదరాబాదులో అతివైభవంగా జరిగిన చంద్రశేఖరం సన్మాన సభలో Dr. Chandrasekharam's talents and achievements are spectacular అని అతిగా పొగిడి ఆకాశానికి ఎత్తివేశారు.

తెలుగుదేశం పార్టీ వచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం పద్ధతులలోని దుమ్ము దులుపేస్తాం అని ముఖ్యమంత్రి అన్నమాటలు విని (నమ్మిన) చంద్రశేఖరం మంత్రి హరిరామజోగయ్యగారికి బాబుల్ రెడ్డి వ్రాసిన జాబు మీద చర్య తీసుకొనవలసిందిగా కోరుతూ రెండు జాబులు వ్రాసినాడు. ఆ మంత్రిగారి నుంచి ఏ సమాధానం రాలేదు. ఏ చర్య తీసుకొన్నట్టులేదు.

"మంత్రుల మాటలు వినండి కాని నమ్మవద్దు" అంటాడు యీ అమాయక నటుడు.

కళాకారులు కన్నీళ్లు

ముందు పేజీలలో చంద్రశేఖరానికి జరిగిన నిరాదరణ, నిర్లక్ష్యం, వాగ్దానభంగాలు (వీటినే కొంతమంది 'వాక్‌దహనాలు' అనికూడా అంటారు) గూర్చి తెలుసుకొన్నారు. యివి యీయనను అంతగా చెలించేట్టు చేయలేదు. ఎందువల్ల? బహిరంగంగా ఆయన ఏ కార్యక్రమాలు చేస్తున్నా చేసేవన్నీ యీదేహాన్ని ఆక్రమించుకొని వున్న ఆ నటరాజే అని జ్ఞానము, పూర్తినమ్మకం కలవాడు కాబట్టి అందువల్ల ఆ బాణాలు యితని దేహాన్ని పైకి తాకినా లోపలికి చొచ్చుకోలేకపోయి అతని కళాతపస్సును భంగపరచలేక పోయినవి. ఆ బాణాలు వెనక్కువెళ్లి విసిరినవారికే తగిలి వారికి తెలియకుండానే ఎదో హాని కలగచేసివుండే సంఘటనలు కొన్ని జరిగి వుండినా ఆశ్చర్యపడనవ సరంలేదు. అయినా పైకి మానవుడుగా వున్న చంద్రశేఖరానికి ప్రకృతి ప్రభావం తప్పలేదు. అప్పుడప్పుడు నిరుత్సాహం, కోపం, దుఃఖం కలిగించినవి. కన్నీరు కారింది. కాని ఓపికతో భరించి తన తపస్సును కొనసాగించుతూ వచ్చినాడు, యిప్పటికీ వస్తున్నాడు.

మహర్షిగా భావించబడిన విశ్వకవి రవీంద్రనాథ్ టాగుర్ కూడ కొన్ని కష్టాలను అనుభవించవలసి వచ్చినదట.

కళాకారులు తమ కన్నీళ్లు తామే తుడుచుకొంటూ యితరుల కన్నీళ్లు తుడిచేవారు అని అంటారు.

కన్నీళ్లలోని మహాత్మ్యాన్ని విలువను గూర్చి బెంగాలి కవి సుభో టాగూర్ యింగ్లీషులో ఒక గేయాన్ని రచించారు. డాక్టర్ తిరుమల రామచంద్రగారు తెలుగులోకి అనువదించిన యీ రచనను చదవండి.

"ఒకానొక దినం నేను నిర్లక్ష్యంగా అగాధ బాధ సముద్రంలో పడ్డాను. వణుకుతున్న నావేళ్లకు మెరుస్తున్న ఒక వజ్రం తగిలింది.

అది నిశావేదిక మీద నక్షత్రంలాగ మినుకు మినుకు మన్నది.

నేను దానిని బజారుకు తీసుకువెళ్లి ఒక షరాబుకు చూపాను. అతడు దానిని పరిశీలించి ఆలోచనా ముద్రతో "అయ్యా, ఇది సాధారణమైన వజ్రం కాదు. యీలాంటిది నాకు తెలియదు. దీని విలువ కూడ తెలియదు," అన్నాడు.

బజారు నుంచి నేను నెమ్మదిగా ఇంటికి తిరికి వచ్చాను. దారిలో ఆ పల్లెటూరి కవి కనిపించాడు. ఆయనను ఆపి, ఆ వజ్రం చూపించాను.

కవి దానిని చూచాడు. ఒక క్షణం అరిచాడు "ఓ ? ఎంత అదృష్టవంతులండీ మీరు" అని.

మనస్సులోని ఉత్కంటతో ఆయనను అడిగాను. "కవిగారూ ఇదేమిటో మీకు తెలుసా ?" అని

ఆయన గొంతులో ఆశ్చర్యం వినిపించింది "ఇది ఒక హాస్య చతురుని కంటి నుంచి ఒలికిన కన్నీటి చుక్క" అన్నాడు ఆయన.

'దాని విలువ మీకు తెలుసా'? అని అన్నాను.

ఆయన తల పంకిస్తూ అన్నాడు. "ఇది అన్ని స్తోత్రాల విలువలకు అతీతమైనది. దీని విలువను ఇంతవరకు ఎవరూ ఎరుగరు."

అనాటినుంచి నేను ఈ అమూల్యమైన బాష్ప విందునవనే వజ్రాన్ని నా జీవిత సంపుటంలో ఎంతో మెలుకువతో భద్రపరచుకొని తిరుగుతున్నాను.

నా హృదయంలో ఏలాటి అదృష్టాన్ని దాచుకొన్నాను !

ప్రశ్న : సమాధానం :

కొంతమంది అప్పుడప్పుడు చంద్రశేఖరానికి విత్రవిచిత్ర ప్రశ్నలు వేస్తుంటారు. వాటిలో ఒకటి.

ప్రశ్న : మీరు జిల్లా బోర్డు ఆఫీసులో ఉద్యోగములో ఉండినారు కదా. దానికి రాజీనామా ఎందుకు ఇచ్చారు ?

జవాబు : 1940వ సం॥ములోనే నేను గొప్పనటుడిగా నాకు పేరువచ్చి నది. ఎన్నో రాష్ట్రాలలో వివిధ రంగాలలోని గొప్ప ప్రముఖులు ఎంతోమంది నన్ను పొగడినారు, గౌర వించారు. నెల్లూరు వదలి బయట ఊళ్ళకు వెళ్ళినప్పుడు డబ్బు అంత జాస్తిగా మిగలకపోయినా సంఘములో ఒక విధమైన ఉన్నత స్థాయి ఉండేది. శెలవు పూర్తి అయిన తరువాత తిరిగి ఆఫీసులో పని చేయడం, పై అధికారులకు లొంగవలసి ఉండడం, నాకు నామోషిగా ఉండినది. నాటక జీవితంలో స్వాతంత్ర్యము, ఇక్కడ ఒక విధమైన బానిసత్వము, ఎప్పుడెప్పుడు రాజీనామా చేస్తామా అని అను కుంటుండినాను. కాని మా ఇంటిలో వారికి, కొంతమంది మిత్రులకు, ఇది ఇష్టము లేదు. నెల్లూరులోనే ఉండి బయట ఊళ్ళకు తిరగక అక్కడనే ఉండి కళాసాధనను సాగించవలసినదిగా సలహాలనిచ్చారు. ఇలా ఉండగా ఆఫీసు అధికారులు కొంతమంది అప్పుడప్పుడు నిర్భంధించేవారు. ఇదికళాదేవతకు ఇష్టము లేక పోయినది కాబోలు. ఒకరోజు ఉన్నట్టుండి ఒక ఉద్రేకము వచ్చినది. కొన్ని సంవత్సర ములు జీతం నష్టం మీద సెలవు పెట్టి నాటక సంచారములు ప్రారంభించాను.

కొంతకాలము అయిన తరువాత ఆఫీసు అధికారులు వెంటనే ఆఫీసులో చేరవలసినది అని ఒకకఠిన ఉత్తరువు జారీ చేసినారు. దానికి జవాబుగా నేను వ్రాసిన) కళాదేవత నా చేత వ్రాయించిన) జాబు చదవండి.

The Special Officer, Nellore District Board, Nellore

Sir,

In reply to your memo R. C. No. A - 1 - 9980 - 47 dated 21-5-1947, received on 24-5-1947, I beg to state as follows :-

At present I am engaged in an activity which gives joy to the public and to me. I am also able to serve the country in my humble way by enabling the people to enjoy the art which God in His Meroy has endowed me with. Financially too, I am a little better now. I am also supposed to be the pioneer of a new type of dramatic activity, and I have won reputation as a great actor with an individual style, a good make - up artist and a society entertainer.

But still it has its hardships, as the country has not yet recognised it as a useful and necessary work. Now and then I feel that a job - though a dull one - with a fixed income - though too little for my big family- is better, and it would also enable me to live with my people. When I saw the memo, I was in a way tempted to get back to office and live a settled life. A few minutes' reflection made me recall a apart from other things, which I could ignore, the silly, meaning-less and cruel persecution I was put to even in simple routine affairs like casual leave by the Secre-

tary and the President, who was mislead. Pangs of starvation, if it should come to that, are, in my view, preferable to such slavery in such service, which had made me a mental and moral cripple, and kept me in continued misery giving me very little or no time to think of the Almighty and His wonderful creation. I believe it is now time for me to be free from the bonds of service, and continue my work without suppressing my inner urge for self - expression.

I, therefore, request you to consider this as my resignation and accept it with effect from the date from which my leave expires, or earlier as you please.

ఆఫీసు విషయంలోనే కాదు, యితరత్రా కూడా మనస్ను వికల్పమైన పన్నివేశాలు కూడా వుండినవి, అవి కూడా రాజీనామా చేయడానికి కారణము లయినవి.

ప్రజల ప్రేమాభిమానాలు
మంత్రుల నిర్లక్ష్యం
చంద్రశేఖరం

నేను హైదరాబాదులో ఉండగా ఒకరోజు Hernia బాధ కలిగింది. వెంటనే ఆస్పత్రికి వెళ్ళి ఆపరేషన్ చేయించుకున్నాను. 15 రోజులు అక్కడ ఉండవలసి వచ్చినది. అప్పుడు హైదరాబాద్ రాష్ట్రానికి Chief Minister గా ఉండిన శ్రీబూరుగుల రామకృష్ణ రావుగారు నన్ను జాగ్రత్తగా గమనించవలసినది అని ఆస్పత్రి అధికారికి కబురు పంపినారు. తన ప్రైవేటు సెక్రెటరీని 4, 5 సార్లు నావద్దకు పంపినారు. ఒక రోజు రూ 50/- కూడ ఆయన చేత పంపించినారు

అప్పుడు అక్కిరాజు మల్లికార్జునరావుగారు రెడ్డిఉమెన్స్‌కాలేజి ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. నేనంటే వారికి ఎంతో అభిమానం. హైదరాబాదు పోకముందు వారు నెల్లూరులో వకీలుగా ఉండే వారు. చక్కగా ఇంగ్లీషు మాట్లాడేవారు. నెల్లూరులో షేక్స్‌పియర్ నాటకాలు వేస్తుండిన లిటరరీ క్లబ్‌లో మేము ఇద్దరము మెంబర్లము. కొన్ని నాటకాలలో ఆయన భర్త, నేను భార్యగా నటించాము కూడ. వారు ఒక ఫ్యూన్ చేత ప్రతిరోజు ఆస్పత్రికి భోజనం పంపేవారు. అతను సాయంకాలం 5 గంటలదాకా నాకు తోడు వుండి వెళ్ళేవాడు.

L. S. నారాయణరావుగారు హిమయత్‌నగర్‌లో వుండేవారు. 1945లో ఆదోనిలో Central Bank లో Officer గ వుండేవారు. కళాభిమాని. సాహిత్యప్రియుడు. 1946లో నెల్లూరువారైన మజ్జిగ విశ్వనాధరెడ్డి, చంద్రబాల, వీరితో అక్కడ మాడ్రామా పార్టీ ప్రదర్శనలు చూచి మెచ్చుకొని తర్వాత నైజాం రాష్ట్రములో కొన్ని ప్రదర్శనలను ఏర్పాటు చేయించిన మహానుభావులు.

ఆస్పత్రి నుండి విడుదల అయిన తర్వాత నన్ను వారింటికి పిలుచుకొని వెళ్లి నెలరోజులు పోషించారు. ఎంత ప్రేమ! ఎంత ఆదరణ! తర్వాత వారే రైలు టిక్కెట్ కొనియిచ్చి నన్ను నెల్లూరుకు పంపినారు.'

ఆ రోజుల్లో నా మానోయాక్టింగ్ ప్రదర్శనలే నా సంపార పోషణకు ఆధారం. కాని బాలా బలహీన స్థితిలో వుండినాను. ప్రదర్శనలివ్వలేక పోయాను. ఒక మిత్రుడు నాకు ఒక సలహా యిచ్చినాడు. "మనరాష్ట్ర ముఖ్యమంత్రి మన నెల్లూరీయుడు కళాభిమాని అయిన బెజవాడ గోపాలరెడ్డిగారు. నీ పరిస్థితులు తెలుపుతూ Discretionary Grant నుంచి వీలైనంత జాస్తి మొత్తం శాంక్షన్ చేసి పంపవలసినదిగా కోరుతూ అర్జీ పెట్టుకోండి" అన్నాడు. అలాగే 14-6-55న వారికి జాబు వ్రాశాను. కాని వారు అలా చేయనేలేదు. జవాబు కూడా లేదు.

1933 నుంచి యీయనకు నన్ను గూర్చి నా కళలను గూర్చి బాగా తెలుసును. 1936లో పాత మద్రాస్ రాజధానిలో మంత్రిగా వుండినారు. తర్వాత తర్వాత యూనియన్ మంత్రిగా కూడా వుండినారు. నా విశిష్ట కళలను గూర్చి కార్యక్రమాలను గూర్చి బాగా ఎరిగినవారు. ఆ రోజుల్లో వారికి కొన్ని సలహాలు యిచ్చాను. కాని వీటికి విలువ కట్టలేక పోయారు. ఏ విధంగా వాటిని జరిపింప లేదు. యిది ఆంధ్రుల దురదృష్టం.

యీయనే కాదు మంత్రులుగా వుండిన నెల్లూరీయులు ఏ ఒక్కరూ నన్ను వుపయోగించుకోలేదు. సహకరించలేదు. యితర వూళ్లలో ప్రజల ఆదరణను గూర్చి యింకా ఎంతో వ్రాయవచ్చును. మంత్రుల నిరాదరణ, నిర్లక్ష్యాన్ని గూర్చి వ్రాయవలసిన సంగతులు ఎన్నో వున్నవి. కాని ఇప్పటికి ఇంతటితో ముగిస్తున్నాను.

కొన్ని విలువైన ప్రశంసలు

Copy of letter from Dr. S. V. JOGA RAO, M.A. Ph.D., Lecturer in Telugu, Andhra University, Waltair (Dated 14-7-'61)

My Beloved and Esteemed Dr. Chandrasekharam, I received the two pamphlets of your Ranga Jyoti and felt happy as though you are before me I thank you. Yesterday itself I have seen you in Andhra Prabha weekly in disguise. I always think that you are the best man whom I came across. You are not an ordinary man. You are an Angel among men and an apostle on the stage. Your mission is not a simple one as in appears to be. It is something of a Divine design in taking man nearer to Divinity through the medium of art. Oh Noble Soul ! Adieu,

మరొక ప్రశంస

స్థావం వరసింహారావు

(క్యాంపు) మద్రాసు
20-1-42.

ప్రియమైన వి. చంద్రశేఖరంగారికి అభివాదములు.

మహాశయా !

మీ జాబందినది.

మద్రాసులో జరిగిన 11 వ ఆంధ్రనాటక కళా పరిషత్తు సభా కార్యక్రమంలో నడిపించబడిన మీ దొంగాటక ఏకాంక నాటకా భినయాన్ని నా అదృష్టవశాత్తు చూడగలిగాను.

ముమారు పాతిక సంవత్సరాలుగా నా నాటక రంగానుభవంలో కలిగిన నా జ్ఞానతనవు చూపుచేత "వహవ్వా" అని యనపించుకో గలిగిన మీదొంగాటకాభినయ జ్ఞాన్నాత్వానికి ఈర్ష్య పడుతున్నాను.

ఇంతటి యీర్ష్య నాకు కళ్ళు కుట్టినా, మీ మీ అభినయ ప్రసారంలో అందందు విందిన? ఆ మధుర రసాలు నా నీరస సమ యాల్లో అవసరమయ్యే ఆనందం కొఱకు పునరుచ్చారణకు తెచ్చుకో దగినంత తీర్థమంత్రౌషధాల్లాగా వుపకరిస్తున్నాయి.

దొంగాటకంలోని మీ ముగ్గురు మూడు రత్న దీపికల్లాంటి వారు.

అవి కేవలము దీపికలు మాత్రమేగావు. అవి రసజ్ఞ హృద యాంతరాళాల్లో దాచబడియున్న ఎంతటి లోకానుభవాల్నయినా సరే వెతికి వారివారి మనోనేత్రాలకు చూపించి పులకరింపజేసే ప్రభావ, స్వభావ సముజ్వల రత్నదీపిక లంటాన్నాను.

మీ మువ్వురూ ప్రత్యేక ప్రత్యేకంగా ప్రశంసా పాత్రులు. అందులో విశేషంగా మీ మువ్వురి హృదయాలను ఏక హృదయంగా జేసుకొని పాత్రౌచిత్వాను సారంగా ఆనాటకాన్ని అంతటి మాధుర్యంగా నడిపించిన ఆ ఇన్ స్పెక్టరు భూమికలోని మీ నాట్య విశారదత్వానికి నా నిర్మలమైన ధన్యవాదములర్పిస్తున్నాను.

ఇట్లు
భవదీయ స్థానం.

యీ దొంగాటకంలో పాల్గొనిన ముగ్గురు నెల్లూరు వాస్తవ్యులు.
టి. వి. రమణారెడ్డి, నాగరత్నాబాయ్, చంద్రశేఖరం.

మరొక ప్రశంస

1954 సంవత్సరములో చంద్రశేఖరం వరంగల్లులో తన నాటక ప్రదర్శనలు ఇవ్వటానికి వెళ్లిన సందర్భములో కాకతీయ కళా సమితివారు ఒక ప్రత్యేక కరపత్రము ప్రచురించారు. దీనిలో అప్పటికే ఆయన చేసిన కళా కార్యక్రమాలను గూర్చి క్లుప్తంగా ఇలా వ్రాసారు.

చంద్రశేఖరంగారు మేటి నటుడు; మేకప్ విద్యలో అసమాన ప్రజ్ఞావంతుడు, బహుపాత్రాభినయంలో (Mono - Acting) అద్వితీయుడు. ఆలోచనలలో, ఆశయాలలో అభ్యుదయం, నవీనత్వం రిఫైన్‌మెంటున్నవి. నాటకకళ అభివృద్ధి విషయంలో ఎంతో కృషి చేశాడు. 1936లో నాటక విద్యాశాల స్థాపించి విద్యార్థులకు అమెచ్యూర్లకు నటనలో, వేషధారణలో నాటక ప్రదర్శనాలలో పోటీలు జరిపి ఎంతో ప్రోత్సాహమిచ్చాడు. కొత్త పద్ధతులలో నాటక ప్రదర్శనాలను ఇచ్చాడు. నాటకఉత్సవాలు అనేక జిల్లాలలో జరిపినాడు. నాటక లైబ్రేరి ప్రారంభించాడు. నాటక వస్తుప్రదర్శనాలను ఏర్పాటు చేశాడు. ఏకాంకిక నాటికలను, బహిరంగ నాటకశాలలను, ప్రచారం చేశాడు. గ్రామాలలో, ఇతరచోట్ల సామాన్య ప్రజలకు ఎన్నో ఉచిత ప్రదర్శనాలిచ్చాడు. కొద్దిమంది నటీనటులతో, కొద్దిపరికరాలతో ఎక్కడపడితే అక్కడ తాత్కాలిక రంగస్థలం నిర్మించుకొని నాటక ప్రదర్శనల ద్వారా ప్రజసేవ దేశసేవ చేయవచ్చునని బుజువు చేశాడు. ఏన్నోచోట్ల అనేక 'యువకులు' నటనయందు ప్రవేశం, ఉత్సాహం కలిగించాడు. ఎన్నో ప్రాంతాలు తిరిగినాడు. ఎంతో కీర్తి సంపాదించాడు.

వీరి శక్తిసామర్థ్యాలు వీరి ఆశయాలకు తగిన ప్రదర్శనాలివ్వడానికి కావలసిన అనుకూలాలు లేకపోయినా గొప్ప వీరుడుగా తమ కళాయాత్రను సాగిస్తున్నాడు.

30 సంవత్సరాలుగా నాటకానుభవం, 25 సంవత్సరాలుగా దేశపర్యటన ఎన్నో శక్తిసామర్థ్యాలు, ఎంతో అనుభవంగల వీరికి

వుంటున్న అడ్డంకులును తొలగించి, వీరికి పరిస్థితులకు కావలసిన సామగ్రి, పబ్లిసిటీ యిచ్చి ఆంధ్రుల తరఫున నాటక కళా రాయబారిగా మన దేశంలోని గొప్ప పట్టణాలకువెళ్లి తన అసమాన కళను ప్రదర్శించటానికి తగు పరిస్థితులు కల్పించవలసిన బాధ్యత ఆంధ్రప్రజలది.

వరంగల్‌లో కాకతీయ కళాసమితివారు తమ కరపత్రములో ఈ వ్యాసమేకాక, ఇతర ప్రశంసలు కూడ ప్రకటించారు. వాటిలో ముఖ్యముగా చదువవలసినది శ్రీమతి నరోజినినాయుడుగారు 1938లో హైదరాబాదులో చంద్రశేఖరం మానోయాక్టింగ్ ప్రదర్శనచూచి మెచ్చుకొని, అనందించి వ్రాసిన విలువైన ప్రశంస.

"వివిధ పాత్ర పోషణలో చంద్రశేఖరంగారికి ఆశ్చర్యకరమైన ప్రత్యేక ప్రతిభ కలదు. మానవ ప్రకృతియొక్క వివిధ పద్ధతులను సూక్ష్మముగా గ్రహించి ద్వేషంలేని సున్నితమైనట్టిన్ని, ఆనందకరమైనట్టిన్ని వ్యంగ్యముతో ప్రదర్శించగలరు.

సూక్ష్మబుద్ధి, సులభగ్రాహ్యతకలిగి ఔచిత్యముతో పాత్ర పోషణ చేయగల ఒక అసాధారణ కళ వీరిది."

కవిగా ప్రపంచ ఖ్యాతిపొంది, దేశభక్తురాలుగా స్వాతంత్ర్యం కొరకు ఎంతో కృషి చేసిన ఈ మహాత్మురాలి హస్తాల మీదుగా ఇటువంటి విలువైన ప్రశంస పొందిన చంద్రశేఖరం ఎంతో అదృష్టవంతుడు.

1985 నుంచి

1985 జూలై నెలలో కొంతమంది మిత్రులు FIFTY FIVE YEARS OF ONE MAN THEATRE వుత్సవం భారతీయ విద్యాభవన్ హాలులో వైభవంగా జరిపినారు. ఆ సందర్భాన తన మానోయాక్టింగ్, మేకప్, ప్రదర్శన యిచ్చాడు. ఆహ్వానితులలో ఒకరైన ప్రొఫెసర్ శ్రీనివాసన్‌గారు ఆనాటి ప్రదర్శనను డివియో తీయించి యీ అపురూపకళను భద్రపరిచారు. ఆంధ్రులే కాదు భారతీయులందరికి అందజేసిన వారైనారు. వీరు తమిళులు.

చంద్రశేఖరంగారి కడపటి ప్రదర్శనం యిదేను. తర్వాత తిరిగి ఆరోగ్యం దెబ్బతిన్నది. ప్రదర్శనలు ప్రయాణాలు యింతటితో టి ఆపుచేశాడు.

మదరాసు నగరంలోని కొన్ని క్లబ్‌లవారు మానో యాక్టింగ్ ప్రదర్శనలు ఇవ్వమని ఇంటికి వచ్చి అడిగేవారు. "ఇతర ఊళ్ళ నుంచి కూడా తమ ఊళ్ళలో చాలామంది "మీ ప్రత్యేక విద్యను చూడాలని చాలామంది కుతూహలంగా ఉన్నారు. మా ఆహ్వానం మన్నించి దయచేసి రావలసినది" అని వ్రాసేవారు. కొన్ని కాలేజీల నుంచికూడ ఆహ్వానాలు వచ్చినవి. కాని అనారోగ్యం, బలహీనత వల్ల వాటిని నిరాకరించవలసి వచ్చింది. అయినా ఊరికినే ఉండడం ఒక బాధ అయినది. ఇంటిలోనే ఉండి చేయదగిన నాటక కార్యక్రమము జరుపగలిగినవి ఏమయిన ఉన్నవా అని ఆలోచించసాగినాడు. రంగ జ్యోతి పత్రిక తిరిగి ప్రారంభించడం ఒక మార్గం అని తోచింది. మునుపటి పద్ధతిలో అడ్వర్టజ్‌మెంట్‌ల విరాళాల మీద ఆధారపడక నాటకకళకు వినోదానికి, ప్రాముఖ్యత ఇచ్చి పత్రిక ప్రచురించాలని ఆల్ ఇండియా లెవల్‌లో ఇంగ్లీషులో ప్రచురించాలని, ముందుగా చందాలు

కట్టినవారికే పంపించాలని నిర్ణయించుకొన్నాడు. అచ్చు ఆఫీసు దూరప్రదేశానికి మార్చినా వారు సహకరిస్తానన్నారు. ప్రూఫ్‌లు ఒక మనిషి చేత తామే ఇంటికి పంపి తెప్పించుకొంటా మన్నారు. ఈ శ్రమ తప్పించినందుకు సంతోషపడ్డాడు. ఇంతలో ఆంధ్రులు గర్వించదగిన రెండు విశేషములు, చంద్రశేఖరం కలలో కూడ అనుకొననివి తమంతట తామే సంభవించినవి. ఢిల్లీ దూర దర్శన్ కేంద్రము నుండి Net work programe లో ప్రసారము చేయటానికి "ISA BI HOTA HAI" అనే పేరుతో మేము ఒక సీరియల్ తీస్తున్నాము. అందులో ఒక భాగముగా మీ Make-up పద్ధతులను చూపించవలసినదిగా మా కోరిక. 13-3-88న మేము మద్రాసుకు వచ్చి మీ ఇంటిలోనే షూటింగ్ జరుపుతాము" అని Spot Films, Delhi, వారి నుంచి ఉత్తరము వచ్చినది. చంద్రశేఖరం తన అంగీకారము తెలిపినాడు. వారు వ్రాసినట్టు మద్రాసుకు వచ్చి షూటింగ్ జరిపినారు. ఇది ఢిల్లీ కేంద్రము నుండి 29-5-88 తేదీన రిలే చేయబడినది. "HILLMAN FILMS" అనే కంపెని బకటి బాంబేలో ఉన్నది. దాని బ్రాంచ్ మదరాసులో ఉన్నది. ఈ కంపెనీవారు ఫిలిమ్ డాక్యుమెంటరీలు ఢిల్లీ దూరదర్శన్‌కు వీడియోలు తీస్తుంటారు. A FACE IN THE CROWD అనే పేరుతో ఈ కంపెనీవారు చంద్రశేఖరం మీద 13 నిమిషాల డాక్యుమెంటరీ ఒకటి తీసినారు. వీరి ఇంటిలోనే 12-2-88 న షూటింగ్ జరిగినది. ఇది 1-7-88న డిల్లీ Net work programe లో రిలే చేయబడినది. దీనిని చూచిన మిత్రులు అనేక మంది మదరాసువారు టెలిఫోన్‌లోను ఇతర తొళ్ళవాళ్ళు జాబుల ద్వారాను తమ ఆనందమును చంద్ర శేఖరానికి తెలియచేశారు. ఈ వీడియో డైరెక్టు చేసినది రాధా నారాయణన్‌గారు. తమిళులు. ISA BI HOTA HAI డైరక్ట్ చేసినది శ్రీమాతూర్‌గారు. హిందీవారు. చంద్రశేఖరం ప్రారంభించిన ఉద్యమము SIMPLE TRAVELLING THEATRE IN

ANDHRA ను గూర్చిన పుస్తకమును చదివి ఆశ్చర్యపడి దానిని అనుసరించి ఒక డాక్యుమెంటరీ తీయటానికి సంకల్పించారు.

ఇటువంటి ఆలోచనలు ఆంధ్రులకు ఎవరికి తోచకుండా ఉండటం ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

ఇలా ఉండగా 70సం॥ములుగా నాటక జీవితమును గడుపు తున్న నాటక భీష్ముడు అనదగిన మన చంద్రశేఖరంగారిని ఏ రూపంలో గౌరవించగలం, ఏవిధంగా కృతజ్ఞత చూపగలం, ఎంతగా బహుకరించగలం; అనేది కొంతమంది అభిమానులకు కలిగిన ప్రశ్న.

సన్మానాలా ! యిప్పటికే అనేకంగా జరిగినవి, ఇతర రాష్ట్రా లలో కూడా.

బిరుదులా ! డాక్టర్ బాలమురళీక్రిష్ణ గారిచే అందుకొన్న "నట సుధార్ణవ" బిరుదుకన్న జాస్తిగా విలువైనది ఏదీ తోచదు, నిధి బహు కరణలా! ఈయన సాధించిన వివిధ కళారూపాలకు ఏ షరాబు ఎంతని విలువ కట్టగలడు?

మదరాసు నగరంలో చంద్రశేఖరాన్ని తరచుగా కలుసు కొంటూ, వారిని గూర్చిన పుస్తకాలను చదివి వారి ఆలోచనలను వాలావరకు అర్థం చేసుకొన్న వారిలో ముఖ్యులు నేపధ్య గాయకుడు, కవి, డాక్టర్ పి.బి. శ్రీనివాస్, రచయిత, విమర్శకుడు అయిన శ్రీభరిణి (అసలు పేరు బి.వి.ఆర్. మూర్తి) వారి ప్రతిభను ఈతరం వారికి ముందు తరం వారికి అందచేయడమే ఆ ప్రశ్నకు సమాధానం అని వారికి తోచింది.

వీడియోల ద్వారాను, పుస్తకాల ద్వారాను వీరి కళను భద్ర పరచడం అవసరమని ముఖ్యమని భరణి గారికి ఆలోచన తట్టింది. ఇంతే కాక చంద్రశేఖరం ముందు రోజుల్లో ప్రారంభించి సాధించిన కార్య

క్రమాలను ఒక మారు రివ్యూ చేయాలి అనికూడా ఇతర అభిమానులు కొంతమందితో ఈ విషయం ప్రస్తావించారు. వారు ఎంతో సంతోషించి వారి సలహాలు నిచ్చారు. వీటిని అన్నిటిని చంద్ర శేఖరంగారి కళల మహోత్సవాలు "FESTIVAL OF CHANDRASEKHARAM ARTS" అని జరపాలని కొందరు సలహాలు ఇచ్చారు. ఈ విషయం చంద్ర శేఖరంగారితో ప్రస్తావించారు. ఇటువంటిది జరగడం, తనకు సంతోషమని పుస్తకాలు అచ్చు వేయటానికి కావలసిన భోగట్టా తయారుగా ఉందని చెప్పినారు.

కాని ఇంత పెద్ద ఎత్తున జరిపించడం సాధ్యమా ! 2, 3 లక్షలు కావలసి వస్తుంది. ధనబలం ; మానవబలం రెండూ కావాలి. ఇందుకు ఏమి చేయాలి, అనే భయం వెలిబుచ్చారు. ఒక వారం రోజులలో వీటి విషయం ఏమి చేయాలి అని ఆలోచించి మీ సలహాలను తెలియచేయండి. ఇంతలో నేను కూడాను ఏ మార్గంలో ఇది జరుపగలమా అని ఆలోచిస్తాను. తానుగా ధనసేకరణకు పూనుకోవడం ఇష్టం లేదు అని చెప్పినారు. "భయపడకండి" మీ పేరు విన్నవారందరు భారతదేశంలో ఇంతవరకు ఏ నటుడుకి జరగని ఈ మహోత్సవము విలువను గుర్తించుకొని ఈ మహాయజ్ఞానికి నేను ఎలా తోడ్పడగలను? అని వారికి వారే ప్రశ్నించకమానరు అనే ధైర్యం ఇచ్చి వెళ్లిపోయినారు.

తరువాత అందరు కలుసుకొని ఒక నిర్ణయానికి వచ్చారు. "చంద్రశేఖరం కళల మహోత్సవము" జనవరి 1989 నుంచి డిసెంబరు 1989 వరకు నిర్వహించాలని, జరుపదలచిన కార్యక్రమాలను గూర్చిన మెమోరాండం ఇంగ్లీషులోను తెలుగులోను రెండువేల కాపీలు అచ్చువేయించి వాటిని చంద్ర శేఖరం అభిమానులకు, రంగజ్యోతి పత్రిక అందుకొన్న వారికి విరాళాలు పంపవలసినదిగా కోరుతూ వినతి పత్రాలు పోస్ట్ చేయాలని నిర్ణయానికి వచ్చారు. ఆంధ్రదేశం లోనేకాక ఇతర రాష్ట్రాలలోని ఈతరం వారికి, ముందు తరం

వారికి చంద్రశేఖరం ప్రతిభను వివిధ కళాకార్యక్రమాలను తెలుపు 5 వీడియోలు, 12 పుస్తకములు ప్రచురించాలని, వీడియోలు, పుస్తకాలు ఇంగ్లీషులోనే ఉండాలని, వీటి అమ్మకానికి ప్రయత్నాలు చేయాలని నిర్ణయానికి వచ్చారు. కొన్ని పెద్ద వ్యాపార పారిశ్రామిక సంస్థలు, భాగ్యవంతులైన వ్యక్తులు, పెద్దపెద్ద విరాళాలు పంపవలసినదిగా విజ్ఞాపన చేయాలని కూడా తలచారు. ఈ విషయాలు మద్రాసు నగరంలో ఉంటున్న చంద్రశేఖరం ముఖ్య అభిమానులకు, కొంత మంది ప్రముఖులకు తెలియచేసి వారి ప్రోత్సాహం అందచేయాలని వారి పేర్లను వినతి పత్రంలో ప్రచురించటానికి అంగీకారం కోరినారు. వారు అందరు దయతో అంగీకరించినారు.

పీఠిలో :—

డాక్టర్ బాలమురళికృష్ణగారు

శ్రీ వెంపటి చిన్న సత్యంగారు

శ్రీమతి సుధారాణి రఘుపతిగారు.

కుమారి చంద్రలేఖగారు

(అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన మహకళాకారులు వీరు)

ప్రసిద్ధ డాక్టర్లు :-

డాక్టర్. చిత్తూరి సత్యనారాయణగారు.

డాక్టర్. సి. వి. కృష్ణస్వామిగారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త వి. మోహనరావుగారు.

ప్రఖ్యాత హైకోర్టు వకీలు పి. వెంకటస్వామిగారు, ఇంక కొంత మంది తమిళులు ఉన్నారు. పారిశ్రామికవేత్త వివిధ కళల పోషకులు చంద్రశేఖరం అభిమానులు అయిన శ్రీ B.V.S.S మణిగారి అధ్యక్షత కొంతమంది మెంబర్లతో కార్యనిర్వహణ కమిటీ ఒకటి ఏర్పాటు అయినది.

వీడియోలు తీయడం, పుస్తకాలు అమ్మవేయించడం ప్రారంభం అయినది. కళాదేవత కృపవలన ఇవి అన్ని శుభంగా జయప్రదంగా జరుగగలవని అందరి నమ్మకం.

ఇంగ్లీషులో ప్రచురింపబడే ఈ పుస్తకాలు ఇతరదేశాల్లోని వారికి కూడ తెలుగు నాటకరంగ వైభవాన్ని తెలియ చేయగలవు. చంద్ర శేఖరం అనారోగ్యంగా ఉన్నా ఈ మహోత్సవాలను ఒక యజ్ఞంగా భావించి యిందుకు తాము చేయవలసిన పని తాను చేస్తుండటం ఆశ్చర్యం కలుగచేస్తుంది. కాని ఈయన మనస్సు అంతా తిరిగి రంగజ్యోతి ప్రచురణ మీదనే ఉన్నది.

భారతదేశంలో నాటక కళలను గూర్చి, నటులను గూర్చి ప్రచురింపబడిన పుస్తకములు కొన్ని ఇంతకు ముందు బాలా వెలువడినవి. "వటవ దీక్షాపరుడు" అనే పేరుతో ప్రచురింపబడిన ఈ పుస్తకము "నటరాజు పాదపద్మములకు సమర్పించిన ఒక పుష్పముగా" చదువరులు భావించుతారని నమ్మకం.

సంస్కృతి

వెలుగును ఆరాధించడమే సంస్కృతి —
మానవజాతిని ప్రేమించడమే సంస్కృతి —
మానవజాతి సాధించిన సున్నితమైన విజయాల
సంయోగమే సంస్కృతి —
సహృదయత సంస్కృతి —

ఈ సంస్కృతి నిర్వచనాలనన్నిటిని సమీకరించినట్లయితే ఒకానొక ముఖ్యమైన విషయం అర్థమవుతుంది. ప్రయోజనాత్మకమైన సౌందర్యమూ, దివ్యస్వరూపమైన విజ్ఞానము, చైతన్యవంతమైన ఆనందసమ్మేళనము మనకు స్పష్టంగా కనిపిస్తాయి.

ఉన్నతమైన సాధనవల్ల, నిరంతరమైన సృజనాశక్తివల్ల, విజ్ఞానవంతమైన కృషివల్ల, అనంతమైన జ్ఞానంచేత, సంస్కృతి మహా వృక్షం పోషింపబడి, దినదినాభివృద్ధి చెందుతుంది. ఈ సౌందర్య సదనాల వాకిళ్ళలో ప్రవేశించడానికి ప్రేమ ఆధారం. ఆ ప్రేమ సత్యము, త్యాగపూరితము, వీరోచితమై ప్రజ్వలిస్తూ ఉండాలి.

సంస్కృతి, అగాధాల్లోనుంచి ప్రజ్వలిస్తూ జన్మిస్తున్నట్లుగా మనకు కనిపిస్తుంది. సంస్కృతి ఒకసారి జన్మించిన తర్వాత దానికి మృత్యువులేదు. దానిని సంహరించడానికి ఎవరికీ సాధ్యం కాదు. ఎవరైనా నాగరికతను ధ్వంసం చేయవచ్చు. కాని, సంస్కృతి నిజమైన ఆధ్యాత్మిక సంపద - శాశ్వతమైనది. అందుచేతనే, సాంస్కృతికరంగం ఆనందభరితమైనది.

సాంస్కృతికమైన కృషిలో ఆనందం ఉంది. మూర్ఖమైన అజ్ఞానాన్ని నిర్మూలించడానికోసం జరిపే తీవ్రమైన పోరాటంలో ఆనందం ఉంది. ప్రజ్వలించే హృదయానికి, ఆనందమైనకాలంలో సరిహద్దులు లేవు. సాంస్కృతికమైన కృషి, ఒక వైద్యుడుచేసే కృషితో సమానమైనది.

నిజాయితీపరుడైన వైద్యుడు వ్యాధికి తగిన మందు ఇవ్వడమే గాక, దూరదృష్టితో మరేరోగమూ రాకుండా ఉండేట్లు వైద్యం చేస్తాడు. వైద్యునికి అన్ని రోగాలను నయంచేసే సామర్థ్యం ఉండాలి. ఏదో ఒకరోగాన్ని మాత్రమే కుదిరిస్తే చాలదు. ప్రస్తుతం ఉన్న రోగాన్ని పోగొట్టి రోగి ఎప్పుడూ ఆరోగ్యవంతుడుగా ఉండేట్లు

చేస్తాడు, మంచి వైద్యుడు. ఇంతకు పూర్వం ఉన్న రోగాలను గురించి మాత్రమేగాక, మూలపదార్థాలు కృశించిపోవడంవల్ల సంభవించే నూతనమైన వ్యాధుల్ని కూడా వైద్యుడు గమనించి చికిత్సచేయాలి.

పెద్దా చిన్నా అనే భేదం లేకుండా వైద్యుడు అందరికీ తగిన వైద్యసదుపాయం కలిగేట్లు చూడాలి. సలహాలు సహకారాలు వయో వృద్ధులకు, యువకులకు అందరికీ ఇస్తూండాలి. వైద్యుడెప్పుడూ ఓర్పూ, సహనం వదిలిపెట్టకూడదు. సానుభూతి చూపించనపుడు రోగులు వైద్యునికే ఎదురుతిరిగే ప్రమాదం ఉంది.

రోగి శరీరంపైఉన్న భయంకరమైన వ్రణాలనుచూచి వైద్యుడు బెదిరిపోడు. వాటిని నయంచేయాలనే అతని ఆశయం. గాఢంగా ఆలోచించి మూలికలూ, ఆకులూ, కాళ్ళూ, రప్పలూ, ఏవేవో పదార్థాలు పురంవేసి, కలిపి, పరిశోధనలుచేసి, మందులుచేసి రోగాన్ని కుదురిస్తాడు. రోగులకు సేవచేయడానికి వెద్యుడెప్పుడూ సిద్ధంగా ఉంటాడు. రాత్రీ, పగలూ, అనే భేదం లేదు. అలాగే సాంస్కృతికరంగంలో పనిచేసే కళాకారుడు సమాజానికి సేవచెయ్యడానికి "నేనెప్పుడూ సిద్ధంగా ఉన్నాను" అంటాడు. అతని హృదయం ఎప్పుడూ తన జ్ఞానాన్ని, అనుభవాన్ని సమాజానికి సమర్పించడానికి సిద్ధంగా ఉంటుంది. ఇతరులకు సహాయం చెయ్యడానికి అతడు సందేహించడు. అనుభవం ద్వారా ఇవ్వడంలోనే గ్రహించడం కూడా ఉందని అతడు తెలుసుకుంటాడు.

సాంస్కృతికరంగంలో పనిచేసే వ్యక్తి, నిత్యయౌవనుడు, ఎందువల్లనంటే, అతని హృదయం స్థిరమైనది. చంచలమైనది కాదు.

ఉత్సాహంతో ప్రజ్వలించే హృదయాలకు, కొండలూ, గుట్టలూ, మహాసాగరాలూ, మహానదులూ, అడంకులు కావు. వారు కేవలం కలంతో కాలం గడిపేవాళ్లుకారు. కార్యశూరులు, చిరునవ్వుతో భూమిదున్నె రైతులవంటివాడు. శాంతి - నిజమైన ప్రశాంతి - సౌందర్యవనంలోను సంస్కృతిలోను దిన దిన ప్రవర్ధమానమవుతుంది.

సుప్రసిద్ధ చిత్రకారుడు నికోలస్ రోయరిక్ వ్రాసిన యీ వ్యాసం చంద్రశేఖరానికి అనేక పరిస్థితులలో ధైర్యం కలిగించి నూతనోత్సాహం కలుగచేసింది.

ప్రభుత్వాధికారులు - కళాపోషణ

ఇంతవరకు చంద్రశేఖరానికి కలిగిన ఆటంకాలను గురించి నిరుత్సాహం కలిగించిన వారిని గురించి చదివినారు. కాని ఆయనను ఆదరించి ఆయన కళాపోషణకు తోడ్పడి వారికి అమితోత్సాహం కలిగించిన వారు కూడా ఎంతోమంది ఉన్నారు. అందువల్లనే ఇన్ని సంవత్సరములు ఇంత కృషి చేయగలిగినాడు. నెల్లూరులో కార్య క్రమాలు చేస్తున్నప్పుడు ఎట్టి యిబ్బందులు లేక సాఫీగా జరిగిపోతూ వచ్చినది. యీయనకు ప్రభుత్వం తోడ్పడక పోయినా ప్రభుత్వాధి కారులు చాలామంది ఆయన ప్రతిభనే కాక కళాసేవ ద్వారా ప్రజా సేవ చేయడం ఇతరవృత్తి ఏదీ లేకుండానే తను ఎన్నుకున్న కళకే అంకితము అయిపోవడము గుర్తించడం కూడ జరిగినది. నగరము లోని పెద్దలు ధనరూపంగా గాని వస్తురూ పంగాగాని సహాయము చేసేవారు. జిల్లా కలెక్టర్‌లు (భారతీయులుగాని, ఆంగ్లేయులుగాని) కళాకార్యక్రమాలను పోషించేవారు. అది తెలుసుకొన్న తహసీల్దా రులు, ఇతర ఉద్యోగస్తులు పెదపెద్ద రైతులచేత విరాళాలు ఇప్పించే వారు. నెల్లూరు తహసిలారుగా నారాయణరావుగారని ఒక ఆయన ఉండేవారు. వారు గొప్పకవి కూడాను. అప్పుడప్పుడు బియ్యపు బస్తాలు పంపిస్తూ ఉండేవారు.

ఆ రోజులలో ఇద్దరు సబ్‌జడీలు ఉండేవారు. విచారణ కమిషన్‌లు ఇచ్చిన వకీళ్లచేత వారికి వచ్చే అధాయములో పదవవంతు అతని నా టక సంఘానికి విరాళాలుగా ఇవ్వమనేవారు. యిప్పించే వారు.

"1949 - 50 ఆరోజులలో మలయప్పన్‌గారని ఒక కలెక్టరు ఉండేవారు. వారు తమిళులు. వారికి పేదప్రజల మీద జాస్తి

అభిమానం ఉండేది. అందువలన ప్రజాభిమానానికి పాత్రులైనారు. వారి వద్దకు వెళ్ళి నేను కొనసాగిస్తున్న లఘు నాటక రంగమును గురించి తెలిపి అప్పటికే పత్రికలలో వచ్చిన వ్యాసాలను చూపి వాటి సారాంశమును తెలిపినాను. ఈ జిల్లాలో కొన్నిగ్రామాల్లోను. మైకాగనులలో పనిచేసే కూలీల నివాసస్థలలోను వినోదప్రదర్శనలు ఇవ్వాలని కోరికగా ఉన్నది. నేనుగా యివి ఏర్పాటు చేసుకోలేను. మీ సహాయముతో ఇది సులభముగా నెరవేరుతుంది. కాబట్టి వీటికి కావలసిన సదుపాయాలు ఆయాచోట్ల తాత్కాలిక స్టేజి నిర్మాణము ఇతర ఏర్పాట్లు, ప్రయాణాలకు మెంబర్లకు భోజన వసతులకు, ఇంత మాత్రము మీరు చేసిపెడితే చాలు. మా ప్రదర్శనలు చూచి ఆనందించిన ప్రేక్షకులు కొద్దో గొప్పో తమంతటతామే విరాళాలు వసూలు చేసి మాకు బహుకరిస్తారు. అని చెప్పగానే వారు ఎంతో సంతోషించి "అలాగే చేయిస్తాను. నా ఆధీనంలో మైకా వెల్ ఫేర్ ఫండ్ అని ఉంది మైకా గనులవద్ద మీరు ఇచ్చే ప్రదర్శనలకు ఆ ఫండులో నుంచి కొంత మొత్తం ఇప్పిస్తాను. అట్టి ధీన ప్రజల వినోధార్థం మీరు చేసే కృషికి మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఎల్లుండి సాయంత్రం మీరు మళ్ళీ రాండి, ఆ ఫండ్ సెక్రెటరీని రమ్మంటాను. మీతో సంప్రతించి మీకు కావలసిన సదుపాయాలన్నీ సమకూర్చమని అయనతో చెప్తాను. తేదీలు నిర్ణయించుకొని నాకు ముందుగా తెలపండి. మొదటి ప్రదర్శనకు నేనుకూడ వస్తాను" అని అన్నారు.

ఆ ఫండ్ సెక్రెటరి S. V. నరసింహారావుగారు. సంఘసేవకుడు. క్రీడాకారుడు. అప్పటికే 30, 35 సార్లు రక్తదానం చేసిన మహానుభావుడు. కూలీలకు వినోదం కలుగచేయడం వారికి ఆనందం కలుగ చేసింది. ఆ మరునెలలోనే మూడు చోట్ల ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. మళ్ళీ మరు సంవత్సరము కూడా రెండు అవకాశాలు కల్పించారు. చక్కని సదుపాయాలు కలుగచేశారు.

తరువాత శ్రీ మలయప్పన్‌గారు చాలా గ్రామాలలో ఏర్పాటు చేయించారు. ఆ రోజులలో హరిజనదిన ఉత్సవములని ప్రభుత్వము వారు జరిపేవారు. ఈ సందర్భము పునస్కరించుకొని కొన్ని ఊళ్ళలో మా ప్రదర్శనలకు అవకాశం ఇచ్చారు. ప్రతిచోట డబ్బు తృప్తికరంగా యిప్పించేవారు.

మైకా గనుల వద్ద ఒక ప్రదర్శనను చూచిన మద్రాస్ లేబర్ కమిషన్‌గారు బొలసుందరంగారు ఇలా అన్నారు. (245 పేజి)

మలయప్పన్‌గారి తరువాత ఎస్. జూగప్ప (కన్నడంవారు) కలెక్టరుగా వచ్చినారు. వారు గొప్ప విద్యావేత్తలు వారు కూడా మలయప్పన్‌గారి మోస్తరే ఎంతో ప్రోత్సాహం ఇచ్చినారు. వారు వ్రాసిన ప్రశంశను కూడ చదవండి. (పేజి 245)

ఈ ఉద్యమము వల్ల దేశానికి ఎంత ఉపయోగకరమైనదో యీ ప్రశంసలవల్ల తెలుస్తుంది. ఈ నాలుగు ప్రశంసలు, ముందు వీటితోబాటు యితర జిల్లాలలో నా కార్యక్రమాలకు తోడ్పడి నన్ను ప్రేమతో ఆదరించిన I.C.S. ఆఫీసర్లు యిచ్చిన యోగ్యతాపత్రాలు కూడా ముందు పేజీలలో యివ్వబడినవి. వాటిని కూడా చదవండి.

ఆరోజులలో నన్ను ఆదరించిన వారిలో మరి కొంతమందిని గురించి తెలపడము, వారికి నా కృతజ్ఞతలు తెలపడము నావిధి. కాని వీరందరు భారతీయులే. అంతకు పూర్వము జిల్లా జడ్జీలుగా, కలెక్టర్లుగా అంగ్లేయులు జాస్తిగా ఉండేవారు. వారు కూడ నన్ను ఆదరిస్తుండేవారు. వీరిలో ప్రధములుగా, ముఖ్యులుగా నేను చెప్పుకోవలసిన వారు E. E. Mack గారు. మొదటిలో అనేక జిల్లాలలో జిల్లా జడ్జీగాను తరువాత హైకోర్టు జడ్జీగాను పనిచేసి రిటైర్ అయిన వారు. వీరు నా కళాజీవితంలో ఒక మార్పును తెచ్చినవారు కూడ. 1931 లో కడపలో జిల్లాజడ్జిగా ఉండేటప్పుడు నా మానో

యాక్టింగ్ ప్రదర్శనకు అధ్యక్షతవహించి నన్ను మొదటిసారిగా చూచినవారు. 1, 2 సం॥ తరువాత 1932 లో అనంతపురం వెళ్ళినాను. అక్కడి కాలేజిలోను, కొన్ని హైస్కూళ్లలోను ప్రదర్శనలు ఇచ్చాను. ఆ ఊరిలో Peace Memorial Hall లో ఒక పబ్లిక్ ప్రదర్శన ఏర్పాటు చేయడము జరిగినది. అప్పుడు ఈ Mack దొరగారే అక్కడ జడ్జీగా ఉండినారు. వారిని అధ్యక్షులుగా అక్కడి కమిటివారు ఆహ్వానించారు. వారు వచ్చి చూచి మెచ్చుకున్నారు. ప్రదర్శన అయిన తరువాత స్టేజి మీద నన్ను కలుసుకొని "రేపు సాయంత్రం 6 గంటలకు నా బంగళాకు రాండి, మీకు ఒక సలహా ఇవ్వదలచినాను" అని అన్నారు. అది ఏమి అయిఉంటుందో అనుకుంటూ వారి బంగళాకు మరురోజు వెళ్ళాను. Mack గారు మంద హాసముతో తన డ్రాయింగ్ రూంలోనికి పిలుచుకొని వెళ్ళినారు. బిస్కట్టులు, టీ, తెప్పించినారు. తరువాత మాట్లాడటం ప్రారంభించారు. "మీ ప్రదర్శనను నిన్న చూడటము రెండవసారి. మానోయాక్టింగ్ ప్రదర్శనలు ప్రారంభించినది 3, 4 సంవత్సరములు ముందే అయినా ఇంత త్వరలో ఒకవిధమైన అభివృద్ధి స్థితికి రావడము నేను గమనించాను. మీ ప్రదర్శనలు మంచి వెరైటీతో కూడినది." సీరియస్, కామెడి, సీన్‌లతోపాటు, వేషమార్పులు ఉండటము ఒక విశేషము. నేను ఈ రాష్ట్రములో అనేక బోట్ల ఉద్యోగము చేసినాను. కాని ఇట్టిది నేను ఇంతవరకు ఎక్కడా చూడలేదు. నీవు ఇంకా అభివృద్ధికి రావాలని, ఇండియాలో మేటినటుడిగా పేరు ప్రఖ్యాతులు పొందాలని నిన్ను నేను ఆశీర్వదిస్తున్నాను. ఇప్పుడు నీకు ఒక సలహా ఇవ్వదలచినాను. అందుకే ఈరోజు నన్ను కలవమని కోరినది. సీరియస్ సీన్స్‌లో నీ నటన బాగానే వున్నది. కాని కామెడీ నటనలో నీలో ఏదో ప్రత్యేకత ఉన్నట్టు నాకు తోచింది. కాబట్టి నీ ప్రదర్శనలోని భాగాలను పూర్తిగా కామెడిగా తయారుచేసి ప్రజలకు నవ్వు కలిగించడమే నీ ఆశయముగా భావించాలి అని నేను సలహా ఇస్తున్నాను" అన్నారు. అది విన్న నేను కొంచెము జంకుతో "నాకు ఈ విషయములో

ఒక సందేహము కలిగినది. టీపార్టీలలో తీపి వస్తువులతో పాటు కారపు వస్తువులుకూడ ఇస్తారుకదా అట్లాకాక పూర్తిగా తీపి వస్తువులు అయితే కొంచెము సహించడము కష్టముకదా" అని అన్నాను. అది విని ఆయన పకపకమని నవ్వుతూ, "నీవు చెప్పింది కొంతవరకు నిజమేను. కాని అది జిహ్వాకు సంబంధించినది. నటన మనోభావాలకు సంబంధించినది. ఇంగ్లాండు దేశములో పూర్తిగా కామెడీ ప్రోగ్రాములు ఇచ్చేవారు చాలామంది ఉన్నారు. వారి మోస్తరే నీవుకూడ ఈ దేశములో నవ్వించే నటుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోగలవు" అని చెప్పినారు. "మీ సలహా చాల విలువ అయినది అని భావిస్తున్నాను. ఇకమీదట అలాగే మార్చుకొంటాను. తరువాత మీరు ఎక్కడఉన్నా అక్కడికి వచ్చి ఒక ప్రదర్శన ఇచ్చి మీ మెప్పు పొందాలని నాకోరిక. ఇక సెలవు తీసుకుంటాను అని బయటికి రాబోతుండగా ఎంతో ఆప్యాయతతో నా భుజం మీద చేయి వేసి May God Bless You అని ఆశీర్వదించి వారి కారులోనే నన్ను హోటల్‌కు పంపించినారు. వారి సంకల్ప బలమే నేను కామెడి నటుడిగా రాజిల్లటానికి కారణమైనది అని నా పూర్తి నమ్మకం.

తరువాత కొంతకాలానికి వారు నెల్లూరుకు జడ్జీగా వచ్చారు. నాకు ఎంతో సంతోషము అయినది. ఒక చోట నా మానోయాక్టింగ్ ఏర్పాటు చేసి వారి వద్దకు వెళ్ళి "అయ్యా, అనంతపురములో మీరు ఇచ్చిన సలహా ప్రకారము పూర్తిగా కామెడి సీనులే నటిస్తున్నాను. ప్రజలు నవ్వుతుంటే నాకు ఎంతో హాయిగా ఉన్నది. త్వరలో నేను నా కామెడి ప్రదర్శనను ఏర్పాటు చేస్తాను. అది ముఖ్యముగా మీ కొరకే. మీరు తప్పక వచ్చి మరొకమారు నన్ను ఆశీర్వదించాలి" అన్నాను. వారు తమ సంతోషము వెలిబుచ్చి 'తప్పక వస్తాను' అన్నారు. ప్రదర్శన ఏర్పాటు అయినది. వారు వచ్చారు. మెచ్చుకొన్నారు. కడపట తమ ఉపన్యాసములో 'ఇట్టి మేటి నటుడు మీ నెల్లూరివాడు కావడము మీ నెల్లూరీయుల అదృష్టము' అని చెప్పి

నారు. పక్కన గ్రీన్ రూమ్‌లో ఉన్న నేను అది విని పొంగి పోయాను.

అవి రెండవ మహాయుద్ధపు రోజులు. తరువాత కొంత కాలానికి 'నన్ను ఒకసారి కలవండి మీతో పని ఉన్నది' అని ఒక గుమస్తా చేత నాకు కబురు పంపినారు. వెళ్ళినాను. అప్పుడు వారు ఇలా అన్నారు. "యుద్ధములో దెబ్బలు తిన్నవారి సహాయార్థము రెడ్‌క్రాస్ అసోసియేషన్ వారు ఒక వినోద ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. అందులో 20 నిముషాలకు మించని ఒక తమాషా నాటిక మీరు వేయాలి" అని కోరినారు. "అంత చిన్న ప్రహసనాలు తెలుగులో లేవు నేను ఏమి చేయను" అన్నాను. నీవే ఒకటి వ్రాయ కూడదా అన్నారు. "అటువంటివి నేను వ్రాయలేను" అన్నాను. "నీవు వ్రాయలేవని నీకు ఎట్లా తెలుసును?

10 నాటికలు వ్రాయి. అందులో ఒకటి అయినా బాగుంటుంది. దానిని వేయండి" అని ప్రోత్సాహించారు. నేను ఒక ఇంగ్లీషు నాటకంలో ఒక సీను తర్జుమాచేసి, ఇంక ఇద్దరు మిత్రులను కలుపుకొని బక్కగా, రిహార్సల్సు చేసి మేము ప్రదర్శించాము. అది ప్రేక్షకుల మెప్పు పొందినది. జడ్జిగారు అమిత సంతోషముతో అనుకున్న దానికన్న జాస్తిమొత్తం బహుకరించారు. తరువాత వారు బళ్ళారి జిల్లా జడ్జిగా వెళ్ళినారు.

తెలుగులో ఏకాంకికలు మాత్రమే వెయ్యడము కోసం కొందరి మిత్రులతో ఒక సంఘం 1940 లో నెలూరులో స్థాపించాను. కొన్ని ప్రదర్శనలు అక్కడక్కడ మా పార్టీవారు ఇచ్చారు. 1945 లో నేను అనంతపురం వెళ్ళవలసి వచ్చింది. రెండు రోజులు ఉండినాను. అప్పుడు అక్కడ ఒక నాటక సమాజము సెక్రెటరిగారిని కలుసుకోవలసి వచ్చినది. మాటల సందర్భములో ఆయన ఇలా అన్నారు.

"కొంతకాలము ముందు ఇక్కడి Peace Memorial Hall లో జరిగిన మీ మోనోయాక్టింగ్ ప్రదర్శనకు అధ్యక్షత వహించిన Mack దొరగారు ఇప్పుడు బళ్ళారిలో జడ్జిగా ఉన్నారు. అక్కడికి వెళ్ళి ఒకసారి ఆయనను చూచిరాండి అన్నారు. ఆయన చెప్పినట్టు గానే, నేను బళ్ళారికి వెళ్ళి వారిని కలుసుకున్నాను. ఏకాంకిక వినోద నాటికల ప్రదర్శనలు ఇవ్వడము ప్రారంభించాను. అని చెప్పి కొన్నిబోట్ల నేను అచ్చువేయించిన నోటీసులు చూపించాను. "అలాగా, అయితే ఈ జిల్లాలో కూడ కొన్ని ఏర్పాటు చేయాలని ఉంది. ఇక్కడ ఆర్. డి. పాల్ అనేవారు కలెక్టరుగా ఉన్నారు. ఆయన ఇప్పుడు మద్రాసు వెళ్ళి ఉన్నారు. ఎల్లుండి ఉదయం వస్తారు. రాగానే ఆయనతో సంప్రదిస్తాను.. ఆయన సహకారం కోరుతాను. 4 రోజులు అయిన తరువాత మళ్ళీ వచ్చి నన్ను కలుసుకో" అని చెప్పినారు. అలాగే తిరిగి వెళ్ళినాను. "నేను కలెక్టరుతో నీ విషయం అంతా చెప్పినాను. ఆయన ఒక కమిటి ఏర్పాటు చేసి అంగీకరించినారు. పైనెలలో ఈ జిల్లాలో ఆరుబోట్ల మీ ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొన్నాము. ఏఏవూళ్లలో ఏతేదీలలో నిర్ణయించుకొని కమిటీ సెక్రటరీ నీకు జాబు వ్రాస్తాడు.

మీ పార్టివారితో నీవు ఒకరోజు ముందుగా రావాలి. కమిటీ సెక్రటరి రైలు ఖర్చులకు ముందుగా డబ్బు పంపిస్తాడు" అని చెప్పినారు. వాళ్లు చేప్పినట్టు ముందుగానే మేము వెళ్ళినాము. మా పార్టిలో నేను కాక మా నెల్లూరు కామెడీయాకర్ రమాణారెడ్డి, లక్ష్మీకాంతమ్మ, కస్తూరిబాయి యిక యిద్దరు ఉండినాము. స్టేషన్‌లో కమిటి మెంబర్లు 10, 15 మంది మాకు స్వాగతం ఇచ్చారు. మాకు అందరికి ఆశ్చర్యము వేసినది. మాకు ఒక విశాలమైన భవనములో బస భోజన ఏర్పాట్లు చేశారు.

మరురోజు బళ్ళారిలోని ఒక సినిమా హాలులో మా మొదటి ప్రదర్శన. వారం రోజులు ముందుగానే టిక్కెట్లు అమ్మడానికి

ప్రారంభించారట. రేట్లు రూ. 3, 2, 1 మాత్రమే. హాల్ ప్రేక్షకులతో కిక్కిరిసి పోయింది. ప్రోగ్రాంలో 'దొంగాటకం' 'టీకప్పులో తుఫాన్' నాటికలు, యింగ్లీషులో నా 'మానోయాక్టింగ్' రెండు సీనులు, యింకా 'ఊడ్చులకు మేమెళ్తాం' అనే పాట పాడుతూ కస్తూరిబాయి డ్యాన్స్ వుండినవి. ఏకాంకికలను చూడడం బళారి పౌరులకు యిదే మొదటిసారి అయినా శాంతంగా చూచారు. కస్తూరిబాయి డ్యాన్స్‌కు విపరీతంగా కరతాళ ధ్వనులు వచ్చినవి.

ప్రదర్శనం ముగిసిన తర్వాత Mack గారు స్టేజి మీదకు వచ్చి నటీనటుల ప్రతిభను పొగడడమే కాక వారిని ఒకరి వెంబడి ఒకరిని పేరుతో పిలిచి, Ramna Reddy Hip Hip Hurray అని చేయిపైకెత్తి అనడం, ప్రేక్షకులు ఆ మాటలను పలుకుతూ చప్పట్లు కొట్టడం మమ్మల్ని ఆనందాశ్చర్యములో ముంచివేసింది.

Mack గారి చర్య ప్రేక్షకులలో వుండిన ఆ వూరి నటులకు కొంతమందికి అసూయ కలిగిందని మరురోజు నా స్నేహితుడొక్కడు (నెల్లూరువాడు) తర్వాత నాతో చెప్పినాడు.

మరురోజు సాయంకాలం కమిటీవారు మాకు టీపార్టీ యివ్వడం, మాతో ఫొటో తీయించుకోవడము కూడా జరిగినది. యీ ఫొటో కాపి యిప్పటికీ నా గదిలో వుంది.

Mack గారి ప్రేమాభిమానాలను ఎప్పటికీ నేను మరువలేను. వారు, నాకు రాసిన లేఖను, కలెక్టర్ పాల్‌గారి ప్రశంసను చదవండి.

ఆ తర్వాత ఆదోని, హస్పేట, రాయచూటిలలోను, హొళిగొంది అనే గ్రామంలోను ఏర్పాటు చేయబడినవి.

బళ్లారికి తిరిగి వచ్చాము. అక్కడ యింకొక ప్రదర్శనం జరిగింది

మరురోజు మేము ఎవరి ఊళ్లకు వాళ్లం బయలుదేరినాము. కమిటీలోని కొంతమంది స్టేషన్‌కు వచ్చి మాకు వీడ్కోలు యిచ్చారు.

తర్వాత ఒక సంవత్సరానికి కాబోలు కలెక్టర్ పాల్‌గారు రెండు ప్రదర్శనాలివ్వడానికి ఆహ్వానలేఖ నాకు వ్రాసినారు. లక్ష్మీ కాంతమ్మ నేను మాత్రమే పాత పార్టీలోని వారం. ఆ రోజుల్లోనే ఎంకిపాటలతో కూడిన ఒక అసాధరణ ప్రయోగం ప్రారంభించిన నెల్లూరీయులు మజ్జిగ విశ్వనాధరెడ్డిని చంద్రబాలను నాతో బాటు పిలుచుకొని వెళ్లినాను. ఆబూరు, ఎమ్మిగనూర్ వూళ్లలో ప్రదర్శన లిచ్చాము. కలెక్టర్‌గారు విరాళాలు పోగుచేసి మా బృందానికి పుష్టిగా బహుకరించారు.

తర్వాత 5, 6 సంవత్సరాలకు లక్ష్మీకాంతమ్మతో బళ్లారికి వెళ్ళి ఆవూరి యువకుడు లోకాభిరాంతో జిల్లాలో అనేకచోట్ల నేను అప్పటికే ప్రారంభించిన సంచారలఘు నాటకరంగం పద్ధతి ప్రకారం నా అంతట నేనే ప్రదర్శనలు ఏర్పాటు చేసుకొన్నాను.

యీ టూర్‌ను గూర్చి మద్రాసు యింగ్లీషు దిన పత్రికలో వచ్చిన వ్యాసాన్ని వెనుకటి పేజీలలో మీరు చదివినారు.

వీటికి కూడా చాలామంది తాలూకా అధికారులు సహకరించారు.

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురంకు 1945 లో వెళ్లినాను. అప్పుడు ఆవూరిలో W.W. Jacks, I.C.S. సబ్ కలెక్టర్. వారిని చూడడానికి వారి బంగళాకు వెళ్లి జమాన్ ద్వారా కార్డు పంపినాను. వారు వెంబడే వరాండాలో వున్న నావద్దకు చిరునవ్వుతో వచ్చి You are an actor, are you? అంటూ నన్ను వారి డ్రాయింగ్ రూంలోనికి పిలుచుకొని వెళ్లి నా విషయమంతా చెప్పమన్నారు. శ్రద్ధతో విన్నారు.

"మీ నాటక పార్టీవారిచే యీ తాలూకాలో మూడు ప్రదర్శనలు ఏర్పాటు చేయిస్తాను. మీ యితరవాటితో బాటు నేను చెప్పిన ప్రకారం ఒక నాటిక వ్రాసి ప్రదర్శించాలి. గ్రామ రైతులనుంచి ప్రభుత్వంవారు బియ్యం కొని బియ్యం కొరతగా వున్న జిల్లాలకు పంపించవలసినదిగా ఆదేశించారు. యిది యితివృత్తంగా నాటిక తయారుచేసి వేయాలి. రెండువారాలలో ఏర్పాటు చేస్తాను. మీపార్టీ మెంబర్ల రైలు ఖర్చులు, పారితోషికాలు నేను యిస్తాను" అని చెప్పినారు. కాఫీ తెప్పించి అతిప్రియంగా సాగనంపారు.

మూడు చోట్ల ప్రదర్శనలు జరిగినవి. రెండు ప్రదర్శనలకు వారు హాజరైనారు. ప్రేక్షకులు ఆనందించడం గమనించారు. చాలా సంతోషించారు.

తిరుగు ప్రయాణం పార్వతీపురం నుంచి. మాపార్టీ వారి నందరిని తమ బంగళాకు ఆహ్వానించి టీపార్టీ యిచ్చి నాకేగాక మా మెంబర్లకందరికీ రొఖం బహూకరించారు.

తర్వాత వారు నాకు పంపిన సర్టిఫికేట్ చదవండి.

Jacks గారు 25, 30 సంవత్సరాలలోపు వయస్సు వుంటారు. అధికారివలె కాక ఒక ప్రియ స్నేహితునివలె నాతో మాట్లాడేవారు. వారిని అనేకసార్లు తలచుకొంటూ వుంటాను.

Sri V. Balasundaram, I.A.S., Regional Labour Commissioner (Central) Madras (29-5-1950).

I had the pleasure of witnessing a variety entertainment given by Mr. Chandrasekharam and his Party at Sydampuram under the auspices of the Mica Mines Labour Welfare Fund, Nellore district. I also saw a few pieces of mono - acting by Mr. Chandrasekharam himself. I am glad to testify to the versatile talents exhibited by Mr. Chandrasekharam in the field of dramatic art and to the ability shown by his colleagues in this art. The performance was well - received and appreciated by the officers and the vast gathering of workers present there. I have no doubt that such popular entertainments would contribute vastly to the cultural and aesthetic development of the workers in general.

I wish him and his party every success.

STAGING ONE ACT PLAYS Appreciation

B. Joogappa, I.C.S., Dt. Collector, Nellore (3-4-51) :

I was delighted to see Sri Chandrasekharam on the stage in many serious and light roles. Histrionics is his inborn talent which he has developed exceedingly well. It is indeed rare to find in these days of the cinema craze and bizarre drama - acting, a versatile drama actor like Chandrasekharam toiling hard to translate his ideals into life - going to the very doors of our country - folk in the villages with his simple equipment of a theatre to entertain, enlighten and educate our brethern. This is indeed a very heavy and noble task which he has under-

taken in spite of his slemder financial resources: He deserves all encouragement.

Mr. Taylor, Chairman, The Colliery Employees Recreation Club, Kothagudem

At the Colliery Employees' Recreation Club on the 15th September 1946, Mr. Chadrasekharam gave a performance of mono - acting which was very much appreciated by the large audience which attended. Mr. Chandrasekharam, with coactors also, staged two or three one - act plays which were something new for the members of the club.

Mr. Chadrasekharam deserves encouragement in his attempts to create amateur dramatic societies.

Mr. E. E. Mack, I.C.S., Dt. Judge, Bellary : (23 - 2 - 45)

I must congratulate you and your troupe for putting up so good a show last evening. Mrs. Mack and I really enjoyed it, and so did all I have spoken about it. You have fulfilled my expectations and justified my confidence in your ability. I have invited some criticism from some local critics. I enclose one written criticism which I received today - kind and honestly favourable.

Mr. W. W. Jacks, I.C.S., Sub - Collector, Parvatipuram

Mr. Chandrasekharam has been known to me during the time he performed in my area. While I fully appreciated and am indebted to his wholehearted propagation to publicise by drama our procurement

scheme, novertheless his adaptability at such short notice is only indicative of the fine latent talent he possesses both in mono - acting and dramatic preparation of parties for performances. He is an actor and a gentleman, and I wish to take this occasion to show my appreciation of him.

Mr. Rajaiah D. Paul, I.C.S., Dt. Collector, Bellary:

Mr. Chandrasekharam recently gave a series of five dramatic performances in this district in aid of the Bellary District Athletic Association and I was present at three of them. He is attempting to create and popularise a new type of play - the depiction of scenes taken from modern Indian social life. This is a thing which does not at first appeal to people who are accustomed to the old type of play, - acting and make - up. But it is the type more akin to modern drama elsewhere, and therefore needs to be encouraged so that people's tastes may gradually be trained to appreciate it. The plays, or rather the playlets, which Mr. Chandrasekharam put on boards here well served the purpose of all drama - namely to entertain people. They did keep the audience amused and interested throughout.

I have great pleasure in recommending Mr. Chandrasekharam's efforts to official and popular support.

Mr. M. R. Bangara, I.C.S., Dt. Collector, Kurnool (31-3-1947).

Professor Chandrasekharam and troupe gave performances in this district in aid of the Lady Nye Provincial Welfare Fund. The short plays and songs were very much appreciated by the public who thoroughly enjoyed them. These types of plays are new and have great entertainment value. It appeals to the masses as well as to the literate public. The plays besides, contained lots of humour and kept the audience roaring with laughter.

*

గమనిక

తెలుగు నాటకరంగంలో ప్రఖ్యాతులైన వారిని గూర్చిన పుస్తకాలు చాలా తక్కువ. యీ పుస్తకం ఆ కొరత తీరుస్తుంది. యిది తెలుగువారికే పరిమితం.

యీ పుస్తకంలో చాలా అచ్చుతప్పులు వుండవచ్చును. యిందుకు ప్రచురణవారు భాదపడుతున్నారు. రెండవ ముద్రణ అవసరం వుంటుంది. దానిలో సరిపెట్టుకోవడం జరుగుతుంది.

10-11-88 చంద్రశేఖరం 85వ పుట్టిన రోజు. ఆ సందర్భాన వెలువరించబడిన విలువైన పుస్తకం యీ నటన దీక్షాపరుడు.

నాటకము - తనను గూర్చి తానే

మానవుడు మర్త్యుడు. అతనిలో దైవాంశ కూడా వుంది. మానవ హృదయంలో ఉద్భవించే అగాధమైన భావోద్రేకాలను సంతోషాతిశయాన్నీ, సామాన్యము. ప్రగాఢము అయిన భావాలను ప్రకటించడానికి నేను మానవుణ్నే ఉపయోగించుకొంటాను. ఆత్మలో ఉత్పన్నమయ్యే అత్యున్నతాశయములను వ్యక్తము చేయడానికిన్నీ మానవుణ్నే ఉపయోగించుకుంటున్నాను. కళలలోకెల్ల నేనే అగ్రజుణ్ణి, కనిష్టుణ్ని కూడా. నాయందు నూతనత్వము కలదు. చిత్రలేఖనము, సంగీత సాహిత్య శిల్పాలకు పూర్వమే నేను వున్నాను. వాటి అన్నిటికి నేనే జనకుడను. అవన్నీ నా అవయవాలు. కాబట్టి ఎల్లప్పుడూ వాగా నన్నిటినీ నాతోనే ఉంచుకొంటాను. అవి అప్పుడప్పుడు ఐచ్ఛికం, నానుండి విడివడినా అవసరం వచ్చినప్పుడు నా పిలుపందుకొని కుటుంబైక్యతను వెల్లడించే విధంగా ఆదరాభిమానాలతో నాకు సహకరిస్తుంటాయి: పూర్వోక్త చిత్రలేఖన, సంగీత సాహిత్యాది శిల్పములు నా పెద్దబిడ్డలు! నేను చిరకాలమునాటి - పురాణ పురుషుణ్ని. అయినా నేను యిప్పటికీ యువకుణ్ణే, శక్తివంతుణ్నే ! స్మార్తకాలములో నాకు చలనచిత్రము, రేడియో, టెలివిజను అను ముగ్గురు జన్మించారు! 'మానవ హృదయము, మనస్సు, చిత్తముల వాక్కులలోకెల్ల నాది ప్రజాస్వామ్యమగును. నా దృష్టిలో పసివారు పెద్దవారు అనే భేధం లేదు. వర్ణభేధం (తెలుపు నలుపు) పాటించను. ధనికుడు పేద అనే తారతమ్యము మృగ్యము. అక్షరాశ్యులు నిరక్షరులు నాకు సమానమే. ఎల్లరు అనందించి నా మాటను మెచ్చుకోగలరు. శాంతి కాలములో ప్రజలకు వినోదము కల్పించగలను. ప్రజల భావనాశక్తికి ఉత్తేజము కల్పించగలను. ఇప్పటికంటే మేలయిన జగత్తును సృష్టించడమే నా సంకల్ప స్వప్నము. యుద్ధకాలమున ఉద్రిక్తతల వల్ల కలిగే భయభ్రాంతుల నుండి ప్రజలను విముక్తులను చేయడమే నా యుద్యోగము. స్త్రీ పురుషులు నవ్యమార్గానువర్తనులగుటకు సహకరిస్తాను. గతించిన ధీరోదాత్తుల ఘనకార్యములను ప్రతిబింబింపజేసి వాటి మూలమున తరువాతి తరములవారి హృదయములలో ధైర్యోత్సాహములను వెలిగిస్తాను. నేను వాడిపోయినదిగాని, నశించినదిగాని లేదు. అది ఎప్పటికీ జరగనే జరగదు. నన్ను ఎవ్వరూ నాశనము చేయలేరు."

250

SIVA, the Divine Chandrasekhara, carries the crescent, that streak of light, to light His angry face with a fiery third eye and firespitting eyes, FEAR-SOME, sirs.

Dr. Chandrasekharam carries a very cheerful, delightful face with scintillating SMILY looks - a face that is a Fund of Fun smeared with smiles that take everyone miles away from mundane worries . . He is a Doctor driving away depression from all around.

MAY THE DIVINE GIVE HIM MORE MERRYWINE.

B. S. RAMA RAO

Check List

Book Number	AALO1B168	Date	23/09/21
Front Cover	YES	Back Cover	YES
Blank Pages	NO		
Missing Pages	115 to 124		
Prepared	Lakshmi	Scanned	Mounika
BOOK SIZE	H 7.1 W 4.8	Pages	250

Cutting

Dareed (M)